C
AP/C99
AP
79

C 3

REHQ1B191

PRABHAVATI PRADYUMNAMU

BY

PINGALI SURANARYA

V. RAMASWAMY SASTRULU & SONS

292, ESPLANADE,

MADRAS

All Rights Reserved.] 1952 [Rs. 2-0-0


పద్యకావ్యములు

		ప్రతి	రూ.	అ.
గద్యపద్యసంగ్రహము, జ. వే. సుబ్రహ్మణ్యశర్మగారిది.	...		0	12
,, గొర్తిసూర్యనారాయణశాస్త్రిగారిది	...		1	0
గీతమంజరి, చిలకమర్తి లక్ష్మీనరసింహము	...		0	4
చాటుపద్యమణిమంజరి, ప్రథమభాగము	...		1	12
చిత్రభారతము-తరిగొండ ధర్మన	...		1	[illegible]
పన్నపురీవిలాసము	...		0	[illegible]
పన్నబసవపురాణము	...		2	8
పైమినీభారతము	...		2	8
పెనుగొండసమస్యలు	...		0	4
దనరాపద్యములు	...		0	3
దశావతారచరిత్ర, పద్యకావ్యము	...		4	0
ధనాభిరామము ,,	...		0	12
దేశింగురాజుకథ (జంగంకథ)	...		0	8
ధ్రువోపాఖ్యానము, సటీక	...		0	10
బేరిజుపద్యములు	...		0	4
గజేంద్రమోక్షము, సటీక	...		0	10
గణికాగుణప్రవర్తనతారావళి	...		0	4
ఛందోదర్పణము, (అనంతునిఛందస్సు)	...		2	0
నరసభూపాలీయము, సటీక	...		3	0
నలోపాఖ్యానము, సటీక	...		0	12
నాచికేతోపాఖ్యానము, మిక్కిలి మల్లికార్జునకవి	...		1	0
ప్రహ్లాదచరిత్ర, ద్విపద	...		0	8
భోగినీదండకము [illegible]	...		0	2
యయాతిచరిత్ర, పొన్నిగంటి తెలగనార్య	...		2	0
డిటో [illegible]కొండి వ్యాసమూర్తిగారిది	...		0	3

శ్రీరస్తు

ప్రభావతీప్రద్యుమ్నము

పింగళి సూరనార్యప్రణీతము



చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము

1952

All Rights Reserved.

PRINTED BY
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SONS
AT THE VAVILLA PRESS
Madras.—1952.

శ్రీరస్తు

ప్రభావతీప్రద్యుమ్న
గ్రంథవిమర్శనము.

చ. "కవిత యనంగఁ బద్యములు గద్యములు రచియించుటొ కొని భా
షణిలసనంబు, లోకహితవర్తనముం బచరింపఁజేసి, క
న్నవకుఁ నద్దమె ట్లటుల గ్రంథనమశ్కృతి నేర్పు పెంపుగ
బ్రనిమలవస్తుతత్త్వమును భాసిలఁజేయుటగాక యూరయన్."

(చాటుధార.)

సూరనార్యునికాలమునాఁటికి మన తెలుఁగుభాషయందు దృశ్యకావ్యములు లేవు.అన్నియును శ్రవ్యకావ్యములే. ఈతఁడు రాఘవపాండవీయము వ్రాసి తనపాండిత్యప్రకర్షం గనుపఱిచి నాఁడు కళాపూర్ణోదయము వ్రాసి కల్పనాచాతుర్యమును కథా రచనాచమత్కారమును వెలయఁజేసినాఁడు. రెండింటియందు నమఁగూడ దృశ్యప్రబంధమునం దుండఁదగిన లక్షణములు విశే షముగ లేవు; అట్టి కొఱంతఁ బాపు దలంచి యీ శ్రవ్యప్రబంధ మునఁనె దృశ్యప్రబంధలక్షణము లన్నియుం బుట్టించి నాటక పాత్రము లన్నియు నెమటకు వచ్చి నటించినట్లు లీగ్రంథమును రచియించినాఁడు. ఈప్రభావతీప్రద్యుమ్నమున విశేషభాగము సంభాషణ వైచిత్ర్యమే. ఆపట్టుల మనము శ్రద్ధతోఁ బరిశీలించి చదివితిమేని, దృశ్యప్రబంధలక్షణము లెంతవఱ. కిం దిమిడి యున్నవో తేటతెల్లము గాఁగలదు. ఇం దీతఁడు నెలకొల్పిన రంగస్థలముల జాగరూకతతో విడఁదీసి మధ్యమధ్య సందర్భ

ములను విష్కంభోపమున నమర్చుకొని కొలఁదిమార్పులు గావించుకొనినచో, నిది యొక చక్కని నాటక మగును.

ఈ గ్రంథము నందలి ఇతివృత్తము కేవలము కల్పితము వలెనే గన్పట్టును. కాని గ్రంథావసానమునం దీతఁడు చొప్పించిన—

తే. "అఘహరణ హరివంశకథాశ్రయంబు
నాత్మపుత్రగుణస్తవనాంకితంబు
నైన యీకావ్యమునకు మహాప్రసిద్ధి
యిచ్చుఁగావుతఁ గరుణ లక్ష్మీశ్వరుండు."

అను పద్యమునుబట్టి ఇయ్యది హరివంశమునందలి కథనుఁబట్టి వ్రాసినట్టు తోఁపఁదగియున్నది, కాని హరివంశమునం దీకథ గనుపట్టుట లేదు. ఈ కథయందలి ముఖ్యమగుపట్టులన్నియును బరికించిచూచినచో అనిరుద్ధచరిత్రయందలి కథపట్టులే పెక్కులు గానంబడియొడును. ఆయనిరుద్ధచరిత్ర హరివంశములోనిది. ఆకథయందలిశోణపురమే యిందలివజ్రపురము. అచ్చటి పార్వతీవరమాహాత్మ్యమే యిచ్చటి పార్వతీవరమాహాత్మ్యము. అందున్నస్వప్నమే యిందలి స్వప్నము. అచ్చటి బాణాసుర వధయె యిచ్చటి వజ్రనాభవధ. ముఖ్యాంశము లిందుండి గ్రహించి షేక్స్పియరు మూలగ్రంథములలోని కథను దన యిచ్చువచ్చినట్టు మార్పుఁజేసి తననాటకమును రచించి, మూల గ్రంథముసందు లేనిప్రాశస్త్యమును తనగ్రంథమునం దసదృశముగ నెలకొల్పి సరోత్కృష్టముగ గ్రంథమును రచియించినట్టు లీతఁడీగ్రంథమును రచియించినాఁడు. ఈగ్రంథమునం దీతఁడు

మాప్పుకొనిన మాప్పులను బరికించి చూచినచో ఆహా! ఈతని ప్రతిభావిశేషము, సందర్భశుద్ధి, పాత్రౌచిత్యముఁ గుణపోషణము నెంత శుద్ధముఁగను, అప్రతిమానముగను గానంబడును?

ఈ గ్రంథమునందలి కథాపర్యవసానము వజ్రనాభుఁడు అసమానబలపరాక్రమసంపన్నుఁడు పోటురుగలకడ నెక్కడనో గాని సాత్వికభావ ముండదు టరుదు. పూర్వపుణ్యులందఱు బలపరాక్రమసంపన్నులై తామసగుణప్రధానులై వఱిలినవారె. అట్టివా రందఱివలెనే యీతండును దయావిహీనుండగుక్రూరకర్ముఁడు చండశాసనుండు ఎండయును గాలియును గూడ నీతనిపట్టణమున నితనియాజ్ఞ లేక ప్రవేశింపరాదు. బలమున్నది. పరాక్రమ మున్నది. చండశాసనత యున్నది. దయ లేదు. ఇంక నీతనివిజయయాత్ర లెఁతదారుణముగ నుండునో చెప్పఁదలసిన దేమి? రావణుఁడు మున్నగు నిట్టిక్రూరాత్ములందఱికి భగవంతుఁడొక్కటిమాత్రము లేకుండఁబ్రసాదించినాఁడు. వీ మందుఁగా 'లోక్యపరిజ్ఞానము, దూరదృష్టి, దూరశ్రవణము, ఇవిగూడ వీరికడనుండెనా, లోకమంతయును నశించియే యుండును. ఈవజ్రనాభుఁడు ఎదుటివాని మాయమర్మముల నెఱుఁగనివాఁడయినట్టుఖండ్రునిపై నితఁడుదాడివెడలినపట్టున నింద్రుని వంచనావచనములకు లోనయి గొంతవఱకు నాతనియింట విందయియుండి పిమ్మటఁ గొంతకాలమున కెవ్వరినల్లననో యది మోసకృత్యముగా గ్రహించి ఇంద్రునిఁ దూలనాడి, రాజ్యము నాక్రమించుకొనఁ దలంచినాఁడు. దాని కింద్రుఁడు మఱియొక యుక్తినిఁ బన్నఁగా మఱల నావలలోఁ బడిపోయినాఁడు. రాజ్యసంస్థాపన బలపరాక్రమములు గలవారి కందఱికిను, సుకరమే

గాని రాజ్యతంత్రజ్ఞత నైయుంగనివాని కారాజ్యమును నిలువఁ బెట్టుకొనుట సాధ్యము గాదు. అందుచేతనేగదా, అంతటి మేటి మగలైన రాజపుత్రవీరులందఱును రాజ్యపరిచ్యుతిం గాంచినది. మహమ్మదీయరాజ్యము లస్మియు నస్తమించుటకుఁ గారణ మేమి ? ఎవ్వరో యక్బరువంటి మహానీతిసంపన్ను లొక రిద్దఱు వినాతక్కిన మహమ్మదీయులందఱును కేవల లోకజ్ఞానశూన్యులే. ఇట్టివారిని జయింప బుద్ధిబల మే పనిసేయవలయుం గాని, బాహు బలము కార్యకారి గాదు.

బృహస్పతియోచనాసామర్థ్యము ప్రస్తుత కార్యసాధనో పాయమైనది. కాని సంపూర్ణవిజయమునకుఁ జాలినది గాదు. సర్వతంత్రస్వతంత్రుండైన శ్రీకృష్ణుండుగూడ వజ్రపుర ప్రవేశ మునకు మాత్రము మార్గమును గనిపెట్టఁగలిగినాఁడు. విజయ కార్యమున కెన్నియేని సాధనములు గావలయును. అన్నియు నొక్కరికి స్ఫురించునా ? ఒకొక్కబుద్ధి కొకొక్కటి బొడ కట్టును. అందువలననే యిట్టికార్యముల కనేకులు గలసి యోచనఁ జేయవలసివచ్చుచుండును.

ఇంద్రుం డింకొక్కయుపాయమును గనిపెట్టెను. ఇం ద్రునివేగరులు తక్కినయుపాయములను గనిపెట్టినారు. అన్ని యును గలిసినంగాని విజయకార్యసన్నాహము సంపూర్ణమైనది కాదు. ఈ విజయమునకుఁ బ్రధానోపకరణములు ప్రభావత్తీ ప్రద్యుమ్నులు. వారికొండొరులపైఁగలిగిన యనురాగమునకు హైహయనియుక్తియె కారణము. అయ్యది శుచిముఖి పరిముఖ మున నభివృద్ధిం గాంచినది. రావణుని వినాశమునకు విభీష ణుఁడును, శత్రువీరునియం దాతనికుదయమైనభక్తియును గార

ణములైనటుల యిందలి వజ్రనాభవినాశమునకు, రాక్షసకుల మున కంతకును వైరియైన శ్రీకృష్ణుని కుమారునియందుఁ బ్రభావతికి అనురాగ ముదయించుటయే కారణమైనది. వీరిద్దఱును జేజేయొకపక్షమునఁనున్న వారు. వారియనురాగ మభివృద్ధిసేయుటకెంతనేర్పరి యనుసంధానకర్తయై యుండవలెనో యోచింపుఁడు. ఒకవైపున నూయి, ఒకవైపున గోయి; ఒకమూల రాజకార్య నిర్వాహణము, ఒకమూల నాత్మరక్షణోపాయము; రహస్యపరిరక్షణము, ఇన్నియు జరుగుచుఁ గార్యానుసంధానము కావలయు. భారతయుద్ధమున రాయబారము నడపుటకు శ్రీకృష్ణుఁడెంతసమర్థుఁడో, యీగూఢతంత్రనిర్వాహణమునకు మన శుచిముఖి యంతనిర్వాహకురాలు. అట్టి పాత్రనిర్మాణము గావించుటలో స్వభావమున కించుకయైన వెలిగాకుండ తన యాశయమును తుదముట్టించినయనగ్రంథకర్తమేధావిశేష మెంతయును ప్రశంసనీయము. ఈహంససందేశము ఈతనికి నలదమయంతులిద్దఱకు ననుసంధానమును గలిగించిన హంసనుబట్టి స్ఫురించియుండును; కాని అసందేశమునకును దీనికిని ఎంత వ్యత్యాసమున్నది! ఎంతటి రాజ్యతంత్రజ్ఞులకును నిట్టి సందేశము నడపుట దుర్ఘటము. ఒకచోట రాజకీయ వ్యవహారములు చక్కఁబడవలయు. ఇంకొకచోట శృంగారవిషయము లనుసంధానము నొందవలయు. ఒకచోట భీష్మించి మాట్లాడవలయు. మఱియొక్కచోఁ దనయెత్తు తగ్గి ముచ్చటింపవలయు.

ఈకార్యమున కీయొక్కరాయబారము చాలినది కాదు. ప్రస్తుతకాలమునఁ బిట్టలను వేగునడపుటకుఁ దయారుచేయుచున్నట్టును ఆపిట్టలు ఎక్కడకుఁబోయి ఎట్టు లాకార్యము

నడుపుకొనవలయునో యట్లు రహస్యభంగముగాకుండ నిర్వహించుచున్నట్లును సమరవ్యూహతంత్రములపట్టున మనము గ్రంథములం జదువు చున్నాము. ఇంచలి చిలుకరాయబారము గనుంగొనిన నీతంత్రములు ద్యోతకములు గాకమానవు. ఈ గ్రంథకర్త తానొక స్థలమునఁ జెప్పినమాదిరిని మఱియొకచోటఁ జెప్పుటకుఁగాని, ఒకరు చెప్పినమాదిరి ననుకరించి చెప్పుటకుఁ గాని ఇష్టపడువాఁడు గాఁడు ఈతనియపారప్రతిభ యవ్యాహతముగా నవసరము వెంబడిని నూతనసృష్టి యొనర్చుచుండును.

అంతఃపురసమాచారము లాస్థానమున కెక్కరాదు. ఒకరికడ దూతికలుగనుండువా రింకొకరికడ దూతికలుగనుండరు. ప్రద్యుమ్నుఁడొక్కఁడును గార్యనిర్వాహణమునకుఁ జాలఁడు. అతనికి వెసకసాహాయ్యమొండవలయును. ఈసహాయమునకై తక్కుంగల గుణవతీచంద్రమతులఁ గల్పించి వారికి గదసాంచులయం దనురాగ ముదయింపఁజేసినాఁడు. వారికడ వార్తాహారిణిగఁ జిలుక నొకదానిని సృష్టించినాఁడు. ఈచిలుక బుద్ధికిని హంసబుద్ధికిని వ్యత్యాస మెంతయుండునో యారెండు పాత్రములను బరిశీలించి చూచువా లకది విదితము గాక పోదు. చిన్నకు కార్యము సమగ్రముగ నిర్వహించుటకు శుచిముఖిసాహాయ్యమే యవసరమయినది.

ఈవ్యాపారమున కంతకును శుచిముఖియే సూత్రధారి. శుచిముఖికిఁ దెలియనివ్యాపార మేదియు నీపూర్వాహ్ణమునందు లేదు. శుచిముఖి కథారంగమునఁ బ్రవేశింపఁగనే ఇంద్రోపేంద్రులిరువురును వెనుక కొత్తిగిలిరి. ఈశుచిముఖి సర్వరహస్యములను బుక్కిటంబట్టి యొప్పటి కేది యెంత యవసరమో యంతియే గాని

రొక్కుడుగ బయలుగాంచనీయక తనకార్యమును జక్కగ న్నిర్వహించుకొనినది. ఈరహస్యమునం దేది ఱుంచుక యసము యమునఁ బయలుపడినను బ్రధానకార్యమాతకును విఘ్ను మొద వుటయేగాక ప్రద్యుమ్నుఁడును దదనుచరులును గూడ శత్రుని చేతిలోఁ బడిపోయి యుందురు. ఈయట్టిన గ్రంథకర్తయాపాత్ర ములఁ గల్పించిరాయిమాఁద నడిపించెను. ఆనడిపించుటలో అతి నిగూఢము లగువిషయము లను బహిరంగముచేయుచు బహిర్గ తములైనట్టి పాఠకులకును ఆయాసందర్భము నెఱింగినవారికిని దక్కఁ దక్కినవారి కెవ్వరికినిఁగూడ గోచరము గాకుండ సఫలీ కృతప్రయత్నుఁడయ్యెను. సందర్భము లెఱింగిన ప్రభావతిగూడఁ బ్రద్యుమ్నుఁడు వజ్రనాభుని సంబోధించు సందిగ్ధవాక్యముల యితరార్థమును గైకొని డోలాందోళితస్వాంతయయ్యె ప్రాణము లఱచేతిలోఁ బెట్టుకొని శుచిముఖి యభయవాక్యమునఁ గాని తెప్పఱిల్ల లేఁపోయెను. ఎంతటిసాహసకార్యము!

ఈతని గ్రంథముల ముందువ చ్చెడియూహా లెవ్వియో యాతఁడుచెప్పిన: దెలియవలయునేగాని యిది యిట్టి దని యూ హింప మఱి యెవ్వారికిని శక్యము గాదు. ఎంతప్రగల్భులైనకవు లైనను దక్కినవారియూహా లీత నిగూఢములు కావు వారు ముందువేయఁబోవు ఎత్తులు కొంచెము దరిదాపుగఁ జదువకుండ నూహించి చెప్పవచ్చును. ఈతని వట్లు కావు

వంచకవేషములు పసుచరిత్ర, మనుచరిత్ర, ప్రభావతీ ప్రద్యుమ్నము ఈమూఁడిటను గూడ నున్నవి. మొదటిదాని యందలిమోసము ఎంతకప్పిపెట్టినను దాఁగినదియొకాదు. రెండవ

గ్రంథమునం దొక్కసందర్భమున గ్రంథకర్త యొదుటివారి కన్నులు చేతితో మూయవలసి వచ్చినది.

ఈకావ్యముసం దన్ననో! అందఱును గన్నులు తెఱచి కొనియే యున్నవారు బహిరంగముగ మాటాడుచున్నవారు. హృదయభావములు వెల్లడి యగుచున్నని. అన్యులెవ్వరికిని దెలి యుటలేదు. గోచరమయిన నగుటలేదు. పట్టువడుటకు మార్గ మును లేదు. ప్రతిసృష్టి యన నిట్లుండవలదా? పేక్స్పియరు (Twelfth Night) ద్వాదశరాత్రియామినియందిట్లేఆడుదానికి మగ వేషమువేసి భ్రాంతిం గొల్పినాడు. అదియు నిట్లే యెంతకొట్టు కొనిన నెవ్వరికిని బట్టువడినదికాదు, కాని దానికిని దీనికినిఁగూడ గొంత వ్యత్యాసమున్నది. ఇది కేవలనటవేషము. అందలి దట్టిది కాదు. మోహాసందేశమునకై విశ్వాసపాత్రుఁ డొక్కఁడు వార్తాహరిగఁ బనుపఁబడినవాఁడు. అచ్చట ననుమానించుట కైన ననకాశము లేదు. ఈగ్రంథమునం దట్టి యవకాశము లేక పోలేదు. ఆయవకాశను చిక్కకుండుటకు వ్యూహాతంత్రము లందు బుద్ధి పోకుండుటయే కారణము. దీనికిఁ గలుగుపద్ధంకు లన్నియును మొదటనే తొలఁగించి తా నేర్పఱచినపఱు గు విడిపోకుండఁజేసినాఁడు. భ్రాంతిచ్యుతులం జేయుటయుఁ దిట్టి నేర్పుండవలదా?

కార్యము సమకూర్చినాఁడు. ఎట్లు? దొంగనుకన్నమఁడఁ బంపి గుహ్యమున రప్పించినాఁడు. ప్రద్యుమ్ను ని పోయిన మార్గ మునసే రప్పింపక వేఱొండుత్రోవ నేల రప్పించె? కార్యసాధన మామార్గమునఁగాని కాదు గనుక నట్లుచేసె నందుకా? కార్య సాధనమున కిది యుపాయమె కావచ్చుంగాని, ప్రద్యుమ్నుఁ

డట్లు చేయకున్న అతని యుదారభావములకును, అతని సాహస గాంభీర్యములకును, ఎంతటిలోటునచ్చునో యదిపరికించి చూచి నారా ? రాకపోకలకుఁ ద్రవ్వించుకొనిన సొరంగము లట్లె యుండిన నుండఁగిండు. యుగ్మము తటస్థమైనప్పుడు పరాజ్ముఖుఁడై పెడదారిం బోవుట వీరునకు లక్షణమా ? ఈతఁ డెట్టి వీరుఁడు ? పిఱికికిండ లేని బిరుదుమగఁడు. అట్టివాఁ డెంతటిప్రతి వీరుఁ డడ్డము వచ్చినను జావనైనఁ జచ్చుఁగాని వెన్నిచ్చి పఱచునా ?

కని యీతనివిక్రమము నిట్లు వర్ణించినాఁడు.—

చ. భిసురధరుండు చక్రియును బెట్టుగ దీర్ఘ విచార మింత్రచే
యుదురఁట దైత్యుఁ డెంత బలియుండొ కదా యను క్రోచవార కి
ట్లుదటున వానిఁ ద్రుంతు నను నొక్కని బంపిన నంటిచాలదే
యిది నెఱవైనబంటుతన మిట్టిది నీక దగుం గుమారకా.

ఉ. కయ్యపువేడ్క రేచుకొని క్రమ్మెడు తమ్మెదిరించి యేమియున్
డయ్యక కొంతసేపు పెనుఢాకను జేతులకాఁటినిల్చినా
డెయ్యెడఁ బోటుబంటునకు నెంతయుఁ గొతుకకారిగాఁడె నీ
నయ్యసురేంద్రుతోడి యని కాస యొసర్చుట యుక్త మెన్నఁగన్.

ఆ. తమకుఁదామె ప్రల్లదంబునఁ బనిలేని, కయ్యమునకుఁ జనరు గాని తగిన
దురములైన దివ్వురుదురు తమయంతన, పిఱికికండ లేని బిరుదుమగలు.

అట్టిప్రద్యుమ్నుఁడు కన్నమున పోయినాఁ డని చెప్పుట కన్న విసమగువాక్య మొక్కటి యుండునా ? ప్రభావతి పతి భక్తికిని, పితృభక్తికిని నిదానమయిన సచ్చరిత్ర. అట్టి యాపె ఉభయులకును గయ్యము లేకుండఁ బోరాడు తెన్నునకయి

యెంతయో యత్నించి కానక, మూల మున్న ఖడ్గమును దానె కొనితెచ్చి యిచ్చినది. ఈ క్రిందిపద్యమున్ జూడుఁడు.

చ. అని తమఁగూర్చి దానవకులాగ్రణిపైఁ దెగలేని చింత సే
యు నధిపుఁ గోటలగ్గలకు నుగ్రత డగ్గఱు భూరిసైన్యఁ దం
డ్రినిఁ బరికించి యింతి విభునిం దము గాచికొనంగ వేఱ లో
ఏ నెమకి కాన కంతఁ బితృవత్సలభావముఁ బాఱనూకుచున్.

ఈపై మార్గముగాక ఆనీరున కనురూపంబయిన మార్గము మఱియొక్కటి యెవ్వరైనఁ జూపుదురా ?

ప్రద్యుమ్ను నియంతఃపుర ప్రవేశము కేవలమును స్వభావ విరుద్ధముగ నున్నదేమి ? ఇంక గత్యంతరము లేక సూచనార్థ్యఁ డట్లు వ్రాసె నందురా? గత్యంతరము లేకపోలేదని చెప్పుటకు గదసాంబుల ప్రవేశము నిదర్శనము లేదా? అచ్చటఁ గలిగిన మార్గ మిచ్చట యేల లేకపోయినది? "గదసాంబుల ప్రవేశము ప్రద్యుమ్న ప్రవేశానంతరము. ప్రద్యుమ్ను నంతటిసమర్థుఁడు అంతఃపురమునఁ దున్నాఁడు గనుక నట్టిమార్గము పొసంగెను. లేకున్న రహస్యభంగ మయిపోవు" నని చెప్పుదురు కాఁబోలు? రహస్య భంగము గుటకు బూర్వమునకును బరమునకును భేదము లేదు. అట్టి రహస్యములు నిగూఢములుగా నుంచుటకు అంతఃపురపరిచారికలసహకారము లేకుండ నిట్టికార్యము లెప్పుడును బొసంగనే పొసంగవు.

చ. అరయఁగఁ దల్లి కక్క చెలియండ్రకుఁ దక్కను గల్గినట్టిచు
ట్టరికము వారికిఁ స్నేరయు డాచురహస్యము లీనిజాంతర
స్మరవికృతిప్రవర్తనల మాటలు వీని వినంగ నాప్తలై
పరగెడు నెచ్చెలుల్ చెలికిఁ బ్రాణము లిచ్చిన నప్పు దీరునే.

అను పద్యమునుబట్టి, రాగవల్లరి మున్నుగాఁగలయంతగ పురపరిచారికల కందఱకును ఈసమాచారము మొదటినుండి యును దెలిసినవిషయమె యనునది పాఠకులకందఱకును గ్రాహ్యమే. అందువలన రహస్యపరిరక్షణ కేలోటును గలుగ లేదు. ఇంక స్వభావవిరుద్ధప్రవేశ మేల యందురా? ఆకాలపు గవులకును బాఠకులకును స్వభావవిరుద్ధకార్యములయినను అద్భుతరసాపూర్ణము లయినంగాని సంతోషదాయకంబులు గాకుండెడివి. షేక్స్పియరువంటి మహాకవిగూడ నీస్వభావ విరుద్ధ కార్యములఁ దననాటకపాత్రమున కలవరించి యున్నాఁడు. ప్రద్యుమ్నుఁడు మాయావి. 'నహి మాయాయా అసంభావ్య మస్తి' యను సుక్తి నొసంగి అతనికి మాయానటనలయందుఁ గలసామర్థ్యమును గనఁబఱిచినాఁడు. అట్టి యద్భుతము లా కాలపువారలకు వింతగాఁ గనఁబడునవిగావు. అంతియొగాని యిట్టి యద్భుతకల్పనల నలవరించిన సూచనార్యున కీమాత్రపు మార్గాంతరము దొరకినది గా దనుట కేవల మసంగతము.

ప్రభావతీప్రద్యుమ్నుల విరహావస్థల వర్ణించఁబట్టున మఱియొకవైచిత్ర్యము గనందగు. ప్రభావతీవిరహవేదనకుఁ గారణము కనుకలి. ప్రద్యుమ్ననకు వినుకలి. ప్రభావతికిఁ జిత్ర పటమునను జూచుటతోడనే కుతూహలము ప్రారంభమయి అయ్యది క్రమక్రమముగ విరహవేదనగ మాఱి. ప్రాణాపాయ మునుగూడ దెచ్చునంతటిది గ్రొనది ప్రద్యుమ్ననకుఁగూడ నంతియావస్థ యిట్టిదియొగాని ప్రథమావస్థయుం దిరువుర స్థితికి నెంతయో వ్యత్యాస మున్నది. ఈవ్యత్యాసమునకుఁ గారణ మేమియో యూహింపవలసియున్నది. ప్రభావతికి ప్రథమావస్థ

యందే ధైర్యసంచలనము. ప్రద్యుమ్ననకు శుచిముఖివర్ణన పూర్ణమయి యాసందేశహారి పోయినవెనుకఁగాని అట్టిది సంప్రాప్తమైనది గాదు. దీనికిఁ గారణములు రెండు. శ్రవణసాహాయ్యమునకన్న, ఈక్షణసాహాయ్యమున, వస్తుగుణాగుణములు శీఘ్రతరోద్యోతకములు. అందువలనఁ బ్రభావతికి శీఘ్రముగ మనస్సు చలించుటకును, ప్రద్యుమ్నున కట్టిది కలుగకుండుటకునుఁ గారణ మైనది. అదిగాక ప్రద్యుమ్నుఁడు ధృతిమంతుఁడు. ధృతిమంతునకును వీరునకును ధైర్య మొకపట్టునఁ జెదరరాదు. వీరుల మనస్థైర్యము లోకపట్టునఁ జెడక నిలుచునట్టివి గనుకనె వా రేకార్యమునందును నిశ్చలులై నిల్చుటయును, అయ్యది పూర్ణముగావించుకొనినంగాని అందుండి మనస్సును గదలి రానీయకుండుటయును, గాంచుచున్నారము. ఏవీరునైనను జూడుఁడు. ఇట్టిధృతిరాహిత్య మెచ్చటనైన నున్నదేమో? ఇది రెండవకారణము. ఒకసారి యాతడు వినిన సంగతులన్నియును మనస్సున కెక్కినవి. మననము ప్రారంభమైనది. ప్రస్ఫుటమైన యనురాగ మంకురించినది. అప్పటనుండి ప్రభావతికివలెనె అతనికి సివమెత్తినది. ఉభయులకును దృఢ మోహము మనస్సున నిలిచి యింక మృత్యువే శరణ్యముగా నుభయులు నెన్నుకొనిన పిమ్మటవారియుభయులకును మైత్రిసంఘటిల్లినది. స్త్రీలధైర్యము పురుషులధైర్యముకన్న నధికమయినది. సఖీజనస్వభావం బెంతటి మన్మథబాధాసమాధీనం బైనను గర్తృపక్షావలంబి గాదు. అట్టి పక్షం బెల్లవేళల పురుషస్వభావంబు ననుసరించియుండు. అట్టిచో నియ్యెడ విరుద్ధధర్మాచరణము గానంబడినది. దాని కేమికారణము? 'భావన చేసిచూడ క్షణభంగుర మింతులతాల్మి కల్మి వా,

తావిలపల్లవాంచలహిమాంబుకణంబును నంతకంటె మేలు' అని కవియే దాసిని ప్రత్యక్షీకరించి యున్నాడు. ఒకసారి స్త్రీల మనంబు నందలి ధృతి తగ్గెనా, అందువలన నెంతటి విపరీతములైన నుత్పన్నము లగు. వారియెడ సాహసము హెచ్చు.

ఇంకొక్కటిఁ గూడఁ బరిశీలించి చూడవలయు. ప్రద్యుమ్ననిఁ గూర్చి ప్రభావతికిఁ జెప్పెదుపట్టున, నామె నూరించి యూరించి చెప్పుటకును, ప్రశ్నవేయుటయే తడవుగఁ బ్రద్యుమ్ననికడ కథ యంతయును నేకరువు పెట్టుటకును, కారణమును తెలిసికొనవలయును. స్త్రీలకు స్వాభావముచేతఁ జాపల్యము హెచ్చు; చాపల్యమువలనఁ గలిగినయేభావము గాని స్థిరముగ నిల్చి యుండదు. అందువలన మనస్సును గట్టిగఁ బట్టిచూచినచో గాని, అది యెంతవఱకు స్థైర్యముగ నుండునో తెలియఁబడదు. ఎవనికి గాని, విశ్వప్రయత్నముమీఁద లభ్యమైన పదార్థమునందున్నంత ప్రీతి, అప్రయత్నలబ్ధపదార్థముమీఁద నుండదు. ఏ పదార్థముగాని మనకుదూరమునందున్నది యని యనుకొనినంత వఱకును దానియందు మన కభిరుచి హెచ్చుగా నుండును. మన మనుకొన్నవి హెచ్చయి దానియందె, తదేకధ్యానము కలిగినచో అయ్యది హృదయస్థమయి యూఁడఁబెఱికివలయునన్నను నూడి రానంతటివినోదిశ్చలత యేర్పడును. ఇట్టిపరీక్ష చపలచిత్తలగు స్త్రీలయం దెక్కుడుగ నావశ్యకము.

ఇది మోహపరీక్షకే యుద్దేశింపఁబడినట్లు కవియే యీ క్రిందిపద్యముల వ్రాసినాఁడు:—

చ. అది తలపోసి కుందఁదగు నా యదునందనునందు నున్నసా
మది తెఱఁగుర్ జగజ్జనని మాటలు జెప్పఁగ విందు శంకచే

నెదు పురుషాంతరానుమతి చేకుఱునో యని నీకు నింక నా
హృదయముఁ గానఁబడదే నెఱిగింతుఁ బ్రతిజ్ఞయొండీకన్.

చ. మదితమిఁజూడఁ గొన్ని వెడమాటలు పల్కితి...:...

ప్రద్యుమ్నుఁడు రాజకుమారుఁడు పురుషుఁడు వ్యవహార జ్ఞుఁడు. అట్టియాతఁడు చపలమన తనమనస్సు బైట. బెట్టువాఁడు కాఁడు. కార్యమనుసంధానముగావలయు. తాను వార్తాహరణ కృత్యము పూని యున్నది. ఆకృత్యము నెఱవేఱుట 'కెప్పటి కెయ్యది ప్రస్తుతమో అప్పటికామాట' లాడవలయు. శుచిముఖి కడనున్న కార్యసంధానవిధానతత్పరత్వమును, నెదుటి హృదయ మర్మము లెఱుంగు నేర్పును, మఱియొకరికడ లేవు. అందువలన శుచి ముఖి తనకార్యము నిర్వహించుకొనుటకై తానే అప్రస్తుత ప్రసంగము గాకుండఁ జక్కఁగ సమయము గనిపెట్టి ఆమె రూప లావణ్యాదులనభివర్ణించి యాతని మనస్సున కెక్కించినది. అతని మనంబు బయటఁ బెట్టుకొనకుండుటకుఁ గారణములు రెండు. మొదటిది శుచిముఖి పేరఁ బనిచినయుత్తరంబున నిట్లు వచియింపఁ బడి యున్నది.

సీ. ప్రభ్రభావతిఁ బలుఁదెఱఁగులనీవు, వచియింప నపుడు నిర్వచనవృత్తి
నేనున్కి కల్లగుట్టింతియె కాని.....

రెండవది యాతని స్వగతవాక్యంబున నిట్లు జెప్పుకొని వలపోసి నాఁడు.

చ. ఇది పడిలంబుగా నడుగ కే నపు డడక్కట! కోర్కిదాఁచి న
ట్టి దొరతనంపునీటు ప్రకటించితిఁ బాపపులజ్జ నన్ను నో
రదిమె నసాదరంబు తెఱఁగై యది హింసికిఁ దోఁచెనేమొ ని
ల్వ్వద మఱి యించుకైన గఱువ ల్చవిగానికథ ల్వ్వచింతురే.

ప్రద్యుమ్నునకు ఆతనిమాయానటనలమూ లనుగాని ద్వారకానగరప్రవేశము గలుగదు. ఆతడు వృత్తిచేత వేషధారి గాడు. పుట్టుకచే రాజకుమారుడు. అట్టి యాతడు లోటు పాటు లేనియు లేకుండ బ్రతుకులకుఁ దన యాంతరోద్దేశము లేనియును నెఱుకపడనీయకుండ, కేవల మదియే వృత్తిగాఁగల నటుఁడు ప్రవర్తించినటుల ప్రవర్తించి విజయము నందినాఁడు. ఇయ్యది కేవలమును గథాకావ్యనిర్వహణమునకే కల్పింపఁ బడియెనో సూత్రనాట్యనిప్రద్యుమ్నుఁడే ఇట్టివాఁడో మన మూహించి చూడవలయు. ప్రద్యుమ్నపాత్రప్రవేశము మన కెట్లు జరిగినది ? అశ్వమునెక్కి కందుక క్రీడ సేయుతఱి ఆతఁడు మనకు రంగమునఁ బ్రథమమున నగపడినాఁడు. ఆక్రీడావిశేషసమ యమునఁ గవి యాతని వర్ణించివర్ణననుబట్టి యాతని కెట్టి శరీర లావున మున్నదో ఆయాఁవిద్యాలయం దతని కెంత నేర్పు గలదో యెఱుకపడుట లేదా? ఆతనియుత్తరప్రవర్తన కీపూర్వరంగ ప్రవర్తన మెంతయును సమంజసముగ లేదా? అదియునుం గాక శ్రీకృష్ణుఁడు ప్రద్యుమ్నుని వర్ణించుపట్టున

చ. "బలవిభవాభ్యోభితుఁ డభంగురశౌర్యధురంధరుండు కా
వలసిన మాయలు న్దినిజవైరులకంటెఁ గరంబు నేర్చు...——"

అని చెప్పియున్నాఁడుం ముందు తనపాత్రమున కెట్టిప్రవర్తన మలవరిచి నెంచెనో యందునకుఁ దగిన యుపపత్తి ముండుగనే గల్పించి మొదటినుండి చివరవఱకు నాతనిప్రవర్తన మంత యును సరసముగ నిలిపికొని వచ్చినాఁడు.

మొకట శుచిముఖి యాతని సందర్శించినతఱి నెంతయో గుట్టుగ నుండి తనమనం బేమియు నెఱుకపడనీయక అందును

గూర్చియొక్క మాటయయిన నాడుటగాని యేదయిన నడుమ నొకప్రశ్నసేయుటగాని లేకుండనుండి యెంతయో బెట్టుగనున్న యాతఁడు, రెండవసారి శుచిముఖి యాతని సందర్శించినపట్టున మొదటిధృతియంతయును సడలవిడిచినాఁడు. ముఖవైఖరినిఁ బట్టియు మాటలధోరణినిఁబట్టియు మనుజులహృదయమును గనిపెట్టఁగలిగినశుచిముఖి యాతనియాంతర్యమును గ్రహించి యింక ముందటివ్యాపారమున మునుపటివలె నాతనికి ఆను పానులఁ జెప్పక యావిషయమున ముభావముగ నుండెను. అంతఁ బ్రద్యుమ్నుఁడు వజ్రపురప్రవేశమునకు మార్గ మరయఁ దొట్రుపడుచు అది నీవే చెప్పి పుణ్యముఁ గట్టుకొను మని శుచిముఖిని బ్రతిమాలుకొనియెను. ఈరెండుపట్టులను వినియోగపడిన కవియొక్క మేధావిశేషమును గాంచితిమేని, ఆతఁడు పాత్ర ములస్వభావగుణపోషణమునం దెంత సమర్థుఁడో యెఱుకపడక మానదు. ఆంతరంగికమర్మముల వర్ణించుపట్టున తనకున్న నేర్పునుపమానము. ఈతఁ డెంతసేపువర్ణించినను హృదయభావములును అందు నిమిషనిమిషమునకును గలుగుచుండు మార్పులును తత్సంకీర్ణభావములును దారతమ్యభేదములతో సీపశ్తైనను వెలివోకుండ నిలుపుకొనివచ్చుచు నం దత్యంత కుతూహలుండై మెలంగు.

ప్రద్యుమ్నుఁడు శుచిముఖికి వ్రాసిన యుత్తరములోని యీక్రిందభాగమునుబట్టి అతఁడు ప్రభావతీరూపము నెట్లు మనంబున నిలుపఁగలిగెనో అయ్యది యేగతి నాతనిమనంబున కెక్కెనో తెలియఁగలదు.

"ఆయింతియంగము లెప్పు యెట్లు చెప్పి, తవియెల్ల నట్లు నాయాత్మఁ దద్దయుఁబడి యచ్చున నద్దిన ట్లమర నఁటి, మలిచినగతిని మిక్కిలి దృఢత్వముఁ జెంది స్వగుణసంపద్దారవమున నేమొ, యూఁది బడలించుచున్నవి యో మరాళి."

అను నీపై వాక్యమును నీక్రింది పద్యములను

శా. ప్రద్యుమ్నుండు ప్రభావతీరుచిరరూపబ్రహ్మముక్ హంసయో
షిద్యాథార్థ్యధురీణవాగుపనిషత్సిద్ధాంతమార్గానుసా
రోద్యత్ప్రజ్ఞను బల్మి ఱుక్ మననసంయుక్తంబు గావించుచుక్
హృద్యంబై యది యంతకంత కలరక్ నిల్పెం గడుం జిత్తమున్.

ఉ. ఉద్యదపేక్షపక్షివనితోక్తులవెంబడిఁ జంచరీకచం
ద్రాద్యుపమానశోభకు సహస్రగుణంబుగ హెచ్చఁ గేశవ
క్రాద్యఖిలాంగలక్ష్మి మది కఁదినయంతయునుక్ నయించి యా
హృద్యతరాంగిమూర్తిసొబ గెల్ల నొకింతగఁ జూచు నాత్మలోన్.

చ. మదిగొనినంత మేరయును మాన కతం డుపమానకోటియై
ప్పిద మఖిలాబు నిట్లు గడుఁ బెక్కుమడుంగులుగాఁ దలంచి త
త్తదవయవత్వసస్థితికి దార్వఁగ నమ్మదిరాక్షిరూప మె
య్యది యదియే కనంబడియె నచ్చపుబుద్ధికి లే వగమ్యముల్.

తత్పూర్వగాథయును సమన్వయించి చూచితిమేని మన మెన్నఁ డును కని యెఱుంగని వస్తువు నెట్లు శ్రవణమూలమున మనస్సు నకుఁ దెచ్చుకొని తద్రూపమును జూడ సమర్థుల మగుదుమో అయ్యది దృష్టాంతపూర్వకముగ వీకథపట్టున మనకుఁ జూపి నాఁడు. ఇంచు శ్రవణ మనన నిదిధ్యాస ధ్యాన ధారణ సమాధుల నన్నిటిని వివరించియున్నాఁడు.

ఈకవి ప్రపంచమునందలి మనగిప్రకృతులను అందలి వ్యక్తాభ్యాసములను ఎంతచక్కగాఁగనిపెట్టెనో యిం దీతఁడు వర్ణించినప్రభావతీరాగవల్లరులహృదయవర్ణనమునఁ బట్టియును,హాంస శుకములప్రవర్తనమఁబట్టియును గనందగు.

రాగవల్లరి మంచిప్రౌఢ. ప్రభావతినుఁబు తనరహస్యంబులను దాఁచఁగలిగినది గాదు. శుచిముఖితోడ ప్రథమప్రసంగమున వారిరువురును ముచ్చటించిన ముచ్చటలనుబట్టి వారిరువురి ప్రౌఢతాప్రౌఢత లెట్టివో తెలిసికొనవచ్చును. వారి కదియె ప్రథమపరిచయము. శుచిముఖికిఁ జెప్పినదెల్ల వారిద్దఱును గలిగిన వివాదాంశమునుగూర్చి యొక్కింతయాగడ. ఆయాగడ చెప్పినంతమాత్రమున సబ్బిపోయి—

శా. ఏమేమీ యిఁక నొక్కమాటు చెపుమా యీ వున్నరూపి ట్లయో
యేమైనం గలనో విభేద మిట ర మ్మాక్షింపు మింకన్ వచ
స్సామర్థ్యం బరయన్ మహోత్మవని యస్మద్బుద్ధికిం దోఁచె దా
హా మాభావముఁ గానలేవె మదిలో వాంసీ భయం బేటికిన్.

అని దాని యానుపాను లరయకుండఁ దనహృదయమును జూపి విడచెను. శుచిముఖినటనలఁజూచి యామెకు మహోత్మగాఁ దలఁచెను. రాగవల్లరి రాజపుత్రిక బేలవడుచున్నది యని కనిపెట్టి యది మఱుఁగువడఁజేయఁ బ్రసంగమునకు దింపి, అయ్యది పన్ని దంబునకై యడిగిన ప్రశ్నమని మాటువఱుపఁ బ్రయత్నించెను.

వనవిహారము సేయుచు సహజముగ మృదుమధురంబులుగఁ బలుకుకోయిలపలుకులు తనప్రాణసఖికి విరహవేదనఁ గలిగించుచున్న వని యెంచి, కేవలనిద్రాక్షీణ్యాచిత్తంబున సురులొడి

పత్నులబోధింపఁ జూచిన రాగవల్లరిహృదయమునకును, జిలుక
యీ యురులలోఁ ;జిక్కుటయె తడవుగ సంభ్రమంబున దిగ్గున
లేచి దయాకులంబగు మనోవృత్తిని ఆపిట్టకేమియు నపాయము
రాకుండ నదల్చిన ప్రభావతీహృదయమునకు, దయాళుత్వ
మున నెంత యంతరమున్నదో వ్యక్తమగుచునె యున్నది; కాని
యయ్యది వారివారియంతరభేదముల కనురూపం బగుచునే
యున్నది. ప్రభావతి నాయిక. కరుణార్ద్రహృదయ. చెలుల
కృత్యము తమప్రభుకుమారికల మనస్సునకు వచ్చునటుల భక్తి
పూర్వకంబుగఁ బరిచర్యచేయుటయె. అదియె వారివిధ్యుక్త
ధర్మము. వీలినవారు నియోగించినపనులు వారి కుపకారకము
లుగఁ జేయుటయెగాని అందలి మంచిచెడలకు విచారించుటకు
భృత్యుల కవకాశము లేదు.

చిలుక మొదటినుండియును జంద్రప్రభాగుణవతులయొద్ద
నుండు వినోదపు నెచ్చెలి. వారి యన్యథవేదనఁ జూచి సహింప
లేక ద్వారకాపట్టణమునకు వారిప్రియుల నరసి రాయబారము
నడపుటకై బయలుదేఱినది. దారినేపోయి దారినేవచ్చు స్వభా
వము గలది. కంటిలోనుండి ముక్కులోనికిని, ముక్కులో
నుండి కంటిలోనికిని వచ్చెడు ప్రాణ దాసియొద్ద లేదు. కారుణ్య
పరిణతత్వమున వజ్రనాభునివార్తాహరణకార్యంబుఁ గైకొని
యెన్ని యెో పాట్లకు లోనయి తుదకుఁ బ్రాణాపాయంబు రా
నేలినవారి రహస్యములన్నియును వెలిపఱుప వలసిన దయ్యెను.
వైవనియుక్తిచే శుచిస్మిత వారి కనుకూలించు దూతికయైనదీ
కాని లేకున్న వారిపని యధోగతి పాలు కావలసినది గద!

చేతకానివారలు తమయాయమునకు మించిన పనులను జేకొనిన నిట్లైయుండును. శుచిముఖికినిఁ దీనికినిఁ గల వ్యత్యాసమిందునఁ జూడందగు. ఈచిలుక తనసామర్థ్యం బితమాత్రంబ యని తాను పూర్ణముగ నెఱుఁగును. ఆనుపాను లరయనలచు ను నను కుతూహాలము గాని శక్తిగాని దానియొద్ద లేదు. దీనిహృదయమ్ము ప్రద్యుమ్ను నిప్రార్థనావచనంబునకు లోనయి వార్తాహరణకార్యంబున కాతనిపని యెఱుంగకుండ నె గడంగు టలో విదితమగు.

గీ. "నవనిధానములకు దవిలి యిచ్చినట్లైన
మెడలమీఁదఁ గత్తి యిడినట్లైన
జాల రనఘచరితు లేలినవారిర
హస్యభంగమునకు ననుమతింప."

అను వాక్యమునందు దానిస్వామిభక్తి వెల్లడి యగు చున్నది.

ఇంక నీకథాపాత్రముల కన్నిటికిని నాయకమణి యైన శుచిముఖిపాత్ర మెంతచక్కఁగనర్ణింపఁబడియెనో దానినొక్కింత చవిఁ జూతము. సందర్భానుసారముగ నీపాత్రమునుగూర్చి యచ్చటచ్చట నొకింత ముచ్చటింపఁబడియెను. ఈ పాత్రము యొక్క గుణాగుణములను విమర్శించితిమేని కవియొక్క అపార శాస్త్రసాంగత్యము, పాండితీవిలసనము, రాజకీయకార్యధౌరం ధర్యము, సమయోచితసంభాషణావిశేషము, కార్యసంధాన విధానతత్పరత, స్వామిభక్తి, వినయవిధేయత మున్నగుసల్లక్ష ణములెల్ల వెల్లడి యగునుఁ; ఇంద్రోపేంద్రులకడ శత్రువిజయ మునకు వ్యూహాతంత్రనిర్మాణము, ప్రభావతీరాగవల్లరులకడ

విస్రంభసంభాషణాము, వజ్రనాభునిచెంగట శాస్త్రప్రశంస, ప్రద్యుమ్ననికడ ఆత్మకార్యసంధానసదుపాయము, చిలుకను బట్టి తెచ్చుసమయమున దేశమున నెక్కడ నేమూల నేది జరుగు చున్నది యో వానియానుపానులు నెఱుఁగపలె ననుని నిచ్చ, ఎల్ల పట్టుల ఎక్కడ నెంత యొంత యుచితమో యంతమాత్రమె దానిని బహుళపుచ్చు చుండుట, సర్వమునాకళించి యుండుట, విదితం బగుచుండు. ఈపాత్రమునందు సంస్తుతిపాత్ర మైనవిష యములు కవి యీక్రిందిపద్యమున నొప్పించియున్నవాఁడు.

చ. శుచిముఖి యంద్రు దానిని వచోనిపుణత్వమునందు సత్కథా
రచనలయందు నీతివిధురత్వమునందు బహుశ్రవావలో
కచణతయందు నెందు సరిగానము దానికి వేయ నేల దా
నిచతురతావిశేషములు నీవె కన న్వలయు న్మహాత్మకా.

ఇందలి ప్రతివిషయమునకును గ్రంథము నుండి పెక్కు దృష్టాంతములం జూపవచ్చు. ఇంత "కతరాజు" మఱియొక్కఁ డును గనుపడఁబోఁడు. మంత్రికుండవలసిన లక్షణము లన్నియు శుచిముఖికడ నున్నవి. ఈపేరు నుడిసిననోట మహామంత్రుల మనువారినామము నైన నుచ్చరింప ననువు గాదు. బృహస్పతి వంటివానికి స్ఫురింపని విజయోపాయములు దీనికి స్ఫురించినవి. ఇంద్రోపేంద్రులు విజయసాధనమున కీమార్గ మనుపచరించుననని మాటమాత్రము చెప్పిరిగాని అవి జరుగు నుపాయములన్ని యును మనశుచిముఖి తనమేధావి శేషమునఁబూహించి కార్యము నిర్వహించినది. దీనికిఁ గల సమయస్ఫురణకు మితి లేదు. కొన్ని చోట్లవచనవక్రత. కొన్నియెడలమర్మరహితమగుసంభాషణము.

కొన్నిపట్టుల·గంభీరభావములు. కొన్నిచోట్ల సూచ్యార్థసూచ
నలు. కొన్నిస్థలముల విఱలీకృత వర్ణనావిశేషములు. కొన్ని
సందర్భముల మూకీభావము. ఇన్ని చతురతావిశేషములు గల్గి
యొక్కడ నెట్లు నటింపవలెనో అట్లు నటించి సకలకార్యము
లను సాధించి దిట్టతనంబున మెలంగినది. సరసత్వమున ప్రౌఢ.
"సకలకళలసడిసన్నులచదురులప్రోదిచేఁగినది."ఎంతటివారినైన
నిమిషములో వశముచేసికొన నేర్పుఁ గలది. మాటలలో శుచి
ముఖిని గెలువ నెట్టివారికిని నశక్యము. "చెప్పి వేఁడికొనక
నేపనికిని నియ్యకొనునది కాదు.". ఎవరెంత తనతోడ మనసిచ్చి
మాటాడుదురో తాను వారితో నంతమాత్రమే ప్రతి
భాషణమాడు. ప్రౌఢ. దీనికెటుంగరానిసఖీఫర్మంబు లేదు. అఖిల
విద్యలు దీనికిఁ గరతలామలకములు. దీనిమనస్సున కేకార్య
మును అసాధ్యమని తట్టనైనఁ దట్టదు. చిలుకను బట్టితేఁగలవా
యని ప్రభావతి యడిగిన "అయ్యది చిక్కువడ కెంతదవ్వు
పాతెడు కూడఁజనిపట్టితెత్తు" నని ప్రతివచనం బిచ్చి నోటనున్న
మూట నోట నుండఁగనే దానివెన్నంటి చనియెను. సమర్థులగు
వారికసాధ్యమగు కార్యము లుండవు.వీరాధివీరులన నట్టిపారతె
కదా? ఐరోపాఖండమునంతను గడగడలాడించి రావణా
సురునివలె దేశమెల్ల నొక కడకుఁదెచ్చిన "నెపోలియన్ బోన
పార్టు" నిఘంటువునుండి అసాధ్య మనుశబ్దమును దీసివేయ మన
లేదా? మనవేదాంతశాస్త్రజ్ఞులును దీనినే యుద్ఘాటించెదరు.
"భావనయె ప్రధానంబెట్టిపట్లనరయ" నని దానినే యీకవియు
ననువదించి యున్నాఁడు.

శుచిముఖి యెదుటివారి రహస్యము లన్నియుఁ జేతఁబట్టి తనకార్యము సాధించుకొని తనమర్మముమాత్ర మెదుటివారికిఁ దెలియకుండఁ గాపాడి కడుసౌమ్యభావమునఁ బ్రవర్తించినదిట్టి. రాజ్యతంత్రజ్ఞులు తమకెవ్వరితోడ నేమిపని యెంతవఱకున్నదో దానిని మించి మఱియొక్కమాటైన మాటాడఁ జాలరు. శుచిముఖి తనదౌత్యవిషయిక మగు రహస్యకృత్యమును ప్రభావతి కెన్నఁడును తెలిపి యెఱుంగదు. ఎవ్వరితోడ నెప్పు డేవిధమున సంభాషింపవలెనో అయ్యది యీహాంస యెఱింగినట్లు మఱి యెవ్వరు నెఱుంగరు. ప్రద్యుమ్ను నికడ వినయవిధేయతాపూర్వకముగ, ప్రభావతీ రాగవల్లరులతో వక్రభాషణముల, చిలుకను బట్టి రహస్యములఁ జెప్పించునపుడు బెదరింపుమాటల, వజ్రసాభునితో సరసగోష్ఠిసలుపునెడ "నిట్టటు గ్రుక్కటొక పనిలేనిపునగ పదము లిడక" శాస్త్రప్రసంగంబున మృదుమధురభణితిని, ఇంద్రుని యొద్ద సంభాషించునపుడు భృత్యధర్మంబున కనురూపంబుగ మఱియు బహుప్రకారంబుల సమయోచితంబుగఁ బ్రవర్తించె. ఈపాత్రము నెంతతఱిచిచూచిన నంత యొక్కువ విశేషములు బయటఁ బడుచుండును. పైకిఁ గానఁబడువిశేషము లొకటి రెండుమాత్ర మిందు విశదము వ్రాసితిని.

ఈ గ్రంథప్రాశస్త్యము తఱచిగఁ గొలఁది బుద్ధిచాకచక్యమునుబట్టి 'నీటిగొలఁది తామరసుమ్మా' అను నాతని వాక్యాను సారముగఁ బోధపడుచుండును. ఇందలిరసభావములు పూర్ణముగఁ గ్రోల సిచ్చఁగలవారి కీ విమర్శన మొక్కింతసహకారి కాఁగలదనునమ్మికతో నాతీఱివి గొలఁది నొక్కింత వ్రాసివిడిచితి.

రసజ్ఞు లభిప్రాయభేదములఁ బొటింపక యిందు గలగుణమునే
గ్రహింతురుగాక.

చ. కవిత్వ యనంగ నెవ్వనికి గాదిలిపట్టియు యేనిపోషణ్
బ్రవిమలరూపసంపదలు భాసిలఁగల్గెనొ మేన నామెకున్
సువచనగుంభనల్ నడలసొంపులు భావరసప్రవృత్తు లే
నివలనఁ గల్గె వానిని గణించెదఁ బింగళసూరనార్యునిన్.

2-8-1911
కృష్ణామండలము, తణుకు. } తల్లాప్రగడ సూర్యనారాయణరావు.

శ్రీరస్తు

ప్రభావతీప్రద్యుమ్నము

పీఠిక



మదుమామహేశులతి
చిత్రవిలాసులు దారు మఃఁ వియో
గామితచింత నొండొరుల
కై సగమాటలు నిచ్చఁ దెల్పుకాం
తామహిమంబుచేఁ జెలువ
గంబుగ నొక్కరొయొడ ల్ధరించుస
త్ప్రేమపుదంపతు ల్కృతిప
తిం దనరింతురు గాతఁ గీర్తులన్. 1

ఉ. *అంగజహేతుకంబు లరయ న్మిథునంబుల ప్రేమ లిట్టిచో
నంగజుతల్లిదండ్రు లగునట్టి యనన్యసమానహార్దసం

---

* అంగజహేతుకంబులు మన్మథుఁడు హేతువుగాఁగలవి, అనఁగా దంపతుల ప్రేమమునకుఁ గారకుఁ డగుమన్మథునకుఁ దలిదండ్రులయి యనన్యసామాన్యమైన ప్రేమముతోఁ జెలువారు ననాదిదంపతు లనుట. లోకమున దంపతులప్రేమమునకు హేతుభూతుఁ డగుమన్మథునిఁ గన్నవా రగుటచే వారి ప్రేమ స్వతోరూఢమైన దనియు నా దాంపత్య మాది యెఱుఁగరాని దనియుం భావము.

సంగులనాదిదంపతులు సత్కృప నిత్తురుగాక సౌఖ్యముల్
పింగళిసూరధీరవరుబిడ్డకు మాయమరేశమంత్రికిన్. 2.

చ. అమలనవీనహైమనిజయానగరుద్ద్యుతిఁ బ్రోచుపద్వపు,ద్విమల
రుచిర స్వభక్తులకు వెండియుఁ బైడియుఁ గీర్తియున్నతే,జము
నెపుడప్పుడే యొసఁగు సర్గసిథానముఁ దాల్చియున్నయ, ట్లమ
రెడువాగ్విధాత యమరార్యన కిత్తురు నిత్యసౌఖ్యముల్. 3

వ. అని సకలభువనప్రవర్తనహేతువులైనపురాతన మిథునం
బులం గొనియాడి. 4

తే. ఆదికవులఁ బ్రాచేతసవ్యాసమునులఁ
దలఁపులోన భజించి యత్యంతసరస
మగు ప్రభావతీప్రద్యుమ్న మను ప్రబంధ
మాచరింపుచు నొక్కనాఁ డాత్మలోన. 5.

మ. జనము ల్మెచ్చఁగ మున్రచించితి నుదంచద్వైఖరిం గారుడం
బును శ్రీరాఘవపాండవీయముఁ గళాపూర్ణోదయంబు న్మఱి
న్దెలుఁగుం గబ్బము లెన్ని యేనియును మత్పిత్రాదిసంశాభివ
ర్ణన లేమిం బరితుష్టి సా కవి యొనర్పం జాల నత్యంతమున్.

క. తండ్రియు సుతులకు దైవం
బండ్రు గదా వేదవాదు లది వినియును నే
వీండ్రును వాండ్రును బలె మా
తండ్రిఁ బరమపూజ్యుఁ గాఁగఁ దలఁపమి తగునే.

మ. గయలోఁ గాశిఁ బ్రయాగ శ్రీగిరిని గంగాద్వార నీలాచలో
జ్జయనీ ద్వారకలం దయోధ్యమథురల్ సంస్తుత్యపుణ్యస్థలా
గ్రియత న్వెండియు మించ నైమిశకురుక్షేత్రాదులం దర్పణ
క్రియచేనాపినత్మఁ డెట్టి యొనర్పం దండ్రికాహ్లాదమున్.

క. ఏనుం బిత్పపూజన నా
చే నైన ల్లెస్సయైనఁ జేయఁగ వలయున్
గానఁ గృతి యిచ్చి మేదిని
పై నిలుపుదు నతనికీ ర్తి: బర మేశుకృపన్. 9

వ. అని నిశ్చయించి ప్రభావతీప్రద్యుమ్నంబు మంగళం బైన యమరామాత్యునిపేర నంకితంబుగ రచియింపం గడంగి తత్కావ్యలక్ష్మీముఖంబునకుం దిలకాయమానంబుగ నా వంశావతారం బభివర్ణించెద. 10

ఆ. గంగఁ దనదు పేర గౌతమీనామవి
ఖ్యాతిఁ బరఁగఁ జెచ్చె భూతలమున
కేమహానుభావు డామునిసింహుఁడు
గౌతముఁడు తపోధికతఁ జలిర్చు. 11

ఉ. వాదున గెల్వ లేక పురవైరి లలాటముకన్నుఁ జూపఁ దా
బాదము సందుగన్ను ప్రతిపక్షతఁ జూపెను శాస్త్రముల్ బ్రమా
ణాదిపదార్థతత్వకథనాత్మకముల్ రచియించె నాత్మసం
వేదనుఁ కై మును ల్కులపవిత్రుని గౌతముఁ బోల నేర్తురే. 12

క. ఆగౌతమగోత్రంబున
నాగమనిధి పుట్టె గోకనామాత్యుఁడు స
ద్భోగక్షేత్రస్వామ్యస
మాగతి బింగలిపురాంకుఁడై యతఁ డొప్పెన్. 13

ఉ. పేర్వెలయంగ నాఘనుఁడు పింగలిగోకబుధోత్తముండు గం
ధర్వనొకర్తుఁ బేకి యనుదానిని దాసిఁగ నేలె యోగితా
పర్వానుభావుఁడై నెరపె గోపకుమారునిఖడ్గవర్ణనం
బర్వపునిండు వెన్నెలలపై నెఱిఁ జూపెసకీర్తిసంపదన్. 14

ఉ. సంతతి లేక మున్నతనిజాయ సభక్తిని సూర్యసేన య
శ్రాంతముఁజేయఁగా నతఁడు సద్ద్విజుఁడై కల వచ్చి దొండచె
ట్టింతికి నిచ్చి బాల ఫలియించును నీకిది ప్రోది చేసికొ
మ్మెంతయుసంచుఁబల్కె నటయింతియునాకలగాంచిధన్యయై.

తే. సకలదిశలకు శాఖోపశాఖ లిడుచుఁ
బొదలి ఫలియించుదొండయుఁ బోలె ప్రబలి
యాత్మసంతతి పుత్రపౌత్రాదిబహుప
రంపరల నొప్ప వెలసె భర్తయును దాను. 16

ము. తరమల్నాల్గయి దెందునెందునగుఁదత్ద్గ్రామనామంబులక్
బరఁగుఁ వంశము లెల్లఁబూర్వపునిజప్రఖ్యాతిమాయంగనే
మరుదో పింగళినామమందుఁ జిరకాలావాసులైయున్నసు
స్థిరతన్మోకసమంత్రిసంశజులకుఁ జెన్నొందుమిన్నందుచున్. 17

ఉ. రంగుగ గౌతమీపరిసరంబులఁ గృష్ణకెలంకుల ఘనుల్
పింగళిరామయాదులు లలిం బలనాటను బౌకనాటనుం
బింగళిగాదయాదు లిటఁ బొపు వహించినయస్మదాదు లా
పింగళిగోకమంత్రియిలు పేరనె చాలఁ బ్రసిద్ధు లెల్లచోన్. 18

వ. అది యట్లుండె నస్మత్పూర్వంశంబునందు నస్మజ్జనకజనిజీవంతి
కాత్యంత కమసీయంబైన శాఖావిశేషం బెట్టి దనిన. 19

క. గంగయ నా వెలయుచు శుచి
తం గడు శోభిల్లె నొకఁడు తద్వంశములో
గంగ యసా వెలయుచు శుచి
తం గడు శోభిలెఁ దదూర్జితయశశ్శ్రీయున్. 20

క. మాంగల్యశోభి యగునా
గంగయకును ముగురు వంశకరు లైరి సుతుల్
రంగత్కీర్తులు మహి నె

న్నంగ నూ్నరనయుఁ గుప్పనయు రామనయున్. 21

క. కనియెఁ గుప్పన సూరన
యనుపుత్రుని నతనిపు త్రు లగు బొపయ భ
ద్రన కుప్పార్యుల కాత్మజు
లనేకు లెఱ్ఱయ్య పాపయాదులు ప్రాజ్ఞుల్. 22

క. జనియించెను రామునకుం
దనయుఁడు గంగన్న గంగనకు గాదన గా
దనకుం బెద్దయ మొదలుగ
ననేకు లీగతిఁ దదన్వయము శోభిల్లున్. 23

తే. ఇట్లు పుత్రపౌత్రాదుల నెసఁగునట్టి
సోదరులు దన్ను మిక్కిలి నాదరింప
నలఘుసౌద్గుణ్యసౌభాగ్యకీర్తుఁ డగుచు
గంగనామాత్యసూరయ కరము వెలసె. 24

ఉ. పింగలిగంగమంత్రివరబిడ్డకు సూరనకుం బదాబ్జరే
ఖం గలకాంతికే వలచి కైవస మయ్యెను రాజ్యలక్ష్మి దా
బంగరుకామకుంచెలును బల్లకియున్నొదలైనయాత్మస
ర్వాంగసమృద్ధితోడ సిరి కంబుజరేఖలప్రేమ వింతయే. 25

తే. సూరనిభుఁ డైనపింగలిసూరవిభుని
దొరయఁ బోఁ డొరుఁ డల వేల్పుదొరయ కాని
యతనిదానము సిరికి నియతనిదాన
మర్థి లప్పుడు దానసమర్థ లైరి. 26

క. సూరయమంత్రికిఁ గలిగెను
సూరయమంత్రియ యనంగ సుతరత్నము కం
ఠీరవమున కెందును గం
ఠీరవము జనించునట్టినియదుము దోఁపన్. 27

ఉ. సూరయసూరమంత్రి కతిశుద్ధిఁ దలిర్చినయక్కమాంబయుం
దారసు లుద్భవించిరి మహాత్ములు నల్వురు సజ్జనస్తుతో
దారగుణాభిరాములయియన్నయభవ్యుఁడు సూరసూరియు
ధీరుఁడువల్ల శౌరియును నీతయశస్కుఁడు లింగనార్యుఁడున్.
వ. వారిలోన. 29

క. వల్లయమంత్రికిఁ బుత్రుఁడు
పుల్లయమంత్రి యనఁ బుట్టె భువి లింగన కు
త్పల్లయశుఁడు సూరయజనుఁ
సల్లాలితనీతి యక్కసచివుఁడు దనయుల్. 30

క. చారలకు నగ్రజుం డగు
సూరయసూర ప్రభుండు సుకవిత్వసదా
చార వభ్క్తినయో
దారత్వాదులఁ బ్రసిద్ధతముఁడై మించెన్. 31

క. వేడుక నాయన పెండిలి
నూడె వెలగలేటియురుసనామాత్యసుతన్
ప్రీడావతులందును గొన
యాడం దగినయయులాంబ నఖిలగుణాఢ్యన్. 32

క. అరులగుహాగుణనిధి యా
యమలయ హారిప్రకారయశమునఁ దనరెన్
గమలాలయాసవస్వా
త్యుయ లాలలితాంగిఁ బోల్వ నొనరెడుగరితల్. 33

ఉ ఆయమలవ్మయంపసు గృహాస్థశిరోమణి సూరశౌరి య
త్యాయతశీలుకం గనియె నాత్మజుల స్తుగురక్ సుధీజన
ధ్యేయగుణప్రశంసు నయరేశ్వరమంత్రిని ధర్మనిక్మల్లో
పాయుని మల్లనార్యు నతిభవ్యతమించిన యక్కధీయనిన్. 34

వ. అందు. 25

క. ఇమ్ముగ నుదయించిరి జన
సమ్మతుఁ డగువల్లనకును జగ్గన యనఁగాఁ
దమ్మయ సూరయ చిన్నయ
తిమ్మయ లనఁ బరఁగసుతులు ధృతిబలసహితుల్. 36

క. ఆమల్లనకును జన్నమ
చే మంత్రుల కెల్ల గుణవిశేషంబులచే
భూమిఁ జ్యేష్ఠుఁ డనంగ ము
హామహిమాధార్యుఁ డమరనార్యుఁడు వెలసెన్. 37

సీ. *చిఱువన దేచిరా జెఱుకమించినబుధో
త్తముఁ డేపధూమణితాతతండ్రి
యనవరత మునికి నాయూరిపేరఁ దా
వెలయఁ గేసయ్య యేవెలఁదికాత
యన్నయ బాపయ్య లగ్రజానుజులుగా
బరఁగుభావయ్య యేగతితండ్రి
జయనయోన్నతులు కొండయకాఘవార్య లే
సతి కన్నదమ్ములై నుతులు గనిరి
ఆ. పృథివి నేపుగంధి పెదతండ్రికొడుకు స
త్కీర్తిశోభితుండు కేసవిభుఁడు
తనరు నేగుణాఢ్యపినతండ్రిసుతుఁడు గం
గయ్య బహుసహోదరాంచితుండు. 38
తే. రమ్యగుణనిధి యన్నమ్మ రాచపూడి
గణపతిసుపుత్రి యేసాధ్వికన్నతల్లి

---

* వ్రాతప్రతులందుఁ బై యట్లు కలదు. ముద్రితప్రతిలో "చిఱు మనఁ దెచ్చి రాచఱిక మిచ్చిన" అని కలదు.

యట్టియంబమ్మఁ బింగళియమరమంత్రి
పెంపు నింపును మెఱయంగఁ బొడ్డి యాడె. 39
తే. అనఘసౌభాగ్యవర్తనార్థాంగలక్ష్మి
పింగళియమరామాత్యనర్థాంగలక్ష్మి
యంబమాంబిక భోగభాగ్యముల మరుని
యంబకును నంబికకు సాటి యనఁగ వెలసె. 40

క. ఆజంపతులకుఁ బుత్రుల
మై జనియించితిమి సూరనాఖ్యుఁడ నేనున్
భ్రాజితమతి యమలార్యుఁడు
రాజితబోధార్థనాభిరతుఁ డెట్టినయున్. 41

క. స్తోత్రముల కయ్యె సమ్మ
త్పాత్రము శ్రీరాచవూడిగంగనయును దా
హిత్రులు గలుగఁగ వంశప
విత్రం బొమిథున ముభయవిధసంతతులన్. 42

క. అక్షయగుణవిభవై తా
దృక్షకులో త్తంసునకు సదృక్షవిదూర
ప్రేక్షాసిలలితధర్మసు
రక్షాంసునకు నురురుచిధురాహాంసునకున్. 43

క. గౌతమగోత్రునకును బ్ర
ఖ్యాతాపస్తంబసూత్రయాజుషశాఖా
ధీతిపవిత్రునకును లో
కాతిగవశితాజితాంతరామిత్రునకున్. 44

క. పృథులాకోశీసేతు
ప్రథ నిడుమానూరికృష్ణరాయసముద్ర

ప్రథితాగ్రహారభోగా
తిథేయనిజసంతతిప్రతీతాత్మనకున్. 45

క. గంగాశుచివృత్తికి నభి
షంగానాఘూర్ణితనీతిసంపత్తికి స
న్మంగళగుణపాత్రునకును
బింగళిసూత్రప్రధానుప్రియపుత్రునకున్. 46

క. శ్రీమద్రాజేంద్రగురు
స్వామిస్థిరవంశకలశజలనిధిసోమ
త్రోస్నమారాధ్యకృపాల
భ్రామలశివభక్తిశోభితాచారునకున్. 47

క. అమలాంబానందసునకుఁ
గమలాంబాగుహసమానఘనధైర్యసకున్
గమనీయమనీషివ్యాప
గమనీయయున కంబమాంబికారమణునకున్. 48

క. మజ్జనకున కర్చితధీ
మజ్జనకునకు నభిమతిసమార్జితమాయో
న్మజ్జనకున కమలచిదవ
మజ్జనకున కమృతరసనిమజ్జనకునకున్. 49

క. అమరామాత్యున కురుము
త్యమరామాత్యున కజోపయమునకృతార్థో
ద్యమరామాత్యుపమేయా
యమరామాభ్యుదయగుణోదయయళశ్శ్రీకిన్. 50

వ. అక్షయకీర్తివైభవాభివృద్ధి యగునట్లుగా నేను సమర్పింపం
బూనినప్రభావతీ ప్రద్యుమ్నంబునకుఁగథాక్రమం బెట్టిదనిన.

శ్రీరస్తు

ప్రభావతీప్రద్యుమ్నము

ప్రథమాశ్వాసము

రమణీరమణీయమ

హోరశ్మినలుఁడచ్యుతుఁడు సముజ్జ్వలమహిమ
ద్వారక నుండఁగ నొకనాఁ
డారూఢాదరత నింద్రుఁ డవ్విభుకడకున్. 52

వ. లోకహితకార్యపర్యాలోచనంబునకై చనుదెంచువాఁడు
నాకంబు వెడలి యాకసంబున నడతెంచుచున్న సమయం
బున. 53

సీ. త్రీమహాదేవి శాల్చినముస్నీటి
మొలనూలిరత్నంపుమొగ పనంగ
జలధి పేరిటిపాఁపతలచుట్టు గలధరి
త్రీమూర్తిశివుచిత్రతిలక మనఁగ
నపరదిక్పతి కట్టినట్టిసాగర మను
పుట్టంబుతుదిప్రాఁత మొగడ యనఁగ
వరుణగోపురబద్ధవార్ధితోరణమధ్య
గుంభితనవపుష్పగుచ్ఛ మనఁగ

తే. వివిధమణిమయగృహదీప్తివిసరవిసర
ణోపశోభితమగుద్వారకాపురంబు

దవులఁ గాన్పించెఁ దనుఁజూడ వైవవిభుఁడు
వేయికన్నులుఁ జాలక వెఱఁగుపడఁగ. 54

వ. ఇట్లు గనుపట్టునాపట్టణంపుసొంపుచకు శిరగికంపుబు నేయు
నిలింపవల్లభునింపు పెంపు పరికించి కించిదుల్లసితవిలోచనం
బుల నాసహస్రవిలోచను విలోకించి తదీయరథసూతుం
డగుమాతలి యిట్లనియె. 55

క. ఏమీ యిది దేవరకను
దామరలకు నింతవెఱఁగు దలకొలిపెడు నే
మే మనఁగ నహహ నాక
స్త్రీమికి నబ్ర మగుప్రోలు వసుమతిఁ గలిగెఁ. 56

క. జడనిధి యనుతెరమఱుఁ గటు
వెడలి నిలిచినట్టియాటవెలఁదియపోలెం
గడు నింపులు గులుకుచుఁ దన
రెడు నీపురలక్ష్మి యవధరించితె యధిపా. 57

క. పడమట నంభోరాశియుఁ
గడమదిశల వనచయంబుఁ గప్పారఁగఁ దా
నడుమఁ బురలక్ష్మి గనుప
ట్టెడు హారియురమున సుఖించుఠీవి దలిర్పన్. 58

ఉ. దోహదధూపధూమములతోఁ గనుపట్టెడుతత్పురీవన
వ్యూహమునోసమస్తవిబుధోత్తమ చూచితె యంబుపానకా
తూపాలలంబమూననవతోయదరాజివిరాజితాబ్ధిసం
దేహనితాంతకందళనదీపితనైపుణి నేపుఁ జూపెడున్. 59

ఉ. భోగపుఁజుట్లు కోటులుగ భూరికిరీటసముజ్జ్వలత్ఫణా, వ్యూ
గము సౌధబృందముగ భోగికులేంద్రుఁడుపేంద్రుఁబాయులే

కీగతిఁ దాను వచ్చి భజియించెనొకో యవతార మంచుఁ జే
తోగతి నాకు నెంతయును దోఁచుచున్నది నిర్జరేశ్వరా.

మ. అవచూడోపలదీప్తిచిత్రితములై హర్మ్యాగ్రవిన్యస్తకే
తువులందేర్పడకొప్పెసప్పురముపై త్రోవఁగా మొగుళ్లేఁగియిం
ద్ర విలోకించితె యెంతనేల చని యేర్పాటయ్యె హానమ్మరా
దవికాలాగరుధూపధూమతతులోయభ్రంబులోయిప్పుడున్.

చ. హరిహయ చూడుమా తెలియు టబ్రముడగ్గతి చూచికాని
యాం, గిరసుని కైన నల్లయది కెంపులమేడలతోడివిస్ఫుర
న్మరకతకుట్టిమస్థలియొ మస్వ్రపులేఁజిగురాకుకెంపు ము,మ్మర
మునఁ దేజరిల్లు నెఱమామిడిమ్రాఁకులతోడితోఁట యో. 62

సీ. కలధౌతకేళినగంబు గాఁబోలును
దనరుచున్నది శంభుతనువులీల
ఘనపుష్పచాంపేయవనరాజి గాఁబోలు
నేలుచున్నది పులితోలుసిరుల
హరినీలసోపానసరణి గాఁబోలును
బగటుచున్నది నల్లపాఁపపేరుఁ
బవడంపుటలువసౌభాగ్యంబు గాఁబోలుఁ
జాటుచున్నది జటాజూటరుచిని

తే. సరసి గాఁబోలుఁ గ్రాలెడు సురనదిగతి
నోడ గాఁబోలుఁ బోలెడి నుడుపతికళ
ననిమిషాధిప చూచితే యల్లపసిఁడి
కోటనడిమిశృంగారపుఁదోఁటలోన. 63

సీ. ఆలోలశైవాలజాలలాలిత్యంబు
జంగమోద్యానవేషము వహింప

రంగదుత్తుంగతరంగసంఘాతంబు
నడగోటలతెఱంగు నడుపుచుండ
డిండీరమండలాఖండసౌభాగ్యంబు
చరసౌధచయవిలాసము భజింప
శ్రీకరశీకరాస్తోకప్రవర్షంబు
కానుకమురాశ్యాలకిరణం బరంగ
తే. నగడితలు తత్తదాశోపయాతవాత
వశతచేత నేతత్పురపర్యపర్య
పాసనాశాసనాసీతపరపురీప
రంపరాలీల నెఱిపెడు నింపుమీఱి. 64
క. పడమటియది సాగర మని
యెడు తజ్జలమాటఁ దక్కఁ నేతత్పురి న
ల్లడలందుఁ బరిఖ లెవ్వియొ
జడనిధి యొయ్యారియొ తెలియ శక్యమె ప్రజకున్. 65
చ. తను ధరణీతటిదివ్యాతిధన్యవనావళి యింత మీఱుటల్
కనియును మేఘు మిచ్చటి కలజ్జతఁ జేరెడుఁగాక చేర కేఁ
గినసు గొఱంత యేమి పురికిం బువ్వుదేనియసోనకాలువల్
జనములపైరుపంటలకుఁ జాలవె యొన్నటికైన నెన్నఁగన్. 66
వ. అని యవ్విధంబున రథికసారథులు తత్తద్వస్తుసందర్శనసమయ
సముచితవచోరచనల వినోదించుచుం గొంతధవ్వున నయ్యా
ర్యకి డిగ్గి యన్నగరంబు చేరం జనునంత నతనిరాక విని
వనజోదరుండు ప్రియసహోదరుం డగుసాత్యకిం బిలిపించి
యద్ధివిజవల్లభు నెదుర్కొని తోడితెచ్చుటకు నియోగించిన
నతండు సముచితపరివారసమన్వితుండై యెదుర్కొని

తోడొక్కని చన వేడ్క లిగుఁగొత్తుచిత్తంబున నద్దేవోత్త
ముండునూత్న గారుత్తత స్తంభసంభృత భేదావలంబిరంభాతరు
విభూషిత గోపురపార్శ్వభాగం బగుతత్పురంబు ప్రవేశించి
యుభయపార్శ్వసౌధవీథి కాధిరూఢప్రౌఢవిలాసినీకటాక్షనివ
హబహుగుణీకృతమార్గతోరణుం డగుచు వారిజనాభుయుం
దిర ద్వారంబు చేర నరిగె నతండును నుగ్రసేనవసుదేవ
సంకర్షణగదాక్రూరప్రముఖులతోఁ గతిప్యాంతరంబులు గడచి
యొదురు వచ్చి తత్ప్రవేశవిధానంబు యథోచితంబుగా నడపి
పరస్పరార్హాసంభావనంబు లస్తంభసంభ్రమసంభృతంబు లై
జరుగునంతఁ గుశలప్రశ్నంబుఁ గావించిన నద్దివిజనాయకుండు
జనార్దనున కిట్లనియె. 67

తే. ఇపుడు నీదర్శనం బనియెడుకుశలము
కలిమి ప్రత్యక్షమే చెప్ప వలదు కృష్ణ
యటమటముగాక యట మునుపటికుశలము
నఖిలవిదుఁడ వీ వెఱుఁగనియదియుఁ గలదె. 68

క. ఐనను నాచేతను వినఁ
గా నభిమత మయ్యెనేని కమలోదర నీ
కే నెఱఁగించెద వినుమువ
థానముతో మన్మనోవ్యథాభర మెల్లన్. 69

చ. తపమున వజ్రనాభుఁడనుదైత్యుఁడు బ్రహ్మఁ బ్రసన్నుఁజేసివ
ప్రపురి యనంగ నొక్కసగరంబును మేరువుపొంత మారుతా
తపములకు న్నిజానుమతిఁ దక్కఁ బ్రవేశ మొనర్పరానియ
ట్టిపసఁదనర్చుదానిని ఘటించి యతండొసఁగ బ్రదీప్తుఁడై. 70

వ. యథేష్టవైభవోపభోగంబులం బ్రవర్తించుచు. 71

ఉ. ఆతఁడు మొన్న నున్నతమదాంధత దాడిగ నేఁగుదెంచి యా
పాతర మేమి చెప్ప ననుఁ బూనికిఁ గైకొన కప్సరోవధూ
వ్రాతనిశాతపాణినహవారిసలాలసనవ్యపల్లవం
బై తనరారునందనమహావనిలో విడియించె సేనలన్. 72

సీ. దనుజాధిరోహతాడనభంజనాదుల
        నోర్చునే కల్పవృక్షోత్తరువులు
శోష్యపర్యుషితమనుష్యమాంసంబులు
        పూసునట్టివియె సంతానకములు
దానవద్విపఘటాలానతాదురవస్థ
        సైరించునే హరిచందనములు
మనుజఖాదిస్వేదమలినవస్త్రాదులు
        దాల్పఁ జాలివియె మందారతరులు

తే. నందనమ్మునకును వజ్రనాభదైత్యుఁ
డపుడు చేసినకష్టపాటబ్జనాభ
యిపుడుఁ దలఁపునఁ బొడమిన హృదయమునకు
నధికతర మైనపరితాప మావహిల్లు. 73

తే. వాని కెదిరించి పోర దేవతలలోన
నెవ్వరును జాల రిది బ్రహ్మ యిచ్చినట్టి
వరములో పలిమి యదియ పంకరుహనాభ
మది కలఁకఁ జేసి మును చెప్ప మఱచినాఁడ. 74

వ. కావున వానిచేత లన్నియు నప్రతిహతంబు లయి సాగు
చుండె నంత నేనును బృహస్పతియును విచారించుకొని
యద్దురాత్మునకు. 75

తే. అక్కసెలియండ్రసంతాన మైనయట్టి
మనకు మనలోన నింతదుర్మత్సరంబు
వలదు మాపల్కు నీవు నీపలుకు మేము
జేసి బ్రదుకుట మేలంచుఁ జెప్పఁ బనిచి. 76

వ. కొంత శాంతసంరంభంబుగా మఱియు నప్పటితీఱికొలంది
యెంచుకొని చుట్టటకంబు నెరపుచుం బట్టణంబులోనికి
రప్పించి వానికి వానిసేనలకు సనూనంబుగా విడుదులు పాలు.
పెట్టించితి మట్టిసమయంబున. 77

సీ. తన కులుపా చాల దని విట్టిపడఁగ న
నామధేయపుదైత్యునకు నడంగి
తనవిడిదికి రంభ ననుపవై తని తిట్టు
కిగ్గొడి యసురకుఁ గేలు మొగిచి
తనకుఁ బెద్దజోకంబు ముసు సేయు వని దూఱు
నధమరాక్షసునకు నర్చ లొసఁగి
తన కమృతముఁ బోసి యనుప వంచు నదల్పి
బినుగురక్కసునకుఁ బ్రియము చెప్పి

తే. పంకరుహనాభ యేఁబడ్డపాటు లరయ
నెందు నెవ్వరుఁ బడరు నీ కేమి చెప్ప
నెంతపాపంబు చేసినజంతువొక్కొ
యింద్రుఁడగు నని యపు డాత్మ నెన్నుకొంటి. 78

ఉ. వారిజనేత్ర యే నిపుడు వచ్చుచు నుండి యిలాకికాద్భుత
శ్రీరుచిరత్వదీయనగరీగరిమాతిశయావలోకలీ
లారసదూరధూతసకలవ్యథచిత్తుఁడ నై యథాపురా
కారత సీకుఁ దోఁచెదనొ కాని తనుద్యుతిఁ బాసితింజుమీ.

వ. అది యట్లుండె నవ్విధంబున వివిధోపచారంబుల సంఘటింపఁ
బెంపునం బ్రవర్తిల్లుచుండు యాచండదానవ్రుం డొకానొక
నాఁడు సకలసైనికసన్నాహసంపదం బొదలుచుం గదలి
యేతెంచి మదీయమందిరద్వారంబునఁ దనబలంబుల నించి
నిలిచి మాటలాడఁ బని గలిగి వచ్చితి నని లోనికిం జెప్పి
యనుపుటయు నేనును దత్ప్రవేశంబు నడుపం దగువారి
నియమించితి నప్పుడు. 80

చ. మేటియలవంటిరక్కసులు మిక్కిలి లెక్కకు మీఱి క్రొవ్వునే
ర్పేటియుఁ దలిర్పఁగా వడినడిం దనవెంటనె ద్వారపాలుర
నెఱి చెడమట్టిగొంచుఁ జొర నిర్భరగర్వముసుబ్బబింకముల్
మేఱయఁగ వచ్చి యాయసుకమించె మదగ్రమహాసనస్థితిన్.

చ. బలిమిఁ దదీయు లప్పుడు సభామునిముఖ్యుల రెట్టఁబట్టియా
తలఁ బడవైచుచుం దమకుఁ దామె యవారణఁ దత్తదాస
నంబులు గొని కూరుచుండిరి తపోధనులుఁ బసులు
న్వోడంగుపా, టొలయఁగ గ్రుక్కుమిక్కుమన కుండి రొదుం
గుచు నక్కడక్కడన్. 82

ఉ. యాదవసింహ నాతలఁపు నప్పుడు వారలపా టొకింత యాఁ
గా దనుదాఁక లేదు గలఁకం బడఁ జొచ్చె ఖలుండు వీఁడు
వెం, పేదఁగఁ జుట్టుముట్టి యము సిద్ధఁ బట్టిన నేది దిక్కు
ప్రాణమాదిక మైన మోస మిడి మన్మతి కంచు జసించుశం
కతోన్. 83

వ. ఏ నప్పు డుప్పతిల్లెడుమదికలంక మొయ్యకపడకుండ గాంభీ
ర్యంబుఁ దెచ్చుకొని తనకు వస్త్రాభరణాదిసంభావన లొనర్చి
టకుఁ వారి వీరిం బిలిచి నియోగించుచు సంభ్రమించుటఁ

గనుంగొని యన్నియు వచ్చెం జాలు నిలు మని వారింపుచు
నిలింపద్వేషి యి ట్లనియె. 84

ఆ. వలసినట్లు దివ్యవస్తువు లెల్ల నా
యిచ్చు ననుభవించి వెచ్చపెట్టి
ప్రభుత నెఱిప కకట పరుఁ డిచ్చునందాఁక
నెదురు చూచుదైన్య మేల నాకు. 85

క. నీమంచితనపునటనల
నే మొగమోడుచు నెఱుంగ కి ట్లుండితిఁ గా
నేమిటికి నాకు నీదువ్య
థామాధురి యొండు వినుము తగవరి వైనన్. 86

మత్తకోకిల. ఎంతకాలము నీవు నాకము నేలి తిచ్చట నుండి నా
కంతకాలముఁ నేలఁ బాడి బిడౌజ కశ్యపమౌనిరా
ట్సంతతిత్వము మీకు దానవజాతికి న్నరి గాదె నీ
వింతయుం గని రాజ్యహీనత నేఁగు మెచ్చటి కేనియున్. 87

ఆ. ఇట్లు సేయువేని యింద్ర మీ రెల్ల నా
చేతిలోనివార చెప్పనేల
యిపుడ పట్టి నిగ్రహించెద నావుడు
నేను నగుచు యాతుధానుతోడ. 88

ఆ. నిగ్రహాముల కేమి నీవును మేము న
న్యోన్యమైత్రిఁ బొందలునట్టితెఱఁగు
సడపవలయుఁగాక యొడసి పోనాడుకోఁ
డిడవె వేగిరింపఁ దగునె యనఘ. 89

వ. దానవేంద్రా! నీపలికినట్లు మన మిరుదెగలవారము గశ్యపు
సంతానంబగుటంజేసి మనయెల్లవివాదంబులు సతండ తీర్ప

నర్వ్వాండు గావున నమ్మహాముసీంద్రుకడకు నరిగి యతని యొఱుకమీఁద నీకు నాకాధిపత్యంబు నొసంగవలసిన నొసం గెదఁ దొలుత మదీయవచనంబులు విని యిట్టిసైరణ వహించి తది తుదముట్ట నడపక విడిచిపెట్టుట నీయట్టిగట్టిదొరకు నుచితంబే తియ్యనినోరం జేఁదు మేయుట నాయంబు గాదని మఱియు ననేకప్రకారంబుల నొడంబఱిచి యతని యతి వ్యగ్రతకుం బ్రతివిధానంబు గానక యేనపుడ యప్పటికి దొరకినబృహస్పతి ప్రముఖులు సహాయులుగా నమ్మహా దైత్యులవెంటం గశ్యపుసాలి కేఁగితి నప్పు డప్పరమతపోధ నుండు యజ్ఞదీక్షితుండై యున్నవాఁడు. గావున మావివా దంబులు నిజయజనావసానంబునందు విని తీర్చుటకు నియ మంబు చేసి యాసురవిరోధిని యథార్హసాంత్వనాలాపం బుల శాంతుం జేసి యిప్పుడు నీవు నీపట్టపురంబునకుఁ జను మని యాజ్ఞాపించిన. 90

ఉ. ఇం బడరంగ నియ్యకొనియెఁ రజనీచరుఁడేమిభాగ్య మో
యంబుజనాభ యప్పటికి నమ్మునిసత్కృప నేము నేమి చె
ప్పం బుటినోరికండ పిడి పడ్డగతిం దలపట్టి చూచుకొం
చుం బెనుచేటు దప్పె ననుచుం దివి కేఁగితి మొయ్య నొ
య్యనన్. 91

చ. అడరి మనోద్ధతత్వమున నద్దనుజుం డెపు డేమఁటించి పై
బడునో యొఱుంగరాదు సుపట్టణరాజ్యసుఖాశ యేర్పడ
న్విడిచితి నింక నీవు తల నిండఁగ నర్థము వోసితేని నే
నడు గటు పెట్టఁగా వెఱతు నచ్యుత నిన్ననె కొల్చియుం
డెదన్. 92

వ. అనుటయుఁ గర్ణంబులు మూసికొని వాసుదేవుండు. 93

ఉ. పాడిఁ దొఱంగఁ జన్నె యొకపట్టునఁ గొల్చెద నంచు నెంత
మ్యాటాడితి సర్వ్వైవతకులాధిప యోడలు బండ్లు వచ్చు బం
డ్లోడల వచ్చు నొండొరుల కొక్కొకచో ననుఁ వైనతావు
లం, గూడుట యిష్టబంధులకుఁ గ్రొత్తయొ యిత్తఱి నింత
యేటికిన్. 94

ఉ. ఎన్నఁగఁ దొల్లి యీకొలఁది యేబలుచక్కసులెంద ఱెందఱి
త్యున్నతిఁ గ్రొవ్వి తుల్లరు బిడౌజ తుదిం జెడిపోరె వాండ్రు
వీఁడు నిజనాశకాలము కడు న్నికటం బగుడు న్నలంగఁ జే
సె న్నిను నింత సత్పురుషచిత్తము నొచ్చిన రిత్త వోవునే. 95

మ. వసుదేవుం డిపు డధర్వం బొకటి నిర్వ్వర్తింప నుద్యుక్తమా
నసుఁ డై సోఁ డదియుఁ ద్వదర్థమకదా నాకేశ యాకార్య మె
ట్లపుసమాప్తం బగునంతనుండియీవర ప్రోల్లాసినాదుష్టరా, క్షసు
సాధించుటకుం బ్రయత్నముఁ బగం గావింత మేకాగ్రతన్. 96

క. నీవు నుపాయాన్వేషముఁ
గావింపుచు నుండు మల్పకార్య్యం బదిగా
దేవెరవునఁ దత్పురి చొరఁ
గావలయునొ యెవ్వ రోర్వ్వఁ గలరో వానిన్. 97

వ. అని యింద్రు వీడ్కొలిపి వేడ్క భాసిల్ల వాసుదేవుండు
వసుదేవయజ్ఞ నిర్వ్వాణధూర్వ్వహుం డయ్యె నంత. 98

సీ. నిఖిలదేశాయాతనృపతిభూషాకర్ష
రేణుసంపోషితక్షోణికంబు
మహితావభృథలాభమహిమధన్యత్వభా
గ్జలదర్శితాపూర్వసౌష్ఠవంబు

వరమంత్రతంత్రహావ్యద్రవ్యషాడ్గుణ్య
సంభృతానలనవౌజ్జ్వల్యకంబు
సన్నుతసాన్నాయ్యసౌరభ్యసంపదా
ధ్యంభవిష్ణుప్రపూతానిలంబు
తే. హోమధూమానురంజితద్యోతలంబు
నగుచు వసుదేవునధ్వర మతిశయిల్లె
భవ్యలీలామహాభూతపంచకమున
కొక్కొకవిశేష మొసఁగుచు నొప్పువిధాతఁ. 99

శా. అక్షయ్యం బగుపెంపుదాల్చుచు దపోయజ్ఞక్రియాదుల్ తదీ, యక్షేమంకరనామసంస్మరణపుణ్యావాప్తి నాపుండరీ, కాక్షుం డచ్యుతుఁ డాదిపూరుషుఁడు ప్రత్యక్షాకృతిం దానె సం, రక్షింపం బెనుపొందుయజ్ఞమునకున్ బ్రాశస్త్య మింకే మనన్. 100

వ. అది యట్లుండె నతండు యాగసమాప్తిసమయంబున సమస్త దేశాయాతులైనబంధుమిత్రాదులం దత్తదర్హసంభావనల చేతం బ్రీతులం జేయుచున్న యత్తఱి భద్రుం డనునటుం డచ్చటికి వచ్చి యత్యద్భుతం బగునత్తనప్రవర్తనంబునం బరితోషంబు నొందించి సభాసదులయిన మునులచేత వివిధంబులైనవరంబులు నితరులచేతం బారితోషికంబులైన యంబరాభరణముఖ్యంబులుఁ గైకొనుచు వారినివేఱువేఱి యనేకప్రకారంబులం బొగడుచుం బ్రవర్తిల్లుచున్నంత. 101

చ. కలికిపిసాళినవ్వులెసఁగ న్వాటుఘూర్తులు గొంద ఱొండొరుం దలకొని నెచ్చరించి తమదండపుఁగోలల నున్నమాఱుగో

చులు వెసఁబుచ్చి వై చికడుసొఁపులుగాఁ బొగడించుకోఁజుమీ
తలఁపఁగ నిప్పు డింత తెగుదారుల మైతిమి భద్ర నావుడున్.

క. ఎలన వ్వ్వాలయఁగ నాతఁడు
కలయఁగ నవి చుట్టి పట్టి గంభీరపుఁబే
రెలుఁ గొప్ప నొహోహో యని
పలుమఱు నెగురంగ వైచి పట్టుచు వేడ్కన్. 103

సి. వేదసౌరభములు వెదచల్లఁ గలశుచి
బ్రాహ్మణజాతికోరకములార
పరిశుద్ధి పెంపొందు బ్రహ్మవర్చసపూవ
కస్తూర్జితస్ఫులింగంబులార
యరయ నట్టిక సీలలంత లయ్యాను బింక
మున బ్రహ్మశిఖి మట్టుప్రోడలార
దంటమాటలకు ధైర్యమునకు నాకతి
పడిపట్టినట్టిసత్పాత్రిజ్ఞులార

ఆ. చిన్నవడుగులార వెన్ను నివాఱన
త్వంబు నభినయించుతండ్రులార
మీ ప్రసాద మిది సమృద్ధికారణము మా
కఖిలకార్యముల మహోత్సులార. 104

వ. అని పొగడిన నవ్వి యవ్వటువులు నుండగంబున. 105

ఆ. ఓరియాటకాఁడ యీరీతియఁపులా
పొగడు టనఁగ మెచ్చు పుట్టి దిందు
మగుడఁ బుచ్చుకొనఁగఁ దగదు నీవంటిన
గోఁచు లిపుడు పుచ్చుకొనక చనము. 106

వ. అనుచుఁ దలంగి పోక యిట్టు నట్టుం జుట్టు మెట్టాడుచిట్టివడు
గుల నానట్టు నగవునుం గోపంబుఁ గదుర నదలించుచుం
దనమేళగాండ్ర నాలోకించి యిబ్బాలకులు మనవాలకపు
సొమ్ములందు నేమేనియు నపహారించుటకు నట్టాడుచున్న
వారు మీర లీమ్రుచ్చుల నెచ్చరికం గనిపట్టుకోని యుండుఁ
డనుటయు నుదరిపడుచు నప్పడుచులు గడుసుఁదనంబునఁ
నతని నధిక్షేపించి. 107

సీ. వీము మ్రుచ్చులమె యూహింప మ్రుచ్చుఁదనాల
పుట్టినయిండ్లు మీబోంట్లె కాక
యాటవాండ్రని నమ్మి యనుమతింపఁగ నెట్టి
పుర మైన నశ్రమంబునను జొచ్చి
పగలెల్ల నాటల బ్రమయించుచును సందు
గొందులెల నెఱింగికొనుచు రేలు
కన్నగాండ్రగుచు నళ్ళ ప్రవేశించి
యందు నెంతటివార లడ్డ మైనఁ

ఆ. జక్కఁడంచుచుఁ జేసుగ్రుక్కినపాటిగా
నిష్ట మైనయర్థ మెల్లఁ బడసి
బ్రతుకు చునికి మీస్వభావ మింతయును ద
ప్పదు యథార్థ మనుచుఁ బలుకుటయును. 108

ము. వనజాతుం డిపు డింద్రకార్ముకము దెస న్వ్యక్తిల్లుచిత్తంబుతో
ననికి న్వ్రపురంబుఁజొచ్చుట కుపాయాన్వేషియై యున్కిఁజే
సి నిజాపేక్షకు నుత్తరంబుగ గ్రహించె న్విప్రవాక్యం జనా
ర్దనయన్మాటయథార్థమైపరఁగఁదద్వాక్యక్రమంబంతయున్.

వ. ఇవ్విధంబున విశ్వంభరుండు వటువచనంబు లుపశ్రుతిగం
జేకొని తదనుసారంబున వజ్రపురప్రవేశంబును వజ్రనాభ
వినాశంబును నతిసుకరంబులుగా మనంబున నిశ్చయించుకొని
తత్ప్రియోజనంబునకు నరుగ నర్హుం డెవ్వండొకో యను
విచారంబునం బ్రవర్తిల్లె నటమున్న యమరనాయకుండు
దనుజాపాయంబునకు నుపాయంబు భావించి దేశశైవలినీ
విహారమహారసతరంగితాంతరంబు లగుచక్రాంగంబుల రా
వించి సగౌరవంబుగా ని ట్లనియె. 110

తే. హంసవరులార మా కొక్కయవసరంబు
గలిగి పిలిపించితిమి మీరు గలుగుటకును
ఫలము మీచేత నైనయీపని కొదవుట
గావున వినుఁడు వివరింతుఁ గార్యసరణి. 111

క. మము వజ్రనాభుఁ డనియెడు
నమరిపుఁడు మఱచినట్టియాపాట్లు సమ
స్తము మీ రెఱుఁగుదురే కద
క్రమమున నవి చెప్పనేల ఖగవరులారా. 112

ఆ. మాకు నిపుడు వాని మర్దించుయత్నంబు
గలిగి యున్నయది ప్రకాశ మైన
నెగ్గు పుట్టుఁ గాన నీరహస్యంబు మీ
మనసునందె పెట్టుకొనఁగ వలయు. 113

క. మాకంటె వాఁడు మునుపుగ
నేకార్యము సేయుఁగలఁడొ యెఱుఁగము మీరల్
జోకగఁ దత్పురి మెలఁగుచు
నా కేదొకపనికి వేగు నడపఁగ వలయున్. 114

చ. ప్రతిదివసంబు వానినగరంబునఁ బుట్టువి శేషము ల్భవ
న్మతిపసనన్నియుం దెలిసి మాకెఱిఁగించుట మీ ప్రయోజనం
బితరులచేతఁ గా దిది తదిష్టము లేక చొరంగ రాదు మీ
రుతమునకైనఁ దత్పుర మొరుల్చొరఁజాలమి • చెప్పనేటికిన్ •

క. మీరాకాసోక లింపు సు
రారాతికిఁ గేళిదీర్ఘి కాదులకు నలం
కారములు మీవిహారము
లారయ నేరికి నతిప్రియంబులు కావే. 116

వ. అనుటయు నాపులోమజావల్లభునకు శుచిముఖీవల్లభుండసు
ముఖాళితల్లజాం డుల్లసితవదనుం డగుచు నెదుర నిలిచి
దేవా యీవేళ కావజ్రనాభుండు ప్రాభవాభిమానంబునఁ
గన్నుఁగానమిఁ దన్నుఁ దా నెఱుఁగకున్నవాఁడు నాకుఁ
జూడ నిప్పటికి కా దెప్పటికి నప్పరమతాపసుఁ డింక నీవం
కకుఁ గదలిరా నెఱుఁగఁడని తోఁచుచున్నయది యైనను
మానసంబున దేవర దేవకార్యం బేమియు నేమఱ కుండు
నది యిదియంతయు నింతకుమున్ను వజ్రపురినుండి యేము
గొందఱము వచ్చితిమి గానఁ గానంబడిన యర్థంబు విన్న
వించితి నెంచి చూడఁ గించిదూనంబుగా వానిరాజ్య
సంపదయుఁ దుదకువచ్చినది యిది మదీయజాయవలన వినం
బడియెఁ దద్వి శేషంబును దానిచేత విన్నపంబు చేయించెదనని
తనచెలువం బిలిపించి బలరపుం గనిపించి నీవు నాకు వినిపించిన
వజ్రనాభురాజ్యావసానసామీప్యంబు స్వామికి నేమియుం
గొఱ్ఱెతపెట్టక విన్నవింపు మనుటయు నాశుచిముఖి శత
ముఖున కభిముఖియై యిట్లనియె. 117

చ. తడవులఁ బట్టి యేము సతతంబును బోదుము వానివీటికిఁ
గడు మతి చాలమిం గడుపుఁగక్కఁ జేతిన్నురలోకనాథ మా
యెడఁగలయట్టితప్పిది సహింపుము పక్షులమాట నొక్కఁ వెం
బడి నిది చెల్లెఁగాక రిపుప్రాంతము చేరెడువార లాప్తులే.
వ. వీమునుం బోక మానెద మని తలంతు మేని. 119

సీ. గగనస్రవంతిలోఁ గలసువర్ణాబ్జంబు
లందు మేలేర్చి తా నపహరించి
మానసంబు శతాత్తుమానసంబును బోలె
నిస్సారసత్వంబు నెరయఁ జేసి
బిందుసరంబులోఁ గుందనపుందమ్మి
పేరు లే కుండంగఁ బెల్లగించి
సౌగంధికాఖ్యకాసారంబు జలమాత్ర
శేష మై దీనతఁ జెందఁ జేసి

తే. మఱియుఁ గలదివ్యసరసులు నెఱియఁ జేసి
తనదు కేలిదీర్ఘికలందుఁ గనకనలిన
జాతు లెల్ల నాటించినాఁ డాతఁ డింద్ర
యటు చనక మేఁత నడుచునే హంసములకు. 120

వ. అది యట్లుండె నట్లు వజ్రపురంబునం గల కొలంకులం
దటాకంబులం గేళాకూళుల బొడ్డనబావుల నడ్డపెట్టు లేక
విహరించుటకు వజ్రనాభముదల యడిగి తజ్జలాశయంబు
లన్నింటికి నస్మదీయ సంక్రీడనంబుకలిమి యలంకారం
బగుట యొంచి యతం డంగీకరింప యథేష్టవిహరణంబుల
నహరహరంబునుం బ్రవర్తిల్లుచున్న యేము నిన్నుఁ గన్న
కాంతఃపురంబున నొక్క సరోవరంబునం బరఁగుతటి

సామ్రాజ్యలక్ష్మీసాక్షాత్కారానుకారిణియైన యొక్కకన్య
కామణి తనచెలిక త్తియతోడం దత్తటంబునం గ్రొత్తవిరిగు త్తి
మొత్తంబుల నత్యంతంబు చెలువొందుగురివిందపొదరింట
నొంటినుండి యవ్వాలుగంటితోడ! 121

చ. కమలదళాక్షీరో వినవుగా కల యొక్కటి గంటి వేకువ
సమధికమైనయద్భుత మొనర్చుచు నున్నది యెన్నుకొన్నలో
కమునను గన్నవిన్నయది గా దది కొంతనిజంబు కొంత స్వ
ప్నము నని పల్కి సిగ్గుకతన మఱి చెప్పక దాచె
దాఁచినన్. 122

క. ఒట్టిడుకొంటివి గద నీ
కెట్టిరహస్యంబు దాఁప నే నని మనలో
నిట్టిని గలవా యని చెలి
యట్టే తప్ప దన విరచితాంగీకృతియై. 123

వ. ఆకలకంఠి తనకల సకలంబు నకలంకసౌహార్దంబున నిట్లని
వినిపించె. 124

చ. హిమగిరిరాజకన్య పరమేశ్వరి నాకల సుప్రసన్న యై
విమలదరస్మితామృతము వెల్లువ చెక్కులఁ బిక్కటిల్ల న
మ్మమతను జేరఁగాఁ బిలిచి మక్కువచే ననునొక్కకేల మే
నిమురుచు నీకు నొక్కరుగనిక ఘటియించితి నంచుఁ బల్కు
చున్. 125

సీ. సంకల్పమాత్రతత్క్షణసన్నిధాపితం
బగుచిత్రఫలకంబునందు నొక్క
పురుషు నత్యాశ్చర్యతరరూపలావణ్య
గాంభీర్యశౌర్యాదిశుంభదఖిల

గుణములఁ గొమరొందఁగొమరుఁ బ్రాయపువాని
బ్రాసి యితండ నీవల్లభుఁడు
ప్రద్యుమ్నుఁ డనియెడు ప్రభుకుమారుఁడు మీకు
నిద్ధఱకును జనియించి నట్టి

తే. పుత్త్రుఁ డీపురి యేలు నోపాలఁతి యనుచుఁ
బలికె నఁట నేను నచటిపెద్దలు గఱప:గ,
బ్రొక్కి యనిపితి నఁట యిందు నిక్క మగుచుఁ
బడఁతి యున్నది తచ్చిత్రఫలక మిపుడు. 126

ము. అనుచు న్నెచ్చెలితోడ నచ్చెలువ యట్లత్యద్భుతస్వప్న
ముఁ, వినిపింప న్నికటంబున న్నెలఁగుచుఁ బింటి న్సురా
ధీశ దా,నన యే నెన్నిక నిర్ణయించితి మదిం దథ్యంబుగా
వజ్రనా,భునకుం గాలము చేరువౌట యిది నీబుద్ధి న్వివేకిం
పుమా. 127

సీ. ఆయింతిఁ బ్రద్యుమ్నుజాయగాఁ బలికిన
గౌరిమాటకు బొంకు గలుగ దనుము
దనుజవిరోధిపుత్త్రునకు నాదుష్టదై
త్యుఁడు తనంతఁ దనూజ నొసఁగఁ డనుము
ప్రద్యుమ్నుఁ డట్లు ప్రభావతీపతి యైన
దానవునకుఁ బోరు తప్ప దనుము
వజ్రపురము ప్రభావతికొడు కేలుట
యసురకు జయ మైనఁ బొసఁగ దనుము

తే. చిత్రఫలకంబు ప్రత్యక్షసిద్ధ మగుటఁ
జేసి యాకల యధికవిశ్వాసయోగ్య

మదియు వేఱువఁ గావున నచిరభావి
ఫలము దేవేంద్ర నీ వెంచి తెలిసికొనుము. 126

వ. ఆకన్నియ పేరు ప్రభావతి యగుటయు నది వజ్రసాభుని
కూఁతు రగుటయుఁ దదీయస్వప్నకథనానంతర ప్రవృత్తంబు
లయిన యమ్మత్తకాశినుల యుత్తరప్రత్యుత్తరంబులవెంబడి
నెఱుంగంబడియె నవియుం గొన్ని వివరించెద భవదీయ
కార్యోపకారి యైనయంశంబు గలిగిన గ్రహించునది యని
యాయంచగరిత యకించిదంచిత సహజమాధురీధురీణవాణి
రామణీయకంబు కార్యకామనీయకంబున నినుమడించి బిడౌ
జు నిబిడౌజుం జేయుచుండ నిట్లనియె. 129

క. విను మట్లు తనమకల చె
ప్పినయాయమఁ జూచి దానిప్రియసఖి యనయం
బును వెఱ గందుచు మెచ్చుచు
వనితా నీ వెంతభాగ్యవతివే యనుచున్. 130

131

వ. శిరఃకంపం బొనర్చి.

తే. ముసుపు గౌరివరంబుచేతనె జనించి
తపల నీవె ని న్నన్న మీాయమ్మ నేమ
మట్టి దిట్టిది నాఁ జిన్నె యగజ నీవు
నింత మెప్పించుకొంటి నీ కెవ్వ రిడు. 132

చ. వలిమలయాఁడుబిడ్డ కల వచ్చి యనుగ్రహ మెంతయేనియుం
గలుగక యట్లు చిత్రఫలకంబున నీకు లిఖించి యిచ్చుటే
చెలువుని నింతదృష్టముగ జెప్పెదనొండొకపోతుటీఁగకుఁ
బొలయఁగ రానిచోట నిది పుట్టుటనెగ్గగు నీదుతండ్రిచేన్.

ఆ. చిచ్చు లేక చిముడుముచ్చరిఁ డీపుద్ది
వజ్రనాభుఁ డోర్చువాఁడె యకట
యగజపేరుపెట్టి యతివ యెవ్వతో యింత
చేసె ననుచు మమ్ముఁ జెందుఁ దొలుత. 134

క. ఆచిత్రఫలక మెవ్వరు
చూచిన వెలివిసరి యపుడు సుబ్బేడు నది నీ
వే చూచు టేను జూచుట
యోచంచలనయన యింతయు నెఱుంగుదువే. 135

చ. ఇతరులు రాకమున్న యది యెక్కడఁ బెట్టినదానవో సుశీ
ఘ్రితఁ గొని తెమ్ముతల్లిఖితుఁ గన్నులఁజూచినదాఁకనామనం
బతిముదితంబు గా దగజ యారసి యెవ్వనివ్రాసెనో సురూ
పతపస నీకు జోడయినభవ్యుఁడు దుర్లభుఁ డెల్లసృష్టిలోన్.

వ. అనవుడు నక్కాంత యిక్కడ నొక్కచిగురుంబొదరుటీఅమి
నిడినదాన నని యాక్షణంబ తెచ్చి నెచ్చెలియుం దాను
నప్పలకకప్పుఁబావడ యెడలించి. 137

చ. కలకల నవ్వినట్లు తెలికన్నుల నిక్కమ చూచినట్లు తోఁ
బలుకఁ గడంగినట్లు కడుభావగభీరత లబ్బినట్లు పెం, పొల
యఁ దనర్చి జీవకళ యుట్టిపడఁగ శివ వ్రాసినట్టియా, చెలువు
న కాభిముఖ్యము భజింపఁ దలంకెనుఁదాను బోటియున్.

ఉ. చిత్తరు వన్న నిశ్చయముచే నెదురుండి మొగంబు చూడ
మో, మెత్తును సత్యపుంభ్రమసమృద్ధిని గ్రమ్మఱుః దత్క్ష
ణంబ లో,నొత్తుమః దత్తఱంబుః ద్రపయూగముకజంగ నిరీక్ష

ణేచ్చఁబో, మొత్తును భర్తచూపు దనుమోచుట దోఁచిన
నోసరిల్లుచున్. 139

తే. వెలి యుఁదఁ ద్రపయు లోనుగఁ గలవిభ్ముసమితిఁ
గడుఁ గలఁగి పోక యుండఁ దా నడుము నడఁచి
నేచి చిత్రతాసిశ్చయ మెచ్చరింప
నింతి క్రమమునఁ బ్రియుని రూపెల్లఁ జూచు. 140

వ. అత్తలోదరిచెలిక త్తెయు నత్యంతవిస్మయాయత్తచిత్త యై
యొక్కింతతడవు చూచి యిట్లనియె. 141

ఉ. ఇంతటిపెడంగు లోకమున కెవ్వరి కున్నది యంబ తా నిజా
త్యంతికనైపుణీసహిమ మించన వ్రాసెకొ యేమొ కాక
యా, చింతయుఁ గూడ దీతని సృజించియొ జోడుగఁ గోరి
సుమ్ము దా, నెంతయు నేర్పుమీఱి నజుఁ డిట్లు సృజించె
నినుం బ్రభావతీ. 142

వ. అనుటయు నక్కాంతాతిలకంబు. 143

ఉ. ఇచ్చక మాడుమాట లివి యొల్ల నటుండఁగ నిచ్చి నీకు నీ
నెచ్చెలితోడు సుమ్ము సఖి నిక్కము చెప్పుము వ్రాత నేర్పుగా
కిచ్చెలువంబు గల్గుఘనుఁ డెక్కడ నే నొకఁ డుండె నేని నే
దచ్చరణాశ్రయంబునకు దాస్య మొనర్పఁగ నైననట్లనే. 144

వ. అని మఱియుఁ బెక్కుచందంబులం గందర్పరాగంబు తేట
పఱుచుమాటలం దనపోలితోడం దడవు సంభాషించుచుండె
ననియుఁ బదిలంబుగాఁ దెలిసిన నమ్ముద్రిక ప్రద్యుమ్ను
శీఘ్రినయనంబునకు ముద్యోగంబు తద్దయుం జేయుటఁ
సంభావితంబు గావున దేవకార్యంబునకు ముపకారంబు వోలెఁ

దోఁచుచున్నయది యని చెప్పుటయు నవహితమానసుండై
యాకర్ణించి. 145

శా. ధారుణ్యాభరణాయమానబుధతాధారుండు భూమోల్లస
త్కారుణ్యామృతశైత్యనిత్యదృగలంకారుండు నేత్రాంత
గావహారుణ్యాంకురకల్పితారిమదసంహారుండు కీర్త్యంగనా
కారుణ్యాంగళనౌషధాభిజనవిస్తారుండు శూరుం డనిన్.

క. సారతరవైదికసమా
చారుఁడు బహుశృపక్రతూపచారుఁడు నిరహం
కారుఁడు సాంగానంగా
కారుఁడు సన్నుతనచర్గిప్రకారుఁడు సభలన్. 147

జలధిగభీరుఁడు శాంతవికారుఁడు శాస్త్రవిహారుఁడు సౌము.
నసా, చలవరధీరుఁడు శశ్వదుదారుఁడు సంహృతవైరుఁడు
శంభుపదా, చలితవిచారుఁడు సాదిమసారుఁడు సత్పరివా
రుఁడు సర్వనుతో,జ్జ్వలగుణవారుఁడు సంవిదగారుఁడు సం
శయదూరుఁడు సద్విధులన్. 148

గద్యము. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవ
పింగళియమరనార్యతనూభవ సౌజన్యజేయ సూరయనామ
ధేయ ప్రణీతంబైన ప్రభావతీప్రద్యుమ్నం బను మహా
ప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు

ప్రభావతీప్రద్యుమ్నము

ద్వితీయాశ్వాసము



చణగౌతమగోత్ర
ప్రాచీనామాత్య కీర్తి భామావిష్వ
ద్రీచీనగమనశిష్టు
కాచార్యుఁడు సూరమంత్రి యమర్యారుఁడిలన్. 1

వ. ఆసవాస్త్రాతుం డపేతీతప్రయోజనానుకూల్యంబుకంటె సా
పెంటిరాయంచయంచిత వచనరచనావిచక్షణత్వంబు చిత్తం
బునకుం గ్రొత్తయింపుసొంపు సంపాదింపుచుం బెంపు మీఱి
నింపులగు మెచ్చు నచ్చెరువు నిచ్చలంబులై తనర ని
ట్లనియెం. 2

సీ. శబ్దసంస్కార మెచ్చటను జూఱఁగనీక
పదమైత్రి యర్థసంపదలఁ బొదలఁ
దలఁపెల్ల నక్లిష్టతను బ్రదీపితముగాఁ
బునరుక్తిదోషంబు పొంతఁబోక
యాకాంక్షితస్ఫూర్తి యాచరించుచఁను శా
ఖాచంక్రమక్రియఁ గడపఁ జనక
ప్రకృతార్థభావంబు పాడుకో నదకుచు
నుపపత్తి యొందు నత్యూర్జితముగ

తే. నొకటఁ బూర్వోత్తరవిరోధ మొంద కుండఁ
దత్తదవయవవాక్యతాత్పర్యభేద
ములు మహాకావ్యతాత్పర్యమునకు నొనరఁ
బలుక నేర్చుట బహుతపఃఫలము గాదె. 3

క. నీ వెవ్వరికొలఁదియుఁగా
వోవరటామణి విహంగయోషవె భాషా
ప్రౌఢిమ్ణము చూడఁగ వా
గ్దేవతవో కాక యాకెదిగ్దినకవివో. 4

క. అనుటయు రెండవపద్యం
బనిమిషవర తప్ప దెట్టియర్థమును దగు
లొ్కనఁ దివియక వెలివోని
చ్చునె బుధుఁ డూహించి చేయుసుకవిత్వంబుల్. 5

ఆ. విను సురేంద్ర పద్మజునితేరు దివుచు సా
రంధకాఖ్యుఁ డగుమరాళవిభుని
బిడ్డ నేను వాణి పెనుపంగఁ బెరిఁగి త
ద్విమలశిక్షఁ గంటి విద్య లెల్ల. 6

వ. అని రాజహంస తనపూర్వం బెఱింగించిన దేవేంద్రుఁడు దానంజేసి కాదే నీవింత సామర్థ్యంబునం బొలుపు మీఱు చున్నదానవు మీఁదికార్యంబుసకుం బర్యాకులిత భావం బునం జేసి త్రోవఁ గానక దీనత నున్న మాకు మాపాలి భాగ్యదేవత యీవిధంబున నిన్ను నన్నిటికి నాధారంబుగా ననుగ్రహించెం గావున దేవకార్యంబు కడముట్టి నిర్వ హించుటకు నీవతక్క నొరులు నేర్ప రిది యంతయు నెఱింగి యొంతయుం బ్రార్థించెద నంచబలఁగంబుతో నెప్పటియట్లు

వజ్రపురంబున కరిగి కేలిదీర్ఘికల విహరించుచుఁ బ్రభావతి
తోడి చెలిమి కలిమికి నుపాయంబొనర్పి యమ్ముద్దియకుం
బ్రద్యుమ్ననం దనురాగంబు బలియునట్లుగా వలయు నెఱిం
గున నతనిగుణంబు లభివర్ణించి యాయిద్దఱకును శీఘ్రసంగ
మం బెవ్విధంబున నగు నది నీవ యొఱింగి సంఘటింపుము.

క. ఏ ననిపితి నని ద్వారప
తీనగరికిఁ బోయి వాసుదేవునితో నీ
పూనిక సకలము చెప్పి న
వీనాదృతి నతనిబుద్ధి విని చనవలయున్. 8

క. అని హంసంబుల నన్నిటిఁ
గనుఁగొని మీ రెల్ల దీనికార్యవిధికి న
త్యనుకూలత మై నేత
ద్వినియోగము నడపవలయు దేవహితముగన్. 9

ఆ. అని యనుప మరాళి యమరాళికార్యం బొ
నర్పఁ జనియె సురలు నమ్మి పొగడఁ
బరిగణింప విశదపక్షపాతులప్రవ
ర్తనము లెట్లు నక్షఁ దగక యున్నె. 10

వ. అది యట్లుండె నట్లు గదలి చని. 11

తే. అష్టమహిషీసమేతుఁ డై యాలయోప
వనసన్నిధమంటపవర్తి యైన
కృష్ణు దవుదవ్వులన విలోకించి తెలిసి
యితని నెఱిఁగించుకొన వేళ యిదియ యనుచు. 12

క. తనయంచబలంగముఁ దా
నును శుచిముఖి నభము డిగ్గి నూత్నవిలాసం

బొనరించె సరోలక్ష్మికిఁ
గవకాంచితపద్మచకచకద్ద్యుతిచేతన్. 13

వ. తదనంతరంబ తా నొక్కతియ రక్కసులగొంగచెంగటికి నల్ల
నల్ల నడచి. 14

సీ. తొడలు తలాడగా నిడి రుక్మిణి భఁజింపఁ
బదము లొత్తుచు సత్యభామ కొలువ
సురటి చేఁగొని భద్ర శుశ్రూష గావింప
విసిచామరము మిత్రవింద యిడఁగఁ
గాళింది వేడ్కతోఁ గాళంజిఁ దాల్ప జాం
బవతి తములపాకు మడిచి యొసఁగ
గొడుగు పావలు కేలఁ గొని సాగ్నజితి యుండ
జలములగిండి లక్షణ వహింపఁ

తే. గ్రొవ్వెలుంగులతోడికార్ముగులు వోలె
నొప్పుకృష్ణునిచేరువ నొప్పె హంసి
నిండు నెలరీతిఁ దారకాన్వితనభంబు
పొలుపుఁ జెలిపెడి నత్తమ్మికొలనికెలన. 15

తే. బెదరు లే కిట్లు మిక్కిలి గదియ వచ్చి
యున్న తనదిట్టతనమున కువిద లెల్ల
నరుదుపడఁ గృష్ణుఁ జూచి న న్నరవిభుఁడు
పనిచె నీ కొక్కమాట చెప్పంగ నసియె. 16

వ. అని తదనంతరంబ. 17

క. తనతనయుఁడు రాక్షసుపైఁ
జనియెడు నని రుక్మిణికి నసమ్మత మగునో

యనుశంకఁజేసి హింసాం
గన యేకాంతంపుమాట గ ల దని పల్కెన్. 18

క. పలికినఁ గమలాపిభుఁ డా
పులుఁగుపడఁతిమాట నేర్పు బుద్ధికళాకౌ
శలమును మెచ్చుచు నెంతయు
మొలకనగవు చెక్కుటద్దములఁ దళుకొత్తన్. 19

చ. చెలువుగ భోజకన్యతొడఁజేర్చినమూర్ధము సత్యభామయూ
రులపయి నున్నపాదములుఁ బ్రోర్జితలీలఁ దరల్చి లేచి యు
జ్జ్వలనిజపాణిపద్మమున జాంబవతీకరనాగవల్లికా, దళములు
పుచ్చుకొన్నఁ బ్రమదల్పని రండలుఁ గొంతదవ్వుగన్. 20

తే. ఇట్లు గోపిందుఁ డేకాంత మిచ్చి వినఁగ
హింసి తము వజ్ర పిలిపించు టాదిగాఁగ
నచటి కనుచుట తుదగాఁగ నతనితమవ
చరిత్రప్రసంగంబు నిరవశేషముగఁ జెప్పెన్. 21

వ. ఇట్లు చెప్పిన, 22

చ. పడుగులపల్కుపశ్రుతిగ వారక మున్ను సునిశ్చితత్వముల్
బడసినకార్యపద్ధతికిఁ బట్టివధూవచనక్రమంబుచేఁ
గడపు సమర్పితం బగుటఁ గంజదళాక్షుఁడు సంతసిల్లినే
ర్పడియెనువజ్రనాభవధభారవహుండిపుడంచునాత్మలోన్. 23

వ. ఇట్లు సంతసిల్లి శుచిముఖి కిట్లనియెఁ. 24

చ. బలవిభవాభిశోభితుఁ డభంగురశౌర్యధురంధరుండు కా
వలసినమాయలు న్దివిజవైరులకుఁ గరంబు నేర్పు నీ
పలుకులచంద మూహయఁ బ్రభావతికిం బతిగాఁ గలాఁడు ని
శ్చలముగ రుక్మిణీసుతుఁడు చంపు నవశ్యము వజ్రనాభునిన్.

క. ఆరాత్రిసుపట్టణ మె
వ్వారికిఁ దదనజ్ఞ లేక వైరమునఁ జొరం
గా రాదఁట ప్రద్యుమ్నుఁ డ
వారణఁ దత్పురమునఁ జొచ్చువైపు విను మింకన్. 26

సీ. భద్రాఖ్యుఁ డగు నటప్రముఖుఁ డొక్కఁడు ము
న్నరుదెంచి యజ్ఞనకాధ్వరమున
ననయంబుఁ గూడినమునిసభం దన నాట్య
గరిమచే మెప్పించి వరము గాఁగఁ
దన కవధ్యతయు సప్తద్వీపగమనంబు
నాకాశగతియు నాట్యము లయందు
నెవ్వరిరూపు వహించె వారలయట్లు
తాను భేదము లేక తనరుటయును

తే. బడసి యేఁడుదీవుల నాటపస నెరపుచుఁ
దిరుగుచున్నాఁడు వానిపై దితిసుతునకు
వేడ్కఁ బుట్టంగఁ జెప్పి యవ్వీడు చొరఁగ
ముదలగొను మాతఁడై వచ్చు ముదనుఁ డంత. 27

వ. ఇది నీకుఁ బరమప్రయోజనంబు దీన నుపయోగింపఁ దగిన
యవాంతరకృత్యంబులుఁ దత్తదుపాయంబులు నీవ యెఱుఁగుం
గుదు పొమ్ము సురకార్యంబు నిర్వహింపు మని వీడుకొలి
పినం దనమరాళజాలంబుతో జాలపాదవనీత గగనంబున
కెగసి వజ్రపురంబున కభిముఖంబుగాఁ బ్రయాణంబు సలుపు
నప్పుడు ద్వారకానగరబాహ్యప్రదేశంబున వాహ్యాళివిహార
పారస్యంబునం దగిలి యున్నప్రద్యుమ్నుండు. 28

చ. తనహృదయంబు వెంబడిన తప్పక ఘోటక మంతనంతనే
పనుపడ నిల్చి ముందఱకుఁ బాఱి కెలంకులకుం దొలంగి దా
వెనుకకు నేఁగుదెంచి కడువేడ్క రయినర్వఁగ బంతియాడ నె
మ్మిని గనకంపుఁగోల నడిమింటనె త్రిమ్మరఁదారికొట్టుచున్. 29

వ. మఱియును. 30

చ. ఎగురఁగవైచి కొట్టు టది రయింతభరం బని బంతియగ్రగా
మిగ వడిఁ బొఱవైచి పుడమిం బడనీకరయి దాని మీఱి చి
త్రగతిహయంబుఁదోలుచును గ్రమ్మఱమీఁదికిఁ గొట్టి యూడెపిం
తగఁ దనచేతిరత్నమయదండము కాంతులుగాడిపాఱఁగన్. 31

వ. వెండియు నతండు మండలగతుల నతులంబుగాఁ దురంగంబుఁ
దోలి యాడె నప్పుడు. 32

సీ. తొలుదొల్త నయ్యేకతురగంబు మండల
గతిచారి యగుచు నిక్కంబు తోఁచె
నావెనుకను సరూపాశ్వాలి చెదరక
చక్రాకృతిని బర్వుసరణి తోఁచె
నంతట ననతిస్ఫుటావయవంబుగా
నెనసి యేకాంగవేష్టనత తోఁచెఁ
దుదఁ దద్విభూషణద్యుతిరాజిమాత్రంబు
గొఱవి త్రిప్పినరీతి మెఱసి తోఁచె

తే. నంతకంతకు గతివేగ మగ్గలింప
రాఁగ వాగె రయిచ్ఛరిక పరాకు జియ్యి
యనుజనులు జీచ్ఛవడి తమపని మఱవఁగఁ
బరఁగునమ్మేటినెఱరాతు ప్రౌఢికతన. 33

చ. ఉరుజవశాలి యత్తురగ ముల్కుకచక్రనయావలంబి యై
తిరుగు రయంబుచేత నెడత్రెవ్వక కుమ్మరిసారెచాడ్పునన్
బరఁగెఁ గడున్ ధృతాభినవభాండతకుందగనున్కిపట్టు దాఁ
దరలకపైని దద్భ్రమణదండగతిన్ హరిపుత్త్రుఁడొప్పఁగన్. 34

వ. అతఁ డంత. 35

క. వల్గితముఖగతిపంచక
వల్గువిహారముల సైంధవము నలయించెన్
వల్గావిభాగకుశలత
వల్గత్కుండలమరీచివల్లరు లెసఁగన్. 36

శా. నానావీథిగతిప్రభేదవిహృతిన్ సంతృప్తుఁడై కంతుఁ డింపూ
నన్ వాగె గుదుంచినన్ బురుషకప్రోన్నమ్రపూర్వాంగమై
కానంగాఁ బిడియొన్ మరుజ్జవన మాగంధర్వ మర్కాశ్వసం
తానస్పర్ధను మిన్ను వ్రాఁకెడుక్రియన్ దా నెంతయుం
జూడ్కికిన్. 37

సీ. సముపలాలనయుతస్కంధాంతికాస్థల
దమితతేజోమహార్ధత్యకంబు
దంతాళికానియంత్రణసమున్నామితా
కుంచితగ్రీవాసమంచితంబు
దందన్యమానశబ్దాయమానఖలీన
ఖణిఖుర్ఖురితసృక్ప్రద్వయంబు
ఘనఘుర్మడిండీరఖండపాండురితప
ల్యాయనవర్ధోభయప్రాంతకంబు
తే. నగుహయము డిగ్గెఁ బ్రద్యుమ్నుఁ డంకపన్నె
యొకటి సాహిణియవ్వల నూఁదిపట్టఁ

దనయనుఁగుచెలికాఁడు కైదండ నొసఁగఁ
బ్రజ సురాళించి మణులు వస్త్రములు వైవ. 38

ఆ. అపుడు గగనసరణి నరిగెడుశుచిముఖి
యతనిఁ జూచి యల్లయతఁ డితండ
కావలయు నపశ్య మీవరపురుషుతో
మాట లాడి చనుట మనకు మేలు. 39

క. అని యాప్రద్యుమ్ననకుఁ
వినఁబడునట్లుగ మురాళవితతులతోఁ బ
ల్కి నిజోక్తి కతఁడు వెఱఁగం
ద నయుంబున నవియుఁ దాను ధరణికి డిగ్గెన్. 40

సీ. మరునశ్వగతి మెచ్చి సురలు వైచిన పైఁడి
వ్రాత క్రొమ్మడుఁగుదువ్వలువ లనఁగఁ
దర్పకు నెఱిరౌతుతనము పేర్మికిఁ గ్రమ్ము
కొనుసతేజగకీర్తినము లనఁగ
హయఫేనధావళ్యయాచ్ఞార్థమై వ్రాలు
తటిదనుగతసితాబ్దంబు లనఁగ
వాజివిభ్రమజితావర్తత దొలఁకుది
వ్యులయేటిసాజ్జరేణూస్త్ర లనఁగఁ

తే. గనక రేఖలతోడి పెక్కులబెడంగు
చూపఱకుఁ గనుపండువై సొంపు మీఱి
జలదపథమునసుండి భూస్థలికి డిగ్గు
హంసములు వర్ణనాసీమ నతకరించె. 41

సీ. ఇట్లు గన్పట్టుచు నేతెంచి యంచలు
వసుధచేరువ నేటవాలుగాఁగ

నతినిశ్చలప్రసారితపత్రంబులై
డిగుచుఁ గామునిముందటికిని గొంత
సరి గడవఁగఁ బాఱి మరలి బోరలు దెట్ట
గిల నొక్కకడ వంచి మలపు దిరిగి
రొఱిక లంతట రెండు నెఱియఁ జక్కఁగఁ జూచి
యవనిఁ గా ల్మోపి తొక్కార్చి ముడిచి

తే. మొగము లొకవింతయొయ్యారముగ మలంచి
యీఁకను విదిర్చికొనుచు నొక్కింతతడవు
హైమరేఖావిచిత్రనిజాంగరుహావి
నిర్మలతఁ జూడ్కులకు నింపు నింపు చుండె. 42

వ. అంతఁ బ్రద్యుమ్నుఁడుద్యోతమానకౌతుకంబున వానినుప
లక్షించి పక్షివరులారా తొలుత నితనితో మాటలాడవలయు
ననుకొంటి రిచ్చట నెవ్వనితో నేమి మాటలాడవలయు
నతనిం బిలిచి సంభాషింపుఁ డట్టిప్రయోజనంబున నెందుఁ
బోవుచున్నవారలో మీర లనోహరోధంబునం గార్యవిరో
ధంబు సైరించి యుండరుగదా యనుశంకచేత సంకోచంబు
లేక వేగిరించి యీగతిఁ బలుకవలసెఁగాని భవదీయసన్ని
ధానసౌభాగ్యంబునం దనిసి కాదు మీరూపచేష్టావచో
విశేషంబు లరయ దివ్యజాతిపక్షులరు గాని ప్రకృతిహింసం
బులు గా రనుటయును నంత శుచిముఖి యఖిలజన మనో
హరం బైన మధురస్వరంబున ని ట్లనియె. 43

ఉ. ఇచ్చట మేము వేఱి మఱి యెవ్వరితోడను మాట్లలాడఁగా
వచ్చెద మచ్యుతాత్మజ దివస్పతిపంపునఁ గృష్ణుపాలికిఁ

వచ్చియతండువీడ్కొలుపవారలయిద్దఱియాజ్ఞలుగడుఁ
జొచ్చరికఁ ధరించియిపుడేఁగెడులాగిది యొక్కచోటికిన్.

ఉ. ఇప్పుడు నిన్నుఁ జూచి కొలువిచ్చుక చేయ కతిక్రమించిపో
నొప్పదటంచు వచ్చితిమి యోగ్యసమర్హాణమ్మానుటొంతయు
న్దప్పుగదయ్య యాదవవతంస నినుం గని నీయనుగ్రహాం
బొప్పుగఁగాంచి పోవుట ప్రయోజనసిద్ధికిమూలమాకయన్.

క. నీపలికినట్లు యేము ను
రాపగఁ గ్రీడించుదివ్యహాంసములము నీ
చూపునకుఁ దప్పు గలదే
యేపట్టున నైనఁ బంక జేక్షణతనయా. 46

వ. ఏము కాళ్యపులము మమ్ము నింద్రుండును మీతండ్రియు వేం
ద్రుండును నిజపరివారంబులోనివారిఁగా విచారించి యీ
రీతిఁ బని పంచి నడుపుకొనుచున్నవారు వారిజాక్షునకుదక్షి
ణభుజాదండంబునుం బోలె నఖిలకార్యంబులందు నత్యంత
ధురంధరత్వంబు వహించి యున్నవాఁడవు గావున మీ
విధంబు నీకు విన్నవించుకొంటి మెల్లపట్టునం దృష్టిఁ బెట్టు
కొని యుండునది యేము పోయి వచ్చెద మనినఁ బ్రద్యు
మ్నుం డిట్లనియెఁ. 47

తే. మీరు పోయెడికార్య మెవ్వారలకును
జెప్ప రాదేమొ పోనిమ్ము చెప్ప మొకటి
యల్ల యతఁ డితఁ డనుకొంటి రాది నేచట
నాప్రసంగంబు రాఁ గారణంబు గలిగె. 48

క. అదియును జెప్పఁగ వచ్చిన
యది యైన నొకింతవడి ప్రయాణత్వరయున్

గుదియింప వచ్చునేనిక్
బదరక నిమిషంబు నిలిచి భాషింపఁదగున్. 49

చ. అనుడు రహస్యమైనదియెయానుభవత్పరిపృష్ట మెంతయుఁ
జనక నిమేషముం దడయ సంగతి గాదును మాకు నైన నీ
వనఁగ జనార్దనుం డనఁగ నారయ భేదము లేదు కావునఁ
వినువినిపింతుమాపనియునీదు ప్రసంగమునన్ను కల్మియున్.

వ. అని శుచిముఖి యిట్లట్లు పలుకఁ గొంకి నలువంకలుఁ బాఱఁ
జూచుటయు నాచూపు వెంటనె శంబరాంతకుచూపు
దీపిత్తై కాంతకాంక్షం బగుచుం బరఁగినఁ బరిజనసమా
నంబుగా మాననీయులు నాయన యున్నచోటికిఁ గడు నెడ
గలుగఁ దొలంగి చని రంత నంతఁ గంతు నభివీక్షించి
యంచచెలువ చెలువంపుఁజెలువు గులుకుకలికిపలుకులకల
కలంబు వీనుల కపూర్వపర్వం బగుచుఁ బర్వచుండ ని
ట్లనిరొ. 51

క. వినవయ్య వజ్రనాభుం
డనియెడునొకదైత్యుఁ జంప యత్నము సతతం
బును నడచుచున్నయది బహు
దినములనుండియును హరికి దేవేంద్రునకున్. 52

క. తమకంపె మున్ను వాఁడే
తమవిూఁదట నేమి కీడు దలఁచునో యనుచుఁ
మము వారు వేగు పంపఁగ
నమరాహితుపీటి కిప్పు డరిగెద మహిషూ. 53

వ. అనిన విని యతండు. 54

క. కటకట మునవా రిది దు
ర్ఘటముగఁ గొని యెంతచింత గావించెద రె
ప్పటి కింక నేము మే మెం
తటిపగయును దీర్ప లేమి తరుయాజ్ఞ పసన్.

క. అకట తమమహిమ తా రెఱుఁ
గకయో మఱి యేలొ తెగరు గాక మరుత్కం
టకుఁ బీఁచ మడంపనె న
న్నొకనినె పంపినను దమనియోగముబలిమిన్.

వ. అనుడు శుచిముఖి మెచ్చు నచ్చెరువు నిరవ్రకొన నతనిం
జూచి యి ట్లనియె.

చ. భిదురధరుండుఁ జక్రియును బెట్టుగ దీర్ఘవిచార మింత చే
యుదురఁటవైత్యుఁడెంతబలియుం డొకదాయనికోఁచవాటికి
ట్లుదుటునవానిఁ ద్రుంతు ననునొక్కనిఁబంపిననంటి చాలదే
యిది నెరవైనబంటుతన మిట్టిది నీక తగుం గుమారకా.

ఉ. కయ్యపువేడ్క రేఁచుకొని క్రమ్మెడుతమ్మెదిరించియేమియుం
డయ్యక కొంతసేపు పెనుఢాకను జేతుల కాఁటి నిల్చువాఁ
డెయ్యెడఁ బోటుబంటునకు నెంతయుఁగౌతుకకారిగాఁడె నీ
వయ్యసురేంద్రుతోడియనికాసయొనర్చుటయుక్తమెన్నఁగన్.

ఆ. తరుకుఁ దామె ప్రల్లదంబునఁ బనిలేని
కయ్యమునకుఁ జనరు గాని తగిన
దురముగైన దివురుదురు తమయంతన
పిఱికికండ లేనిబిరుదుమగలు.

వ. అది యిట్లుండె నింక నీప్రసంగంబు మున్ను వచ్చినతెఱం
గును విన్నవించెద వినుము.

ల్లులగతినవ్వుడాలు పొదులుఁగమదిరాక్షీ మెఱుంగుఁజెక్కు-
లన్. 69

ఉ. అంబురుహాక్షీనాసిక నిజాన్వయశత్రువుఁ జంపకప్రసూ
నంబుఁ గరంబు గెల్చుట మనంబునఁబెట్టి తదీయపార్శ్వయు
గ్మంబున నిత్యసేవకతఁ గ్రాలెడుసీతణతారకాఖ్యరో
లంబకదంపతుల్ పెనువళావళి నెంతయుసంభ్రమించుచున్. 70

ఉ. బింబఫలోష్ఠికన్ను లనుబేడిసవిూ లిరుదిక్కులఁ సమా
నంబుగఁ బర్వుచున్న శ్రుతినామసగోయుగశోభ లిట్టు న
ట్టుం బిరువీఁకుసేయఁగఁగడుఁదమి నెందుకుఁగాక రెంటిమ
ధ్యంబునఁ బాఱెడిం బరువు లారయఁ జూపల మట్టిదేకదా. 71

తే. కలయ నాపాదమస్తకాంగములయందు
మించి పటిలీలఁ దరళతోదంచిత మగు
యువతిలావణ్యమును గన్నఁగవయు నతను
దంటవిూలకెక్కియ మనఁ దనరుఁ జూడ. 72

ఉ. ఎప్పుడు భక్తభావమున నిం పలరఁ ద్విజరాజుపాదముల్
దప్పక సేవ చేయుసుకృతంబునఁ గాంచెఁ జకోరయుగ్మవిూ
రొప్పున నొప్పుఁగన్న లవి యోలిని గ్రోలిన తేటవెన్నెలల్
చిప్పిలినట్లు మించు సతిలేనగవుఁ దెలినిగ్గుఁజూపులున్. 73

ఉ. సౌవరమాధురీస్పృహాపసం బికమో శుకమో తదీయజి
హ్వావిలసత్సరస్వతి నుపాసన చేయుచు నగ్రభూమి నిం
పావహిలంగ నేర్చి యుపహారముగా నిడినట్టిపల్లవం
బో విమలంపుబింబఫలమో యనవా తెఱ యొప్పునింతికిన్. 74

క. మగువయధరంబు పగడముఁ
జిగురును బింబమును బంధుజీవకమును గ

ట్టిగ గెల్చి కన్నసతీ-
ర్తిగతి న్నాసాగ్రమణిమరీచి వెలుంగున్. 75

తే. మృదులపవనాహతి నొకింత గదలి యాడు
పల్లవమునాటునను దోఁచుమొల్ల మొగ్గ
చాలుగతిఁ బల్కుబడి మోవిచాటునఁ గనఁ
బడుచు నింతిపల్వరుస కన్నాభింతి పటుచు. 76

క. చెలువపలు కమృతరసములు
గులుకుట వీనులకె కాదు కోమలదంతా
వళిరుచియును శీకరపుం
దెలినిగ్గునఁ గన్నులకును దెల్లము చూడన్. 77

తే. కనకకర్ణికాధారాళకాంతు లదికి
బాహులతికలు బిరుదుసంపంగిదండ
లిరుగడల వ్రేల వైచినకరణిఁ బరఁగఁ
గంబువిజయము పచరించుఁ గాంతగళము. 78

క. ఖరకరకరభిన్నము లై
కర మెలమి వహించుసరుణకమలంబులతోఁ
బురుడింపఁ దగునె గొజ్జఁగి
విరిబోకులబంతిగములు వెలఁదికరంబుల్. 79

ఆ. జిలుఁగుఁబయ్యెద యనువలలోన నాచెల్వ
గుబ్బచనుఁగవ యనుఁగోకయుగళి
యొగయఁ బెనఁగురీతి నెసఁగుఁ గ్రేవలఁ జఱు
త్పటులీల మెఱుఁగుందరఁగ లడర. 80

తే. చారుతరనాభి యనెడుగంభీరసరసిఁ
గడఁగి క్రీడించుమరునిశృంగారరసపుఁ

జిమ్మనపుఁగ్రోవిధార నాఁ జెన్ను మీఱుఁ
బడఁతినూఁగారు కన్నులపండు వగుచు. 81

చ. తనుతరరోమవల్లరికిఁ దా నిరువంకలఁ గల్గు లేమ నా
ననయము సూక్ష్మసూక్ష్మముగ తజ్జలజాననకౌను మించి లో
చనముల కిం పొనర్చుఁ గడుసన్నపుఁగారుమెఱుంగుఁదీఁగెచ
క్కనినిడుబీటవాఱి కనఁగాఁబడున ట్లతియత్నదృశ్యమై. 82

క. చనుఁగవ వ్రేఁగున గిటగిట
మనునెన్నడు మేమి యగునొ యనియొడిశంక
గనకపుఁగ ట్టిడినాఁడో
వనజాసనుఁ డనఁగ వనితపళు లిం పెసఁగున్. 83

తే. నెన్నడిమి పేరిమింట నన్నెలఁతబొడ్డు
పొన్నవిరి నిక్కముగఁ జూచి చిన్నఁబోదు
రభ్రకుసుమసౌరభసాధనార్థహేతు
వాశ్రయాసిద్ధ మనియొడియయ్య లెల్ల 84

చ. సుకవులు క్రిందుమీఁదరసిచూడకయీడనియాడుకొన్నమా
టకకదళీవిలాస మకటా విపరీతము గాక సాటియే
యకలుషరామణీయకసమంచితకోమలతద్వధూరుల
ట్లకి సరిగావ యెంత తలక్రిందయినఁగరిరాజహస్తముల్.

తే. రమణిజంఘలు శాలిగర్భములు హీర
దీప్తిజలపూర్తి నొప్పునందియలు మ్ల్లు
వానిలోపలఁ జలువకై వచ్చియున్న
కచ్ఛపంబులఁ బోలి మీఁగాళ్లు దనరు. 86

క. కెందామరలుఁ జిగుళ్లును
సౌందర్యశ్రీలఁ దమకు సరి గా వని యా

యిందుముఖి పాదములు నగుఁ
గందళదుజ్జ్వలనఖాంశుకైతవయుక్తిన్. 87

శా. శృంగగ్రాహికఁ జెప్ప వేఱె తెరువుల్ సిద్ధింపమిం జేసి చి
త్రాంగశ్రీనిధి నవ్వధూమణిని స్థూలారుంధతీన్యాయమా
ర్గాంగీకారమునన్ వచించితిని జంద్రాదోష్యపు ల్లూచనా
భంగుల్లానియథస్సహస్రగుణసౌభాగ్యంబులాయజ్ఞముల్. 88

ఉ. వెన్నెలతేటనిగ్గు నరవిందపుఁదేకువమృదుత్వముం బదా
ర్వన్నియజాళువాపసిఁడిరంగు మెఱుంగులథళధళ్యముఁ
గన్నియరూపుగాఁ గరువుగట్టినునోజ్జుడుపోఁతఁబోయఁబో
లు న్నెఱనేర్పుతో ననుటలోకులపల్కుదిచాల దేమియున్.

ఉ ఎమ్మెయిఁ బ్రజ్ఞ మీఱి వచియించెద నన్న వచింపలేన య
క్కొమ్మఁదెడంగులోననొకకోటితమాంశమునైన నంతమా
త్రమ్ము మదుక్తిశక్తి యనరాదతివాఙ్మహిమాధ్యనేనుమా
యమ్మ సరస్వతీసతి తనంతటిదానిఁగ నన్ను దిద్దుటన్. 90

వ. అని తాను బ్రహ్మదేవుని రథవాహనం బైనసారంధరుండను
హంసవంశావతంసుకూఁతు రగుటయుఁ దదీయసంబంధవశం
బున నంబుజాసనురాణివాసంబునందు వాణిపెంపుఁ బెరుఁగు
టయుఁ దదనుగ్రహంబునం దనకు నఖిలవిద్యలుం గరతలా
మలకం బగుటయుం జెప్పి మన్ముఖంబు శబ్దసంస్కారపూతం
బనుబుద్ధి నద్దేవియ నాకు శుచిముఖి యను పే రిడియె నని
యి ట్లనిసియె. 91

చ. నలినజురాణివాస మొకనాఁడు ననుం దనచేతి బ్రోదిరా
చిలుకనువాదుకుంగవిత చెప్పఁగదానియమించియందునా

పలుకులఁగొంతవాసిగనిభావమునంగడుమెచ్చుచున్నఖాం
చలమునసాదుతెక్కనులిచక్కఁగదువ్వుచుగారవించుచున్.

చ. ప్రబలము లైనకౌతుకకృపారసవత్సలతాదరంబులఁ
శబలితచిత్తలైయు యపుడు నాకుపమాతిశయోక్తికామధే
నుబిరుద మిచ్చి తల్లిఖితనూపురము న్భువనైకమాత య
య్యబలమదంఘ్రిఁ దాఁ దొడిగె నా బిరుదం బిది చూడు
మేర్పడన్. 93

క. అని నిజనూపురగతవ
ర్ణనికాయముఁ ద్రిప్పి చూపి నారాయణనం
దన యిట్టినాదుపలుకుల
కు నగమ్యము దనుజకన్యకొమ రూహింపన్. 94

వ. ఆజగన్మోహనాంగిం జిత్రఫలకంబున వ్రాసి యైనం జూపెద
నంటేని. 95

క. ఏయంగకమును భావన
చేయక వ్రాయంగ రాదు చేసిన నానం
దాయత్తత యది చొక్కుఁ బ
రాయత్తపుబుద్ధిఁ జెలువ నలవియె వ్రాయన్. 96

వ. అదియునుం గాక. 97

క. అత్తరుణీమణిరూపముఁ
జిత్తరువున వ్రాయు నేర్పు చేకుఱు నేనిఁ
దత్తుల్యవనిత నెందే
నత్తోలువేలుపు సృజింపఁడా తనసృష్టిన్. 98

ఆ. అజ్ఞుఁడె యొక ప్రసంగమై చెప్పు వింటి న
శ్కాంత యతనిసృష్టి గా కునికియు

నాదిశక్తి శివుమహాదేవి తనదైన
చిత్రమహిమచే సృజించుటయును 99
క. వినుమిపుడది సంస్మృతిపద
వినిజెందెను మాటమాటవెంబడినెందే
ననుభవభవసంస్కారం
బున కుద్బోధము ప్రసంగమున నగును గదా. 100
మ.దనుజేంద్రాంగన కంబికావరమహత్త్వస్ఫూర్తినాలోకమో
హన జన్మించుట వింటి వెండియుఁ దదంగాలౌకికశ్రీప్రవ
ర్తనమూహించిననట్లరెంటికిఁగడుఁదాఁగ్రాణమయ్యెన్మనం
బునకిట్లిప్పుడుసంస్మృతంబయిన యంభోజాతజాతోక్తియున్.
క. వినుము ప్రభావతి యన న
వ్వనితామణినాఁ బ్రభుర్థవంత మ్మగుచుఁ
దనరారుచుండు ననయం
బును యదుకులకలశజలధిపూర్ణశశాంకా. 102
తే. ఆప్రభావతి తనకల నగజ వచ్చి
వ్రాసి దయ నిచ్చె ననియొక్కరమ్యపురుషుఁ
జిత్రఫలకాభిలిఖితు నెచ్చెలియుఁ దాను
గరము వేడుకఁ జూడ నేఁ గంటి ననఘ. 103
క. ఆకన్నప్రతిమసుద్దులు
మాకు మునుపు కలిమిఁజేసి మహానీయతదీ
యాకృతిపొలు పంతయు భవ
దాకృతి గని యతఁడితండ యనుకొంటి మొగిన్. 104
వ. అని పలికి మాకు నిక్కడ మిక్కిలిం దడయుట యుచితంబు
గాదుఁపోయిరచ్చెద మనుప నవధరించితే యనుచుఁ దోడి
యంచలుం దాననప్పులుఁగుచెలువ యుప్పరవీధి కెగసె నప్పు

డమ్మరాళంబు లరాళంబులుగాక యాకాశభాగంబున గమన
వేగంబున దీఁగసాఁగిన బాగు మెఱయునిజగగుత్కనకరేఖా
మయూఖంబు లాఖండలారిదిక్కునకు నక్కజంపుఁబెలమిం
గొనలువాఱి యుద్దీపించుప్రద్యుమ్నప్రతాపవైభవంబునుం
బోలెఁ జాల నాలోకనీయంబు లగు చుండఁ దత్పురస్సరత
దీయకీర్తిమూర్తివిశేషంబులో యన సోయగంబున మీఱి
గగన మంతయుం గబళించుటకు నొక్కకడకు నొత్తుకొని
పోవ బారలు చాఁచినచందంబున నిస్పందప్రసారితంబు
లైన తనూరుహంబులతోడం జూడ నొప్పారుచు నప్ప
టప్పటికి నవిరళధవళిమస్పర్ధ నుభయపార్శ్వభాగపాండురబ
లాహకంబుల నవాంకృతిపెక్కువ నొక్కపెట్టు కలహించు
టకుం బిలుచుభంగి సంఘటిల్ల నుల్లసిల్లుపటీయుగళ విక్షేప
వ్యాపారంబులచేత నుద్యోగించుచు నొక్కొక్కయెడఁ
బ్రడినోడ్డీనసండీనయానభేదవినోదంబు లాచరించి రోదో
తరం బంతయు నెంతయుం గలయ మలయుతమయమలంపుఁ
దెలిదళుకుఁ జిలికి యది మలయజంపుఁగలయంపిచెలువు
నలవరింప నందుఁ గుందనంపురంగవల్లికామతల్లికలయుల్లా
సంబు వెల్లిగొలుపు గురుదంతకాంతివల్లరులచేత నతిశ
యిల్లుచు నొక్కొక్కచోట నొండొంటిసందున సందర్శ
నీయంబు లగునభోవిభాగంబులవలన నస్థానభానుసంభ
వాసంభేదసంభృత శబలతావిలాసభాసుర సురాపగా
ప్రవాహ సందేహకందళనంబులకు ననుగుణం బయిన
పరపున నిడుపాఁజూలు గట్టి యిట్టట్టు చెదరక చదల
నడచుచు వజ్రపురంబు చేరి తొంటియట్ల సకలజలా

శయంబుల విహరించు చుండె నందు శుచిరుచి కన్యాంతఃపుర
పురసరోవిహారసమయంబుల. 105

సీ. జలఖేలదంగనాకలకలంబులకు మి
క్కిలి దవ్వు వాఁక నిలిచి నిలిచి
పడఁతు లొక్కరొకళ్లపైఁ జల్లుజలబిందు
లొడలు సోఁకినఁ బోక యోర్చి యోర్చి
యోలలాటలతమి నొండొరుఁ దఱుముచె
ల్వలఢాక కులుకక మెలఁగి మెఱఁగి
లీలావతీహస్తలీలాబ్జకేసరం
బులకును బసి గొంచు మలసి మలసి

ఆ. క్రమముతోడ దనుజకన్యాంతఃపుర
కాంతలకును బెదర కింత నంత
జేకలఁ జరించు టారూఢిఁగా నల
వాటు చేసికొనియెఁ బాటవమున. 106

శా. ప్రద్యుమ్నుండు ప్రభావతీసుచిరరూపబ్రహ్మముం హంసయో
షిద్యాత్థార్థ్యధురీణవాగ్విషయనిష్ఠాంతమార్గానుసా
రోద్యత్సిద్ధిను బల్మి నుక్తమసనస్సంయుక్తంబుగావించుచున్
హృద్యంబై యదియంతకంతకలరన్ నిల్పెం గడుం జిత్తమున్.

సీ. కనఁ డొద్ద నున్న వానిని వీరు వా రని
కనినఁ దదభ్రాతృనలు మఱచు
వినఁడు చెప్పినపల్కు వేగమునఁ జెప్పక
వినిన నే మే మఱంటి రనుచు నడుగుఁ
జనఁ డెత్తు లిడక మజ్జనమున్నిధులకుఁ
జనినఁ దబ్బిబ్బుగాఁ జలుపుఁ గ్రియలు

కొనఁడు నానాసేనకులసేవ లెప్పియుఁ
గొనిన వీడ్పాటుగాఁ బనులు పనుచు
తే. శుచిముఖీవాక్యచర్వణస్ఫురితనిరుప
మానదనుజేంద్రకన్యకామణినవోఢ్ఢ
రూపరేఖావిలాససంరూఢ మైన
యాత్మ నురలింపనేరక వారిసుతుండు. 103

ఉ. ఉద్యదపేక్ష పతీవనితోక్తులవెంబడిఁ జంచరీక చం
ద్రాద్యుపమానశోభకు సహస్రగుణంబుగ నైచ్చఁ గేశవ
క్రాద్యఖిలాంగలక్ష్మి మదికండిన యంతయునుఁ గానయించియా
హృద్యతరాంగిమూర్తిసొబగెల్లనొకింతగఁజూచుసాత్మలోన్.
చ మది గొనినంతమేరయును మానస కతం డుపమానకోటియొ
ప్పిద మఖిలంబు నిట్లు గడుఁ బెక్కుమడుంగులుగాఁ దలంచి
తత్తదవయవత్వసుస్థితికిఁ దార్పఁగ నమ్మదిరాక్షీరూప మె
య్యది యదియే కనంబడియె నచ్చపుబుద్ధికి లే వగమ్యముల్.
సీ. ఆరూపు మదిఁ జాల హత్తించు హత్తించి
యతివ యట్టిది గాక యనుచు మెచ్చు
మెచ్చి కన్గొను కోర్కి నైచ్ఛించు నైచ్ఛించి
యంతమే లెమ్మని నచుచు వగచు
వగచి నిట్టూర్పులు నిగిడించు నిగిడించి
తదవలోకము లేనిబ్రదుకు రోయు
రోసి దాని కుపాయ మాసించు నాసించి
కలఁక నేమియు దొరకమికిఁ గుందుఁ
తే. గుంది తలపోఁతలకు మదిఁ గొల్లవిడుచు
విడిచి దరిదాపు లేమిఁ బెన్వెతల మునుఁగు

మునిఁగి యెవ్వారు పిలిచినఁ గినియు మిగుల
హరిసుతుండు ప్రభావతీవిరహవశత. 111

శా. ధీమంతుండు పటుప్రతాపనయమైత్రీనిత్యనమ్రాభవ
త్రాణమంతుండు సుకీర్తివక్తికమణిస్రగ్భాషితాశావధూ
సీమంతుండు విపక్షమంత్రిముఖరాజీవప్రభోచ్చాటనా
హేమంభుండునిజస్తవానుకలనాహ్రీమంతుఁడత్యంతమున్.

క. అబ్బాంబావరుఁ డఖిలక
కుబ్బాంధవరమ్యకీర్తికుఁడు నలినీప
త్రాబ్బిందుసమప్రకృతి
ఋబ్బోధమయాత్మతత్త్వకోవిదుఁడు మహిన్. 113

తరల కుముదబంధునిభుండు పింగళిగోకమంత్రి యళగిక్థా
సమగనల్పసభుండు వైదికశాస్త్రసింధుపరంతర
ప్రమథసాత్తశుభుండు సంతతభక్తియుక్తి సమర్చిత
ప్రమథలోకపిభుండు విత్తనిరంకుశప్రతిభుండిలన్. 114

గద్యము. ఇది సిఖిలసూరిప్రోక్తాంగీకారతరంగితకవిత్వవైభవ పింగళియమరనార్యతనూభవ సౌజన్యజేయ సూరయసామధేయ ప్రణీతంబైన ప్రభావతీప్రద్యుమ్నం బనుమహాప్రబంధంబునందుఁ ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు

ప్రభావతీప్రద్యుమ్నము

తృతీయాశ్వాసము

మద్భక్తివిశేష

స్థేమావిశ్రాంతవిహితశివతత్త్వకథా
విమామాంసుఁడు పింగళయమ

రామాత్యవతంసుఁ డపరహంసుఁడు దిష్టిన్. 1

వ. హరికుమారుం డొక్కనాఁ డేకాంతవర్తియు హస్తవిన్యస్త
గండస్థలుండు నగుచు నిట్లని తలపోయం దొడంగె. 2

చ. కలుగునొకో కనుంగవకుఁ గాంతఁ గనుంగొనుభాగ్యమెక్క
డ, గలిగెడుఁ దత్పురంబు చొరఁగల్గియ దొడ్డఁట చొచ్చి
చూడఁగాఁ, గలిగిన నవ్వీలాసవతిఁ గౌఁగిటఁ జేర్పక యోర్చి
యెట్లు నా, తలఁపుబడిం దదాత్మయును దార్కొన కెట్లది
సంఘటిల్లెడున్. 3

చ. శుచిముఖిమాట యొండరసిచూడఁగ నెంతయుఁ నాసపాటొన
ర్చుచుమదిఁ ద్రిప్పుచున్నయది చూడ్కికినన్ను నెపోలువానినా
రుచిరతరాంగిచిత్తరువురూపొకటిక రహిఁజూడఁ జెప్పెఁద
ద్వచనముచొప్పునేమినియతంబుసమాకృతులెందుఁగల్గవే. 4

చ. ఇది పదిలంబుగా నడుగ కేనపు డక్కట కోర్కి దాఁచి వ
ట్టిదొరతనంపునీటు ప్రకటించితిఁ బాపపులజ్జ నన్ను నో

రదిమె నసాదరంబు తెఱఁగై యది హాంసికిఁ దోఁచెనేమొ ని
ల్వ్వద మఱి యించు కైన గఱువ ల్పవిగానికథ ల్వచింతురే.

ఉ. ఏ నొకయించుకంత మనసిచ్చినమాటలు పల్కకుండఁగా
గాని మరాలి యద్దనుజకన్యకకైనను నొత్తి చ్చూచి యే
మైన ననంగఁ బూను ననియాత్మకుఁ దోఁచుచునున్నదిప్పుడా
దేని ప్రసంగముండిగిచియేల నుతించుఁ దదీయరూపమున్.

మ. అటుగా కద్భుతరామణీయకగుణాఢ్యం బైనసద్వస్తువు
బటువాచాసికుల్పసంగమయినఁ భారంబుముట్టక రసో
త్కటతం జెప్పక మానఁడాల రనుపటుంబొండుభావించినఁ
ఘటియిల్లు న్వనితాంగవర్ణనకు నిక్కం బన్యథాసిద్ధియున్. 7

చ. హరియును వాసవుండుఁదమునంపిన కార్యముహాంసితానయై
ధరణికి డిగ్గి చెప్ప మదుదగ్రమనస్సితిఁ గాంచు నెన్నఁ నా
సురరిపుఁ జంప నన్ననుపుసుద్దులుపుట్టఁగఁ బోలు నెల్లెడన్
సరసిజనేత్రుదక్షిణభుజంబవు నీ వని పల్కినందునన్. 8

ఉ. అన్నియు నేకవాక్యముగ నారయ నాసలు పెంచుపట్టమే
యున్నది కొంత మించియిది యోజనసేయఁగ నాదురూపెయా
కన్నియచేతిచిత్రఫలకంబున నున్నది యెవ్వ రట్టిచో
ననున్ను నెఱఁగి వ్రాయననినన్ శివ వ్రాయుటవింటిఁజొప్పడన్.

సీ. శివ నన్నె వ్రాసియిచ్చినపట్టమునను లే
ఖనసమిత్తము వేఱి కలుగు నొకొక్క
కలుగ దంతఁగిపురకన్య కిట్టిది భర్త్రు
పరతఁ దక్క ఘటిల్లు టరుదు గాన
నది య్యట్ల యైనను దదభీష్టయువపరి
హాఁమాత్రఫలకమై జాలు నొక్క

జాఱి దీశ్వరి యిచ్చె సత్కృప నని బొల
వేడ్కఁ జూచుటఁ జెప్ప వింటిఁ గాన
తే. నిట్టిగతిఁ జెల్వ కుమ వెడ్డుపెట్టు నొక్కొ
పెట్టి దది దా సృజించినబిడ్డ గాన
బొం కగుచు నంత కిదియ త్రోపునదు నొక్కొ
పడ దజుఁడు చెప్పె నని వినఁబడియెఁ గాన. 10

చ. మును తనసృష్టి కామి నలుమోములవేలుపు చెప్పవింటి నే
ననుచు మరాళి పల్కినపు డక్కట యే నడుగంగ లేన యే
మని ననుఁ దిట్టుకొందు నజుఁ డట్టిప్రసంగపువేళ నవ్వరా
ననకు విభుం డితం డతఁ డనఁ బినఁబడ్డది యేమి గల్గెనో. 11

ఉ వావిరి నవ్వి లాసవతివార్తలపట్టున నెన్నియెన్ని ప్ర
శ్నావసరంబు లైన నొకయర్థము నే నడుగంగ లేమి ని
చ్చానిముఖుం డితం డని ప్రసంగము వచ్చినఁ బూరుకుండు నే
మో పరటాలలాము యిఁక ముద్దియసన్నిధి నేమి సేయుదున్. 12

ఉ. పోవునొకోసరోజముఖిపొంతకు నిం కొకమాటు హాంసి డా
నావలనం దదిష్టవచనం బొకటేఁ గొనిపోవఁ గానమిఁ
బోవుట నిష్ఫలం బనుచుఁ బోకయుమానునొ కాక పోవునో
దైవతకార్యభారమును దద్వశ మైనది కొంత గల్గినన్. 13

క. తరుణికడ కంచ యేగతి
నరిగిన నాస గల దది మహోన్నతి నాయం
తరగతిఁ గనదే వినదే
ధర 'నప్రతిషిద్ధ మనుమతం భవతి' యనన్. 14

క. ఏపనియు లేక యుండిన
నాపడఁతుకఁ జూడఁ జనక హాంసి నిలువ నె

ట్లో పెడును దానిఁ జూచిన
జూపటకును వశమై తిరుగఁ జూడక యుండన్. 15

క. అని భావనాబలంబున
మనమున ఘటిత మగుయగువ మధురాకృతి య్య
క్కునఁ జేర్పఁ గడఁగి తత్తఱి
మునఁ గానక వెగడుపడుచుఁ బొదలు విరాళిన్. 16

వ. ప్రొద్దు గడపుట తద్దయు భరం బగుడు నుద్యానంబునకుం
జనియె నప్పుడు. 17

సీ. నిబిడంపుజిగితోడ నిండుపూగుత్తులు
బిగువుపాలింట్లయొప్పిదము నెరప
నునుఁగెంపు గ్రక్కునూతనపల్లవంబులు
కరతలంబులసోయగంబుఁ దెలుప
నెలమిఁ బర్వెడునట్టియొలదీఁగియలసొంపు
సుకుమారబాహానిస్ఫురణ జరప
గడుఁ బేరెములువాలుగండుఁదుమ్మెదచాలు
కడకంటిచూపుల బెడఁగు నడప

తే. విరుల తెలిడాలు చిలుసఖ్యసిరులఁ జిలుక
మధురసపునిగ్గు లావణ్యమహిమ గులుక
నతని-మూడిక్కిఁ జూడ నుద్యానభాగ
మంతయుఁ బ్రభావతీమయుం బగుచుఁ దోఁచె. 18

ఆ. యువతిపైఁ బిరాళి యొక్కింత మఱతునో
యనుచు నాస నేఁగి యచట నతఁడు
మఱచెఁ దదితరంబు నెఱయంగ నిది సుమీ
యొకటి కోర వేఱ యొకటి యగుట. 19

వ. అతం డివ్విధంబునం బ్రభావతీనిభ్రమభ్రమవశంబున లత లతఁ
దప్పకుండఁ గదియం జనుచు. 20

సీ. తరుణి కెంగే లంచుఁ దమిఁ బట్టి కటకటా
చిగురాకె యిది యంచుఁ జిన్నవోయి
వెలఁదిపాలిం డ్లంచు వెస నంటి చెల్లఁబో
పూగుత్తులే యంచుఁ బొలుపు దఱిగి
చెలువపయ్యెద యంచుఁ జేసాఁచి యయ్యో ప
రాగోదయమె యంచు రహిం దొఱఁగి
రమణివేనలి యంచు రతికాంక్ష నొడసి హా
తేటిమొత్తమె యంచుఁ దెల్లఁ బాఱి

తే. యకట యనిమిత్తకృపఁ దాన యరుగుదెంచి
హితవు నేరఁ పెడిహాంసితో హృదయ మిచ్చి
పలుకనిక్కృతఘ్నునకు నాకుఁ బ్రాప్తమగునె
యట్టియువతిపాం దనుచుఁ దా నాత్మఁ గుందు. 21

వ. అంత నంతర్గతంబున. 22

తే. ఉవిద నాకుఁ బ్రాపించు టటుంక నిమ్ము
హాంసి యిఁక నొకమఱి చూడ నబ్బునేని
నాదుకన్నులు కిన్ను లెన్నంగ నేన
యగ్రగణ్యుండ ధన్యాత్ములందు నెల్ల. 23

ఆ. వచ్చునొకొ సురారివార్త చెప్పఁగఁ దాను
వచ్చి కడలఁ బోక యిచ్చటికిని
దెచ్చునొకొ ప్రభావతీక్షేమవృత్తాంత
మాత్ర మయిన నంచమగువ నాకు. 2

చ. వినుకలిచేతనే విరహావేదన నామది నింత వర్ణిలెఁ
గనుకలి నిట్లు చిత్రఫలకంబునఁ గాంచినయింతి నెమ్మనం
బునఁ గడు నింత కెంత పరిపూర్తివహించుకొయెంతనొచ్చునో
ఘనమనివి. టీఁడి త్తరువుఁగన్గొనుప్రేమయు నేమిసేయుదున్. 25

ఆ. అందువిూఁద హంసి యరిగి నాతోడఁ దా
మాటలాడుటయును మద్విధంబుఁ
దెలుప నాస లేమి దలపోసి యెట్లౌనో
చెలువ యకట యేమి సేయువాఁడ. 26

మత్త. అంచతోయ్యలి దేవతాపతియానచొ ప్పానరించి యే
తెంచు నెన్నఁడు దానిచేత యుదీయహృద్గతిఁ జెప్పి యేఁ
బంచుఁ నెన్నఁడు గావున న్వోసఁ బత్రిక లిఖియించి యా
యంచ కిప్పుడు పంచెద న్నతి కంత దెల్పెదు నట్లుగాన్. 27

వ. అని తలంచి యాక్షణంబ శుచిముఖిపేర లేఖ వ్రాసి యిది
గొంపోవువా రెవ్వ రని సివ్వటిల్లెఁదుచింత నంతరంగంబు
గలంగ నుద్యానమధ్యంబునకుం గ్రమ్మఱి నరుగుదెంచి
యత్తఱి నుత్తరంబు చనువాని నెల్ల నుద్దేశించి తద్దయు
దుర్దమం బైనవిరహార్తికతన వార్తాహరయోగ్యా యోగ్య
వివేకంబు లేక యి ట్లనియె. 28

సీ. కృప నెఱిఁగింపరే కీరోత్తమములార
వజ్రపురికిఁ బోవువారె మీరు
సదనుగ్రహమునఁ దమ్మెవలార చెప్పరే
వజ్రపురికిఁ బోవువారె మీరు
కరుణతో వినిపింపఁ గదరె కోయిలలార
వజ్రపురికిఁ బోవువారె మీరు

తెలుపరే దయఁ జూచి మలయవాయువులార
వజ్రపురికిఁ బోవువారె మీరు
తే. చలువ లొస.గెడు మేఘరాజంబులార
యమలపక్షిత నొప్పారాయంచలార
నిలిచి నామాటలకు మాఱు పలుకరయ్య
వజ్రపురికిని బోయెడువారె మీరు. 29

క. అని పలుకుచున్న సమయం
బున నొకశుక మభ్రమార్గమున నేఁగుచు నా
తనిదీనాలాపంబులు
విని కారుణ్యమున నిలిచి విస్ఫుటఫణితిన్. 30

అ. ఏను వజ్రపురికి నేఁగెదుదాన నా
వలనఁ గార్య మేమి కలదు నీకుఁ
దెలుపు మొకటి రెండుపలుకుల మునిగియఁగా
ననుచుఁ బలుకుటయును యాదవుండు. 31

సీ. ఓపక్షీశ్వర విను మాపురి శుచిముఖి
యనుపేరి యొకరాజహంసి యుండు
నది యున్నచోటు నీ వరసి యీపత్రిక
యందింపవలయు మత్కార్థిసమున
నన విని యాచిల్క యట్లు చేసెద సహా
యంబు పోయెద మాట లాడ నాకు
లే దవకాశంబు లేశ మాత్రంబును
నాదుపక్షంబులనడుమ లేక

ఆ. యెరుల కేమికపడక యుండునట్లుగఁ గట్టు
మతిరయంబుతోడ ననుచు నతని

దండ కరిగి నిలిచెఁ దడయ కాతఁడు నట్లు
చేసె నదియుఁ జనియె శీఘ్రగతిని. 32

వ. అంతకు మున్ను శుచిముఖియును నుచితప్రకారంబున నట్లు
తనబలఁగంబునుం దానును దానవాంతఃపురకామినీసమీప
సంచారపరిచయంబు సంపాదించుకొనుచుం గ్రమంబున
బ్రభావతితోడిచెలిమిగలిగించుకొనుటకుందఁ దీవేచియుండుఁ
గావున నది గనిపెట్టుకొని యుండ నొక్కనాఁ డక్కలకంఠి
తోంటిసరసిపరిసరంబునం దముందికందర్పతాపశమనార్థంబుగ
గాగవల్లరి యను నెచ్చెలియుం దానును వచ్చి వనపా
రంబు సలిపె నప్పుడు. 33

సీ. అతివమందస్మితద్యుతిప్రసాదంబున
విరులపాండిమ యభివృద్ధిఁ గాంచె
సతికటాక్ష శ్రీలసాహాయ్యకమునఁ దు
మ్మెద పిండుచెలువ మభ్యుదయ మొందె
జలజాతీకరతలచ్ఛవియను గ్రహమునఁ
జివురుఁగెంజాయ పుష్టిని వహించెఁ
దరుణినిశ్వాసగంధము ప్రోది మలయవా
యువుల నెత్తావివైభవము చెందె

తే. నవిలతాంగికిఁ దోడ్తోన యార్తిఁ బెనఁచెఁ
బాటిలదె రజోమాలిన్యపల్లవత్వ
చాపలంబుల కాధార మై పరఁగెడు
వారికిని మే లొనర్చినవారి కెగ్గు 34.

సీ. విరహిరక్తముతోడిమరునిబల్లెము లన
నెల్లెడ విలసిల్లుపల్లవములుఁ

బొంభ మేదస్నేహభరితకామాస్త్రాళి
నా నొప్పుసరసప్రసూనములును
భావజుమిడివింటిఁ బొలుసునీలపుగుండ్లు
భంగిఁ జరించుపుష్పంధయములుఁ
జేకోజబలసమృద్ధాతధూళి యనంగ
రాజిల్లుసుమనగపరాగములును
తే. నసమసాయకజయబిరుదావళీప్ర
పాతకరపందిజనఘనార్భటి యనంగఁ
గడు విజృంభించుశుకపికకలకలమును
నెలఁతకును గుండెదిగులు జనింపఁ జేసె. 35

వ. ఇవ్విధంబున నయ్యింతి తంతన్యమానకంతుసంతాపయగుచు
రాగవల్లరిం జూచి యిట్లనియె. 36

మ. అకటా యిట్టిది ప్రొద్దు పుచ్చుట కుపాయంబే విరోధంబ
కాక కడుం జాలు వనాంతఖేలన మిఁకం గన్నార మత్కాంత
న్యాయకురూపంబును జూచు చుండుటయె మే లావిధాదర
భావ్యర్థ మంబిక యొక్కఁ డైయుంగుఁ దత్ఫలకముఁ
బింబోష్ఠి తేవే వెసన్. 37

వ. అని తెప్పించి యప్పలకయందు నాత్మసంకల్పవాసనావిశేష
వశంబున ననేకవిధశృంగారభావచేష్టావిశిష్టతంగనుపట్టునట్టి
లిఖితరూపయదుకులప్రదీపు నెదుర నుండియుం గ్రేడించియు
నిర్నిమేష యయ్యు నిమీలితాక్షి యయ్యుం గొంతతడ
వనేకభావంబు లావహిల్లం జూచి చూచి. 38

చ. అనయముఁ దృష్టిగావలయునంచు నజస్రము నెత్త చూచి
న, గనుఁగవ కంతకంతకును గాటముగాఁ గొకవింతవింతయిం

పు నెరపు చున్నసుం దరలి పోవఁగ నీ దిక నోర్వఁజాల నే
నను చు రసోద్ధతిం గదియ నక్కునఁ జేర్చి నిజేశురూపమున్.
తే. చేర్చి యొక్కింతతడవు నిశ్చేష్ట యగుచుఁ
జొక్కి కనుఁగవ యరమోడ్చి శోభనాంగి
యంతఁ జిత్రరూపత మదియందుఁ దోఁపఁ
గమ్మఱఁగఁ బుచ్చి కనుఁగొంచుఁ గాంక్ష లడర. 40
ఉ. ఇట్టిసనోహరాంగుఁ డొకఁ డెందయినం గలఁడేని గల్గియుం
గట్టిగ నా కతఁడు బిగిక్కొఁగిటఁ జేర్పఁగ నబ్బనేని నే
నిట్టటు కొంచిన న్నిడక యిష్టవిహారము లెల్లఁ గాంక్షఁ జే,
పట్టి యొనర్చనేని రసభావము లెట్టిని యొక్కొ యత్తఱిన్.
క. అని యువ్విళ్లూరుచు మది
ననయముఁ దలపోయు నుస్సు రనుఁ గాంతాళం
బునఁ బొరలు నిట్లు విరహం
బున కోర్వక యవ్వధూటి బోటిం బలికెన్. 42
క. ఉపసేన యేను సలిపెడు
సమయంబునఁ గర్తృకర్మసాధనవైఖ
ర్యము లేమి గలిగెనో యి
ట్లమితవ్యథఁ దెచ్చి పెట్టె నాయము నాకున్. 43
క. ఇటు గాక లోకముల నిం
తటిచెలువుఁడు గలఁడె గలిగినను సుబ్బఁ దె యి
చ్చట నచ్చటఁ గలఁ డని య
క్కట న న్ని ట్లేచు టంబకరుణ తెఱఁగే. 44
సీ. అని పల్కుపలుకు లాయవసరంబునఁ దత్స
మీపంబునం దనురూపగతిని

శుచిముఖి సంచరించుచు విని యిత్తన్వి
చిత్తంబు వడసియేఁ జెలిమి కలిమి
హత్తించుకొనుటకు ననుగుణం బగువేళ
యిదియ యటంచు నూహించి మదిని
దగునుపాయంబు వితర్కించి యపుడు య
దృచ్ఛనపోలె నాతెఱనయొదుట

తే. నడ్డముగ నల్లనల్లన యరుగుచు సవి
మ్నాదృష్టినిఁ బలుమఱు మఱి మఱి
చిత్రఫలకంబువంక వీక్షించెఁ గొంత
సరిగడచుదాఁక నొకనింతసరణి మీఱి. 45

క. అపు డమ్మరాళిచందం
బపలక్షించుచుఁ గపోలయుగ్మము దరహా
సపుఁగాంతిఁ దనరఁగా నా
చపలేక్షణ తనదుప్రాణసఖి కిట్లనియెన్. 46

క. కఱదులపులుఁ గిది తా నే
మెఱుఁగునొక్కో తిరిగితిరిగి యీఫలకమ్మై
బఱపెఁడు జూడ్కుల నా నా
మెఱుఁగుంబోడికి మరాళి మృదుమధురోక్తిన్. 47

వ. ఇట్లనియె నోపడంతీ నీ పలికినట్లు మాయట్టితిర్యగ్జంతువు
లేమియు నెఱుంగమి యథార్థంబ యైనను నేను నీచేతి
చిత్రఫలకం బబ్రపడి చూచుటకుం గారణంబు వినుము
మున్నొక్కచోట నొక్కపురుషుం జూచి తత్స్వమానరూపుని
మతి యెందుకుం గానక యడప్పు డిందు నతనికైవడి దోఁచిన
నిది తదీయరూపం బెఱిఁగి వ్రాసినతెఱంగో యటు గాక యట్టి

పాడె వేఱొక్కఁ డెక్కడ నైనం గలిగెనో యని యించుక
విమర్శించి పీఠించితి నన విని ప్రభావతి యద్భుతప్రమోద
సందేహాబులు డెందంబునం గ్రందుకొనుచుఁ గంపళింప
నవ్వలుగుం దప్పక చూచి యిట్లనియె. 43

శా. ఏమేమీ యిఁకనొక్కమాటు చెపుమా యీవున్నరూపిట్లు
యో, యే మైనం గలదో విభేద మిట రహ్మీతీంపు మిం
కఁ వచ, స్సామర్థ్యం బరయఁ మహోత్సవని యస్మద్బుద్ధికిం
దోఁచె దా, హా మాభావము గానలేవె మదిలో హాంసీ
భయం బేటికిన్. 49

వ. అనిన నది మదికాతీ నీతీంచి యిట్లనియె. 50

క. నీ వనినయట్లు యేను భ
యావహులను గానివారి నాకృతినకనం
గా వలతి నైనఁ బిలుపక
యే వెట్టిని చేర నిరువు రేకత మూడన్. 51

వ. అనిన వెఱఁగంది యాయింద్రముఖి సఖియునుం దానును
నొండొరుల మొగంబులు చూచి నగుచుఁ జెవులకుం జవులు
మివుల నలవరించు గులుకుఁ బెలుంగు గలకలికిపలుకులకె
వలచి మొలచుకతుకఁబున నతిపశ్చదహృదయ లై తము
కిద్దఱకుం దానిపెద్దబుద్దులు సుద్దులు ముద్దు రప్పించుచుం
దద్దయు నుద్దీపితరాగంబు లగుచుండ రాగపల్లరి యాగఱు
వతనంబులాగు లేగరితలందును మున్ను కన్నవిన్నయవియొ
దీనికఱదు లెంతయరుదులు చూచితే యంచు నాయంచపై
నాదరాహ్లాదమేదురనిరీక్షణంబుల నీక్షించి యాపత్కులకు
భూషణంబ నీభూషణంబు నిక్కంబ మిక్కిలి నక్కఱపడి

వేడక ప్రోడ లగుగఱువ లిరువు రేకాంతమాడుచోటి
కేటికిఁ బోయెద రిది యట్లు గాదు గదా యే మొక్కసంది
యంబు నివర్తించుకొనం గోరి యిత్తఱి సత్యంత ప్రార్థనంబు
గావించు చున్నవారము గావున నీకన్నయప్పురుషుని
యొప్పు నిప్పులకప్పై ప్రాసినరూపంబుచొప్పు నొక్కటి
యగునో కాదో యీదండకు వచ్చి నిచ్చలంబుగాఁ జూచి
నిశ్చయించిచెప్పు మిప్పుడుచు నేను నిట్టివాఁ డెందును లేడు.
కఁడనువివాదంబుగం బన్నిదంబు చఱచినవారము. 52

క. అనుటయుఁ బండెమునొఱకై
నను జేయొకపనికైన నా కది తెలియుం
బని గలదె మీకు నాచే
వినవలసినయగ మరసి వినిపింతుఁ దగన్. 53

తే. అనుచు శుచిముఖి తనమూట కాపడంతు
లీక్షితానోన్యవదన లై యెంతదూర
మరుగుచున్నది దీనివాక్యశేష మని
మివుల వెఱఁగందఁ గొంతచేరువకుఁ బోయి. 54

క. సవిమర్శదృష్టి నాటిత
కవిధాన మొకింత నడపి కడుఁ బదిలముగా
వివరింప నతనిరూపము
యువ నౌ నది యిందు సందియము లే దనియెన్. 55

చ. అనుటయు రాగవల్లరి మహత్తరమోదవిశేషసంభ్రమం,బునఁ
బఱతెంచి యప్పులుఁగుముద్దియఁదద్దయు ముద్దుగారవం,బును
జిగురొత్త నెత్తుకొనిపోయి ప్రభావతిదండఁ జెట్టి యొ,య్యనఁ
గొనగోళ్లఁదత్తనురువాఁబులు దవ్వుచుఁ గూర్మి నిట్లనున్.

ఉ. అంచవుగావు నీవుననునారసి ప్రోవఁగ మూర్తిమత్త్వముం
గాంచినభాగ్యదేవతవు గాని మదుక్తిఁతెఱింగు నేఁడు గె
ల్పించితి వేజగంబునను లేఁడిటువంటి మనోహరాంగకుం
డంచుఁ గలంచు సిజ్జలరుహాసన మానక నాదుచిత్తమున్.

వ. అనిన విని ప్రభావతి నిజవయస్యం జూచి. 58

తే. రాగవల్లరి నీ వేల వేగిరించె
దింతమాత్రంబ చాలునే యీప్సితార్థ
సిద్ధి కతనిలక్షణము లీచిత్రమూర్తి
యందు నేమైనఁ గల వేమొ యడుగవలయు. 59

వ అనిన విని యూహాంసి యాచిత్రరూపంబు నిరూపించి ప్రభా
వతి నుద్దేశించి యిట్లనియె. 60

ఉ. ఆరయ నింక నే మడిగె దల్లవె యీతఁడు శంబరుం ద్రిలో
కారిని ద్రుంచునప్పటిప్రహారకిణాంబు లురంబునందు నా
హా రతికంకణాంకములు నల్లవిగో మెడయందు వీరశ్రీం
గారకళాధ్యు నిట్లతని గట్టిగ నెవ్వ రెఱింగి వ్రాసిరో. 61

వ. ఈలక్షణకథనంబుచేత నతనినామజాత్యాదు లత్యంతప్రసి
ద్ధంబులు మీరు మీయంతనె యెఱింగెదరు గావలయు
నంతఁగపురవాసినులు గావున నెఱుంగరో యని యెఱింగిం
చెద నంటినేని. 62

చ. ఎనయఁగ నెవ్వ రెఁత మున సిచ్చి వచించిరి తాను వారితో
బనువడనఁతమాత్రప్రతిభాషణమాడుటయుక్త మంద్రు మీ
రొనరఁగఁ బన్నిదంపుగెలుపోటలు దీర్పఁగ నిప్ప డేను జె
ప్పినదియచాలు నింకఁ దలపెట్టుట చెల్లద యొక్కఁ డేమియున్.

తే. నీవ కద ప్రభావతి యన నిన్ను మున్ను
తరుణి నే వింటి రాగవల్లరియొ బోటి
పేరు నీ విపు డన వింటి విరా రిపువురు
నీ యెఱుక యజుచెపరు సుమా పోయి రత్తు. 64

ఉత్సాహ. అనుచు గగనభాగమునకు నంచ యెగయ జూచిన
దనుజకన్యకాలలామ తనదు రెండు చేతులన
వినయ మొప్పఁ బొదుగఁ బట్టి వేనవేలుభంగులన
దనరఁ బ్రియము జెప్పుచును ముదం బెలర్ప నిట్లనున్. 65

సీ. నిద్దంపుఁబండువెన్నెల గాయు తెక్కల
యొప్పు చూడఁగ నొక్కయుత్సవంబు
మెఱుఁగుఁదీఁగెల బాగు మించుపయ్యెంతయు
టక్కరేఖ లరయ నొండొక ప్రియంబుఁ
గమనీయ సుగుణగాంభీర్యాది
విలసనం బీక్షింప వేఱె యింపు
మాధుర్యధుర్యకోమలవచనామృతం
బనుభవింపఁగఁ గొత్తకాంతరంబుఁ

తే. గలుగఁ జేయుచు సువ్విళ్ళ గొలుపునీదు
సంగతి యొకింత గని యెట్లు జాఱనిడుతు
నింక రాగవల్లరి పేరు నీవు నిజము
ననఁగ సీతో నొనర్తు నెయ్యంపుఁజెలిమి. 66

ఆ. ప్రణయ మొప్ప మిగులఁ బ్రార్థించుచున్నట్టి
న న్నను గ్రహించి నాచుచెలిమి
కొడఁబడంగవలయు నోహంసభామినీ
యనుచు వేడుకొనఁగ నంచ పలికె. 67

ఉ. ఇప్పుడు నీవు చెల్మికిని హేతువుగాఁగ గణించినట్టినా
యెప్పుడు గిప్పుఁ దా నెచట నుండుర హస్యవిచారణీయమా
టెప్పుడు నీకుఁ దోఁచె నపు డింతయు రోసెకు దీసిచేత మీ
యిప్పటికుంతనంపుఁబనియేమఱి కంపుఁడు పోయి వచ్చెదన్.

వ. అనిన విని రాగవల్లరి హంసీమతల్లికం జూచి యిట్లనియె. 69

క. పోకొదఁ బోయెద నం చి
ట్లోయంచలతల్లి యేల యుడ్డాడింపన్
మాయేకాంతపుఁబనికిని
నీయునికి వికోధి గాదు నిశ్వాహకమున్. 70

వ. ఇదే నిమిత్తంబుగా సఖ్యంబు గావలయు ననిప్రార్థించెదము
గాని కేవలంబైన తావకరామణీయకంబున కాదు నీదు
పలుకుదెరువుఁ బరికింప నిది నీప్సుదెలియుటి విస్పష్టంబ
యైనను శుష్కాంతసితిదోషంబునంజేసి యే మయి యా
మాట మాటు పెట్టక గొబ్బునఁ జెప్ప నేర కున్నవారము
చెప్పివే డికొనక యేపనికిని నీవు చొరమి మొదలన పది
లంబుగాఁ దెలిసినదానవు గావున. 71

ఉ. వట్టిమనుంగుఁ బెట్టి నుడువం బని లే దది యొల్ల భేరి జో
కొట్టుట కాక నిన్నెలువఁ గూడునె మాటల నీవు గంటి న
న్నట్టిశుభాంగుఁ డీరమణియాసల కాస్పద మిప్పు డాతని
న్నట్టిగ సన్వయాదికథనంబునఁ దెల్పి యనుగ్రహింపవే. 72

తే. ఇప్పు డిది చెప్ప కెడ సేయు టీలతాంగి
బ్రాణసంకటపడుచు టోపకీరమణి
కావునను గావవలయు శిష్ఠింబ చెప్పి
వెనుక నెఱిఁగింతు నీకు మావృత్త మెల్ల. 73

వ. అనిన శుచిముఖి వచనవక్రత చాలించి యి ట్లనియె. 74

ఉ. అంతిపురంబుకన్యలఁట యాత్మ తెఱం గభిధాప్రయు క్తి నొ
క్కింతయు నేర్పరింపరఁట యి ట్లన ని ట్లని నాకు నాకె య
ర్థాంతరము ల్గడించుకొని యంజకయెట్లు యవస్తుతు ల్బ్రహ్మ
చింతునటందు నుంటినిఁకఁజెప్పెద మీరలు గట్టుదెల్పుటన్. 75

వ. అని పలికి ప్రభావతిం జూచి నీకు మనోహారి యైనయా పురుష
రత్నంబు తెఱంగు విను మని యి ట్లనియె. 76

క. భారతవర్షమునందున్
ద్వారక యనుపురము గలదు తద్వ్యోమ వా
ణీరమణున కైనను దు
ష్పార మపారము సమస్తసౌభాగ్యములన్. 77

ఆ. ఏను దానిమహిమ నాసేర్చినంత వ
ర్ణింతుఁ గొంత యని తలంతునేని
నీవు ప్రకృతయువకథావిలంబమునకు
నోర్వ వేమొ యది యటుండనిమ్ము. 78

క. నావిని నీకిది చెప్పం
గా వలయునె యొందు మిగులఁ గతరాజివు నీ
వోవరటూరత్నమ యని
యావనితలు నవ్వ నవ్వి హగి యి ట్లనియెన్. 79

ఉ. ఆనగరంబుసక్త యదుకులాభరణం బగుమర్త్యజన్మముఁ
బూనినసర్వభద్రపరిపూర్ణుఁడు కేశవుఁ డుండు నాథుఁడై
యానలినాక్షు షోడశసహస్రవధూప్రియు మిక్కిలి న్గుణ
శ్రీనలరించి యష్టమహిషీజను లెంతయు మింతు రున్నతిన్.

ఆ అందు నగ్రగణ్య యై యొప్పు రుక్మిణీ
నామధేయ యొకతె యామగువకుఁ
బట్టి యొకఁడు గలఁడు ప్రద్యుమ్ననామముఁ డా
యనఘురూప మిది సుధాంశువదన. 81

ఉ. శౌర్యమయుండతండు భుజసత్త్వనిధానము కాంతిరాశిగాం
భీర్యపుఁబ్రోక సత్కళల పెన్గని రూపము దాల్చినట్టి యా
దార్యము పెక్కులేటికి నుదాత్తగణోదయ మాయ
పూర్వసౌం,దర్యత కెంత యొంత యుచితం బగు నంతయుఁ
గల్గి శోభిలున్. 82

వ. అని చెప్పిన. 83

ఉ. సంతోషం బపు డాత్మఁ బిక్కటిలుచుఁ సర్వాంకషంబై శరీ
రాంతర్భాగముఁ బట్టఁ జాలక నిలింపారాతిరాట్కన్య క
త్యంతంబు న్వికసిల్లఁ జేసె ముఖపద్మంబు న్ద్రిపాశిక్షఁ ద
త్కాంతారత్న మొనర్చునట్టియవహిత్థాయత్నమున్నీఅుచున్.

చ. ప్రమదం బొప్పఁగ రాగవల్లరియు నాపద్మాననం జూచి చి
త్రము నీకిచ్చినదేవివాక్యమునకుఁ దార్కాణగా నామజ
న్మములున్వింటిగదమ్మ తద్వసతియుఁ సంసిద్ధియయ్యెంగదా
కమనీయం బగునీమరాళికృప నింకన్మాను మాందోళమున్.

వ. ఇమ్మరాళబాలిక యాలాపచాతుర్యంబు చూడఁ గడమఁ బా
ర్యంబును సాధించిపెట్టునట్టి దిట్టతనంబు గానిపించుచున్నది
మొదలనుండియు సకలకళల సడిసన్నఁ జదువుల ప్రోదిఁ
బెరిఁగినది గాఁబోలుఁ గాలిపెండెరంబు నొక్కటి గలిగి
యున్నది యని తదక్షరంబు లీక్షించి చదువుకొని యాబిరు
దంబునకు నరుదుపడి యాహాంసివలనం దజ్జన్మనామవిద్యా

భ్యాసాదులు విని మనంబునం గడు ముదం బందుచుం
ప్రభావతిం జూచి యోఁచెలువ మనకొదవ లన్నియుం
దీర్పుటకు శరణం బింక నిదియకాని వే ఱొండు గాన మని
పలికి యాపులుఁగుఁజెలువకుం దనచెలిక త్తె కలతెఱంగు
సకలంబునుం జెప్పి తదాది గా నప్పటితుదకు ముఁత కొద
వినయదనావస్థ లెల్ల సవిస్తరంబుగా వినిపించి యింతకుం
దెల్లంబుగ నీపల్లవాధరయాకారంబు పరికించి చూడు మని
యిట్లనియె. 86

సీ. నెలఁతమక్కరయందు సీలంబు గాదు సూ
తెలిదళుకొత్తుము త్తియము గాని
యువిదసందిళ్లఁ బొవంపురులు గావు సూ
మితి చూడ నిడినయూరికలు గాని
సుదతిపాలిండ్లఁ గస్తురినల్పు గాదు సూ
కసుదోయికాటుకకప్పు గాని
రమణికర్ణికల వజ్రపుదీప్తి గాదు సూ
ప్రాఁగెంపుఁదనుకలరంగు గాని

తే. యూరుపువేడిమిఁ గృశత బొపొదయమున
గండపాండిమఁ దత్తత్ప్రకారములను
గానఁబడియెడు నోవిహంగమపుఁబంధ్రి
యింక నీచేత నున్న దీయింతి బ్రదుకు. 87

చ. అరయఁగఁ దల్లి కక్కచెలియండ్రకుఁ దక్కును గల్గినట్టిచు
ట్టరికమువారికి న్నెరయ డాఁచు రహస్యము లీనిజాంతర
స్మరవిక్రుతిప్రవర్తనలమాటలు వీని వినంగ నాప్తలై
పరఁగెడునిచ్చెలుల్ చెలికిఁ బ్రాణము లిచ్చిన నప్పు దీఱునే.

సీ. కావున నోహంసి నీ వెటుంగఁ సఖీ
ధర్మంబు లేదు విదగ్ధజనంబు
నళ్యంబు నెంచుసు సాప్తపదీనంబు
గాఁగ నట్లాట వేగంబ యరిగి
యదుకుమారకునకు హృదయంగమముగ నీ
యతివసౌందర్యాదు లభినుతించి
యేతన్మనోరథం బీడేఁపనలయు నీ
వని పల్కుటయును నాహంసవధూ

తే. యతనియొద్ద నీయంగనయంగకముల
చక్కఁదన మెల్ల నొక్క ప్రసంగవశత
నేను మున్న వర్ణించినదానఁ దత్పి
సంగ మెయ్యది యంచేని సకియ వినుము. 89

ఉ. ఏ నిట మున్న నివ్వనము హేతుణఁ గన్గొని చన్నదానినై
యానరవర్యుఁ గాంచి యరుదైనతదాకృతిశోభ కెన్న జో
డైనది యావిలాసవతియాకృతిచెల్వమ కావునం దలం
పైన వచింపఁగా వలసి నాతనియొద్దఁ బ్రసక్తిపెంబడిన్. 90

క. వచియించిన నోఁ గా దను
వచనం బపు డేమియు నుడువకయుండె నతం
డచలస్థితి నాకును నది
య చాలు నప్పటికి నేతదర్థ మెటుంగమిన్. 91

క. అన విని మనసు చివుక్కు
మనఁగఁ బ్రభావతి విన్న మగువదనముతోఁ
గనుపట్టుడు నింతనె ముగి
సెనె కార్యం బేల యింత చింతిల ననుచున్. 92

వ. అద్దనుజరాజకన్యక నూరార్చి హాంసి యి ట్లనియె. 93

ము అతివా ని న్వినిపించువేళఁ బ్రతివాక్యం బేమియు న్లేమిఁ ద
ద్ప్రతికాంతుఁ వెసఁదెత్తుఁబంపుచుని పంతం బాడుకోఁదుగా
ని తగం డ్డెచ్చెద నిశ్చలం బయినపూన్కి న్నిద్ధగంధర్వుఁడై
వత డై తా న్యాదికులంబులం దొకని నెవ్వాని న్మది గోరినన్. 94

తే. తాన జెప్పినవానిని మాని యితర
పురుషు నేఁ గోర నుమచి త్తమునకు రాదో
యనవలదు భ క్తపరతంత్ర కాభవాని
కలయ భవదిష్ట మెయ్యది యదియ ప్రియము. 95

వ. కావున సాదిగ్ధఫలం బయినప్రద్యుమ్నువాంఛ విడిచి దేవ
దైత్యసిద్ధవిద్యాధర గంధర్వాదులందు నెవ్వాఁడు గా
వలయు నతం డట్ల యుండనిమ్ము తత్సమాను లనరాదు
యమానం బయినతావకీనసౌందర్యసంపత్సహస్రతమభాగ
కథనమాత్రంబున నపా స్తధైర్యం జేసి తెచ్చి నీకుఁ గింక
రుఁగావించెద నీవించుకయు నీరామణీయకమహిమ యెఱుం
గవు గాన యిది వినిన మదనవశంవదహృదయుండు గాని
వాఁడునుం గలండె యదుకులూరుం డొక్కరుండ యనుప
మేయరూపలావణ్యగర్వంబునం గన్ను గాన కున్నవాఁడు
గావలయు నతం డట్ల యుండనిమ్ము తత్సమాను లనరాదు
గానినానాభువనసంచారిణి నైననాకు నక్కడక్కడమిక్కిలిం
జక్కని కొమరుఁ బ్రాయంపుఁగొమరు లెంద ఱెంద
రైనం గనంబడుదురు వారల నందఱ లిఖించి తేవలసి
వచ్చినం దెచ్చెద నిచ్చకు మెచ్చువచ్చినవాని వరియింపు

మనిన నమ్మాటలు పెడచెవులం బెట్టి యొక్కింతతడవు
చింతించి కటకటం బడుచు బ్రభావతి యిట్లనియె. 96

ము. చిరకాలంబునఁబట్టి యేనుమదిఁ గాంక్షింపం బ్రియోదంతమి
ట్లరుదార నిశ్చయించి ప్రాణసఖివై హాంసీ తుదఁ యుక్తమే
విరసంబైనవచఃప్రపంచనముచే వేపంగ నిందాకళి
సగసత్వంబునఁ బ్రౌఢవంచు మదిలోఁ జాలంగ నేనమ్మితిన్.

తే. వజ్రనాభుండు మును స్వయంవరపువిధికి
నను నియోగించి దేవగంధర్వసిద్ధ
యక్షవిద్యాధరాదుల నసురవరుల
విశదముగ వ్రాసి చూపించె వేఱువేఱ. 95

క. వానలలో నెవ్వానిం
గోరెదుసందాక లేమ కొలుపద యుల్లం
బారసి చూడఁగ నైనను
బ్రారబ్ధం బెట్టు లున్నయదియొ యొయ్యంగన్. 97

చ. జనకుఁడు నప్పు డీపకలనద్దుణపూర్ణుని వ్రాసి చూప నా
కనుపఁడు వ్రాయునంతటిసమర్థులు లేరినో తానెయొయ్యంగఁడో
మనుజోడటంచుఁగైకొనఁడో మత్కులవైరితనూజుఁడంచు
మా, నెనొ యొయ్య గ సుకారికులనిర్మథనుం డని విందుఁ
గేశవున్. 100

చ. అది తలపోసి కుందఁ బగునా యదునందనునందు నున్నచా
మది తెఱఁగున్ జగజ్జననిమాటలుఁ జెప్పఁగ వించు శంకచే
నెను పురుషాంతరానురతి చేకుటనో యని నీకు నింకనా
హృదయములోఁగు గానఁబడ దే నెఱిఁగింతుఁ బ్రతిజ్ఞయొం
డిఁకన్. 101

క. వినుఁ ప్రద్యుమ్నునిఁ దక్కఁ
మనమున నే నొరు వరించుమాట విడువు మా
ఘనుఁ డొల్ల కున్నఁ జెందుదు
మనసిజశిఖిఁ దనువు వ్రేల్చి మఱుసటి మేనన్. 102

ఉ. ఈతుదిపట్టీ మే మదికి నిప్పుడు నిశ్చిత మె ట్లటన్న ము
న్నాతఁడు వించు నాకథల కట్టిటు పల్కమి గాక తద్గళ
ద్యోతితకంకణాంశ యగతో య్యలినొక్కఁ తె గల్గఁజెప్పి తీ
వేతప మాచరించెనొకొ యిందుల కారతి ప్రాగ్భవంబునన్. 103

వ. అని తదీయం బయినసతీవాల్లభ్యంబునకు ముచ్చటపడుచు
నొక్కింత తలపోసి. 104

సీ. ఆరతికిఁ గరంబు లైతిరే నవ్వీభుఁ
గౌఁగిలింపఁగ నబ్బుఁ గరములార
యాయింతికిఁ గుచంబు లైతిరే నతనివ
క్షోనిపీడన మబ్బుఁ గుచములార
యాలతాంగికి జెక్కు లైతిరే నారమ్య
శీలుచుంబన మబ్బుఁ జెక్కులార
యానెలంతకు వీను లైతిరే నాకళా
విదుమంతనము లబ్బు వీనులార

తే. యట్లుగా నోఁచ కేల నాకైతి రకట
యని నిజావయవంబుల కాత్మవగచు
బాల్యమునఁ దన్ను గమణ సౌభాగ్యకలిత
యనినపాముద్రికులమాట లరసి తిట్టు. 105

వ. ఇవ్విధంబునం బెద్దయుం బ్రొద్దు విరహవేదనాదోధూయమానమానస యగుచు నుండి యంతట శుచిముఖిం జూచి యి ట్లనియె. 106

సీ. ఓహంసి నిన్ను నే నొక్కటి తుదమాట
యడిగెద నీహృదయంబునందుఁ
గలయట్లు చెప్పుమీ కల్ల లాడిన నీకు
నాతోడు సుమ్ము ప్రాణసఖి నీవు
తడయక ప్రద్యుమ్ను కడ కింక నొకమాఱు
పోయి దుస్తర మైననాయవస్థ
చెప్పి చేరికఁ గొంత చేయ నచ్చునొ రాదొ
యాదురాశాపాశ మెందుఁ దెగని

తే. బంధ మై ప్రాణముల వెలువడఁగ నీక
యాఁగి పెంచెడు మదనాగ్ని నహరహంబు
నీవు చని యవుగాములు నిశ్చయించి
యాశఁ దెగఁగోయు మదియ మత్ప్రాణరక్ష. 107

వ. అనుటయు నాతరుణికిం గల హరితనయవరణానురాగం బెవ్వారికి నవారణీయం బనియును నింక నియ్యాస చెడకుండ నిర్వహింపక తడసినం గడు నెడరు వాటిల్లఁ గార్యంబు దప్పు ననియు నిశ్చయించి యంచ యి ట్లనియె. 108

చ. ముదితమిఁ జూడఁ గొన్ని వెడమాటలు పల్కితి నీవు నమ్ము మే
నిది భవదీశుఁ డెత్తు నపుడేమి పరాకున మాఱు పల్కెడో
సుదతి యెఱుంగఁగాని యిఁకఁ జూడుము లావణ్యరూపవైభ
వాభ్యుదయము విన్కలికి బ్రియముఁ బూని యతండు పరా
ళిఁ గుందెడున్. 109

వ. దీనికి నిమిత్తంబును దైవనియమంబు గల దది వినుమెఱిం
గించెద. 110

తే. బ్రహ్మకును సరస్వతికిని బ్రణయకలహా
మయ్యె మును పొక్కనాఁ డపుడబ్జభవుఁడు
తద్వారహాపీడ సైరింపఁ దరము గాక
వాణిఁ దేర్వ్వేదదాప్తు లెవ్వారొ యనుచు. 111

క. ఆరసి ననుఁ బిలిపించెను
శారదకడ నప్పు డేను సరస క్రీడా
చారసచివత్వమున సం
చారముఁ గావించు చునికిఁ జంద్రనిభాస్యా. 112

వ. అట్లు పిలిపించి నన్నుం దనపొలఁతిపొలయలుకం దీర్చుటకుఁ
బగుపుచుండి య ద్దేవి నుద్దేశించి. 113

సీ. నీసుప్రసాదసన్నిధిమహత్త్వ సుమీ
నిగమరాశి ముఖస్థ మగుట నాకు
నీవిలాసమచర్చకావిశేషము సుమీ
సంగీతసాహిత్యసారభంబు
నీకటాక్షశ్రీవిపాకభేదము సుమీ
వేణువీణాదులరాణ లెల్ల
నీ వనుగ్రహలీలఁ గావించుటన సుమీ
యఖిలలోకవ్యవహారసిద్ధి

తే. కావున నొకింత యోవాణి నీ వలిగిన
నొకవినోదంబు నొదవ దే నోర్చు టెట్లు
విరహ మేకాంతదాస్యకింకరునియందుఁ
గరుణ లే కింతతడ వలుగంగఁ దగునె. 114

క. అని యేఁ దనుఁ గడుఁ దూఱితి
నని పత్ప్రియకడకు నేఁగి హాంసి పలుకుమీ
యనుచు నపు డంతకంతకుఁ
దనరు మనోజార్తిఁ గరముఁ దప్తం డగుచున్. 115

తే. వీలరా మన్మథుఁడ నన్ను నింత యేచు
టేమి మేలు రానున్నవి యిట్టిపాట్లు
నీకు నీకఁ బ్రభావతి యనునెలఁతపై వి
రాళి కారణముగ వేగిరంబు వలదు. 116

క. నా విని యేను రతిప్రియ
భావము న ట్లపహరించుపాటిది యైన
న్నీ వనిన వనిత యొక్కఁడె
లావణ్యాదులను రతివిలాసిని కనుడున్. 117

క. రతిరూప మెక్కఁడ ప్రభా
వతిరూ పెక్కఁడ విమర్శవంతులు దెలియఁ
రతిసొబగుకంటెను బ్రభా
వతిపస మెమ్మడి గలుమడి వాసి మురాళీ. 118

వ. ఆప్రభావతిరూపంబును మదీయసృష్టియం దతిదుర్లభం బది పార్వతీవరప్రసాదజనిత యై పొలుపొందు నని పలికి నిజాం గనారోషంబుఁ దీర్చుటకు సత్వరంబుగాఁ బనిచిన నే నతని కాలవిలంబనాసహిష్ణుత్వంబు దెలిసినదానినై యప్పుడేమియు నడుగ వెఱచి యరిగితి మఱియుఁ గ్రమక్రమంబున నట్టి ప్రభావతివి నీవ యని నిశ్చయించితిం గావున నీవల్లభుండు భవదాయల్లకభరంబునం బరితప్తుం డగుచు నిన్ను వరియించుటకు నీకంటెను వేగిరించు నని తోఁచుచున్నయది రతీ

విలాసంబును దదంతరాయంబు సేయం జాలదు నీవు సకల
సంశయంబులు నుడిగి సుఖం బుండు మనిన విని యద్దను
జేంద్రనందన తనడెందంబున సందియంబు నొందుచు రాగ
వల్లరిమొగంబు చూచుటయు నది తదభిప్రాయం బెఱింగి
హాంసి కిట్లనియె. 119

తే. ఏమిటికి హితవుగఁ జెప్పి యెందు నదికి
తచ్చెరువు నీదుమాట లోయంచగరిత
కాముఁడు ప్రభావతీకాంక్షఁ గలఁగెనేని
యవచెలియ కిష్టుఁడు విరాళి గొనుట యెట్లు? 10

మ. అనినన్నవ్వి మురాళి యిట్లనియెఁజెల్వాకాముఁ డన్వాని విధా
రుసు విన్నారు గదమ్మ యాసకలసద్రూపోపమానత్వశో
భనకీర్తిప్రథితుండు త్రోల్గిటిసురూపశ్రీఁ గడు న్మించుచె
న్నొనరంబుట్టినవాఁడుగా క్షణికిఁ బ్రద్యుమ్నుండనంబుత్రుఁడై.

క. అని నిజశంకల కన్నటి
కినిఁ బరిహారములు చెప్పి గెంటక యుండన్
దనయాస నిలుప దితిసుత
తనయ రమణుఁ గలయ మిగులఁ దమకించుటకున్. 122

వ. హాంసిం జూచి. 123

సీ. నీచెప్పినట్లు యిన్నియునైన మొదలఁ ద
త్పుర మెంత దవ్వొ నీపోవు టెపుడు
పోయి వేళ యెఱింగి పొసఁగ నవ్విభున కీ
దృశ మైననాకోర్కిఁ దెలుపు టెపుడు
త్రెళ్లిపిన నేనిష్ణములకు లోఁబడక నా
పై నతఁ డనుకంపఁ బూను టెపుడు

పూని తా నిచటికి రా నొక్కసేపమున
గురరాజ్ఞ దొరకించుకొనుట యెపుడు
తే. వట్టి పెనుమచ్చరపుకాలి వజ్రనాభుఁ
డస్మదిచ్ఛకు ననుకూలుఁ డగుట యెపుడు
విరహవారిధి నేఁ గడవెళ్లు టెపుడు
వలవనిదురాశలసు గుమారిలుచె కాక. 124

క. అని తాల్మి నదల విడుచుచు
ఘనముగఁ బ్రజ్వారిలుదర్పకజ్వలనముచే
ననయము శోషిలి చెలి లో
చనముల వెడలించె మోవిసఁసత యొల్లక్. 125

క. అట్టియొడఁ గట్టుదర నొక
చెట్టున నారిఁ దగులునడినచిలుక వెఱపుతో
ని ట్టటు తొక్కలు తటతటఁ
గొట్టుకొనుచు నెగయఁ బెనఁగఁ గోమలి కనియెన్. 126

క. కని ఘనసంభ్రమమున ది
గ్గున లేచి దయాకులం బగుమనోవృత్తిన్
దనతోఁ జెలిఁగూర్చి హాంసియుఁ
జనుదేరఁగఁ దానిఁ జేరఁ జనియెఁ రయమునన్. 127

క. చని చిలుకఁ గదల కుండఁగ
ననువునఁ దాఁ బొదుగఁ బట్టి యంభ్రియుగి వద
ల్చిన నది రయమున నబ్భా
మిని కే ల్వీడిపించుకొనుచు మింటికి నెగసెన్. 128

వ. అప్పుడు. 129

మ. శుకపక్షంబులలోననుండి తదతిక్షోభంబునం జాతి ప
త్రిక వడ్డక వైఱిగండియిట్టులసు వైశ్యాధిపాంతగపురం
బకటాచోద్యము చూచితే యిదికడున్ సంసిచార్యంబుకొం
కక యిందెవ్వరి కెవ్వ రంపిరొకొ చిల్కం బట్టి తే నోపుదే.

తే. అని ప్రభావతి పల్కిన హంసి యపుడ
కూశం జని పట్టి తెత్తుం జిక్కుపడ కెంత
దవ్వు పాతెడు ననుచుం బంతమునం బజిచె
శీఘ్రగతి నింత నంత నాచిలుకం దగిలి. 131

ఉ. అంతం బ్రభావతీసతి వయస్యం గనుంగొని యింతి చూచితే
యెంతటిచోద్యములో మొదల నిక్కడని ట్లుసు లెవ్వరొడ్డిరో
వింత యటన్న నీచెవికి వేడిగం బల్కుపికాళిం బట్టి శి
క్షింతునటంచు నేం గడంగి చేసినతప్పిది యెప్పునోర్వంగన్.

క. చిత్రము మిక్కిలి నిపుడీ
పత్రిక చందంబ యోప్రభాతాబ్జలస
న్నేత్ర యది చూత మనుచుక్
బత్రిక పుచ్చుకొని విచ్చి భాసురఫణితిన్. 133

సీ. "శ్రీమత్సరస్వతీరామాకృపాసంప్ర
యుక్తోపమాతిశయోక్తికాము
ధేనుసద్బిరుదాంకదివ్యమంజీరసం
శోభితపాదకు శుచిముఖికిని
బ్రద్యుమ్నం డూర్జితప్రణయపూర్వకముగా
ననిపినయట్టిరహస్యలేఖ
ప్రప్రభాభావతిం బలుదెఱింగుల నీవు
వచియింప" నని చదువుచునె యుబ్బి

తే. సంతసము నాపఁ జాలక చంక వైచు
కొనుచు నొకవాఁటుగొని నిన్నుఁ గూర్చి కాంతుఁ
డనిపినట్టిపత్రికయొ కదమ్మ భాగ్య
వతివి నీ వని చెలి ప్రభావతిని బల్కెఁ. 134

చ. పలికిన నట్ల యున్నదియె పత్రికలో నడకించెదో ననుఁ
జెలియిటుచూపుమాయనుచుఁజేరఁగఁ బోవుచుఁ జేయిసాఁచె
నా,యలినిభవేణి తత్సఖియు న ట్టిటుపాఱుచు దేవునాన
యేఁ, గలయదియంతయుం జదువఁగా వినుచూచెదు కాని
నావుడున్. 135

ఉ. ఆవిధిఁ దప్పకున్నఁ జెలియా ననుఁ జేకొను చెట్లు ప్రప్రభా
భావతి నాఁగ నెవ్వతయొ పత్రిక యింకను లేస్సచూడు నా
కీ వల దన్న నెల్లెఱుగవే భవదాఖ్యయొ కాదె యిట్లుగా
నోవనజాక్షి వర్ణపురుక్తిగ వ్రాసినవాఁడు భ్రాంతిచేన్. 137

వ. అనుటయు.

క. ఎట్టిటు కాని మ్మది యిఁక
నట్టిటుపాఱక మృగాక్షి యవలఁ జదువు మే
నిట్టే యుండెద నావుడు
గట్టిగ నట్లేని వినుము కడమ చదివెదన్. 138

వ. అని ప్రథమశ్రుతాంతంబు నందుకొని యి ట్లని చదువం
దొడంగె.

సీ. "ప్రప్రభాభావతిఁ బలుదెఱంగుల నీవు
వచియింప నపుడు నిర్వచనవృత్తి
నే నున్కి కల్లగు ట్టింతియొ కాని యం
యింతియంగము లెవ్వి యెట్లు చెప్పి

తవి యొల్ల నట్ల నాయాత్మ దద్దయుఁ బడి
యచ్చున నద్దిన ట్లమర నంటి
యలిచినగతిని మిక్కిలి దృఢత్వముఁ జెంది
స్వగుణసంపద్గౌరవమున నేమొ
తే. యూఁది బడలించుచున్నవి యోమరాళి
యధరసుధఁ దేర్చుమని వేడు మూమృగాక్షి"
నని చదువునంత గొబ్బునఁ జని సురారి
పుత్రి సఖిచేతిపత్రిక బుచ్చుకొనియె. 110
ఉత్సాహ. పుచ్చుకొనుడుఁ బెనఁగఁబోక బోటి చేయి వదలిపో
నిచ్చి నాకుఁ జదువఁ దగద యింతనుండి మిక్కిలిక్
బచ్చిగాఁగ వలపు తేటపఱిచి వ్రాసినాఁడొ నీ
యిచ్చఁ జదువుకొనుము వెనుక నిపుడు దాఁచి మావుడున్.

వ. ప్రభావతి భావంబునం గోపలజ్జాలోల యగుచు లేఖ నలిపి
వేయుం బోయిన రాగవల్లరి పెక్కాన లిడుచుం బడుచుఁ
దనంబును మనంబున నింతఘనంబుగాఁ బూనియున్నదానవే
దానవేశ్వరతనూజా నీయోజ మేలు మేలు చాలుం బది
వేలు వచ్చి నా చేతికిఁ దెమ్ము తేవేనిం బదిలంబుగాఁ
బొదివి దాఁచుము మొదల నీయాకునకు నీకుం బని యేమి
యామహామహుండు శుచిముఖి పేరం బుత్తెంచినాఁ డింతియ
యాశకుంతకాంత చూచుకొనకుండ మనలో మనమె
యడంచిన నదియె ట్లుండు మనము చానితోడం జేసిన
ప్రాణసఖ్యం బెట్టిది యగు గట్టిగ నింతవట్టు నీవ భావించి
కొను మదియునుంగాక నీపోకడమాలినతనం బేమి చెప్ప
వల్లభుండు వాల్లభ్యంబు నెఱపి యనిపిన పత్రిక భాగ్య

వతులు కులదేవతంబలెఁ బూజించి దాఁచుకొనుట యొప్పఁ
గాక యిట్టట్టు సేయుటకంటె నమంగళంబు గలదే యని
యవధరించియు బుజ్జగించియుబోధించియు హరించెనంచయు
నించుకదవ్వునన చిలుకం గూడ ముట్టి పవంబులం బొదిగి
పట్టిన నది యిట్టు నట్టుం బెరంగుచుఁ గీచు కీచు మని
యఱచుచుం జరణాంబులు గఱచుచు రాక చీకాకు పఱచిన
రేసి యొగిసి గడుసుంబులుంగ యొలింగించి చానక వేవేగ
నావెంట రవ్వు తెక్కలలో దాఁచుకొని యొక్కడెక్కడి
లేఖ లెక్కడికి నడుపుచున్నదానవు రక్కసులతేని యాఁడు
బిడ్డ నిన్నుం బట్టి తెచ్చునందాఁక నదె కదల కున్నది యనిన
నది యిట్లనియె. 142

క. చంపిన జాపును నన్నటు
గొంపోకుండిన ను జాలు కొసర కదయుతఁ
జంపిన నన్నొకటిన మతి
గొంపోయిన నెంత తెట్లగునుకో యొఱుఁగన్. 143

వ. అనుటయు. 144

క. నిను విడిచినఁ గొంపోయినఁ
బనికొదవలు లేమి సరియె పత్రిక చేఁ జి
క్కినయది నీ విఁక నీడిగి
లిన నొచ్చుట మీఁది మిక్కిలి వివేకింపన్. 145

తే పచ్చితేనియు విను ప్రభావతిమనమున
కెట్టిగతి నైన దయపుట్టి నేను జెప్పి
నిన్ను విడిపింతు ననుచుఁ దన్విడక బలిమిఁ
గొని చనంగ మరాళి కిట్లనియెఁ జిలుక. 146

ఉ. వేల చలంబు నీ వడిగెదేని వచించెద నాదుగోప్యముం
ఱేలవె యూర్చి తేళ్లఁ దలఁబెట్టి రహస్యము దప్పు నన్నచోఁ
దాలిమిఁ గప్పి పుచ్చినను దద్గుణ మొక్కొకచోఁ ఫలించు నా
వేళఁబపంచు సేయ నొకవీసము గల్గదు హింస తప్పదున్. 147

సీ. కావున నొకవివిక్తస్థలంబున నిల్పి
వినుము నాత వ్వెల్ల వినినవెనుక
నీకుఁ దోఁచినయట్లు గైకొని చేయుదు
గాని నావుడు హింసకాంత దనకు
నప్పటి కదియ కార్యముఁగ వివేకించి
చుట్టుపట్టుల నెందుఁ జెట్టు చేమ
లేక యొప్పెడునొక్కలీలామహీధర
శిఖరంబుపై నిల్చి చిలుకఁ దనదు

తే. పతిమఱల బల్మిఁ బట్టి యాపత్ర్పకార్ప్ర
కార మేమియు నీ వింకఁ గడరుపెట్టి
కంతయును నాకు నెఱిఁగింపు మనుచుఁ బలికె
నంచతో య్యాలి కదియు ని ట్లనుచుఁ జెప్పె. 143

క. ద్వారక యనుపురమున కొక
కారణమున నేఁగి నేను గ్రమ్మటి రాఁగాఁ
జారుతరమూర్తి యొకఁ డొక
యూరానుములో నతివ్యథాకులఁ డగుచున్. 149

సీ. కృప నెఱిఁగింపరే కీరోత్తమములార
వజ్రపురికిఁ బోవువారె మీరు

పదనుగ్రహమునఁ దుమ్మెదలార చెప్పరే
వజ్రపురికిఁ బోవువారె మీరు
కరుణతో వినిపింపఁ గదరె కోయిలలార
వజ్రపురికిఁ బోవువారె మీరు
తెలుపరే దయఁ జూచి మలయవాయువులార
వజ్రపురికిఁ బోవువారె మీరు
తే. చలువలొసఁగెడు మేఘరాజంబులార
యమలపక్షత నొప్పారాయంచలార
నిలిచి నామాటలకు మాఱు పలుకరయ్య
వజ్రపురికిని బోయెడువారె మీరు. 150

వ. అని కన్నకన్నవారి నెల్లఁ బ్రార్థించు చుండ విని దయ పుట్టి యేల పలవరించెదు వజ్రపురంబునకు నేఁ బోయెడు దాన నావలన నయ్యెడుకార్యంబుఁ జెప్పు మనిన నత్తీ 151
దరుం డిట్లు.

శా. శ్రౌతస్మార్తపథానువర్తనపరిష్కారాత్తవర్ణాశ్రమ
స్థితాచారపవిత్రమూర్తి శమగాంభీర్యక్షమాసత్యని
ష్ఠాతుష్ట్యాదిగుణోదయకీర్తి సముదంచన్నీతివిద్యావధా
చాతుర్యాపరకావ్యకీర్తనజనతాసంభావ్యకీర్తత్యంతమున్.

క. చారిమకారిమహత్తర
గౌరిమహారిమహనీయగాఢయశుఁడు గం
భీరుదారినిషధావనీడు
భూరిమదారిమహిమవ్యపోహకుఁ డెపుడున్. 153

స్రగ్విణి. ఇందుపూతక్రతాయీతనూజార్థరా
ణ్ణందనస్వాంతభూనైషధేళాసుతా

మందసౌందర్యసంస్తారకాకారసం
స్పందితశ్రీధృతిప్రాభవుం డెంతయున్. 154

గద్యము. ఇది నిఖిల సూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవ పింగళి యమరనార్యతనూభవ సౌజన్యజేయ సూరయనామధేయప్రణీతంబైన ప్రభావతీప్రద్యుమ్నం బనుమహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీ ర స్తు

ప్ర భా వ తీ ప్ర ద్యు మ్న ము

చ తు ర్థా శ్వా స ము

రుచిరతరుఁడు విమలా
చారధురంధరుఁడు సుకవిసముదయగోష్ఠి
సారస్యపరుఁడు పింగళి
సూరనయకుచార్యవరుఁడు సురగురుఁ డుక్తిన్. 1

వ. ఆరామవర్తి యైన కుమారోత్తముండు నన్నుం జూచి యోచిలుకలకులభూషణంబ నాకు నీవలన నయ్యెడుప్రయో జనంబు వినుమా వ్రజపురంబున శుచిముఖి యను రాజ హంసి గలదు దాని నడసి యొక్కలేఖ యందింపవలయు ననియె నే నతని యతిదైన్యాతిభారంబు భావించి కారుణ్య పరవశత్వంబు నొందినదానినై తక్కినయవగాములు లెక్క సేయక యీకమ్మ హంసి కిచ్చుటింతియ కదా యని కొంచుఁ బోయిన నెంత తప్పు వాటిల్లెడు ననుతలంపున నియ్యకొని యయ్యాకు పత్త్రంబులోన లీనంబుగాఁ గట్టించుకొని వచ్చి యిప్పు డప్పువ్వుఁదోఁటలోని కొలంకులు కలహంసకులకల కలాకులంబు లగుటయుఁ దత్కన్యకాపరిచయంబున నున్న నిన్నుఁ బరికించి. 2

తే. ఇచట శుచిముఖి యనుహంసియిగడ యొక
కొంతే దొరకునొ యంచు నక్కజమునందు

నొయ్య నిలిచితి నంతనె యురిని దగులు
కొంటి లోనైతి నీపాట్లకు న్మరాళి. 3

వ. అని చెప్పుటయు 4

క. తనకార్యమ యది యగుటకు
సనయము' ముద మొదవ మదిని యడఁచి యిది యొసఁగెం
గినయది యితియ కావల
యును బత్రికచంద మింత యొనసునె యనుచున్. 5

వ. కావున నింక నీపత్రికాప్రసంగంబు నిస్సారంబుగాఁ బోనాడి ప్రసంగాంతరంబున మఱపించి విడిచెద నని హాంసి చిలుక కిట్లనియె. 6.

ఆ. పట్టిపేర వ్రాసి పత్రిక యనిపెము
నట్టివాఁడొ భ్రాంతుఁ డగుట ధ్రువము
నా కతం డనిపినయాకమ్ము యొ ట్లుండె
నేమి మిగుల నొరసి యేల యడుగ. 7

క. నీ వాపురికిని మొదలం
బోవం బని యేమి చెప్పుము యథార్థముగా
నావుడును నీళ్లు నములుచు
నావిహగము చెప్పఁ గొంక నంచయు దానిన్. 8

ఆ. బిగియఁబట్టి యొందు బెణుఁక నీ కడిగె నే
యర్థ మిందుఁ గలదొ యనుతలఁపున
జడియ కదియుఁ జత్తు సరిసోదు మూటప
ట్టీక చెప్ప ననుచు వీఁక నుండె. 9

ఆ. నవనిధానములును దవిలి యిచ్చిన నైన
మెడలవిూఁద గత్తి యిడిన నైనఁ

జాల రనఘచరితు లేలినవారిర
హాస్యభంగమునకు ననుమతింప. 10

వ. హాంసియు దాని కడిగినమాటపట్టిచ్చి నదియు నిట్లని చెప్పెం. 11

క. విను వజ్రనాభుతమ్ముఁడు
సునాభుఁ డనుఘోరరాక్షసుండు గలఁడు త
త్తనయలు గల రిద్దఱు సొ
గున నధికలు చంద్రవతియు గుణవతియు ననన్. 12

చ. అతఁ డొకనాఁడు నారదు విహారవశంబున నాత్మసత్సభా
గతుఁ డగువాని సద్వినయగౌరవపూజలఁ దన్ని సోవిన
ప్రతతులఁ గూర్చి లోపలికిఁ బంచెను దేవ్రలు నక్కమారికా
ద్వితయము మ్రొక్కి రాతనికి దీవనలందుటకై వినీతితోన్. 13

సీ. ఇవ్విధమ్మున నమ్మునీశ్వరుఁ బూజించి
యతనియాశీర్వాద మందుటకును
దనయంతిపురము వారిని సునాభుఁడు నియ
మించి పంచినఁ బరమేష్ఠిసుతుని
వారును విధోపచారపూజలచేత
సంతుష్టుఁ జేయుచోఁ జంద్రవతియు
గుణవతియును భక్తిఁ బ్రణమిల్లఁ బతిమనో
వల్లభలై పుత్రపౌత్రుల రగుచు
తే నొప్పుఁ డనుచును దీవించె నప్పుడచటి
దాదు లోమునివర్య యీతలిరుఁబోండ్లఁ
కధిపు లెవ్వారు వారల నానతిండు
నావుఁడును గొంత చింతించి నారదుండు. 14

మత్తకోకిల. వీరి కిద్దఱకుం గ్రమంబున విస్ఫురద్గుణశోభితుల్
ద్వారకానగరాశ్రయు ల్యదువంశజు ల్గదసాంబు ల
న్వారు నాథులుగాఁ గలా రని వారి కానతి యిచ్చె న
న్నారదోక్తికి వారు చిత్తమున న్విచారము సంధిలన్. 15.

తే. కుడిచి కూర్చుండి వెతఁ దెచ్చుకొంటి మొకటి
రొన్న నెక్కడిద్వారక యెక్కడిగద
సాంబు లివి విన్నఁ బెనుచేటు స్వామిచేత
నసురులకుఁ బగ వీడఁట యాపురంబు. 16.

చ. అని తమలోనఁ దా రడఁచి రాపలు కెందును నుబ్బకుండ న
ద్దనుజవరేణ్యకన్యకలు తాపసవాక్యము విన్న యాదిగా
మునమునఁగూర్మి నెంచి నియమంబులనోములుదానధర్మవ
ర్తనలుఁ గరంబుసల్పుదురు తద్గతసాంబశుభంబెకోరుచున్.

ఉ. క్రమమున భోగయోగ్యమగుప్రాయము నిండుచు గాఁగ
భర్తృసంగమనమనోరథంబునతిగాఢముగాఁగఁబతిప్రవృత్తి
లా,భము గడు దవ్వుగా నలసి బాలిక లిద్దఱు తద్దయుఁ
గత, ఱియుఁ గుసుమాస్త్రబాణములఁ గాంతియె చిక్కఁగఁ
జిక్కఁ రే మనన్. 18

ఉ. అచ్చపలాక్షు లిద్దఱును నర్థిఁ బెంచియుఁ బల్కఁ నేర్పి
యుఁ, ముచ్చటకాఁపుగాఁ దమనినోదపు నెచ్చెలిగాఁ సను
న్గడుఁ, మచ్చికఁ జూతు రాసతులమన్ననకుం దగఁ బ్రత్యుప
క్రియా, సచ్చరితంబుఁ జూపఁగ నజస్రము నేనును గోరు
చుండుదున్. 19

క. కావున వారలయప్పటి
భావజశరపీడఁ జూచి భామినులారా

మీవల్లభులశుభస్థితి
నావెరవునఁ దెలిసి వత్తు రమ్ముఁడు మదిలోన్. 20

తే. మఱియు నప్పటికొలఁదిని మంతనముగఁ
జేరి మీకోర్కిఁ జెప్ప వచ్చినను జెప్పి
మాఱుమాట యేఁ దెచ్చెద మానసముల
నన్యచింతలు మాని న న్ననుపుఁ డనుచు. 21

వ. వీను మద్వీరహోసహాత్వాఁబునంజేసి వార లనుపం జాలక
యనుమానించినను మాసక యపుడ కదలి ద్వారకా
పురంబున కరిగి నాచేత నైనపాటిగమనకార్యంబు సాధించు
కొని తిరిగి వచ్చునప్పు డాలేఖ యట్లు ప్రాప్తం బయ్యెఁ
దత్ప్రకారంబును వినిపించితి నన్నుఁ బ్రభావతి చూచి
గను లెఱుఁగనేని చంద్రవతీగుణవతులకు నేమి కొఱ
గామి సంఘటిల్లునో యని తలంకెద నవ్వనితకు మత్పున
ర్దర్శనంబునకై మిఁతి పెట్టినదినంబు నేఁడ కావున నెంత
వంతం బొరలుచున్నవారో వారికిం బొడసూప వలయు
న న్ననిపి యనుగ్రహింపుము. 22

తే. ఘనపయోవృష్టికిని జాతకములు వోలె
గొమరుఁ బెన్నెలకును జకోరములు వోలె
భాస్కరోదయమునకు నబ్జములు వోలె
నెదురు చూతురు నారాక కిందుముఖులు. 23

వ. అనుటయు. 24

ఆ. వీను నిన్ను విడువ కిట్లు వచ్చెద సీవు
చెప్పినంతపట్టు నప్పుడఁతులఁ

బిలిచి నాయొడుటను గల దనిపించిన
విడుతు మదుపకారవృత్తి దెలిపి. 25

క. అనవుడు నట్లున కా ని
మ్మనుచుఁ దదాక్రాంతమూర్తి యగుచునె వెసఁదాఁ
జని చిలుక కెళవు లరయుచు
సునాభకన్యలు వసించుశుద్ధాంతమునన్. 26

క. ఒకసౌధవిటంకమత
ల్లికమాటుగ వ్రాలి లాఁతి లేమ లచటఁ జే
రికఁ బొలయ కుండ నారసి
యకలంకస్వరతఁ బిలిచె సాకన్నియలన్. 27.

క. పిలుచుటయు వార లిడి మన
చిలుకయొలుం గనుచు నుల్లసిల్లి రఘుఁడు వీ
నుల నూఁడకప్పురపు జలు
వలఁ బోలి విశాలియలఁత వడి నది తీవ్రన్. 28

ఆ. అట్లు సంతసిల్లి యతిసంభ్రమంబున
నరుగుదెంచి హంసికావృత మగు
చిలుకతెఱఁగుఁ జూచి వెలవెలఁ బాఱఁ ద
ద్భయనివృత్తి గాఁగఁ బలికెఁ జిలుక. 29

క. నిను నంపినవారికి నీ
కును హితమె యొనర్తు బ్రాతికూల్యం బొకప
ట్టునఁ జేయ ననుచు నిది నా
కు నిజముచేసినది మీరు కొంకకుఁడు మదిన్. 30

వ. అని తనకును దానికిం బ్రాపించినసంబంధంబు తెఱంగునుం
దాను మాటపట్టు పుచ్చుకొని తనకార్యరహస్యంబుఁ జెలు

పుటయుం దెలిపి యేను మీదాన నగుట మీచేత వెళ్లి
నాడించుకొని మీ కుపకారం బెక్కించి విడుచుటకు వచ్చిన
దని చెప్పి తత్ప్రార్థనావశీకృతహృదయ యగుహాంసిచేత
విడువంబడి యేను బోయిన కార్యంబు వివరించెద నని వారల
వేఱువేఱుం బోకు గ్రుచ్చి యిట్లనియె. 31

తే. చంద్రవతి నీదు ప్రాణేశుఁ డింద్రనిభుఁడు
గదుఁడు ద్వారక నున్నాఁడు ముదముతోడ
గుణవతీ నీదు ప్రియుఁడు సౌద్గుణ్యరాశి
తనరుచున్నాఁడు సాంబుఁ డెంతయు శుభమున. 32

క. ప్రకటితచాతురి నారా
జకుమారులతోడ నుచితసమయముల న్మ
చ్చిక చేసితి నేఁ గ్రమమున
నొకఁ డెఱుఁగక యుండ నొకనియొదకుఁ జనుచున్. 33

ది

క. విదితము చేసితి మీమీ
హృదయేశుల కంత మీయభీష్టము తెఱఁగుల్
తుద నంతయుఁ దెలిపితి మీ
బ్రదుకులతదుపేఱ్ఱి కపర్యంతతఁగున్. 34

తే. వారు నేయుపాయములను వదలక వరి
యించువా రైరి మిమ్ము మీ రింతలోన
ధృతి సడల నిత్తురే నాత్మహతియ కాక
పతిహాననపాతకముఁ గల్గఁ బల్కఁ రపుడు. 35

సీ. అని చెప్పుటయు విని యాకన్యకలు గరం
బులఁ గర్ణయుగళంబు మూసికొనుచుఁ

దమ కంత యే లగుఁ దాము దీర్ఘాయుర
న్వీతు లగుచుఁ గురుగాక యతివియోగ
వనరాశి నేమును మునుఁగక తమమాట
యాస పెన్దేప్పగా నచల మైన
తాత్రి నీఁదుచు నుండెదము తమ కస్తదీ
య ప్రాణసంరక్షయందుఁ దగిన

తే. శ్రీవ మాభాగ్యవశమునఁ దోఁచుదాఁక
నోప్పటియకాక తయుకింప యుక్త మగునె
యని పలికి యూరకుండిన నంచచెలువ
వారి కి ట్లను సముచితవాక్యసరణి. 36

క మిాపతు లిట వచ్చుట కుచి
తోపాయము మిగులఁ దడయ కొక్కటి తగ నే
నాపాదించెద మిారలు
నాపై దయ మఱువకుఁడు మనంబులయందున్. 37

వ. వీను బ్రభావతికిఁ బ్రాణసఖి నై యుండుదుఁ గావున నా
చెలువపనుపున నీచిలుక నిట్లు దగులుకొని వచ్చితి నిది
నిమిత్తంబుగా నైన మిాతోడిమైత్రి దొరకె నింక నిక్కడ
మిక్కిలిం గడయఁ దగదు పోయి వచ్చెద నచ్చట నిచ్చటి
రహస్యంబు వెలివోవ నీక తగినయుత్తరం బిచ్చి కప్పి
పుచ్చెద నిచ్చలంపుమనంబుల నుండుఁ డని పలికి యా
మాటల కత్యంతసంతుష్టాంతరంగ లగు నాయంగనల
వీడ్కొని వజ్రనాభతనయుకడకు నరుగుదెంచి యి ట్లనియె.

క. చెలువా నీసౌభాగ్యపు
విలసనమ కదస్తు యొదట వీక్షించిన న

ర్మిలి నీపతి నీ కై చిం
తిలి యనిపినలేఖ యఁట కదే తెలియఁగన్. 39

వ. అనిన నక్కన్యకారత్నంబు నవ్వుచు ని ట్లనియె. 40

క. అడుగఁగ వలసినయది యే
నడుగుదు విశదముగ మొదల నాచిలుక యదె
క్కడిది యిటఁ దేక యేటికి
విడిచితి నీకడపు కందవిత్తుగ హాంసీ. 41

వ. అనుటయు శుచిముఖి యి ట్లనియె. 42

క. నీపతి నీకై కుందుచు
నాపేకను లేఖ యనిపినాఁ డని యిది యే
నాపులుఁగువలనఁ జెలిసి ము
దాపూర్ణత నబ్బి విడిచి యనిషితి దానిన్. 43

క. మున కి మ్మనుచు నతం డని
చినపత్రిక దొరకె నొరులచేఁ బడ కిదియే
మనకుం బది యే లెట్లుట
చని మ్మాచిలుక తద్విచారం బేలా. 44

సీ. అని రాగవల్లరిఁ గనుఁగొని యాపత్రి
కార్థ మే విన్నఁ్లై యగుఁ గదమ్మ
చదువుకొంటిరె యన్న నది తాను జదివిన
యంతయు జెప్పి చన్నువలఁ జదువ
నీక తా నొడిసి యాయాకు బలిమిఁ బుచ్చు
కొనియెసీపడుచన విని మరాళి
యటమీఁదఁ దెలియు నాయము కాదు మనకు న
నన్యప్రకాశనీయంబు లైన

తే. ప్రేమభంగులఁ దా నేమి యేమి వ్రాసి
యసిపినాఁడొ కడుఁ రహస్యంబుగాఁగ
నట్టియాకామునికూర్మ్ల లతనిసతియొ
చదువుకొని మోదసంపదఁ బొందలనిమ్ము. 45

క. ఓవనిత లేఖలోనఁ బ్ర
భావతి యనఁబోయి ప్రప్రభావతి యం
చీవిధమున వ్రాసినభ్రాం
త్యావిష్టుఁ డేమి వ్రాయఁ డవితపుఁగూర్మ్ల్. 46

క. వెఱఁ గయ్యెడు నేనపు డీ
తరుణిగుణంబులు నుతింపఁ దాను విరక్తి
స్థిరునట్లు యుండి తోడనె
విరహార్తుఁడ నైతి ననుట వివరింపఁ జెల్లీ. 47

క. ప్రాయపువాఁ డఁట సదృశ
శ్రీయుక్తిఁ దలిర్పబిత్తరి న్వానునఁట యా
మా యాతనియాత్మ యిను మొ
తా యో కులిశంబొ నెఱి దొఱంగక యుండన్. 48

వ. అదియునుం గాక. 49

తే. సకలసౌభాగ్యభాగ్యలక్షణగుణైక
ఖని ప్రభావతి సిద్ధసంకల్ప గాక
యుండునేని శాస్త్రము లిన్నియును బుధులకుఁ
బ్రత్యయానర్హతను వృథాభరమె కావె. 50

వ. అనినఁ బ్రభావతి దాని కి ట్లనియె. 51

సీ. ఇపుడేమి గంటి నా కెక్కడిసిద్ధసం
కల్పిత గుమ్మడికాయలోన

నావగింజయుఁ బోదు హాంసి నాచింతాభ
రంబులో లేశమాత్రము నుడుగుట
గలదె యీవేళకుఁ దలపోసి చూచినఁ
దాదృశాశ్చర్యసౌందర్యకోమ
లాంగుఁ డవ్విభుఁ డు నాకై యెంత యలసెనో
యెంత కుందెనో యనునట్టివెతయు

తే. నొకటి తొంటికంటె విశేష మొదవె నేఁడు
దీనిఁ దరియింప నీక నెద్ది తెరువు చెపుమ
యసురపతి యొల్లఁ డాతనియల్లుఁదనము
పుర మితనియాజ్ఞ లే కెట్లు జొరఁగరాదు. 52

వ. అనుటయు శుచిముఖి ప్రభావతి కిట్లనియె నోపువ్వుఁబోఁడి
నీపలికినయంతయుం దప్పదు నీవిభునిరాకకుఁ నాకవిరోధి
యనుమతి సాధించుటకు నుపాయం బొక్కటి గలదు దాని
నేన యెఱుంగుదు నీకు ననువైనసమయంబున నన్ను
సరసకథాకథనప్రవీణ యనియును సకలవిద్యాధురీణ యని
యును బ్రభువుల నుబుసుపుచ్చి మెచ్చింప నేర్పు ననియును
నిచ్చకు వచ్చినట్లుగా భవజ్జనకునకుం జెప్పి సమ్ముఖంబు
నకు రప్పించుకొనునట్లుగాఁ జేయు మటమీఁదటికార్యం
బునకు దైవంబు గలదు పోయి వచ్చెద నిచ్చటికొలంకులన
యుండెదఁ జూమీ మాటవడిన పిలిపింతుగాని యనుచు వారి
ద్దఱి వీడ్కొని నిజేచ్ఛం జనియె ప్రభావతియు సఖీసహిత
యై గృహాంబున కరిగెనంత నక్కాంత యొక్కసమయంబున.

చ. వెలుపటికొల్వు వీడ్కొలిపి విశ్రుతతేజుఁడు వజ్రనాభుఁ డిం
పలరఁగ రాణివాసమున నాడెడి పాడెడి పువ్వుఁబోండ్లసే

వలు గొనుచుండఁ జేరి తగున ర్తన నొప్పుచుఁ ది న్నతండు వ
త్సలతయు గారవంబు వెదచల్లెడుమాటల నాదరింపఁగన్.

వ. తదీయరత్నసింహాసనసవిూపంబునఁ బ్రవర్తిల్లుచు నల్లన ప్రసం
గంబు దిగిచి సవినయమధురభాషణంబుల నిట్లనియె. 55

క. మనబొడ్డనబావులలో
ననుదినముఁ జరించునంచలం దొకహంసాం
గన యేమిచెప్పఁ దండ్రీ
కని పిని నే నెందు నెఱుఁగ గని విద్యలకున్. 56

చ. శుచిముఖియుం ద్రు దానిని వచోనిపుణత్వమునందుసత్కథా
రచనలయందు నీతివిదురత్వమునందు బహుశ్రవోవలో
కచణతయందు నెందు సరి గానము దానికి వేయు నేల దా
నిచతురతావిశేషములు నీవ కన స్వలయు న్నహత్తకా. 57

తే. అనుడు నాదైత్యపతి తనయనుఁగుఁగూఁతు
మాట లొకముద్దుసేయుచు బోటి బనిచి
యమ్మ రప్పింపవే చూత మమ్మరాలి
ననియె నింతియు రప్పించె హంసి నపుడ. 58

వ. రప్పించి ముందట నిడుకొని శుచిముఖి నీదువిద్యానిలసనంబు
విన్నవించిన నయ్య వినవలయు నని వేడుక పడుచున్న
వాఁడు శాస్త్రప్రసంగంబు సేయు మనిన నదియును. 59

క. వీనులకు సుధారసముల
సోనలు వర్షించుమృదులసుస్వరఘణితిం
దా నిట్టిటు గ్రుక్కక పని
లేనిపునగపదము లిడక లీల దలిర్పన్. 60

శా. కాణాదంబును గౌతమీయమును సాంఖ్యంబుఁ భుజం
గాగ్రణీ, వాణీమార్గము జైమినీయమతమున్ వ్యాసోక్త
శాస్త్రంబు, వక్కాణించెం గడుఁ బూర్వపక్షులులు శోకం
బెంచుచు న్వోచి య,ట్లీణ ప్రౌఢిఁ దిరస్కరింపుచుఁ దుదక్
సిద్ధాంతము ల్నిల్పుచున్. 61

ఉ. స్మృతి ప్రౌఢి దృఢానుమానముల సంస్థాపించు నేవేళ నె
ద్ది మతం బప్పుడు వానివానికి నుపాధిగ్రస్తతా వ్యాప్తిభం
గముఖానేకసుదూషణంబులు వెసం గల్పించుఁ దానన్యశా
స్త్ర మతస్థాపనవేళ నవ్విహగిచైత్యశ్రేష్ఠుఁ డోహో యనన్. 63

వ. మఱియును. 63

తే. కావ్యనాటకాలంకారగానమదన
శాస్త్రపరిచయమహిమంబు జాలపాద
భామినీమణి నెఱపె నుద్దామపటిమ
నాయసుభర్త మెచ్చి పురే యనంగ. 64

వ. అంత నద్దనుజనాయకుండు శుచిముఖినుఖం బవలోకించి
నీవును నాదిగంతచారిణివి నీ కనినయద్భుతంబు లే మేని
యయం గలిగిన నెఱిఁగింపు మనవుడు నాయంచ యిం చుక
విచారించుట యభినయించి యి ట్లనియె. 65

తే. కనినచోద్యంబు లెన్నియో గలవు వాని
నేమి చెప్పుదు నందులో నొల్ల నాకు
సతివిచిత్ర మై త్రోచినయది నిశాచ
రాధిప వచింతు నొక్కటి యవధరింపు. 66

ఆ. నటుఁ డొకండు భద్రనాముండు మున్నొక్క
చోటఁ దాపససభ నాటనేర్పు

వలన మెచ్చఁ జేసి వరముగా నత్యద్భు
తంపునాట్యపటిమ పెంపు వడసి. 67

సీ. వీడుదీవులఁ జరియించుచు నున్నవాఁ
డని చెప్పి యతనినాట్యములవేళఁ
గలయట్టియద్భుతంబులు సర్వమును సవి
స్తరముగ విపించ దానవేంద్రుఁ
డాశ్చర్యకౌతుకాయత్తాత్ముఁ డగుచు నే
నను గొంత కొంత యాతనితెఱంగు
విని చూడవలయు ననోడుక నుండుదు
సీవు ప్రవీణ వన్నిటను హాంసి

తే. యానటుని నిచ్చటికిఁ దెచ్చితేని మెచ్చు
గలదు నీ కని ప్రేమతోఁ బలికె నదియు
నట్లు చేసెద ననిదనుజాధినాథు
వీడ్కొని ప్రభావతినిఁ జూచి నినయ మొప్ప. 68

ఉత్సాహ. అనిపెదే ముదంబుతోడ నమ్మ పోయి వత్తునా
యనుడు నదియుఁ గొన్నియడుగు లనుప నేఁగు దేవ నో
వనరుహాక్షి యింతయు నభవత్ప్రియార్థమే సుమీ
మనమునందు నిది యొఱింగి మైత్రి మఱువ కుండుమీ. 69

వ. అనుచు గూఢవృత్తిఁ దదిష్టసాధనపరత సూచించి యని
పించుకొని ద్వారకానగరంబునకుంబోయి తాను వజ్రనాభు
చేత భద్రనామధేయనటునిం దోడ్కొని తెచ్చుటకు
నియుక్త యగుట కృష్ణుని కెఱింగించి వజ్రనాభానుజుండగు
సునాభునికూఁతులు గదసాంబులకు భార్యలుగాఁ గల రని
నారదవచనంబులకలిమి చెప్పి ప్రద్యుమ్ను నకసురజయ

సాహాయ్యకంబు నడుప గదసాంబు లరుగువా రని నిశ్చ
యించిన యాచక్రధరునినిశ్చయంబు విని యది తదీయశా
నంబున వాసవునకు విన్నవింప దివంబునకుం జనుచుం
బ్రద్యుమ్ననింటి కరిగి యప్పు డతండు ప్రభావతీవియోగ
తాపాతిభారంబున నసురసు రగుచు మిగుల నొగిలి తదు
దంతచింతఁజేసి నిజాగమనంబ కోరుచున్నవాఁడు గావున
నతనిచేత నతిమాత్రాదరగౌరవంబు వడసి యేకతంబున
నతనితోడ. 70

సీ. ఒకచిల్కచేతఁ బత్రిక యంచితే నాకు
ననిచితి నది నీకు నండె నొక్కొ
యనుచు నెవ్వరిఁ గూర్చి యది వారికిని జేరె
నాయింతికి శుభంబె హంసవరుణీ
నాలేఖ యందుట నామాట యనవచ్చు
మున్నట్టికొదవ రా మూల మెద్ది
పత్రిక కడు వైన్యపడి నీవు పంచు ట
ట్లాకాంతపై నెంతహళికలిమి

తే, నాసతియు భవద్విరహాగ్ని నంత గుండె
ననుచు నెఱుఁగుట యెట్లు మున్వాంఛసేయ
శివ లిఖించి యిచ్చినది నీచెలువు దాని
కేమిటికి నిచ్చె వరుఁడు నీ కీతఁ డనుచు. 71

శు. అనుచు న్మాటకుమాటగా వరుసతో హంసీకుత్రోత్తంసమా
తనికిం వైత్యతనూజకోర్కి తెఱఁగుం దన్మూలముం జెప్పి యి
ట్లను నే నీకిది నాఁడె తెల్పుటకుఁ గాదా చేసితి న్జాలఁ ద
ద్ఘనశోభాస్తుతి నీవొకించుకయుఁ జిత్తం బీమిఁ జాలించితిన్.

వ. ఆప్రభావతి నన్ను నత్యంతప్రియసఖింగా నడుపుకొన్నది గావున దానిగుట్టించుకయు నే నెఱుంగనియది లేదు కనియు వినియు సర్వస్వంబు నాకళించినదాన నని యతనికి భవానీకృపానుగ్రహపతిప్రకారంబు సకలంబునుం దెలిపి యిటిసియె. 73

చ. భవదవయవాకృతిప్రతిమం బ్వీనయప్పుడు చూపుక్రమ్మఱిక్ దివం గదలింప రాక సుదతి న్గతచేష్టితం జేసె నోయదు ప్రవరుండ యేమిచెప్పుదును రాగకుతూహాలనిస్మయాతిగౌరవమున నెంతవ్రేగగుచు రాపడియుండెనో కాని యత్తటిన్.

చ. కొసరక చూపుచేతం గడుం గ్రోలిననీచెలువంబు చెల్వమానసమున నెంత మిక్కిలి ఘనంబుగ హత్తెనొ కానియప్పుడో రసికశిఖావతంస యదురత్నమ కాకరకాయరీతిగాం గిసలయపాణిచన్నుఁగవక్రేవ గగుర్పొడిచెం బొరిం బొరిన్.

ఉ. వావిరి నెల్లప్రొద్దును భవత్పరిరంభణచుంబనాదినా నావిధభోగలీలకు మనంబున నువ్విళ్ళూరు చున్కి వీడావతి దెల్పెం గొన్నినిశలం గనుమూసినయంతమాత్రఁబై పై విలసిల్లునట్టిమిత భావవిశేషవిజృంభణంబులన్. 76

మ. కలలం గూడినవేళ నెట్టిపొలయల్క ల్పుట్టెనో యేమి నీ వలనం దప్పుఘటిల్లెనో యెఱుఁగఁ దత్స్వప్నాగమామర్ష వి హ్వలితస్వాంతయ పోలె నిద్ర నెఱయ న్వర్జించె బద్మాక్షీయ త్తు లహోరాత్రములందుఁ బద్మకుముదస్ఫూర్తి న్వీడం బింపఁగన్. 77

క. చిత్తజమహాగ్ని కాఁకల
నెత్తు దటిగి వన్నె యొక్కె నెంతయు నెమ్మే

నత్తరుణికి జను లందఱుఁ
బుత్తడిబొమ్మ యసుమాట బొం కేల యగున్. 78

సీ. రోలంబనికురుంబసీలిమ్రీఁ బోలె
వేణి మట్టుట కడు విరస మయ్యె
సమదకోకిలశుకస్వరసామ్యమునఁ బోలె
సఖులసల్లాప మసహ్య మయ్యెఁ
బరిపూర్ణచంద్రబింబసమత్వమునఁ బోలె
నిలువుటద్ద మదర్శనీయ మయ్యెఁ
బ్రసవాస్త్రవివిధమార్గణవర్ణధృతిఁ బోలె
రత్నభూషాళి యగ్రాహ్య మయ్యె

తే. వేయుఁ జెప్పంగ నేల నీవిలసనంబు
లుల్లమునఁ దలపోయఁ గొయికటి దక్క
బహుదినంబులనుండి యాపడఁతి కితర
వస్తుచు లన్నియును గాన వావి యయ్యె. 79

క. వెదకికొని తానె యిటు రా
మది సాహస మొంది కదలు మాటికి నీరూ
పెడుటఁ దన కంతఁ దోఁచిన
మదిరేక్షణ తత్తఱిలుచు మగుడుక లజ్జన్. 80

క. ఆపడఁతి యడలఁ జేసెను
జూపఱ నపు డేమి చెప్ప శోషిలుచుఁ గడున్
సీపత్రిక యానిమిషము
లోపల గాదేనిఁ బాటిలు దశాంతరమున్. 81

వ. ఆపత్రికయుపకారంబునుం దాత్కాలికస్థితికారణం బగుట

యొక్కటియ కాని యక్కస్యకు మిక్కిలిం దాపంబుగావించు
చున్నయది యొ ట్లుంటేని. 82

క. క్రిందటిదినములు విరహాద
శం దా నలఁగుటయ కాని సరిగ నిపుడు నీ
వుం దన కై కుందుట విని
యుం దరుణికి నింక నిమిష మేఁ డై తోఁచున్. 83

ఉ. భావన చేసి చూడ క్షణభంగుర మింపులతాల్మికల్మి వా
తావిలపల్లవాంచలహిమాంబుకణంబును నంతకంటె మే
ల్గావున నింక నెంత యవిలంబమునం గృప నేఁగి ప్రోచెదో
దేవరచిత్త మాసతియదృష్టము వేయును జెప్ప నేటికిన్. 84

వ. అనిన విని యతండు. 85

క. గ్రక్కునఁ జని వ్రాలుదునో
తెక్కలు గట్టుకొని దివిజరిపుమేడలపై
నక్కొమ్మఁ జూచు నెపు డెపు
డొక్కో యనునంతతమక మున్నది మదిలోన్. 86

తే. ఏమి సేయుదు నాదైత్యునియ్యకోలు
లేక వీ డెవ్వరికిఁ జొర రాక యునికి
యఱసి వేఁగుచు నున్నాఁడ నమరపతియు
హరియుఁ దలపోయుకార్య మే మయ్యెఁ జెపుమ. 87

వ. అనిన శుచిముఖి యతనిం జూచి యొకకుమారక నీకుఁ
దత్పురప్రవేశ చింత వలవదు తదుపాయంబు హరి నిశ్చ
యించుకొనియున్నవాఁడు వజ్రనాభకార్యంబునకు నేను
భవదిష్టసాధనానుకూల్యంబు చింతించి నిన్నే. యనుపు
నట్లుగాఁజేసితి వాసుదేవుం డిపుడ యేతదర్థంబు నిన్నుఁ బిలి

పించి యనుపుచున్న వాఁడు వజ్రికి నిదియొకటేంగించి వజ్రపురం
బున కరిగి యేసును దగిన తెఱంగునం దానకీనకార్యాను
గుణ్యంబు నడుపుచుండెడి నని పలికి యతని వీడ్కొని
చనియె నప్పుడు. 33

సీ. అమరారికరులకుంభములు వ్రయ్యఁగ మొత్త
రమణిచన్నులు నఖాగ్రముల నొత్త
సమరరాట్సంగథచక్రంబు లిలఁ గూల్పఁ
గాంతశ్రోణికి నూడిగంబు సల్ప
నసురేంద్రజయశంఖ మవనిపై వ్రేయింపఁ
గామినికంఠంబు గౌఁగిలింప
వజ్రనాభునిధనుర్వ్రాతలు గడతేర్పఁ
బడఁతికన్నొఱసంజ్ఞఁ బరు లొనర్ప

తే. వైత్యు మెఱుఁగు దూపులు దళితములు సేయఁ
దత్తనూజచూపులు ఫలితములు సేయ
నుదుటుఁదనమును వఁపు నొండొంటితోడ
దంటగొని క్రమ్మ నెమ్మది దాల్చె నతఁడు. 89

సీ. అంతట గోవిందుఁ డతనుని గదసాంబు
లను బిలిపించి యలంఘ్యదర్ప
వజ్రనాభుని బ్రహ్మవరబలోద్ధతుని దే
వహితాకృతి త్రుంపవలయుటయును
దన్మహాత్వంబును దత్ప్రాణప్రవే
శం బగ్నికు నసాధ్యం బగుటయుఁ
దాను మరాలిచేఁ దగ ఘటింపించిన
తదుపాయమును విశదముగఁ జెప్పి

తే. యందు రుక్మిణిసుతుఁడు భద్రాఖ్యరూపు
గదుఁడు పారిపార్శ్వికునియాకారము మఱి
సాంబుఁడు విదూషకునిప్రకారంబుఁ దాల్చి
చనఁగ నియమించి పంచెను దనుజపురికి. 90

ఆ. ఆమురుఁ పరస్పదావిదితస్స్పి
యాంగనాసమాగమానుగుణతఁ
బ్రమద మొంది రపుడు ప్రత్యేక మీయాత్ర
నామభాగ్యవిలసనంబ యనుచు. 91

సీ. మనముల ని ట్లుబ్బుచును నటవేషంబు
ధరియించి తపుకును దగినయట్టి
వారసీమంతినీవ్రాతంబు గొలుచ వై
ణిక వైణికమాతృజకజనాది
నాట్యసానుగ్రి ముఖ భద్రున కొట్టిది
యట్టివ యై కనుపట్టుచుండఁ
గదలి యథోచితగతిఁ బయనంబులు
వర్తిల్లఁగా నేగి వజ్రపురము

తే. ప్రాంతమునను శాఖానగరములయందు
విరివి చూపట్ట మేళంబు విడిసి విడిసి
యతివిచిత్రంబు లగుతమయాటనేర్పు
లెల్ల నెఱిపిరి కడువార్త కెక్కుచుంట. 92

క. దనుజేంద్రుఁడు తదార్థులు
వినుచుఁ హృదయమునఁ బొదలువేడుకతో వా
రిని బిలిపించెను వారును
జని యాదనుజునకు నుచితసమయమునందున్. 93

క. తమనాట్యవిద్యఁ జూపఁగ
సమకట్టి తదర్హమైనసన్నాహవిశే
షముతోడ నేఁగుదెంచిరి
రమణ దలిర్పంగ నృత్యరంగస్థలికిన్. 94

వ. శుచిముఖి యటమున్న తనపలికినక్రమంబున వచ్చి వజ్ర
నాభునియాదరంబు వడసి ప్రవర్తిల్లుచుం బ్రభావతికిం జంద్ర
వతీగుణవతులకుం దత్పతులరాక తెలియం గావింగించి వియోగ
తాపంబున మిగుల నొగులకుండఁదదాశాశీతలోపచారంబున
సేద దేర్చుచు నుండి యప్పుడ క్లైతెంచినప్రద్యుమ్నుసకుక్షణ
క్షణప్రవర్ధమానప్రభావతీరాగవృత్తాంతంబుననౌత్సుక్యంబుఁ
బెనుచుచు నతిగూఢంబుగా రాకపోకలు గావింపు చునికిం
జేసి యతనితోడ నేఁడు నీహృదయవల్లభ నీనాట్యంబు
చూడవచ్చు నని చెప్పి తదాగమనీయహర్మ్యస్థలంబునుం
జూపి పోయె నంత. 95

సీ. వజ్రనాభుఁడు రాజ్యవైభవం బెంతయు
మెఱసి నానాబంధుమిత్రసచివ
సంఘంబుతోడ నాస్థానమహామంట
పమునందు నొడ్డోలగమున నుండి
పరులదృష్టికి నగోచర మగుసంవృత
స్థలి నిల్చి రాణివాసపుజనంబు
చూచునట్టుగఁ జేసి సొంపారువేడ్కతో
సావధానస్వాంతుఁ డగుచుఁ జూడ

తే. సంవిహితరంగమంగళాచార్యుఁ డగుచు
సురహితముగ మాయానాట్యసూత్రధార

వృత్తి గైకొని శంబరద్వేషి యొనరెఁ
బూర్వరంగప్రవర్తన పొందు పటుపఁ. 96

వ. అప్పుడు.

శా. గాంధారప్రముఖస్వరశ్రుతికళాగంభీరవాగ్వాంగనా
గాంధర్వంబు ఘనస్వనంబు తతనిక్వాణంబు వంశాదిసం
బంధిస్వానపరంపరామహిమయుక్తమద్దెళ్ళదిందిందిమిం
ధింధోంధిక్కిధిమిక్కిశబ్దభరముక్తదీపింప నాపూర్ణతన్. 93

సీ. సరవిఁ జంచత్పుటచాపపుటోద్ఘట్టి
ష్టిపాపుత్రికసంజ్ఞ లమర
వెలయు చుండెడుసమవిషమతాళప్రవృ
త్తులు నాల్గు ప్రస్తారకలనవలనఁ
గలుగునాతతాళములు యథోక్తసూత్రిఁ
బరఁగునేలాదిప్రబంధచయముఁ
దత్తదర్థస్థానదత్తపటాక్షిర
బిరుదాదికాంగవిస్ఫురణ దనర
తే. ఖ్యాతిఁ జతుర్దశముద్రకీతభేద
ములు దురాపము లంధ్రు వర్తిలె నవియును
నిఖిలకళలును గలరౌక్తికేయుశిక్ష
వలనఁ దన్నాట్యకర్మప్రవర్తనమున. 99

ఉ ఆ రసనజాక్షసంపనుఁడు నంతట నాంది దగం బఠించి యిం
పావహిలం బ్రరోచనయు నాముఖముం దనరార నొప్ప బ్ర
స్తావనతోముఖాకులగుసంధులుసాంగతఁ బెంపుమీఱ గం
గావతరాదినాటకము లాడె నశేకము లద్భుతంబుగన్. 100

సీ. ఆనాటకప్రయోగావసరముల భ
గీరథాదాశ్మికారథారణమును
గంగాదినిమ్న్నగాగతియుఁ గైలాసాది
నగకల్పనమును నానావనప్ర
పంచనంబును బశుపతీమృగాదిజం
తుసి శేషరూపవృత్తులును మఱియు
నెచటి కెయ్యది యోగ్య మచటఁ దత్తద్వస్తు
సృష్టి పన్నిదము వేసియును గృతక
తే. మగుట నిశ్చయింపఁగ లేక యబ్రపడుచుఁ
జూచి సామాజికులు తమసొమ్ము లెల్ల
నొసఁగులుగ వైవ నడుపుచు నొప్పు మీఱె
రుక్మిణీసుతుండు మాయానిరూఢి మెఱసి. 101

వ. ఇవ్విధంబున నాత్మీయ దివ్యమాయాప్రపంచసముదంచిత నాట్యావంచితులం గావించి నక్తంచరులధనసంచయంబు నూచమట్టుగా దోచుకొనుచుం జూచుచేచరులగ వేడ్కఁ బుట్టించె. 02

మ. ప్రియకాంతామణిచూడ్కికిఁ నిజవపుశ్శ్రీతోన తోఁచెఁ రుహా, నయమాయానిధి రక్మిణీసుతుఁడు నానాభూమి కాథారణుఁ, డయి భద్రుం డయి పొల్చువేళ 'నహి మాయాయా మసంభావ్య మ,స్తి' యటంచు స్బుధులాడు మాట రుదిఁ జింతింపంగ బొం కేలగున్. 103

శా. ఆభవ్యం డటము నొ్నెకొక్కనెప మొప్పారన్మరాళీప్రది
ష్టాభిజ్ఞానగవాక్షలక్ష్యధనుజాధ్యక్షోత్తజావక్త్రవీ

తాభద్రంబును సారెకుం దనకుఁ గల్గఁ జేసికొంచున్కి న
ట్లాభామామణికిం బ్రభుస్తుతివిలీనార్థంబుగా నిట్లనున్. 104

చ. సకలవిశేషశోధనకుఁ జాలినయోనెఱిజాణ వజ్రనా
భ కులవత్సరత్నము ప్రభావతిరోహితకంటకంబు తా
వక మగుచూపు నాపయిఁ బ్రకర్షితరాగతఁ బర్వఁ గాన న
త్యకలుషవృత్తి నాసుకృత మంతెయు నేఁడు సుమీ ఫలించు
టల్. 105

తే. నీకు నామీఁదఁ గలయట్టినెయ్యమును మ
హాదరము నీవు పనిచినహాంసి చెప్ప
నాత్తలో సనవరతనాట్యప్రసంగ
మున నిను భజించువేడుక ఘనము నాకు. 106

క. నను నేలికొను మపశ్యం
బును నీయూడిగము చిత్తమున కెక్కఁగ నే
నొనరింతు నేఁటితమి నీ
మనమున నెంతయు నిడుకొని మన్నింపఁ దగున్. 107

క. అన విని కిపోలయుఁగళము
ఘనఫులకితముగ మరల్చిఁ గ్రక్కున నాత్తా
ననము ప్రభావతి యాలో
కనజాలకమునకు నెగడఁ గడు లజ్జమెయిన్. 108

చ. అపుడు తదీయపార్శ్వగత యైనమరాళవధూటి దానవా
ధిపతనయం గనుంగొనిముదింగనుఁగొంటివెయాత్మనాథువా
క్యపదవిఁ దోఁచునట్టియితరార్థము సర్వము నాననాబ్జముం
ద్రపనిటు త్రిప్పితింతిగరుదాల్చిఁగపోలము చాలునావుడున్.

క. విచ్చలవిడి నను బేరొ్కొని
యిచ్చను గల దెల్ల బలికి యిదె నేటినిశ
వచ్చెద ననుచున్నా డిక
నిచ్చో టుటకి యర్థ మెద్ది యితరము దీనన్. 110

క. ఎవ్వారు వినుటకు గైకొనఁ
డివ్విభుఁ డిది యేమిభ్రాంతి యొత్తెనొకో నా
కెవ్వధి ప్రాప్తమొకో యని
నివ్వెఱ పడి యింతతడవు నిలిచితి వినుచున్. 111

వ. అనుడు శుచిముఖి యా శశిముఖి నీక్షించి. 112

మ. అతివా యన్నిట జాణ సీమగఁడు నీకాచింతయుక్తంబుగా
దతఁ డర్థద్వితయోక్తి సీసు నుచితం బైనట్టు నీకు న్నభా
పతి కర్హం బగురీతి నాతనికిఁ దోఁపం బల్కినాఁ డేది నీ
మతిఁ దోఁచెం బ్రకృతంబు గామిఁ బరు లాత్మం గానరా
యర్థమున్. 113

క. సకియా నానార్థోక్తుల
నొకనియమము తెలియు మర్థ ముచితం బెచ్చో
టికి నెద్ది యదియ యచ్చోఁ
బ్రకటము హరి శ్రీవిభుఁ డనుపల్కునఁ బోలెన్. 114

వ. కావున నీవల్లభుండు నిన్నుఁ బలికినపలుకు లన్యా లెఱిఁగిరో
యనుశంక విడువు మతం డితరులకు నాట్యావసానసమయ
సముచితస్తోత్ర ప్రకరణబలంబునఁదోఁచుచున్న యర్థాంతరంబు
చేతఁ బ్రభువు నుపచరించి యిదె యతనిచేఁ దన విడిదికి నని
పించుకొని చను చున్నవా డని వలికి శుచిముఖి యంతం
బలికినట్లు సేయు రొక్కణేయుం జూపి తనతలంపు యథార్థం

బగుట తార్కాణించె నట్లు విహగయుపిళా రహస్యసం
భాషణరసానుభవంబున విభాసిల్లు ప్రభావతియు రాగవల్లరీ
సహితంబుగా గృహంబునకరిగి ప్రియసమాగమత్వరమాణ
మానస యగుచు నుండె నంత. 115

ఉ. ఎప్పుడు పచ్చు గాంతుఁ డినుఁ డెప్పుడు గ్రుంకు నటంచు
నాత్మలో, మప్పిరిగొన్న రాగము సముత్కట మై కినుదో
యి కుబ్బఁగాఁ, దొప్పఁగఁ దోఁగుచూడ్కిని వధూమణి
సారెకుఁ జూడఁగా జమిా, యిప్పాలు పొందె నీతఁ డన
హేళి క్రమంబునఁ దాల్చె రక్తిమన్. 116

ఉ. అంబుధిలోని కంతటను హంసుడు డిగ్గె దినాంతమజ్జనా
ర్థంబును బోలె నట్టియెడఁ దత్తఱి నాఁఁగఁ గట్టినట్టిర
కాంబరమో యనంగఁ దనరారెఁ గడుం గడసంజతీవి యం
తం బొడసూపెఁ దారలకు తత్పతనోద్గతబిందులోయనన్. 117

క. తోరపుజీఁకటు లంతఁ
మారోత్సవకలనమునకు మదిఁ బొంగుచు ది
జ్నారీజను లాడెడిక
స్తూరివసంతమునీయొప్పు చొప్పడ నెరనెన్. 118

వ. అంత. 119

క. ఐరావణకరికరధూ
కాండమధురేణుపటలికై వడిఁ గుత్కు
లారిదిశఁ దెలుపు తోఁచెను
దారలు ప్రథమోత్థబిందుతతిగతిఁ బఱఁగెన్. 120

వ. తదనంతరంబ. 121

చ. తివిరి త్రియామకు న్నొసఁగను దిక్కిశోనంగఁ బురోదిశాళి దా
నవిసిన వెల్వరించుమణికల్పితదర్పణమో యనంగఁ గై
రవకులబంధుమండలము, రాజిలె నోలి నిలీయమాన మై
మివులఁ గళంకలక్ష్యతఁదమీ ప్రతిబింబము నంత నేర్పడన్.

తే. తామసులక్ష్ము లాచందమామరాకఁ
గలఁగుచును గుముదాలికై తొలఁగె నపుడు
తొలఁగుబావయె కాఁడె తమ్ముల వరించు
నట్టిపతులకు నతఁడు మున్నిట్టిదైన. 123

చ. పనుపడ వేణునాళములఁ బగ్గములం బలెఁ గ్రిందఁ బర్వుశో
భనకిరణప్రకాండములు భాసిలఁజంద్రుఁ డొప్పె నెంతయు
న్మనసిజుఁ డెల్లప్రాణులమనంబులు చేలుగ రాగబీజముల్
వెనుజతనంబుతోడ వెదఁబెట్టెడు రౌప్యపుజడ్డిగంబనన్.

చ. నెల యను వెండికుండఁ గడు నించి నిశాఖ్యచకోరనేత్ర యిం
పలరఁ గనంబరాహ్వయమహానటమూర్తిమహాభిషేకముం
జలుపఁగ నెల్లదిక్కుల వెసం బ్రవహించెడుపాలవెల్లి నాఁ
బొలిచె సమస్తముం జలువఁబొందఁగ సాంద్రచంద్రికల్.

చ. తొలఁకెడుహంసకాంతులవిధుద్యుతిఁ బ్రోచి చకోరమైత్రిఁ జో
కలు మెఱయించు కన్నులకల్కితనంబునఁ బుష్పలావికల్
తలఁపులు గొల్లలాడి మిగులం బ్రచురించి యువప్రజంబుచే
వెల లధికంబుగాఁ గొనుచు వేడుకనమ్మిరి పువ్వులంగడిన్.

తే. అప్పుడు ప్రభావతికి నొక్కయతివ విరులు
గొనుచుఁ బోవఁగ నందు నింపునఁ జరించు
తేఁటిగమిలోనఁ దా నొక్కతేఁటి యగుచు
నేఁగె మాయాఘనుండు రతీశ్వరుండు. 127

వ. అటమున్న పతిసమాగమోత్సవ సముత్సాహంబునం జేసియప
రాహ్ణాంబుననుండియుం గ్రీడాభవనపర్యంకాదిసముచితసూత
నసత్క్రియావిశేషసంపాదనంబునకుందగినబరిచారికలనియో
గించుచున్న ప్రభావతిమనోరథం బెఱింగి రాగవల్లరి యతి
ప్రయత్నంబున. 128

క. చెలువకు సంపెఁగనూనెం
దలయంటె సుగంధవాసితము లగుచూర్ణం
బుల నలుఁగుఁ బెట్టె గంధా
మలకం బిడి చముకు దిగిచె మజ్జన మార్చెన్. 129

చ. కలికి మెఱుంగుఁబొవడలచేఁ దడియార్చెను ధూపవాసనల్
దళకొలిపె న్నఁగిసూనసదలంకృతి మీఱఁగ వేఱువేఱ మె
చ్చు లరసికీలుగంటు జడుసుల్గెము వ్రేలుడుఁగొప్పుమూఁడు
మూ, లలబిగికొప్పు పెక్కుగతుల న్నిలిపెం బలుమాఱు
విప్పుచున్. 130

వ. అప్పు డారాగవల్లరి ప్రభావతి నుద్దేశించి. 131

చ. విరిసిన నొక్కయొప్పు నవవీడినవేఱొకయొప్పుఁ జిక్కువా
టొరసిననొక్కయొప్పునదియూడ్చినవేఱొకయొప్పువేణిభా
వరచనకొక్కయొప్పు ముడివైచినవేఱొకయొప్పుకొప్పుగాఁ
బరఁగిన నొక్కయొప్పుఁ గనుపట్టక మానదు నీకచంబులన్.

శ. తెఱవా సందిట సందెడు
నెఱివెండ్రుక లాయతములు నీలము లివి యే
తెఱఁగున ముడిచిన నీకుఁ
గొఱఁత గలదె యనియ జట్టిగొను నీవిభునిన్. 133

క. అనుచు విరు ల్కచబంధం
బునఁ జెరివెడుసఖి మరలి పొలఁతుక వైచెం
దనచేతిపువ్వుబంతిని
గినుకయుఁ జిఱునవ్వుఁ గన్నుఁగ్రేవలఁ దొలఁకన్. 134

వ. అంత. 135

తే॥ అని చెలువ యట్టికర్దమం బొదిగాఁగఁ
గలపములభేదములు దనవలసినట్లు
సంఘటింపించి కుంకుమచందనాదు
లలఁది నిలిపించుకొనియె మే లరసి యరసి. 136

తే. మృగమదాదులఁ జొక్కఁబో ట్టగిసెయూకు
బొట్టు పూర్ణచంద్రతిలకంబు నెలవంక
విధమునామము గుస్తడివిత్తునామ
మొకటి గా దని యొకటి యాయువిద దాల్చె. 137

తే. వెలఁది మట్టెలు పిల్లాండ్లు వీరమద్ది
యలును నందెలు మొలనూళ్లు నంగుళీయ
కంకణాంగదహారతాటంకముఖస
మస్తభూషణములు చాల్చె మార్చి మార్చి. 138

క. ఒకొక్కతోయముసొమ్ములె
పెక్కుదెఱంగు లవి యునికి పెంపున నివి యొం
డొక్కటి విడిచుఁ దనప్రభ
నెక్కుడగుటఁ ద్రిప్పిత్రిప్పి యింతి ధరించున్. 139

ఉ॥ అంచల పట్టుకొంతతడ వజ్రపుఁజిడి కొంతసేపుఁ గ్రొ
మ్మించుజరంగుదళ్లుఁ గడుమేలిచిమాదళము ల్భవంతు లొ
క్కించుక యించు కంతవడి యింపున నొక్కటి మెచ్చ కొ

కక్కటిం, జంచలనేత్ర దాల్చెఁ బ్రియుఁసమ్మత మే ట్లగు
నొగ్గొక యన్నదిన్. 140

చ. తరుణి యొకింతసేపు చిఱుఁదమ్ములపుంబసతోడిమోవి మే
గరగరిక న్వీరాజిలుచుఁ గమ్మలుఁ దీఁగెయుఁ బూని వేణికా
సురభితఁ బొల్చి యొక్కపరిశుద్ధపుసైకపుటొల్లె గట్టి భా
సురతఁ గడు న్వెలార్చెఁ బెఱిసొమ్ముల కోపమియన్నిషంబు
నన్. 141

వ. వల్లభమనస్సమాకర్షణ కౌశలాకౌశల సంచేహంబునం జేసి
యొందును మనస్థైర్యంబు చాలక మఱియును. 142

ఉ. శ్రీలలితాంగరాగములుఁ జీరలు సొమ్ములు నేర్చి యేర్చి తా
మేలుతరంబుఁ దాల్చియును మెచ్చక మార్చుచు నెన్నిమా
ఱులుం, జూలక దిద్దినట్టిదియొ సారెకు దిద్దుచు మించుటద్ద
ము, గేల ధరించి చూచు బరికించుఁ బొరింబొరి సద్మసం
స్కృయల్. 143

సీ. కేళీగృహంబుమ్రుంగిట గరగరిక లా
లోకించు గంధాంబుసేక మరయు
నలుకపూఁతలపరిమళముఁ బరీక్షించు
రంగవల్లికలతెఱంగుఁ జూచు
సకినలమంచఁబుజాడ వియుర్శించుఁ
గుంకుమపరపుభంగులు గణించు
హొంబట్టుతలగడయొప్పు విచారించు
నగరుధూపములసోయగము లెంచు

తే. నలరుటోవర్ల మేల్కట్లు నంగరాగ
పూర్ణపాత్రికలును గంధవొడిబరణులు
జాలవల్లిక లాదిగా సముపభోగ
సాధనశ్రీలు పరికించు సారె కబల. 144

వ. ఇట్లు వర్తించుచున్న యన్నీలవేణి యాపువ్వు లాచరంబునం
బుచ్చుకొనియెు నట్టియెుడ నిట్టు నట్టు: జెపరి పఱిచుతుమ్మెద
పదువుపొది వదలి యెుసగి యదుకుమూరుం డక్కుమాకిక
సవరించు శ్రవణోత్పలంబులోనం గాన రాకుండ నడంగి
యుండెనప్పు డప్పుడంతి ముప్పిరిగొనురాగవేగంబునఁ బ్రియా
గమసవిలంబంబు సహింపలేక బహిర్గప్రాణంబు లన నొప్పు
శుచిముఖీరాగవల్లరుల నేకతంబునకుం బిలిపించి శుచిముఖి
కిటనియెు. 145

శా. రాఁడయ్యో హృదయేశుఁ డీహృదయభారం బెట్లు సైఁతుఁ
క్షణం, బేఁ డై యున్నది యేటికిం దడసెనో యేవిఘ్నము
ల్వుట్టెనో, నేఁ డేతెంచుప్రయత్న మున్న నకటా నీతోడఁ
జెప్పండె యె, వ్వాఁ డీరీతి యెుఱింగెనో యపుడు నన్వాక్రు
చ్చి య ట్లూడఁగన్. 146

శా. ఆవా యప్పటికట్లు న ద్దలఁచె గా కంతగిపురంబు ల్నుమ
ర్దార్భాంబుల్ పెఱివారికెట్లు చొర శక్యంబైనఁగాని కడుఁ
మాహాత్మ్యంబున మేటియంటి వతనిఁ దౌవారికాత్మ్యగ్ర్యస
న్నాహంబెక్కఁడనుండు రావలసినన్రాలేఁడె యెుక్లేనియున్.

క. వత్తు నపశ్యము నేఁడని
చిత్తము తమి రేఁచి యంతఁ జింత యెుకతెపై

హత్తిన నది వ్యథపుచ్చినఁ
బత్తురు మగవారిమాట పొసఁగదు నమ్మన్. 148

క. అసఘాత్మకుఁ డతఁ డాతని
నన నే మున్నది మదీయ మైనయదృష్టం
బును దూఱుట గా కే ట్లగు
దొనర్ప నున్నదియె చంద్రికోగ్రదవాగ్నిన్. 149

వ. అని చంద్రు నుద్దేశించి. 150

క. నీశైత్యము నమ్మితి న
త్యాశ్చర్య హిమధామముఁడను సుధాంశుఁ డనంగా
నోషధర రాఁ బిలా ఘృత
కోశాతకి వయ్యె దేమి గూఁడెడు దీనన్. 151

క. చలువ యొనరించినంతయ
ఫల మున్నత విడువు మిదియ పదివే లింకన్
జలిపండిలి పెట్టుట కద
వలఁబో మొ త్తమియె మాకు వసజారాతీ. 152

సీ. శ్యామకంఠలలాటసావిష్యపరితప్త
మానంబులుగఁ గళల్ మార్చి మార్చి
సింధూదకాంతస్సమింధనబడ బాన
లోగ్రకీలల సెగ నూని యూని
ప్రత్యమావాస్యసంభవదర్కసంయోగ
కలితాధికోష్ణిమఁ గ్రాఁగి క్రాఁగి
విప్రయోగోష్ణపాంథప్రాణపరిపాన
భూమఁజం బగుకాఁక పొంది పొంది

తే. కాలకూటాహ్వ్యభ్రితపాలు పట్టి
పుచ్చుకొనుదాహకత్వంబు ప్రోచి ప్రోచి
యింతవేడిమి సాధించితేమొ చంద్ర
నన్ను నేచుటకే ప్రయత్నంబుతోడ. 153

చ. ప్రథమకళ ల్నెలన్నెల సుపాయన మిచ్చుచు వహ్నిసూ
ర్యులక్, బృథుతరమైనమైత్రి గడుం బ్రీతులఁజేయుట యీ
దృశోష్ణిమ, ప్రథమఫలీభవద్విహిబాధకే కాపలయు న్మ
శాంక యీ, పృథినీ నధర్మ కెన్నఁ బరపీడయె యుత్తమలాభ
మెప్పుడున్. 154

చ. చలువయె భ్రాంతిమూలము నిశాకర యింకొకఁ డెన్నిచూ
డఁ గే, వలనును వేంద్రపు బ్రకృతివాఁడవ యె ట్లనినం జ
కోరములో, వెలయుఁ గడంక నీయుడుకువెన్నెల జుట్టుచు
దానఁ జేసి కా, కలవడ శైత్యము ల్మరగినట్టివి నిప్పులమేఁత
కోర్చునే. 155

మ. ఇటుగా కొక్కొక కాలదోషమున నో నేనో విపర్యాసమ
న్నిటియందు న్మలయానిలుండు నిదిగో నెమ్మేనికిం జాల ను
త్కటతాపం బొసరింపఁజొచ్చె నిదియుం ద్వచ్చంద్రికాజాల
సుఘటనాదౌష్ట్యము రాజధర్మ మనుచుం గ్రౌర్యంబుఁ దాఁ
బూనెనో. 156

వ. అని దక్షిణానిలు నుద్దేశించి. 157

క. తలఁప జగత్ప్రాణుఁడవై
వెలసినసీ విట్లు నన్ను వేఁచుట తగునే
యిల వెలుగు చేసు మేసిన
మలయానిల యొద్ది కాఁపు మడిఁ జింతింపన్. 158

వ. అని యతనివేఁడిమి మాన్పుటకై , యనేకప్రకారంబులం
దూఱియుం బ్రార్థించియు గుణంబు గానక విసిని యి
ట్లనియె. 159

సీ. అంతకాళాసమాయాతత్వ మురసినఁ
జలువకు నీకును జాలదవ్వా
రౌద్రమూర్తిత్వవార్తలు విచారించినఁ
జలువకు నీకును జాలదవ్వా
దహనసారథ్యతత్పరత భావించినఁ
జలువకు నీకును జాలదవ్వా
శ్రీఖండవిషధరోచ్ఛిష్టత యొంచినఁ
జలువకు నీకును జాలదవ్వా

తే. పలుకు లేటికి నీయంస మలయపవన
చలువ గల దనునట్టిసంశయము దగదు
వసుధ నెంతైనఁ జండాలవాటిలోన
బ్రాహ్మణగృహాంబు వెదకుట భ్రాంతి గాదె. 160

ఉ దక్షిణగంధవాహ నినుఁ దన్మలయద్రుమరూక్షగూఢపా
దక్షిణనింతకెంతయు నపాయముపొందదె పొందకుండఁగా
నిక్షుశరాసనుండు విజృంభ్వసితోపచయక్రియ న్వీము
క్తక్షణయుఁ జేసెఁగావలయుఁగాక తదుష్ణతనుష్ణమెక్కఁగన్.

వ. అని మలయసమీరు నుపాలంభించి. 162

శా. పాథోరాశిగభీర సన్వితరణప్రాగల్భ్యమందారు భూ
నాథాస్థానవిధేయవర్తను నపై నగపద్ధతీవర్తనుఁ
యాథాతథ్యవిధప్రయోగవివిధోపాయార్జితద్విష్టదో
స్సాథఖ్యాతసుసీతికాశలు నసస్నార్ధచ్ఛిదాపేశలున్. 163

క. వ్యాచక్షాణసుధీజన
వైచక్షణోదయాభివర్ధన వైద
గ్ధీచుంచుచరనిజకృతవై
ద్రీచుంచువిశృంఖలాష్టదిక్చరకీర్తిక్. 164

మాలిని. అమలమప్రియసూనుఁ యామిసీశోపమానుఁ
గమలభవమనీషుఁ గణ్యవాక్ప్రౌఢిశేషుఁ
శమదమగుణనిష్ఠుఁ శాస్త్రచింతాగరిష్ఠుఁ
బ్రమథపతిసుభక్తుఁ బ్రహ్మవిద్యానురక్తుఁ. 165

గద్యము. ఇది నిఖిలసూక్తిలోకాంగీకారతరంగితకవిత్వవైభవ పింగళి యమరసూర్యతనూభవ సౌజన్యజేయ సూరయనామధేయ ప్రణీతంబైన ప్రభావతీప్రద్యుమ్నం బనుమహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

శ్రీరస్తు

ప్రభావతీప్రద్యుమ్నము

పంచమాశ్వాసము

ఫలతులసీసక్తుఫ
లాఫుల్లజాతివిచికిలప్రముఖద్ర
వాశఫల్లుకృతేశ్వరపూ
జాఫలచిద్గణ్య నమరసచివవరేణ్యున్. 1

వ. మన్మథు నుద్దేశించి యాకన్యకాతిలకంబు. 2

ఉ. భూనుతలీల రుక్మిణికిఁ బుట్టి మనోభవ మత్ప్రియత్వమున
బూనినవాఁడ వీవయఁట పూర్వపునీయతనుత్వధర్మమున
మానకయేఁచుచున్ననడమాఱుకభాగ్యమునిన్నెటాడఁబో
గా నెటు వచ్చునో తడవఁగావెఱుతున గరమున్మొగిడ్చెదన్. 3

వ. అని పలుకుచున్నప్పు డంతకంతకుం బెల్లయిన యాయల్లక
భరంబునం బెల్లగిల్లునుల్లంబుతాల్మి నిల్వరింపం జాలక
యబ్బాలాలలామంబు. 4

తే. నాఁడె చనకుండ లేఖఁ బ్రాణము లు నిలిపి
యంత భరపడి వచ్చి నేఁ డాత్మవీక్ష
నోర్వరానినాతమికి న ట్లొనరఁ బలికి
ప్రియుఁడు తుద నిట్లు విడిచె నన్నియను వృథగ. 5

ము. అనుచుఁ జెప్పలు తేలవైచుచు విశుష్యత్కంథరాయై రుక్మిణీ
తనయుఁ మీఁదట నైన సీవ పతివై తద్ధర్మ మీఁడేర్పుమీ
యను వల్కించుక నాలుకఁ దడుపుచుం బ్రాణార్తి దీపింపఁ
జ,య్యనఁ బూఁబొన్పున వ్రాలఁ బోవుటయు మీనాంకుండు
చితంబుగన్. 6

వ. సుభ్రమంబునఁ గర్ణోత్పలంబు వెలువడి నిజరూపంబుతోడ. 7

క. ఈ తామిసి వదలెదు సు
మ్మే మెంచియె యున్నవాఁడ నిదె నీపతి న
న్నో తరుణి చూడు మని తా
నాతల్పమునందు నిలిచి యక్కునఁ జేర్చెన్. 8

మ అతిశీఘ్రంబున నాలతాంగియుఁ దదీయాలింగనస్పృహా
మృతసేకంబున మూర్ఛదేఱుచునెయున్మీలన్మహానందమూ
ర్ఛితయయ్యెన్మగుడన్బదంపడి యుదిం జేష్టల్జనింపంగఁ దా
బతిఁ గన్ జెప్పలు విచ్చి చూచి భయకంపస్వేదలజ్జాత్తయై. 9

క. చిరకాంక్షితనిజపరిరం
భరసస్థితిఁ జొక్కి యున్నఁ బతిచేతులు స
త్వరత విడిపించుకొని యో
వరిలోనికిఁ బాఱి పోయె వనజాక్షీ వడిన్. 10

వ. ప్రద్యుమ్నుండును శుచిముఖీరాగవల్లరులం జూచి యి
ట్లనియె. 11

ఉ. సర్వాయువాధికుం డనుయశం బెసఁగు న్మను నేలికొన్న మ
త్పూర్వసమస్తపుణ్యఫలభూమిక మీఁచెలి యీవిలంబమే
నోర్వమిఁ జూడకిట్లరుగఁ టొప్పునెతోడ్కొనిరండుపోయిగా.
ధర్వివాహాలీలకు ముదమ్మున మీరలె పెండ్లిపెద్దలై. 12

వ. అనిన విని రాగవల్లరి నవ్వుచు నతనిం జూచి. 13

చ. తనవిరహోసహిష్ణుతవిధం బఖిలంబును నీవు వింటి గా
యనయము నాడుకోఁగ నిపుడంచుమనంబున నెత్తుసిగ్గునఁ
మునుఁగుచుఁ గుందుచున్నదియొ ముద్దియసీతమకం బెఱింగి
ని, ల్వనితేఱఁ గొక్కతప్పుగఁ దలంచెదు సూ చతురుండ
వన్నిటన్. 14

వ. అని పలుకునంత నతనికి శుచిముఖియు ని ట్లనియె. 15

ఆ. నీవు సకలనాయికావిశేషస్వభా
వములు నెఱిఁగినట్టివాఁడ వైన
నాకుఁ దోఁచినంత యాకన్యచిత్తంబు
విధము నీకు విన్నవింతు వినుము. 16

ఉ. తాఁ గడు వేగిరించెఁ గద తద్గతి నీవు నెఱుంగ సిగ్గునఁ
లోఁగుచు నింతనుండి యిఁక లోనుగ నొల్లక పట్టఁబట్టఁగా
నేఁగుచుఁ గోరు నీబలిమి నీప్సితసిద్ధిగ వీఁపు గాన రా
డాఁగుట దీనిపేరు నిబిడం బిది బాలిక కెల్ల నాత్మలోన్. 17

వ. కావున నప్పడుచు త ప్పేమి గలిగిన నదియు నొక్కయను
గాగవిలసనవిశేషంబకా నెఱుంగుకొని యనుగ్రహంబు వద
లక పరిగ్రహింతుగాని వే ఱొండుగఁ దలంచెదు సుమీ
యేము పోయి యాముద్దియకు బుద్ధి చెప్పి యెత్తుకొని
వచ్చెద మని రాగవల్లరియుం దానునుం దత్సమీపంబునం
దెరమఱుంగున నుండి తమపలుకు లాలకించి వినుచున్న
యన్నెలఁతపాలికిం బోయి యల్పస్వరంబున ని ట్లనియె. 18

ఆ. తలిరుఁబోడి పుంచిదానవు గలిగి తి
ట్లరుగుదెంతురమ్మ యధిపుమనసు

విరస మయ్యె నేని వెర వెద్ది మఱి చక్కఁ
జేయు నీవ చింత చేసి చూడు. 19

వ. అనిన శుచిముఖికి రాగవల్లరి యి ట్లనియె. 20

క. అప్పటి కట్లురు దెంచుట
తప్పన రా దంత మనము దండ నునికిఁ దా
నప్పుడుచుఁదనము మానక
యిప్పుడఁ తుక యంత వెట్టియే యిఁక జేయన్. 21

వ. అని ప్రభావతి నవలోకించి. 22

క. ఎరుఁడు సమాగమకాంక్ష
ద్వారితపడుచు నుండ నిచటఁ దడయుట తగ దో
వరవర్ణిని రార మ్మొక
సరపిని దమి యుండ దెల్లసమయములందున్. 23

వ. అని కేలుపట్టి తివియఁబోయి యాలజ్జావతిచేత విదుల్పులం
బడి నగుచు నిట్లనియె. 24

క. ఏరీతిం బెనఁగిన నె
వ్వా రెఱుఁగరు నీదుగట్టు వనితామణి రో
ల్లారోఁకఁట్లం బాడిన
కూరుము లీపు డింత దాఁచుకొన్న నడఁగునే. 25

వ. అని కెండియు నతిప్రయత్నంబున. 26

సి. విభుఁడు దండనె యిది వినుచున్న వాఁ డెంత
గబ్బివే యిది లజ్జక్రమమె యనియు
నతఁ డిది సరకు సేయమిగ భావించిన
నపు డేమి యగుదు వీ వబల యనియు

రసికశేఖరుఁడు సర్వజ్ఞుఁడు ప్రియుఁడు నీ
కొలఁదిన నడుచు భీతిలకు మనియు
నతిగోప్య మీశుభావాప్తి దీనికి నింత
తడయు టొప్పుఁ యొట్లు దలఁప వనియు

తే. మఱియు 'నెన్నియొ బిసిబిసిమాట లమరఁ
బ్రియము చెప్పియు నదరవైచియు హితాను
వృత్తిఁ దెలిపియు నొకకొంత మెత్తఁబడఁగఁ
జేసి కేల్వట్టి తిగిచె నాచెలువఁ గదల. 27

సి. తిగిచిన రాక యీడిగిలం బడుచును ల
జ్జాలసత్వమున మల్లాడి యాడి
నిలునిలు మొకమాట గల దని నిలిపి ప
ల్కఁట కేమియును లేక గుక్కి గుక్కి
యడఁగడుగునకు నత్యంతనిర్బంధంబు
సలిపెడునందాఁక నిలిచి నిలిచి
తెరువున నర్గళాదిక మేది చేతి కం
దినఁ బట్టుకిడువక పెనఁగి పెనఁగి

తే. యిందుబింబాస్య కడు నలయించెఁ జెలిని
విసివి పోదుగదా యనువెఱపు నొదవ
విభునినూతనసంగమవేళఁ గరము
వక్రములు లో పడంతులవర్తనములు. 28

క. ప్రకృతిజ్ఞయు హితనిర్వా
హికయు నగుట నల్ల నల్ల నేనఁగుఁ గంబా
నకుఁ దిగిచినట్లు యత్నా
ధికతం జెలి తెచ్చె నాసతిం బటికడకున్. 29

వ. ఇట్లు తెచ్చి. 30

క. అనయము చేసిక యుగుతఱి
ననిహార్యవ్రీడ భయభరాకులగతి యై
తనవెనుక నొదుగ నొదుగఁగ
వనితామణిఁ దేర్చి తేర్చి వల్లభుఁ జేర్చెన్. 31

వ. ఇట్లు దగ్గఱఁ దెచ్చి యజ్జలజాక్షీ యత్యూర్జితసముజ్జిహాస దుర్జయలజ్జాసముద్యోగవేగయు సుద్దామరోమహర్షణస్వేదో ద్భేదసాదిత ప్రకృతిమకరికాపత్రాంగరాగయుఁ బురస్థితిపరి త్యాగయత్నసంక్షోభసంచలీభవదు త్తరీయపార్శ్వపునఃపునరా లక్ష్యమాణవక్షోజకుంభతటవిజృంభణాభోగయుగ్రదృష్టి ప్రసారపరిహారనియమనియతకటాక్షసంచారచారుకర్ణాభోళకూ లంకషలోలలోచనద్రాఘిష్ణుశ్లాఘనీయముఖపరావృత్తి పాసగ్గ పుణ్యధన్యాయితోభయోపాంతభాగయునైన యొలనాఁగం జూపుచు నాపురుషరత్నంబుం గటాక్షించి. 32

చ. పడఁతులచర్య లిట్టిని నృపాలకుమారక నేఁటిదాఁక ను
ట్టిడలఁగ నీమకూటమియ పేక్షఁ బడం గలపాటు లెల్లఁ దాఁ
బడియెపుడిష్టమబ్బుతఱిఁ బాఱుచుఁదాఱుచు నేక్రియంబె
నం, గెమఁ గనుఁగొంటె యంచు జెలికే ల్గదియించె రతీశు
చేతితోన. 33

క. ప్రముదంబున రాకొమరుఁడు
కమలాక్షిఁ బరిగ్రహించె గాంధర్వవివా
హముచే నయం ముహూర్త
స్మముహూర్తోచ్ఛ్వాసుఁ గెలన శుచిముఖి నవ్వన్. 34

క. అపు డించుకతడ వనో
న్యాపాణిసంస్పర్శసంభృతానంద స్తం
భపరీతాత్మత నుండిరి
ప్రపంచ మంతయును మఱచి పతియు న్నతియున్. 35

వ. తదనంతరంబ. 36

క. తన రెదులజ్జాభయవా
సన లుద్బోధమునఁ దనర సతి కనుఁగొని మె
ల్లన నిలుఁ డని యూన లిడఁ
జని రొగ్గొకనెపముఁ జెప్పి సకియ లిరువురున్. 37

వ. అప్పుడు ప్రద్యుమ్నుండు. 38

క. నిలువక యటు పోచున్నా
రలికుంతల చెలుల నేల యూనపొడిచె దేఁ
జెలికాఁడఁ గానె యనిపై
దలి చెవిలోఁ జెక్కు చెక్కుఁ దారొక్కనఁ బలికెన్. 39

వ అప్పుడు. 40

చ. ఉవిద తదుక్తి కంత చెవి యొగ్గక పోఁ బెనఁగ స్వీభుండు కే
ల్దివిలిచిచుట్టు నించుకయెడఁ భుజమూల్వలగొల్పి పొమ్మసఁ
సుదన వెల్వాడం దిరుగ శ్రోణిభుజస్తనవేణికాభర
శ్రవణకపోలముల్పతిని సారెకు సోకుచుఁ దేల్చె నింపులన్.

వ. అంత. 42

చ. నళినదళాక్షి సిగ్గరితనంబు గదా యని యింత చెల్లునే
యలయఁబెనంగితంచు విభుఁ డంగనహస్తము పట్టి నిల్పి చె
క్కిలి మిగులం జెమర్పఁ బులకింపఁగ ఘర్మకణావళు ల్నఖం
బులఁగొనిపాఱవిూటుచునుబొల్పగ మేనివి రెంగరంబునన్.

సీ. మఱియుఁ గపోలచుంబనసవిూపతయాస
రిత్తమంతనము సారెకు వచించి
యభివీక్షణేచ్ఛ నమ్రాసనం బెగనెత్తి
కొనగోళ్లఁ బలుమఱుఁ గురులు దువ్వి
చనుగుబ్బ లంట ముచ్చట పడి మాటికిఁ
బయిటపై నెగసులు పాఱి మీఁటి
గనయంబు ముట్టుటకును జేరికలుగ వే
మాఱును మొలనూలిమణులు దుడిచి

తే. బెద రుడిపి వ్రీడజాడ్యంబు వదలఁ జేసి
కాంత నొగి మెత్త మెత్తనఁ గౌఁగిలించె
నీవి తనయంతటనె జాఱె నెయ్య మెఱఁగి
పాణిఁ జెక్కిలి నొక్కి చుంబనము చేసె. 44

వ. తదనంతరంబ. 45

ఉ. శౌరిసుతుండు బాలికను శయ్యకుఁ దార్చి యదీర్ఘయత్నత
ద్వారణసంప్రబుద్ధరసతం దరితీపుగ మించుబాహ్యనా
నారతభోగలీలల మనంబునఁ జొక్కుచుఁ జొక్కుఁజేసెఁబో
తారతమల్పమల్పముగఁ దన్మతి యోర్వకొలందిఁ జేయుచున్.

తే. సౌరభమె చిక్కు లోనికి జాఱె నొక్కొ
రాయిడికిఁ గాక బహిరంగరాగ మెల్ల
ననఁగ నినుమడించుచు నంతరంగరాగ
మలరఁ బెనఁగిరి దంపతు లతులరతుల. 47

వ. ఇవ్విధంబున. 48

చ. స్వకుటుంబపూర్తగాఁగ రతి సల్పి సుషుప్తివహించి రంత నా
యికయునునాయకుండుఁదమయిద్దఱీయంగములున్విమిశ్రభా

వకలనఁ జిక్కుఁజీరుపడ వైచినచంపకనీలకంజమా
లికలతెఱంగునం బరఁగ లేఁజెమటల్మునుగాలినాఱఁగన్. 49

వ. అంత. 50

క. అరుణాంశుపటలి యనువా
సరరాజపుకోధృతధ్వజంబుకొనఁ వి
స్ఫురిత మగురత్నమో యన
సురపతిదిశయందు వేగుఁజుక్క వెలింగెన్. 51

చ. యదుకులచూళికాభరణమంతటమేల్కొని నిద్ర చొక్కుఁనఁ
వదలినకౌఁగిలిన్తెలపునఁ బిగియించుచుఁ జెక్కుఁ చెక్కిటఁ
గదియఁగ నొత్తియొత్తి తనకాంతను మేల్కొలిపెఁ మృగా
క్షీయఁ, నిదుర దొఱఁగి చూచుచునె నేత్రము లెప్పటి
మూసె సిగ్గునన్. 52

సీ. అంతఁ గామిని కన్ను లరవిచ్చి సురతసం
భ్రమభీతవేషము పతి చూడకుండఁ
దనదుచెక్కిలి మొగంబున కడ్డముగఁ జేర్చి
పొరిఁ బొరి నది దాన పులకితముగఁ
గెంగేల నతనికౌఁగిలి యాఁగి యొడగొంచుఁ
జేలాంచలము పెఱచేతఁ దడవి
తెచ్చి పాలిండ్లమీఁదికిఁ జొనుపుచు నితం
బావృతి యరపి రెండవచెఱంగు

తే. కటితటం బెత్తి యొత్తి క్రిందటికిఁ బరపి
లోనుగా దానిపై యంచుతో నమరఁగఁ
బొక్కిలి గదించి పట్టి మాపున నరవిరి
వదలుతురుమానుకొనుచు లేవంగఁ గడఁగె. 53

క. ఈచాడ్పునఁ బొనుపుపై
లేచుచుఁ గడు నింపు గులుకు లేమవిలాస
శ్రీచేఁ జిత్తము గరఁగఁగ
నాచెలువుఁడు మగుడఁ దిగిచి యక్కునఁ జేర్చెన్. 54

వ. తదనంతరంబ కాంతాంతరచింత చిత్తంబునఁ బొడమఁ దన వదనంబు ముదితచెవిం గదియించి యోమువిద యిది మొదలుగ మాపు లెల్ల నిచ్చటికి వచ్చెదఁ గాని యేపులు దప్ప కుండ మావిడిదిన యుండ కున్న రహస్యభంగంబు పుట్టిన మనమునోరథంబు విఘ్నాకులం బగుంగావున నిక్కడ నుండి మదీయనివాసంబు దాఁక భూవివరంబు గల్పించు కొని పోయెదఁ దద్ద్వారం బన్యుల కెఱుకపడ కుండునట్లుగ సంవరణంబు గావింపు మని చెప్పి యప్పలుకులకు నాలజ్జా వతి యంగీకారసూచనంబుగాఁ దల యొగుర వైవ నుక్త ప్రకారంబున నిజనికేతనంబున కరిగెఁ బ్రభావతియుఁ దద్బిలంబు తగు తెఱంగున సంవృతంబు గావించె నంత. 55

మ. సమయాభిజ్ఞతఁ గుక్కుటంబు 'వివిధచ్ఛందస్త్రియామాంతరం,తమయామో భగవా నృషిః కుసుమధన్వీ దేవతా మానినీ,రమణాయాం వినియోగ' యంచు నిది యారంభించెఁ గాఁబోలు నా, నమరెం దద్ధ్వని మానినుల్ రతికిఁ దామై నాథులం బ్రోకొనన్. 56

వ. మఱియు నాసమయంబున వాసరప్రత్యాసక్తినిమిత్తవిరహశంకాసమంకురితసంతాపంబున లోపలిపట్టు వదలి వెలికి నిర్గమించునిఖిలకాముకద్వంద్వసముదయహృదయంబులచలువలం ద్రోవ యడ్డగించి గడ్డురికి యాక్రమించెనో

యనఁగఁ దనరారుచు హారమౌక్తికంబు లత్యంతసైత్యం
బునం బ్రవర్తిల్లె నచిరభావియైన భావజవశంవద స్త్రీపురుష
పరస్పరపరిరంభవిశ్లేషఖేదవేదనాప్రాచుర్యంబు సూచించు
భంగి నొండొంటియంటు విడిచి బిరుసెడలినదళంబులతో
నతివిరళం బగుచు మేల్కట్టుపువ్వుదండలుం దమయంతర్గ
ణంబులకొలఁది విశదంబుగాఁ దెలిపె ననోన్యసన్నిధిం
జెన్నుమీఱు దంపతు లింపుసొంపున నాదరింపం బెంపొందు
సౌభాగ్యవైభవంబు నేఁటి కిదియకదా యనుహృదయా
తున్కవిలసనవిశేషంబునం బోలెఁ దాంబూలంబు లచలి
తంబుగా రుచులప్రచురతంబచరించెఁ బ్రచురసురతంబులఁ
జరించు నుద్దామయౌవనమదమోదనమత్తమత్తకాశినీమణుల
మణితరణితేంబెలజోక లేక సంతన గ్రహించి యంచిత
ప్రేక్షాదక్షతం బరీక్ష యిచ్చుభావ మావహిల్ల గృహ
శారికాకీరపారావతకులంబులును గలకలితలయలలితకలకాకు
భావంబు దులకించుకులుకుపెలుంగుఁ గలకలికిపలుకుల
వికలంబులుగా గులుకరింపదొరకొనియెఁ బ్రతికలనవనవా
యితప్రౌఢియువమిథునరతిపరిమళంబులఁ గలపడంబయి
పాలుపెసఁగవికసనారంభశుంభదంభోజ ముకుళసుకుమార
సౌరభంబుసారెకు వెదచల్లుచు నల్లనల్లన సంచరించు చల్లకరు
వలిబలంగములు తెరువరులతనువుల సవిరళముగఁ దల
కొనం బులకాంకురంబులు మొలపించుగతదివసావసాన
సమయంబున జిగీషితదేశాంతరుండైన భాస్వంతుచేతనాత్త
తేజస్సమర్పణానల్పలాలనాపురస్సరంబుగా నియోగింపంబడి
యుం దమతమయున్న భవనంబుల నివసించుకొంచెపుఁజీకటు

లనేకాని నానాతమోనీకంబులం బోకార్చ లేనితప్పు
గలిగియున్నయవి గావున నావేళ కాసన్నం బయిన యా
వాసరాధీశురాక యాకర్ణించి కార్యవైకల్యంబున నాకుల
త్వంబు నొందెనో యన నేపు దఱిగి దీపకళికలు వెల
వెలంబాఱె విక్రయవిహారంబు ముగియించి గవునేఁ
బొదివిన కుసుమకోదండు వెండిజల పోఁత దళుకుటరిగ
తెఱంగున మెఱుం గడంగి యుషురాజమండలంబు
మాఁగుడువాఱి కానిపించెఁ దొల్లి నిజసంతతి హితార్థిని
యై సురభి ప్రార్థింప నిలింపవిభుం డమృతం బిడుట
ప్రత్యక్షం బయ్యెనో యనునట్లుగా దట్టి బగుచు శాద్వల
ప్రదేశంబులం బ్రకాశించుముక్తాఫలస్థూలప్రాలేయబిందు
బృందంబు పశ్చిమరాత్రిగోచరప్రచార్యమాణపశువిసరం
బులచేతఁ గసవుత్రోఁగూడ గ్రసింపంబడుచు నుండ గగన
ముకురపరిదృశ్యమాన తదీయ ప్రతిబింబ విభ్రమ దృఢీ
కారపారీణంబు లై తారకంబులు క్రమంబునం బలుచగాఁ
దొడంగెఁ బ్రాబోధికంబు లైన భూపాలదేవగాంధారి
ప్రముఖరాగా భోగసౌగంధ్యబంధురగాంధర్వనాదమేదుర
మృదువాద్య విశేషపోషిత సూతమాగధాది క్రియమాణ
స్తుతిపాఠరవంబులు ప్రభుద్వారంబులఁ దోరంబు లై సొంపు
మీఱె నపరరాత్రస్వాధ్యాయాధ్యయనశబ్దస్థానంబుల నైన
యా దేశంబులుంబోలె నిర్భరక్షీరభారభిద్యమానపీనాపీన
స్తార్యమాణతర్కోపసరణరణరణకసంభ్రమసముదితసముత్థాన
ధ్వనుకగంభీరహుంభారవంబులు విజృంభించెఁ జంద్రాస్తమయ
సంభవక్లేశభవపరిభూర్ణార్ణవధ్వానంబు పెక్కువను వెక్కి

రించినట్లు మిక్కిలి నక్కజపుభావుళ్యంబు నెరపుమహా
సందోహదోహనిస్వానసాహచర్య సమధికదధిమథనవిధివిహి
తఘుమఘుమఘోషంబులందు గండూషితదిక్కంబు లగుచుఁ
బిక్కటిల్లెనప్పుడు. 57

సీ. మును పిలూనం బైనదినపాదపము మొదల్
మగుడఁ జిగిర్చినచిగు రనంగ
గతనిద్రశ్రేభకర్ణతాళానిలే
రితకుంభసిందూర రేణు వనఁగ
ధ్వాంతజాలముమీఁద దండెత్తుభానుమం
తునివెలిగొల్లెనతోఁ పనంగ
మార్తాండపథరోధిమండేవాబలహదో
ద్ధతపూర్వనగథాతుధూళి యనఁగ

తే. వనజరంగస్థలిని నాట్యమునకు వచ్చు
సిరికిఁ బట్టిన కెంబట్టు తెర యనంగఁ
బ్రాగ్గిరిశాలిప్రఘుసృణాంగరాగ మనఁగ
మెఱసె నరుణోదయపుదీప్తి మింటికెలన. 58

చ. అనుదితసూర్యహోము లగుయజ్వాలప్రజ్వలదగ్నిదీప్తులో
ద్ధనమరుసోమిదమ్మలమిథఃకషణోల్లసితస్తనంబులఁ
దనరుచు గేలి చేసేఁ గడుఁ దత్సమయాత్తపరస్పరోపగూ
హనరసరంగదంగకరథాంగపతంగతతారుణద్యుతిన్. 59

ఉ. వీఁ గలలోన నొం డెఱుఁగ సీవె విభుండవు సందియంబు నా
పైఁ గలదేని చూడు మని ప్రాగ్గిరిశ గౌతమదారజారునిఁ
దాఁ గడు నమ్మఁ జేయుటకుఁ ద్రాగఁగ నెత్తెడునట్టియెట్టిగాఁ
గాఁగినమడ్డుచంద మెసఁగం గనుపట్టె నినుండు నుష్ణతన్. 60

61

వ. అప్పుడు.

సీ. బిగువుఁగౌఁగిళ్లచేఁ బ్రియుబాహపురు లొత్తి
కుమ్మెలు వోయినకుచతటములు
వరుమేన నొటసి పోవఁగఁ బిట్లిట్టిగం
ధపుఁబేంట్లతో నొప్పునఖపదములు
రమణుకుండలపీడనముల రేఖలు మాయ
కలరు చున్నకపోలఫలకములును
బ్రాణేశదశనకోరకశిఖాసంసర్గ
మునఁ గందినట్టికెమ్మోవిసిరులు

తే. నిలువుటద్దాల చేరువ నిలిచి నిలిచి
పలుమఱును జూచుకొనుచు నాబాగు సడలఁ
జేయఁ జాలక తడసి వై తేయకన్య
ప్రాతరుచితాంగసంస్క్రియాపరత లేక. 62

వ. అంత నచ్చటికి శుచిముఖీరాగవల్లరు లరుగుదెంచి యాచంచ
లాక్షి యున్న చెల్వు దవ్వుదవ్వుల నవలోకించి నవ్వుచు.63

ఉ. పుక్కిటితమ్ములం బుమియు ప్రొద్దునుగాదొకదమ్మ నేఁడుమా
యక్కకు నిప్పుడిట్లిటుఁ బ్రియంబునఁజూడఁగఁగల్గెఁ జాలుమా
కిక్కడి కేఁగుదెంచుట నభీష్టగతి న్వసివాళ్లు వాడునీ
చక్కనిరూపము న్నిదుర చాలనికన్నులుఁ బిట్లుగందమున్. 64

వ. అనుచు డగ్గఱి నేతెంచి. 65

సీ. పలుగఱి సేయక పసుపును నలిపించు
కొనక మొగంబుమజ్జనము లేక
పరిశుద్ధవస్త్రంబు ధరియింపక కచంబు
లొగిఁ జిక్కఁ బుచ్చి క్రొత్తగ ముడువక

ప్రత్యగ్రతిలకధారణ మొనర్పక నవీ
నముగఁ గాటుక లోచనముల నిడక
తగఁనట్టిసొమ్ములు దాల్పక దినముఖ
నియమపుణ్యంబు లెవ్వియుఁ జలుపక
తే. నీవు తడయుట చోద్య మోనీరజాక్షీ
ఘనము గాఁబోలు శ్రమ మట్లు గాక రతుల
చిన్నె లింపునఁ జూచుకొం చున్నదాన
వేమొ విఘ్నమై వచ్చితి మెఱుఁగ కేము. 66

వ. అని పరిహాసగర్భంబుగాఁ బలుకుచు లజ్జారోషభూషితంబు
లయినయాయోషారత్నంబు చేతియదరువ్రేఁతలు తమకు
నూతనోత్సవంబు లగుచుఁ గౌతుకం బొనరించుచుండఁ
బ్రవర్తిల్లుచున్నంతఁ జంద్రవతీగుణవతు లటమున్న నిజవల్లభ
సమాగమంబునకు నుపాయంబు గానక శుచిముఖితోడి
విచారంబు గోరుచు నుండుటంజేసి యమ్మరాళిఁ దమనిల
యంబున కెలయించుకొనిపోవుటకు నుద్యోగించి ప్రభావతీ
దర్శనమిషంబున. 67

క. లలితప్రియసంభోగా
కులవేషము చక్కఁ దిద్దుకొన నెడ లేమిం
గళవళ పడుచుఁ బ్రభావతి
యలుక నతర్క్యాగతి వచ్చి రచటి కిరువుకున్. 68

సీ. ఈతెఱంగున వచ్చి యాతరుణీమణి
చందంబునకుఁ గొంత సంజియంబు
మదిలోనఁ గందళింపఁగఁ గ్రమంబున విమ
ర్శించి తదాకారచేష్టితముల

కతమునఁ బురుషసంగతికల్గి బదిలంబు
గా నిశ్చయించి యక్కాంతవిూఁద
భావసంసూచనపాండిత్యగంధివి
లోలకటాక్షావలోకనముల
ఆ. కలిమి మొలకనగవుతళుకుతోఁ బలుమఱు
నగుచు నొకరొకర్ల మొగము చూచి
యంతఁ గనినయర్థ మూహ లేకి ట్లనిరి
పలికి రాసఖి విన జలజముఖులు. 69

ఉ. ఎంతయు మేన వింతపస లేర్పడుచున్నవి యప్ప గంఱె య
త్యంతము నిద్ర చాలమియు పఱ్ఱులు తెల్వెడు రాత్రియొద్ద
యో, కొంతవి శేష మబ్బినది కోమలికి న్మముబోంట్లకుంగడుఁ
సంతసమేకదా తనదుజన్మన మెవ్వలన న్మలించినన్. 70

వ. అని మఱ్మంబు దాఁక నాడుచు నా వ్రీడావతిమొగంబుఁ
జూచి. 71

క. ఏమైన నయ్యో నీక నే
లా విూఱినపనికి నిట్టియంతిపురములో
నోముద్దగాల యేగతి
సీమహిమ గడించుకొంటి విది వెఱఁగు కడున్. 72

సీ. అని యుల్లసము దోఁప నాడుమూటలకు వె
వ్వెలఁ నాఱుచును దైత్యవిభుతనూజ
కలఁగి రహస్యభంగభయంబుచేతఁ బ్ర
త్యుత్తరం బేమియుఁ దోఁప కునికి
నిట్టటు గ్రుక్కుచున్నట్టిలా గగసి యా
యతివకుఁ దనచెలియం డ్రగుట్టు

బయలు సేయక యున్నఁ బాయ దీవెడఁగుఁబా
టనియు వారికి నిది, యభిమతార్థ

ఆ. సిద్ధి హేతు వనియుఁ జిత్తంబులోపల
నీతిసరణిఁ బరిగణించి చూచి
యాసునాభసుతల కంచపడంతి యి
ట్లనియె నుచితఫణితి యతిశయిల్ల. 73

క. ఇది యెంత పేర్చెదరు మీ
చదివినయాకునని తానుఁ జదివినయది మా
సుదతియు మొదల ఫలించెఁ
దదభీష్టము పెద్దపిన్నతనములవరుసన్. 74

వ. అనుటయుఁ దెలి వొందినమొగంబుతోఁ బ్రభావతి యా
వివాంగిం జూచి. 75

క. ఎట్టెట్టూ మును వీరల
గుట్టులు నీపోఁగునకుఁ దగుల్పడినదియే
యెట్టుండె నట్టి చెప్పుము
గట్టిగ నావుడు మరాళ కామిని నగుచున్. 76

వ. తను నధికభయలజ్జాసమాకులచిత్త లగుచుం గనుసన్నల
వారించుచున్న చంద్రవతీగుణవతులవంకం గనుంగొని
చెప్పం గొంచించుటయు నక్తంచరరాజనందనయుఁ దన
మీఁద నాన లిడుచు నడిగినం బులుఁగుపడంతి తదనుజల
విలోకించి. 77

ఆ. మీర లూన కుండ రీరు దువ్వఁగఁ జేసు
వచ్చు ననుట విన రె వనితలార

యాన పెట్టి యడుగ మాన రా దీఁక జెప్ప
వలసె మీరహస్యవర్తనములు. 78

వ. అని పలికి ప్రభావతితోడం బ్రద్యుమ్న లేఖాహరణం బొన
ర్చిన చిలుకసుద్దులు మొదలుకొని వారిప్రయత్నంబు సక
లంబునుం జెప్పిన నవ్వుచు నాపువ్వుఁబోఁడి క్రీడావనతవదన
లైన యమ్ముద్దియల నీక్షించి. 79

క. మునిముచ్చులార మీ చే
సినపని యటు గట్టిపెట్టి చేకొని యేలా
ననుఁ దఱిమితి రిఁక నేమియు
నవకుఁడు నాతోడిదొంగ లైతిరి మీరున్. 80

వ. అనిన నాయింతికి శకుంతకాంత యి ట్లనియె. 81

తే. లలన యొంతటివారు గావలయు నెందు
నైన నీతోడివారు గా నంత కిపుడు
ప్రియునితోఁ జెప్పి నీవు రప్పించ కున్న
వీరలకు నెక్కుడిది నిజవిభులరాక. 82

ఉ. ఎల్లియు నేఁడు నీకు హృదయేశ్వరు నెద్దియుఁ బల్క సిగ్గుచే
నుల్లము గొల్పదేని వికచోత్పలలోచన యేన నేఁడు నీ
వల్లభుతోడఁ జెప్పెద నవశ్యము నీచెలియుం ద్రకోర్క సం
ధిల్లెడునట్లు గాఁగ భవదీయనియోగమహత్త్వశక్తిచేన్. 83

వ. అని తన్నయనచేష్టావిశేషంబున నంగీకారంబువడసినదియై
సునాభతనయల నభివీక్షించి యీప్రభావతికిం బతి యైన
వాఁ డతిలోకమహిమరుహానీయుం డైనయొక్కదివ్యపురు
షుండు గావునఁ దదనుగ్రహంబునం దక్కుఁ దక్కినయుపా
యంబుల నీయంతగపురంబు మీవరులకుం జొర నలవి

గా దని తలపోసి యిట్టినితి నిశ్చయించి పలికితి నని పలికి
యి ట్లనియె. 84

క. మది తహతహ విడిచి యిక్క
ముదమున సతులార కొంగు ముడి వేసికొనుం
డిదె నేఁటిమాపటికిఁ గూ
ర్చెద వాలాయముగ నేను బ్రియులను మిమ్ముక్. 85

క. అని హాంసి మృదుస్మితశ్రీ
భనలజ్జావనతవదనపద్మంబులతోఁ
గనుపట్టువారి నిండ్లకు
ననిపించె నిశాచరేశ్వరాత్మజచేతన్. 86

వ. ఇవ్విధంబున నవ్వధూమణుల నమ్మించినది యై యంచబోటి
నాఁటిరాత్రి యాదవులవిడిదికిఁ బోయి యేకాంతంబునఁ
బ్రద్యుమ్నగదసాంబుల మువ్వురం గూర్చి. 87

క. సాకల్యంబున మీ ప్ర
త్యేకపుఁబను లైనఁ గాని యెద్దియు నాకున్
బైకొ కార్యము దెలియదు నా
కాకస్మ్నామికిని జెప్పి యచటపుట కనుడున్. 88

ఉ. అందఱకుం దలాయొకటి స్వార్థముగల్గుట దోఁపఁబల్కెసం
క్రందనకార్యవర్తనము గాకయు నాకును బోలె నెవ్వియే
నిందు నిజార్థము ల్కడమయిద్దఱకుం గలవేమొయంచు నా
త్మందలపోఁత పూఁరిసరుంబుగనప్పుడు వారు మువ్వురున్. 89

వ. శుచిముఖియు వారిభావంబు భావించి. 90

క. మీమీ ప్రత్యేకార్థము
లేమియు నొక రొక రెఱుంగ రేమొ వినుం డం

చాముపురకు ముపురకుఁ గల
ప్రేమవతుల తెఱఁగు వారిప్రేమలుఁ దెలిపెన్. 91

వ. తెలిపి ప్రద్యుమ్నుం జూచి. 92

క. నీ వొకఁడవు మాయావివి
గావునఁ బ్రియఁబొందుఁ గంటి గాని యితరు ల
త్యావిలధృతి నున్నా రి
ష్టావాప్తికిఁ ద్రోవఁ గాన కాత్మలలోనన్. 93

వ. కావున వీరలయభిమతసిద్ధియు భవదధీనంబ యిందులకుఁ దగినయుపాయం బూహింపు మనియె నప్పు డాముప్వురుం బరస్పరరహస్యకార్యప్రకటనంబునకు నవ్వుచు సుహృద్భావసుభగంబావుకనర్మసంవర్తితవచనంబులతో నొండొరు మొగంబులు గనుంగొనుచు. 94

క. నీవచ్చుటీవి గని యా
రా వాసవకార్యపరత యను చుంటిఁ గటా
నీ వీతెఱఁగే యన మఱి
నీవో యన నీవొ యనఁగ నిగిడె న్నగవుల్. 95

వ. అంతఁ బ్రద్యుమ్నుండు శుచిముఖుం జూచి నీవు సునాభతనయలకడకుం జని తమహృదయేశ్వరు లిచె వచ్చెద రని యూఱడింపు మని పనిచి తానును గదసాంబుల కిష్టసిద్ధి యగునట్లుగ నాత్మకల్పితభూవివరద్వారంబున దానవేశ్వరకన్యాంతఃపురప్రవేశంబు గలిగించి నిజాంగనం గూడి రమియించుచుండె నప్పుడు. 96

సీ. ఆననాంభోజవ్యాపావర్తనాముహు
ర్వీక్షితాధరపానవిలసనంబుఁ

గరక్కృతాంతర్ధిభంగురితకపోలచుం
బనరణారణకసంభ్రమభరంబుఁ
బ్రసభాపహృతకుచప్రావరణాంశుక
స్థానాభిషిక్తదోస్స్వస్తికంబు
సముపోఢజఘనవస్త్రప్రయోజనసమా
దిష్టోరుయుగవిభోవేష్టనంబు
తే. నగుచుఁ దనసిగ్గుపెక్కువ యవిరతంబుఁ
గరకరి యొనర్ప రాయిడిఁ గరముఁ గెరలు
నతనురాగవేగంబున నతిశయిల్లు
రమణురతి నొప్పె నొకకొన్నిరాత్రు లబల. 97
వ. అంత. 98
ఉ. సిబ్బితి మాని నేఁటినిశఁ జిత్తములోపలికాంక్ష దీఱఁ జ
న్నుబ్బల నొత్తి యేనె మునుగ్రుచ్చికవుంగిటఁ జేర్చెదన్వినుం
గొబ్బునఁ బట్టిదఁతశిఖినొక్కెదమోవియునంచుఁగోరునా
గుబ్బెద రేపు లెల్లఁ దఱిఁ గొంకు నిరంకుశలజ్జపెంపునన్.
క. యాదవుఁ డంతట రతులవి
భేదములు గ్రమక్రమాభ్యాసేతములుగ నా
పైదలికిం గఱపి చిత్రా
పాదిసురతరాజ్యమునకుఁ బట్టము గట్టెన్. 100
వ. అందు 101
క. వివిధిఁ బలి వేఁడినఁ బుం
భావాదిని లజ్జఁ దొట్రుపడుఁ గాని తుదన్
యావనపుంజిందఱి గొని
భావజుసివ మెత్తి యతివ ప్రౌఢిమ నెరపెన్. 102

ఉ. ఆచనుగ్రేగు నట్టిజఘనాతిభరంబు విరోధి గాక తో
ఁడై చపలాత్మ కిం బొసఁగె నప్డు సముద్గమవేగనున్నమై
ఖేచరచక్రసామ్యధృతికిం దగ నొక్కటి మీఁదికిం దివ
భూచరచక్రసామ్యమునుబొందెఁదదన్యము క్రిందికీడ్చుచున్.

వ. తదనంతరంబ. 104

సి. గుబ్బపాలింప్లు గన్గొనువేడుకను మించు
గాఢపరీరంభకౌతుకంబు
గాఢపరీరంభకౌతుకంబును మించు
జఘనశ్రోలుపహా'స్తచాపలంబు
జఘనశ్రోలుపహా స్తచాపలంబును మించుఁ
దిలకమంటినకురు ల్దిద్దుతమియు
దిలకమంటిన కురుల్దిద్దుతమిని మించు
వాతెఱిచవు లానువలపుఁబెంపు

ఆ. వాతెఱిచవు లానువలపుఁబెంపును మించు
రతులరహియు రతులరహిని మించు
నధరరసము విఘటితాన్యోన్యముగఁ దత్త
ఱిలుచుఁ బతి రమించెఁ జెలువఁ గూడి. 105

వ. ఇత్తెఱంగున నమ్మత్తకాశిని హృదయేశుచిత్తంబు రంజిల్ల
నుల్లసిల్లెఁ జంద్రవతీగుణవతులుం బతులచేత నతులానురాగ
పూర్వకనివర్తితగాంధర్వవివాహులగుచుం గ్రమప్రవర్ధమాన
నానారతిప్రాగల్భ్యనిర్భరంబు లగువిహారంబుల నతిశయిల్లి
రివ్విధంబున. 106

సి. అతియత్నరుగ్ధలబ్ధావకాశచుంబన
కుచపీడనాదర్శ మై కొన్నినాళ్లు

మందమంద క్రియమాణనానా ప్రాతి
కూల్యాభిరామ మై కొన్ని నాళ్లు
కృతకప్రమాదానుమతసముల్లసదసం
కుచితక్రియాక మై కొన్ని నాళ్లు
విరళత్రపాతిరస్కరిణీపరిస్ఫుర
త్కుతుకసంరంభ మై కొన్ని నాళ్లు

తే. ప్రకటముఖరిత మేఖలారణితగుణిత
మణితఘుంటారవాఘోష్యమాణమస్మర
కుసుమసాయకౌద్ధత్య మై కొన్ని నాళ్లు
రతి జరుగఁ జల్పి రతివలు పతులసేవ. 107

వ. అందు నొక్కనాఁడు. 108

శా. ప్రద్యుమ్నుండు ప్రభావతీరతివిహారప్రౌఢిసారస్యసం
పద్యుక్తిఁ గడుఁజొక్కి దక్కితి రతీ మత్ప్రాణమా నీకు నం
చుద్యత్ప్రేమసమృద్ధిఁబల్కినదియా యోషాలలామ శ్రవ
స్యవ్యపాతనిశాతశూలసమ మై చాలంగ నొంచె న్వాసక్.

క. ధాత్రిఁ జిరార్జితతాదృ
క్పుత్రమిథఃప్రేమ నుల్లసిలుచో బెరు కే
మాత్రము లే కెనసినప్రియు
గోత్రస్ఖలిత్య మోర్వఁ గోమలివశమే. 110

ఉ. ఏ మని చెప్పు నప్పు డసురేంద్రసుత న్నకలాంగసంపదు
ద్దామరతోత్సవానుపమ తత్ప్రథమఋణసంభవత్సుఖ
శ్రీమయ మూర్ఛఁ జేడ్పఁడగఁ జేసెను దుగిఖపుమూర్ఛ యై
కడుఁ, భామల కట్టిచో సవతినామము మారణమంత్రమో
జుమీ. 111

తే. ఆ ప్రభావతి కొంతసే పవ్విధమున
మానదుగఖని శ్చేష్టిత యైన వెనుక
నుస్సు రనుచును వేడినిట్టూర్పు నిగుడ
వగలఁ బొగులుచుఁ బొరలె మార్తాగముగాఁగ. 112

తే. అరిగె శయ్యాంతరమునకు నంత లేచి
యతివరో యిది యేమి నాయందుఁ దప్పు
గలిగెనో యంచుఁ దోన రాఁ గడఁగునిభుని
నట్లు రాకుండ ఘనమైన యానవెట్టి. 113

క. ప్రద్యుమ్నుఁడు తా నటు చను
నుద్యోగము దక్కి యుస్సురుస్సు రనుచు నా
హృద్యతరాంగినియోగము
సద్యఃపరితాప మెసఁగ సందేహమునన్. 114

వ. తనకుఁ గొంతసమీపంబున నొక్కపర్యంకంబున నవ్వలి
మొగంబుగా శయనించి యున్నయా ప్రభావతికిఁ గర్ణగో
చరం బయ్యెడుపాటి పరిమితస్వరంబున ని ట్లనియె. 115

ఉ. తామరసాక్షీ నావలనఁ ద ప్పొక యెయ్యదియైనఁ గంటివో
నామది తాల్మిచూడఁగ మనంబునఁ గోరియొ యల్గి కూడినం
బ్రేమలువింతయింపుసవరించునటంచునొ యల్కచొప్పుగా
కేయిన న్నిమిత్త మొకయించుక కల్గెనో లేచిపోవఁగన్. 116

క. అనుటయు ఘనదుఃఖవశం
బున నొకయుత్తరము నీక పొలఁతుక నిట్టూ
ర్పు నిగిడ్చి యూర కుండిన
దనుఁజూరిసుతుండు ప్రచలితం బగుమదితోన్. 117

శా. నాయం దేయది తప్పుదోఁచినది యోనారీమణీ నీకు దు
ష్కాయత్తత్వముచూడనిక్కమిది మత్ప్రాణంబవీవెందునుం
జేయున్నేర్తునె తప్పు నీకు నిది నీచిత్తంబురాఁ దెల్పుకో
డాయన్వచ్చెద నాకు రాముదల పెట్టంగాఁ దగున్నత్కృపన్.

వ. అట్లుం గాదేని. 119

తే. వనిత యిటునచ్చి నీవు నీవలయుసోదె
గొనుము దప్పున్న మఱే నాకుఁ బెనఁగఁ జోటు
గలదె నీమొలనూలునఁ గట్టువడుదుఁ
బూనుదును నీవు మెడఁ బెట్టుపొగడదండ. 120

క. నావుడును గంతగద్గది
కావిక్కృతి యడంచుకొంచు ఘనయత్నత వ
ర్ణావలి యేర్పడఁ బలికెఁ బ్ర
భావతి చెవియొగ్గి తనదుపతి యాలింపన్. 121

చ. అనఘుఁడ నిన్నుసోదెగొను నంతటిదానననె యేను దప్పు లే
దును దలపోయ నీవలనదోసమె యాత్మను బాయకున్నవా
రినిబలు కొక్కమా అనుసరించుట మేనదివించునేఁ దొఱం
గని పెనుదప్పు నాయదియ కాక పదింబదిగాఁగ నెంచినన్.

ఉ. అట్టిమదీయ మైనవపురాశ్రయలోభమహాపరాధమే
గట్టిగలేచి వచ్చుటకుఁ గారణ మైనది నాకు దోసముల్
గట్టెడునీమృషాఘటనికారముఁ జూడఁగఁజేసి యిప్పుడ
ద్దిట్టును రట్టు నర్హ మగుదీనికి నిన్ననఁజెల్ల దేమియున్. 123

తే. దూఱఁదగు నిన్ను నొకటికిఁ దొంటియట్లు
కల్లకూరిమి నెరపువాక్యముల నన్ను

నిప్పుడును బయ లీఁదించె దిదియకాదె
కుటిల తడిపాఁతఁ గుత్తుకగోయు టనఁగ. 124

ఉ. వట్టిప్రియోక్తు లెందుఁదగవా మిముబోంట్లరసజ్ఞ కాత్మ ను
న్నట్టిన కాక యిప్పు డివి యట్టివయైనను నీకు మోవాపుం
బట్టపుదేవి యైనరతిభ్రాంతిన పల్కెదవేమొ నాథ యే
గట్టిగ నారతిప్రమదఁ గాను బ్రభావతియండ్రు నన్నిలన్. 125

క. అని మానదుఃఖ ముద్ధీ
పన మొందఁగ నవ్వధూటి ప్రక్కఁ లెగయ నే
డ్చెను వెక్కి వెక్కి లోలో
ననె యకటా! యిదియు జీవనమె నా కనుచున్. 126

క. నాయకుఁడును డాను మును ర
తీ యని తద్రతులసంగతిన పల్కిన ప
ల్కాయింతికిఁ గోపము రాఁ
జేయుట తద్వచనరీతిచేఁ గని నగుచున్. 127

క. రమణీ యిందాఁకను దెలి
యకుము నీయల్కకు నిమిత్త మదియే భవదు
త్తమరతి నేఁ గరఁగుము మె
చ్చుమరఁగ న ట్లంటిఁ గాని నది తప్పగునే. 128

క. అనుటయు భవదుత్తమ రతి
యనుపలు కొక్కటియె యాత్మ నంచె సతికి నా
థునిపలుకులలో రతి యీ
సునదృఢవాసిత మితరముఁ జొరనీదు మదిన్. 129

క. ఉనిదయు భవదుత్తమ రతి
భవదుత్తమరతి యటంచుఁ బతిపలు కోష్ఠా

వివశతఁ బలుమఱుఁ దడవుచు
నవివేకంబునఁ దదర్థ మురయుచుఁ దనలోన్. 130

క. నాకంబె నకట యుత్తమ
యాకె యగుట చెప్ప వలయునా యీగతి నీ
వాకున నీ దగుప్రేమో
త్సేకమె చాటంగ ననుచుఁ జింతిలు చుండెన్. 131

వ. ఇట్లు తద్దయుం బ్రొద్దు చింతాక్రాంత యై యున్నప్రభావ
తికిఁ బ్రద్యుమ్నుం డిట్లనియె. 132

క. పలుక వొకింతయు నాతోఁ
జిలుకవు కరుణామృతంబుచిను కొకటియు లో
నులుకవు నాదగుదైన్యపుఁ
బలు కవగణనమున వినుచుఁ బద్మదళాక్షీ. 133

క. చేరక యుండఁగ నాకొక
ఘోరఫ్రుటాన యిడి నీవుఁ గూరిమి కెడ యై
కారుణ్య మెడలి నావెత
చేరువనే వినుచు నునికి చిత్రము తరుణీ. 134

క. దానవునకు నుదయించిన
దానవు గావున లతాంగి దయ చాలదు నీ
మానసమున నీవిలఁ బ్రథ
మానసమస్తోరుగుణసమంచిత వైనన్. 135

ఉ. నీవిపు డింత పేరలుక నెట్టుకొనన్ ధరియించి యున్కి నా
కోవనజాక్షీ మందపవనౌషధినాయకముఖ్యు లుగ్రతా
పావహులౌటచిత్ర మెనిజాత్మయనంగుఁడు నొండుచున్నవాఁ
డేవిధిఁబ్రేమపాత్రఁగినియించినవారికిశత్రువాత్మయున్. 136

తే. ఆన విడువు మచ్చటికి నే నరుగు దెంచి
యలుక తీర్చెదఁ గాదేని జలరుహాక్షీ
యాన విడువు మిచ్చటికి నీ వరుగు దెంచి
నీదుముఖరఁపుమోవితేనియఁలు నాకు. 137

వ. అని యంతకంతకుఁ బెరిఁగెడు పరిరంభరాగతత్పరతావ
శంబున. 138

ఉ. రాఁగదె యోసుధాంశుముఖి రాఁగదె యోకతికోన్నతస్తనీ
రాఁగదె యోవిలాసవతి రాఁగదె యోకలకంఠభాషిణీ
రాఁగదె యోకళావిదుషి రాఁగదె యోకలహంసగామినీ
రాఁగదె యోగుణైకనిధి రాఁగదె యోలలితాంగి డగ్గఱన్.

క. కలికీ రాఁగదె చిలుకల
కొలికీ రాఁగదె లతాంతకోదండునిపూ
ములికీ రాఁగదె యూరక
యలికీరార్భటుల నేల యలచెదు నన్నున్. 140

వ. అని వేఁడుకొనుచున్నంతం బట్టణంబులోనం దనవిడిదివా
కీటం బ్రాబోధికంబు లైన వాద్యస్వనంబులు వినంబడు
టయు వజ్రనాభుపడవాళ్లు పిలువ వచ్చువేళ యయ్యెఁ
గావలయు నింతటంబోక యున్నఁ గార్యంబు తప్పు ననుచు
లేచి యాత్మకల్పితభూవివరద్వారంబునకై చనియెు నప్పుడు.

క. వెఱపింపఁ బోయి వెఱచిన
తెఱఁగునఁ దా వేడుకొనఁ బతి న్వేనుకొనియెుం
దెఱవ తనయల్క కడుఁ గీ
డ్పఱిచి విజృంభించువిరహాపరితాపముచేన్. 142

క. తనరమణి యిట్లు తను వెను
కొనుట యెఱుంగఁడు మురారికొడు కపుడు ప్రయో
జనవశతఁ జనియె నతిరయ
మున నాత్మనివాసమునకు భూవివరమునన్. 143

క. ఆవనితయు వడివడిని బి
లావధిగా నరిగి యంత నవ్వాల నరుగం
గా వెఱచి తిరిగి వచ్చెను
భావము గలఁగంగ విభునిపానుపుకడకున్. 144

వ. అట్లు వచ్చి. 145

చ. తనవిభుపాదసంగతిని ధన్యము లైనసువర్ణపాదుకల్
చనుఁగవ నొత్తుకొంచు మఱి శయ్యనురాలినతద్విలిప్తచం
దనలవము ల్మరీరమునఁ దాల్చుచుఁ దత్పరిభుక్తముక్తమా
ల్యాసికర మఱీయుగ్మమున నద్దుచు నించుకనేపు రంజిలెన్.

చ. తదనుభవోదితశ్రుతికతంబున నవ్విభురావణీయకా, భ్యుదయము చర్చసేయు సురతోత్సవచాతురి యెంచుఁ బ్రేమసం
పద గణియించు లాలనలభంగులు భావనసల్పు మిక్కిలిక్
హృదయమునందురాగిలుచునింద్రవిరోధితనూజమాటికిన్.

ఉ. అక్కట యిట్టివల్లభునియందును గోపము పుట్టి నాకుఁ ద
ప్పొక్కటియేలతోఁచెనదియున్నతిమద్రతిఁగూర్చియంటఁ
గా, దక్కఁగఁ దెల్పెవల్లభుఁడు దానికి నర్థము నిప్పుడేను వే
ఱొక్కటిగాఁ దలంచి పిడ నొల్లన కోపము లైవవంచనన్.

ఉ. ఆయనఘుండు దాఁ దొలుత నంపినపత్రికలోన నున్న య
త్యాయతరాగభంగులరయంగ ననన్యసమానభాగ్యఁ గా

నాయదిచూడనాదయినయల్క-య మూలముకాకయున్ననా
నాయకుఁడట్లు ప్రార్థనమొనర్వఁగ నేవినకున్క-యొప్పునే. 149

క. మగవాఁడు దుమ్మెదయు సరి
జగతి నదియుఁ గాక నాఁటిచాటూక్తులప్రే
మ గురుత్వము నలపత్రిక
యు గణింపఁగ నతనియందు నొదవునె తప్పుల్. 150

వ. అని విరహావేదనం బొరలుచుండఁ బ్రభాతం బగుటయుఁ
బ్రభావతి తన గృహాదేవతయుం బోలెఁ బూజ లందుచు
ననన్యవిదితగుప్తంబై యున్న యాపత్రికం బుచ్చుకొని
శృంగారపుందోఁటలోనికిఁ జని యొక్క వివిక్తస్థలంబునం
గూర్చుండి మున్ను రాగవల్లరి చదువఁగా మిగిలినపత్రికా
భాగంబు తనచేత నటమున్ను జవుచారపతితం బయ్యు
నవోత్కంఠఁ గలుగం జేయుచుండ నల్పస్వరంబునఁ దనలో
ని ట్లని చదువం దొడంగెఁ. 151

ద్విరదగతిరగడ

ఓహాంసి నీచేత నున్నయది నాభ్రదుకు
నాహృదయ మింతిడెందము నేకముగ నదుకు
కరుణ నిది పదివేలుకమ్మలుగఁ గైకొనుము
పరఁగ సతితోడ నాపలుకుగా ని ట్లనుము
విద్యున్నిభాంగిరో విసుము సీక్పప గన్నఁ
బ్రద్యుమ్నుఁడనుపేరు ఫలిత మగు నా కెన్నఁ
బ్రైలోక్యసిత్యసామ్రాజ్యవైభవ మైనఁ
బోల దొకలేశమును బొలఁతి నీక్పపలోన
గరిమ నెల్లెడల సీకనుసన్నలోఁ దిత్తు

హరిమధ్య యే బాస యైన దీనికి నిత్తు
నేణాక్షి విను నీయుపేక్ష నాచెవిఁ బడినఁ
బ్రాణము హరించు విరు లావా ర్త వెంబడిన
నీమోవిచిగురుతేనియలు గ్రోలెడియాస
నీమొలకనవ్వు వెన్నెలచలువ గొనునాస
నీమృదుకపోలసన్నిధిని మో మిడునాస
నీమోహనశ్రోణి నిమురఁ గలిగెడునాస
నీదుపాలిండ్ల నానెడు వక్ష మునునాస
నీదుశృంగారకళనెలవు లంకెడియాస
నీదుమణితామృతము నింతుఁ జెవి ననునాస
నీదులలితోరువు ల్నెమ్మి నొత్తెడియాస
నొడలిలోఁ బ్రాణవాయువులు నా కిందాఁక
వెడల కుండఁగ నిట్లు విన్నవించెదఁ గాక
యీకన్నపూఁదోఁట యీతేనియలజల్లు
నీకోమలపుగాడ్పు లీవెన్నెలబయల్లు
తను వైదుపాల్లు నింతక పంచి లోఁ గొనవె
యనయంబు నివి విరహి కపకారు లన వినవె
నిండుచందురుఁడు నీ నెమ్మొగంబు సుహృత్తు
గండుఁగోయిలఘణితి కలభాషలకుఁ దొత్తు
మెఱుఁగుఁదీగెలు నీపుమృదుతనూలతయంట్లు
కఱుకుఁజాయపుఁదేంట్లు కచభరశ్రీబంట్లు
కెంజిగురుచాయ నీకెమ్మోవికిని దాస్తి
కంజవైభవము కన్నవకు నంతేవాసి
యివి యెల్ల నాకింపు లిల నీవు చేపట్ట

నీవియు పెనుమృత్యువు లోకింత నీ వెడ పెట్ట
నని తన్నుఁ గూర్చి నే నాడుట చెవిం జొనుపు
పసిత యే మనియె నది వ్రాసి వేగమె యనుపు
మోరాజహంసి నీయుల్ల మెందు నహేతు
కారుణ్య మని గట్టిగాఁగ నారసి చూతు
నని చదువుకొన విసియె నటమున్న యే తెంచి
వెనుక నుండి తదీయవిభుఁ డాత్మ హత్తించి. 152

వ. ప్రభాపతియు నిట్లు లేఖ చదువుకొని తదర్థంబు మఱియు
మఱియు భావంబునం బరామర్శించుచు. 153

మ. ఇవి యాదిం గలప్రేమభంగు లిఁక నాయే తెంచుయత్నంబున
ట్టివిధి న్నన్నుఁ బరిగ్రహించుటనిరూఢి న్నేఁటిదాఁకఁ గారతో
త్సవసౌహార్దగతుల్ శతోత్తరత మించం జల్పుటాభవ్యప్రా
భవరూపాదిగుణవ్రజంబరయ నాభాగ్యంబె భాగ్యం బిలన్.

క. ఈరాత్రి యకారణపుం
జేరలుకఁ దదాత్మ కెడసి పిరువీఁ కగుచో
ప్పారయ భాగ్యవిహీనులు
లే రెవ్వరు నవనిమండలి న్ననుఁ బోలన్. 155

వ. అని చింతించు చుండ. 156

తే. రాగవల్లరి యంత నారమణికడకు
నరుగుదెంచి యాసఖి వెన్క నచలవృత్తిఁ
బొంచి యున్నట్టిప్రద్యుమ్నుఁ గాంచి యతని
యక్షిసంజ్ఞ చేఁ గననియట్ల యుండె. 157

వ. తదనంతరంబ యాయంబుజాక్షి చందం బభివీక్షించి. 153

చ. పయిదలినేఁడిదేమి ముఖపాండిమయున్నది మీఁతి ప్రత్యూషఃక్రియలఁ బరాకు మాన్పినది కృష్ణచతుర్దశినాఁటిచంద్రరేఖయు బలె మేను చిక్కినది కాటుకక ప్పదెయొప్పెడుం గుచద్వయిఁబికరాజిమ్రోఁతఁగయివ్రాలెమసోలెదుచల్లగాడ్పులన్.

ఉ. లోలతరాక్షి యాపయిఁటలోనిది యొక్కడిలేఖ యల్లనాఁడేలిక యంపినట్టిదియొ యొయ్యది యైఁనను సిగ్గు లేల నేఁడాలిఖితార్థ మేమయిన నట్టిటు గెంటినఁ జూచెదే మొయాఁబోలిక చూడ నట్ల యధిపు ల్నతులందును సత్యపుధులే.160

క. అని నడుము నడుముఁ బ్రద్యు
మ్ను నివదనము: జూచి నగుచు ముద్దియ తల్లో
చనసంజ్ఞాప్రేరణమున
దనుజేశ్వరసుతకు మతీయు: దా ని ట్లనియెన్. 161

క. ఈ రేయి రమణుఁ డెంతయు
గారించినవాఁడు నిన్ను గట్టిగఁ దెలిసెఁ
నారీమణి మానునె ముదిఁ
గూరిమి డాఁచుకొని యలుఁగ గూడడు నీకున్. 162

క. నీ వలిగెదుదాఁకను లే
దో వనితా యాట మాని యొడిఁచుకొనం
గా వలసె విభునియలుకల
చే విరహాకులిత వై కృశించితి విదిగో. 163

ఉ. తానటు లల్కదెచ్చుకొని ధైర్యబలంబున రాక తక్కి నీ
వైనవియోగతాపమృదితాకృతి చూడఁగ నప్పు డిట్ట మో

మానిని తాను నోర్వఁ డతిమాత్రవియు క్తికి నిష్ట మాన్పుసీ
కానెఱిజాణ యోగ్యకరుణామృతవృష్టిన యోగ ఖేదమున్.

వ. అనిన రాగవల్లరికిఁ బ్రభావతి యి ట్లనియె. 165

సీ. అట్టియసత్యంపుటలుకలు కల్పించు
కొని వియోగవ్యథఁ గుందఁ జేసి
కాంతలయారూపు గనుఁగొను వేడ్కలు
రాగుండెతోడి నిర్దయులయందు
సంభవించునొకాని సత్కృపారాశి మ
త్ప్రాణేశుఁ డేవినోదమున కైన
ననుఁ జిన్నపుచ్చి కన్గొనఁజాలఁ డొకనిమే
షార్ధమాత్రంబు నోయంబుజాక్షీ

తే. నేఁటిరాత్రి తెఱింగు నానేరమున జ
నించె నది యొక్కమాట కే నెమ్మనమున
నలిగి తేఱిన యే నెన్ని ప్రార్థనముల
దానిచే నెంత యొడఁబడెనో ధవునిమనము. 166

చ. అనవిని రాగవల్లరి సమంకురితస్మితకోమలాలవలో
కనముల నాప్రభావతిని గన్గొనునట్లు తదీశ్వరుం గనుం
గొని బలి గోపపుత్రరసికుండవు నీదగు ధైర్య మింతిపై
ఘనమునమానవీనసుధగాంచిచపల్ గొనుకోర్కికోర్కియే.

క. నా విని యోసితుటారి ద
యావారిధి నధిపుఁగూర్చి యఁనకు మొకటియు
నావ్యాకినుక యింతకుఁ
దావల మని చెప్ప వినవె తరుణీ యనియెన్. 169

వ. అని యోరాగవల్లరీ నీవు నాకు బహిఃప్రాణంబవు గాని
కళమాత్రంబవు గాన నీకు దాపురంబు సేయనేల మా
తెఱంగు వినిపించెద వినుమని తనకోపనిమిత్తంబును బ్రి
యుండు తనతోడన రాకుండ నాన వెట్టి తాను శయ్యాంత
రంబునకరుగుటయు మొదలుకొని ప్రియనిర్గమపర్యంతంబుగా
దమవృత్తాంతంబు సకలంబునుం జెప్పదగిన ప్రకారంబును
జెప్పి యిట్లనియె. 169

క. కాంతుం డాగతి నాయ
త్యంతకఠోరతకు నాత్మయందు విఱిగియో
వింత యగువిరహదశ కుప
శాంతి యరసికొనకో లేచి చనియెం బెలుచన్. 170

క. తఱి నంత వేడుకొన విన
నొల్లంగనినానిష్ఠురతకు నేడువిరుగులఁ
విఱిగె నొగో ప్రియునిచిత్తము
విఱుగకయున్నం దృఢించి వెస నేల చనున్. 171

ఉ. వ్రీడకు మానసంపదకు వెల్లిగదా యిదియంచు నెంచ కే
గూడఁగఁ బాఱిపట్టుటకు గొబ్బున నప్పుడ సాహసించితిఁ
జేడియ దాఁప నేర కివి చెప్పెదఁ బ్రాణము నీపు గావునఁ
గూడఁగలేకయంతఁగడుఁగుందితిఘోరవియోగవేదనన్. 172

ఉ. ఆపరిపాటికంతఁ గడు నల్గుచు నట్టినిభృఁ దథావిధా
లాపవిచిత్రతం దురపిలంగ వియోగదవాసహత్వముఁ
జూపుచు: జేక వేడువిషయం గయికోక కఠోరవృత్తిఁ బొ
న్నాపముఁ గట్టుకొన్నగతభాగ్యకు నా కిని పాట్లు నెచ్చెలీ.

సీ. నెఱప కే లున్నవి నెత్తలిరీటెలు
        తమవాఁడి యెల్ల నాతనువుమీఁదఁ
బఱప కే లున్నవి పరభృతశ్రేణులు
        శ్రుతులలోఁ దమపల్కుసూదు లెల్ల
నుఱుప కే లున్నవి నెఱయమధైర్యంబును
        గంధంపుమలకోడెగాడ్పుగములు
విఱుప కే లున్నవి వెస నంటఁ బొదివి వ
        పుర్మహాశఁ బరాగముర్మురములు

తే. నన్ను శోకభూమిలోపలినాతిగాఁగఁ
దలఁచి వే చంప కిట్లోర్వ దాల్చినవియొ
తెగితెగనిచిఱుగత్తికోఁతగ వధించు
టుచిత మని యోలి నిశ్లేఁచు చున్నయవియొ. 174

చ. అని విరహాంబుఁ జేరలఁత నాశ్రితచంద్రశిలాతలంబు మీఁ
ద నొరుగుచుం సఖిం దిగిచెఁ దన్వి శిరోదిశకై తదంకముం
దనకుఁదలాడగాఁగొనఁగఁదజ్జతబోటియుఁ దత్క్రియాప్రవ
ర్తనకుఁదదీశుదాశొలిపి తాఁదనయింటికిఁబోయెనవ్వుచున్.

తే. ప్రాణసఖి యిట్లు పన్నిన పన్నుగడలు
తెలియమింజేసి యపుడు దైతేయకన్య
తనకు నంకోపధాన మట్లనువుపఱిచి
యాలతాంగియ యున్నది యనుతలఁపున. 176

ఉ. ప్రాణసఖీ నిను న్నెరయఁ బాసి చనం దఱి వచ్చె నాకుఁ గ
ల్యాణి తలంపుమీ సుసమయంబుల నన్ననిపేర్మి పెంపునన్
బాణి మెడం దగిల్చి తన పైకిఁ దదాస్యము వంపఁ బూని సు
శ్రోణిని జేశుమోముగుటచూచి త్రపాద్భుతమోదమగ్నతన్.

క. ఒక్కింతతడవు చేష్టలు
'దక్కి కనంబడియెఁ జిత్రతనువును బోలెన్
మిక్కిలిఁ గమనీయత సతి
దక్క కురుస్తంభసంగతత్వముకతనన్. 178

వ. అప్పుడు ప్రభావతికిఁ బ్రద్యుమ్నుం డిట్లనియె. 179

చ. వెఱఁగుపడంగ నేల యలివేణి భవత్పతిఁ గానె యేను నీ
విరసతమాన్పలే కపుడు వీఁగుచునంతటిలోఁ బ్రయోజనాం
తరమతి నేఁగి నేఁటికిని దానిప్రసంగము లేమి వచ్చితిన్
దిరిగి వసించితి న్వొనుకదిక్కున నీవిధమెల్లఁజూచుచున్. 180

చ. అని యిరుకేలఁ గ్రిందటిగ నాసతి బాహులు వట్టి రొత్తి వె
న్వొనుకకు గా వెసం దిగిచి వేడుక నంకకృతోపవేశఁ జే
సెనెఱులుదువ్వోఁ జెక్కిటనుజెక్కిలిఁ జేర్చెను మోవిచుంబనం
బొనరిచెఁ జన్నులంబెరఁ గరయుగ్మముప్రక్కలఁబాఱఁజొన్పు
చున్. 181

మ. సుముఖియొన్నఁడు నింకనల్గ ననుమంచునొక్కింతట్లన్నఖా
గ్రములన్దంతశిఖన్దుచాధరములాకాంతుండుతత్కాంతయుఁ
సుముఖాయొన్నఁడు నల్గఁజేయననుమంచున్మోవితానట్లనొ
క్కిమనోనాథువరిష్ఠనిష్ఠురకుచక్లిష్టాంగుఁ జేసెం దుదన్. 182

చ. అలుక యొకింతకాలము మహోత్తరసేతువురీతి నాఁగి భే
దిలితొలఁగక సహస్రముఖతీవ్రతఁ బూనెనుదొంటికంటెవా
రలయసమానమానితపరస్పరకేళిరసప్రవాహా మ
గ్గలికఁ దదుత్తరంగరతికర్మవిచిత్రతఁ జెప్పశక్యమే. 183

వ. ఇవ్విధంబునఁ బ్రద్యుమ్నుండు ప్రభావతింగూడి బహుకా
లంబు యథేష్టభోగంబులనుభవించుచు నప్పటప్పటికి వ

నాభుని నపూర్వావర్తనప్రవర్తనంబులవశవర్తింజేసికొనుచుఁ
బ్రవర్తిల్లె గదసాంబులును జంద్రవతీగుణవతులతోడఁగూడి
రాత్రులెల్ల రమియించుచునాట్యసమయంబులఁ బ్రద్యుమ్ను
నకు విదూషకపారిపార్శ్వకాదికృత్యంబుల సహాయత్వంబు
నడపుచు దైత్యవిభునిచిత్తంబు వడసి రంత. 184

చ. రమణ దలిర్పఁగా బుతువురాకలుదక్కి నొడళ్ళుచిక్కి చి
ట్టుము లుదయించె వేవిళులనూనతమించెఁగపోలసీమఁ బాం
డిమ గనుపట్టెఁ జన్నొనల నీలిమ పుట్టె వలగ్నముం గురు
త్వము పొరసెఁబళుల్వారిసెదానవకన్యలకుం గ్రమంబునన్.

క. నవమాసానంతరమునఁ
బ్రవిమలశుభదినమునం బ్రభావతి గాంచెన్
శివ గుహునిఁ గాంచుకైవడి
నవనీఁ బ్రభాపంతుఁ డనఁగ నమరెడుతనయున్. 186

క. ప్రణుతగుణ చంద్రవతి దిన
మణినిభుఁ జంద్రప్రభుం గుమారునిఁ గాంచెన్
గుణవతియుఁ గాంచె నిరుపుర
గుణవంతుం గీర్తికుంతుఁ గోర్కులు పొదలన్. 187

వ. ఇట్లు గాఁచినకుమారు లుదయించుచుం దోడన పరిపూర్ణ
యౌవనులును సకల వేదవేదాంగపారగులును ధనుర్విద్యా
సంపన్నులు నగుచుం గన్యాంతఃపురంబునఁ బ్రవర్తిల్లుచు
న్నంత నొక్కనాఁడు తద్రక్షణాధికారులవలన వారలయు
నికి నిశ్చితంబుగా బిని వజ్రనాభుం డాగ్రహోదగ్రుం డగు
చుఁ దనసభాసదులఁ గలయం గనుంగొని.

ఉ. కంటిరె కాలవక్రతప్రకారము దానవముఖ్యులార నా,యి

టికి ద్రోహముందలఁచి యిట్టిసుఖా ప్తికి మ్రుచ్చు లిట్లు నూ
ల్కొంట దలంప శేషఫణికోటిల వ్రేలిడి గోఁకుకోఁగ ము
క్కంటివెలుంగుకంటఁ జణకంబులు వేఁచుకొనంగఁ బూనరే.

తే. వాండ్రు సురవంశభవులైన స్వర్గమునకుఁ
బ్రళయసమేయ మిప్పుడు నాగకుఁజులైన
నాశకాలంబు తద్భువనమున కిదియ
నరు లయిన నంత్యదశ నేఁడ ధరణి కెల్ల. 190

తే. ప్రాణములతోడ నిట వాండ్రఁ బట్టి తెచ్చి
తెలిసి తల్లోకమును గడతేర్పవలయు
నీవు చని పట్టి తెమ్మని నిజపురంబు
పెద్దతలవరిఁ దాఁ బంచె భీమబలుని. 191

తే. వాఁడు చని తిరుగక యున్న వరుస దండ
నాయకోత్తములను దళవాయిఁ బనిచె
వారుఁ దిరుగ కుండినఁ దదవస్థఁ దెలిపె
నరులు కోటకొమ్ములఁ గట్టినట్టితలలు. 192

వ వజ్రనాభుండు తానత్యంతకోపాటోపదీపితముఖుం డగుచుఁ
దనతమ్ముఁడు సునాభుండును సకలమిత్రామాత్యవర్గం
బులును రథతురంగమాతంగపదాతి వ్రాత పాదభూతంబుల
చేత భూతలంబు వడవడ వడంక నద్భుతోత్సాహంబునం
బేర్చి కొలువ నలుపు మిగిలి కన్యకాభవనప్రాకారంబు
చుట్టు ముట్టుకొనియె నప్పుడు తమవిడుదల నున్న ప్రద్యు
మ్న గదసాంబులు మన మింతట నంతఃపురప్రవేశంబుసేయక
తడసిన నీబెడిదంపు రక్కసునియక్కజంపు విక్రమంబు
కుమారులకు నోర్వ శక్యంబు గా దని పూర్వవిహితమహీ

• వివరద్వారంబున నాహ్వణంబ ప్రవేశించి భీతివశంబున నొక్కచోటనే చేరియున్న తమకళత్రంబుల యుత్తలపాటు దీర్చి తత్పూర్వకృత్తదైత్యగాత్రంబుల నెత్తుటం జొత్తిల్లిన యాయుధంబులు తమచేతులన యుండ సంభ్రమంబునం జనుదెంచి మ్రొక్కియున్న కుమారుల సంశ్లోఘూవచనంబుల నలరించి రట్టియెడఁ బ్రద్యుమ్నుండు ప్రభావతిం జూచి యిట్లనియె. 193

ఆ. మగువ వినుము మిగులఁ దెగి విక్రమింప మీ
తండ్రి కదలి వచ్చె దర్వ మెసఁగ
మనకు వచ్చుఁ గడుఁ బ్రమాద మే మింతట
యుద్ధమునకుఁ దెగక యూరకున్న. 194

క. కుడుములవే టాటలు గా
వుడురాజానన రణంబు లూహించినవెం
బడి రా వే మటు తోడరినఁ
దొడిఁబడ నెవ్వాఁడు బిట్టు ప్రసంగసొ మాచేక్. 195

ఉ. చేడియ నీమనంబునకుఁ జింత యొకింత జనించెనేని నేఁ
జూడఁగ జాల నీజనకుచోప్పు దలంప హితుండు గాక తాఁ
గీడుచలంబుమానఁ డనికిం జొరకొండొక త్రోవద్రొక్కఁగాఁ
గూడదయేని సేయుదునుఘోరవిచారముపుట్టెనాత్మలోన్.

చ. అని తనుఁగూర్చి దానవనులాగ్రణిపైఁ దెగలేనిచింత సే
యునధిపుఁ గోటలగ్గలకు నుగ్రతడగ్గఱుభూరిసైన్యఁ దం
డ్రినిఁబరికించి యింతి విభునిం దమువఁగాఁచికొనంగ వేఱత్రో
వ నెయుకి కానకంతఁ బిత్యవత్సలభావము బొఱనూకుచున్.

క. తాన చని మూలనున్నయ
నూనతదీయాసిఁ దెచ్చి యొసఁగి గెలువుమీ
దానవపతిఁ దక్కఁనయను
భూనము మూను మని పలికె మానవతి పతిన్. 198

చ. పలికిన సంతసిల్లి హరిపట్టి గదాదుల నార్వురక్ష వధూ
నిలయములోని కావలికి నిల్పి రయంబున నొక్కరుండుఁ దా
వెలువడి కోట కుగ్రబలవేష్టనము న్వీడిపించుచుఁ నిర
ర్గళగతిఁ జుట్టునుం దిరిగె ఖడ్గవిహారపటుత్వదీప్తుఁ డై. 199

ఉ. కాంచనదీప్తిచేఁ బసిఁడిగట్టుతెఱంగున నగ్గికోట సూ
చించఁగఁ దాను భాస్కరునిచెన్ను వహించెను దానిఁజుట్టిరా
సంచరణం బొనర్చుచును శౌరితనూజుఁడు కోటచుట్టునుఁ
డించినవైత్యసైన్యము వడిందమమున్వలె విచ్చిపాఱఁగన్.

క. లగ్గలకు నట్లు కోటకు
దగ్గఱుతన మొనల నెల్లఁ దఱిమి తఱిమి వే
రగ్గలిక చూపుమరుపో
టగ్గించుచు వజ్రనాభుఁ డతని నెదిర్చెన్. 201

వ. ఎదిర్చి యి ట్లనియె. 202

ఉ. ఎవ్వఁడ వీవు నాముదల యించుక లేక చొరంగరాదు వీఁ
డెవ్వరికైన బ్రహ్మవర మిట్టిది యేగతిఁ జొచ్చి తీవు తా
నివ్విధి నాకుఁ గల్గువర మిచ్చినబ్రహ్మకు శిక్ష చేసెదఁ
గ్రొవ్వడఁగించి నిన్నిపుడ కొత్తెద నీకులమెల్ల రూపఱన్. 203

వ. అనుటయు నతండు. 204

క. నిను నేఁడు తిరిగి చనని
చ్చినఁ గద బ్రహ్మకును శిక్ష సేయుదు వీదు

జనతలె కావే మిముఁ జెఱి
చినవి యసతోక్తి బ్రహ్మజిహ్వాకుఁ గలఁడే. 205

క. మొదలను బుధిఁ జొచ్చితి నీ
ముదలన భద్రనటవేషమున హరిసుతుఁడగా
యదుకులజుఁడఁ బ్రద్యుమ్నుఁడ
ముదిచ్చఁ గైకొంటి నీకొమారితపొందున్. 206

ఉ. లోకఁ దావకానుజునికూఁతులకుం బతులైనవారు మా
వారలె నాకు వారికి నవార్యబలు ల్సహజాతయాదవో
దాకులు గల్గి రాత్మజులు తల్లులరక్షకు నున్నవారు ప్ర
కారములోన నీవొర లగణ్యులఁబల్వురఁదిన్న మృత్యువుల్.

తే. హరికి దేవేంద్రసకు నీవు శరణు చొచ్చి
తేని నీ ప్రాణముల కెందు నేమి దెగను
శరణు చొరవేని నావాలు కరుణ గిరుణ
యొఱఁగినది కాదు నీ వది యెఱఁగె దిపుడ. 208

తే. అనిన విని యోరి నీ జేమి యనినఁ జెల్లు
నేను నాదృష్టియెమర ని న్నింతతడవు
పెట్టుకొని యుండుటకు నని చెట్టిపంపు
టంపవానలు గురిసె భయంకరముగ. 209

క. తనవాలునఁ దచ్ఛరములు
దునుమునఁ బ్రద్యుమ్నుఁ డతనిఁ దునుముకడంకన్
ఘనభయమునఁ జనఁ దాఁకిరి
సునాభముఖ్యు లరుదాఁటసులు బలములతోన్. 210

క. అది యంతయుఁ గని మనములఁ
గదసాంబులు గినిసి కోటిగవకులు దెఱిపిం

చి దురాధర్షాటోంత
నెదిర్చిరి సునాభముఖుల నింద్రాహితులన్.

ళా. అంతం గేళవుఁ డంచవేగరులచే నాదైత్యసంగ్రామవృ
త్తాంతంబున్విని తార్క్ష్యవాహకుఁడుచక్రాద్యాయుధప్రోల్లస
త్కాంతిక్రాంతదిగంతరుం డయి వడిఁ దావచ్చెనచ్చోటికిఁ
సంతోషంబున వజ్రిసత్వరగతి న్సంధించి సేవింపఁగాన్. 212

వ. అప్పు డింద్రుండు ధనురాదిసకలహేతిసమేతంబును మా
తలిసారథికంబును నైన తనదివ్యరథంబు ప్రద్యుమ్ననకు
ననిపి గదసాంబులకు ననన్యదుర్జయంబు లైనదివ్యాస్త్రంద
నంబులఁ బనిచె దాన నవ్వారోత్సాహంబునం బొదలియు
యదుకుమారులు ప్రతిభటుల మించఁజాలక సత్వరంబునఁ
బోరుచుండి రయ్యవసరంబునఁ గృష్ణుండు. 213

క. సాహసము నాహతప్ర
త్యూహతనైపుణము నొక్కయంతగ సుతుతో
నాహవ మొనరించుమహో
త్సాహనిధి స్వప్రనాభదైత్యునిఁ జూచెన్. 214

తే. చూచి యిట్లొన నెన్నండు సులభ మగును
విజయ మని మురుచేతికి విష్ణుఁ డనిపెఁ
దనదుచక్రము నతఁడును దత్ప్రయోగ
మునను ఖండించె వజ్రినాభునిశిరంబు. 215

క. గదసాంబులు తద్విజయా
భ్యుదయముఁ గని పొంగి బహువిధోగ్రాస్త్రములన్
బిదురుపలుగ నొనరించిరి
కదిసి సునాభాదిదనుజగణ దేహంబుల్. 216

వ. అప్పుడు. 217

శా. మందారద్రుమపుష్పవృష్టితతులుం మంద్రస్వరద్దేవతా
దుందుభ్యాకవసంప్రవర్తనలు నస్తోకాప్సరోనర్తనా
మందోల్లాసము దివ్యగాయకుల సన్మాధుర్యగానంబు నా
నందోత్సేకము నిచ్చె లోకులకు మింటింజాల దీపించుచున్.

వ. అంత నచ్యుతుం డనాథత్వదైన్యదశాపన్ను లగుపౌరజనుల
ననేకవిధ లాలనాచాతుర్య శీతలవచనామృతంబున నపగ
తాశేషశోకపరితాపుల నపూర్వసంభృతానందవిశేషులఁ
గావించి వజ్రనాభునిరాజ్యంబు సర్వంబును జతుర్భాగంబు
లుగా విభజించి తదాధిపత్యంబునకుఁ బ్రభావంతునిఁ జంద్ర
ప్రభుని గుణవంతునిఁ గీర్తిమంతునిం బట్టాభిషిక్తులం
గావించి కొడుకులం గోడండ్రనుం దమ్ముని మఱఁదలిని
నత్యంతవిభవంబు మెఱయం దోడ్కొనుచు ద్వారకానగ
రంబున కగుగుదెంచి దేవేంద్రునిఁ దదీయస్థానంబున కనిచి
సకలసామ్రాజ్యవిభవంబు లనుభవించుచు నిరంతరకరు
ణావలోకనఁబుల భక్తజనంబుల నవలోకించుచు మహానం
దంబునం బొలుపొందు చుండె నప్పుడు. 219

క. వావిరిఁ బ్రద్యుమ్నుండు ప్ర
భావతితో నిష్ట కేళిపరిపూర్ణత నిం
పావహిలఁగ వర్తిల్లెను
శ్రీవరుఁ దరుతండ్రిఁ దగ భజించుచు ఘనుఁడై. 220.

తే. అఘహరణహరివంశకథాశ్రయంబు
నాత్మపుత్రగుణస్తవనాంకితంబు

నైనయీకాచార్యమునకు మహాప్రసిద్ధి
నిచ్చుఁ గావుతఁ గరుణ లక్ష్మీశ్వరుండు. 221

శా. శ్రీరాజేంద్రగురూత్తమాన్వయ జనుర్విఖ్యాతసౌభాగ్య సో
మారాధ్యప్రభుసత్కృపాచతురమత్యానీతఫాలాక్ష భ
క్తాగారబ్ధవ్యుపగూహనాతిసుఖితాత్తా ప్తకామాంతిస
ద్వైరాగ్యోదయబోధముఖ్యబహుసంతావప్రసిద్ధుండిలన్.

క. వరచామరమిషవృతది
క్కరటిశ్రుతకీర్తిసామ్యకామ్యత్కృతిగో
చరితాఖిలవిద్వత్కుం
జరకర్ణుఁడు కర్ణఁ డీగి చాతుర్యమునన్. 223

వనమయూరము

భృత్యజనపోషణుఁడు పింగళిపురాంకా
మాత్యకులభూషణుఁడు మార్దవమహీయ
స్నత్యశుచిభావణుఁడు సాధుజనతాసం
పత్యుదయపోషణుఁడు భవ్యకృపవేర్మిన్. 224

గద్యము. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగిత కవిత్వవైభవ
పింగళి యమరనార్యతసూభవ సౌజన్యజేయ సూరయ
నామధేయప్రణీతం బైనప్రభావతీప్రద్యుమ్నం బనుమహా
ప్రబంధంబునందుఁ బూర్ణభావభాసురంబైన పంచమా
శ్వాసము.

ప్రభావతీప్రద్యుమ్నము
సంపూర్ణము.

లఘుటీక

టీక

పద్యము

1 తారు = 'తాము' అనుటకు రూపాంతరము

,, తనరించు = తృప్తినొందించు

2 హార్దము=ప్రేమము-సౌహార్దము

3 గర్తు = ఔక్క

,, సర్గము = సృష్టి

4 మిథునములు = దంపతులు

6 ఉదంచద్వ్యాభిక్ =స్ఫుటవాక్యములతో

,, పరితుష్టి = తృప్తి [బొట్టు

10 తిలకము=నొసటనుంచుకొను

12 పురవైరి = ఈశ్వరుడు

13 నిధి = నిలయము

14 పర్వము = పౌర్ణమ్యాది

15 జాయ = భార్య

,, ప్రోదిచేసికొను=వృద్ధినొందించు

17 మిన్ను = ఆకసము

19 జీవంతిక = ప్రాచీనవృక్షముల శాఖల చివరమొలచు ఓషధి బదనిక

25 స్వైవసము = స్వాధీనము

26 దొరయిం = సరిపోలు

పద్యము

27 కంఠీరవము = సింహము

28 ఔరసులు = పుత్రులు

32 స్త్రీడావతులు = స్త్రీలు

33 గరికలు = స్త్రీలు

34 ఆత్మజులు = కొడుకులు

,, ధ్యేయము=ఎన్నదగినది [వాడు

38 అంచితుడు=పూజింపబడు

39 పెంపు=అతిశయము [భర్తలు

41 జానతులు=దంపతులు-భార్యా

43 అసదృక్షము = సాటిలేనిది

45 ప్రథ = ప్రసిద్ధి

47 కలశజలనిధి = క్షీరసముద్రము

52 ఆసూఢాదరత=అంకురించిన ప్రీతిచేత

53 నాకము = స్వర్గము

54 మున్నీరు = సముద్రము

54 మొగపు = ముఖభాగము

,, తిలకము = బొట్టు

,, మొగడ = మొగ్గ

,, పుష్పగుచ్ఛము = పూగుత్తి

56 అబ్రము=అభ్రము-ఆశ్చర్యం

57 ఆటవెలది = నర్తకి

పద్యము
58 తీవి = వైభవము
59 లంబమాన = వ్రేలాడుచున్న
60 భోగపుమట్లు = సర్పశరీరము
యొక్క వలయములు
61 అవచూడము = టెక్కెపుగుడ్డల
క్రిందిభాగము
,, మొగుళ్ళు = మేఘములు
,, అభ్రము = మేఘము
62 హరివాయుఁడు=ఇంద్రుఁడు
,, ఆంగిరసుఁడు = బృహస్పతి
63 చాంపేయము = సంపంగి
,, పగటు = ప్రకటించు [కంచె
,, పగడంపుటలుప=పగడపుతీఁగెల
,, ఉడుపతి=చంద్రుఁడు
64 శైవాలము = నాచు
,, సంఘాతము = సమూహము
,, డిండీరమండలము= నురుగులరాశి
,, శీకరములు = నీటితుంపరలు
65 పరిఖ = కందకము
,, జడనిధి = సముద్రము
66 అలజ్జత = సిగ్గులేకపోవుట
67 వనజోదరుఁడు = కృష్ణుఁడు
,, రంభాతరువు = అరటిచెట్టు
,, కక్ష్యాంతరంబులు = వేర్వేఱు
ముంగిళ్ళు
68 అటమటము = వంచనము
69 అవధానము = మెలకువ

పద్యము
70 ఆతపము = ఎండ
72 పూరికిఁగైకొనక=లక్ష్యము
సేయక
73 ఆలానము = కట్టుకఱ్ఱ
74 కలఁక = క్షోభ
77 తీఱిమికొలంది=చేయవలసినపని
యొక్కమితి
78 ఊలుపా = కానుక
,, కిర్గాడి = నీచుఁడు
79 పురాకారత=మునుపటికూపము
81 మెఱియలవంటి=పాత్తరములఁ
బోలినవారు [నట్లు
83 పెంపేదగ=అతిశయమునఁజెంచు
87 బిడౌజుఁడు = ఇంద్రుఁడు
88 యాతుధానుఁడు=రాక్షసుఁడు
90 యజనము = యజ్ఞము
91 ఇంబు = ఆనందము
94 పాడి = నీతి
95 నికటము = సమీపము
96 ప్రోల్లాసి (ప్ర+ఉల్లాసి) =
మిగుల సంతసించినవాఁడు
97 వెఱవు = ఉపాయము
104 ఓరకము = మొగ్గ
107 అట్టాడు = తిరుగు
110 దేవహైవలిని = గంగానది
,, చక్రాంగము = హంస
113 ఎగ్గు = కీడు

ప్రథమాశ్వాసము

పద్యము
114 జోకగ = యుక్తముగ
116 దీర్ఘిక=దిగుడుబావి [తక్కువ
117 కించిన్మానము = కొంచెము
„ ప్రలోమజ = శచీదేవి [కుండి
118 తడవులఁబట్టి = చాలకాలము
120 స్రవంతి = నది
„ శతాత్తుఁడు = సీచుఁడు
„ కుందనము = బంగారు
121 కేళాకూళి=జలకేళికనువగు సరస్సు
„ అహారహము = ఎల్లప్పుడు
124 సౌహార్దము = స్నేహము
126 సన్నిధాపితము = ప్రాప్తమైనది
„ మత్తకాశినులు = స్త్రీలు
„ నిబిడాజు=అధికమగు కుత్సా హాము కలవానిసి

పద్యము
132 ఈడు = సాటి
„ నేమము = నియమము
133 వలిమల = ముచుకొండ
134 మచ్చరీడు = మత్సరము కల వాఁడు
„ సుద్ది = వృత్తాంతము
135 సుబ్బెడు = బయలుపడును
„ సుగూపత్రపస = చక్కఁదనము యొక్క బలముచేత
137 పొదరుటీఱిమి=లతాదులచేనల్లి బిల్లిగానగు పొదరుటిల్లు
138 తలంకెను = వెలిఁగందెను
139 త్రప = సిగ్గు
145 శీఘ్రనయనము = వేగము తోడి తెచ్చుట

ద్వితీయాశ్వాసము

పద్యము
2 నిచ్చలములై = స్థిరమైనవియై
4 వరట = శ్రేష్ఠమగు నడకలు గలది, హంస
5 బుధుఁడు = పండితుఁడు, దివ్యుఁడు
8 ఆవృతి = సన్యాసము

పద్యము
10 పక్షిపాతులు=ఱెక్కలప్రసా రముగల హంసలు, స్పష్టమగు ప్రేమగలవారు
13 ద్యుతి = కాంతి
14 రక్కసులగొంగ = రాక్షసవైరి, కృష్ణుఁడు

పద్యము

15 కాళంజి=తమ్మలము నుమియం పాత్రము

" కెలన = ప్రక్క

19 మొలకనగ్గవు = చిఱునవ్వు

20 నాగవల్లికాదళములు = తమల పాకులు

26 వైపు = ఉపాయము

27 అవధ్యత = చంపఁదగమి

" ముదల = ఆజ్ఞ

31 కాడిపాఱి గ=గ్రుచ్చుకొను నట్లు

33 అగ్గలించు = అధికమగు

" జియ్య = ఓ ప్రభువా

36 వల్గితము = అశ్వగతివిశేషము

37 పురుషకము=గుట్టములువెనుకటి పాదములతో భూమియం దుండి ముందటిపాదములను మోఁదికి చాపియుండుట

38 గ్రీవము = మెడ

" ఖలీనము = కళ్ళెము

" సాహిణి = గుట్టిపువాఁడు

" సురాళించి=దిగదుడిచి

40 వితతి = సముదాయము

41 సితాబ్దంబులు= తెల్లనిమబ్బులు

" అతకరించె = తిరస్కరించె

42 ఎఱికలు = ఱెక్కలు

43 కౌతుకము = వేడుక

పద్యము

43 ఉపరోధము = అడ్డగింత

44 దివస్పతి = ఇంద్రుఁడు

46 ఆపగ = నది

49 పదరక = కోపింపక

" త్వర= వేగము

57 ఇరుప్రకొన = స్థిరపడునట్లు

58 భిదురము = వజ్రాయుధము

59 డయ్యక = శ్రమముఁజెందక

60 ప్రల్లదము = దౌర్జన్యము

" కాంతతరాంగి=మిక్కిలిమనో హరమైన శరీరముకలది

64 శఫరులు = చేపలు

" పింగిణులు = విడ్లు

66 కచము = తలవెండ్రుకలు

69 నవ్యడాలు = నవ్యకాంతి

70 అన్వయము = పుళము

" రోలంబము = తుమ్మెద

" పేపువళిపళి = మిక్కిలివేడుక

71 బేడిస = ఒకవిధమయినచేప

73 చిప్పిలు = వైకివెడలు

74 వాతెఱ = పెదవి

75 బంధుజీవకము = మంకెనపువ్వు

78 ఇరుగడలు = రెండుప్రక్కలు

79 పురుడింపఁదగునె = సరిపోల్చ వచ్చునె

80 కోకయుగళి = చక్రవాకములు జోడు

పద్యము

81 గంభీరసరసి=లోతుగలకొలకు
83 వ్రేగు = బరువు
86 శాలిగర్భములు = వరిపొట్టలు
97 కైతవము = కపటము
87 శృంగము = కొమ్ము
89 కరువు = పోలపొయ్యటికు కట్టిన మూస
90 పూతము = పవిత్రము
92 వాసి = అధికము
" తొక్కునులి=తొక్కులచికుక్కు

పద్యము

93 శబలితచిత్తయై=అనేకవిధము లైన అంతఃకరణవృత్తులు కలదియై [దేవునిమాట
101 అంభోజాక్షజాతోక్తి = బ్రహ్మ
103 అగజ = పార్వతి
105 ఊర్ధ్వవీధి = ఆకాశమార్గము
" ఆవిరళము = అధికము [చుచు
106 పసిగొంచు=వాసనపట్టి గ్రహిం.
108 దర్పణము = అద్దము
109 నయించి = కూర్చి
110 అగమ్యములు= తెలియరానివి

తృతీయాశ్వాసము

పద్యము

10 అభీష్టము = కోరిక
12 వావిరి = అధికము
13 పొంతకు = పగ్గరకు
14 అప్రతిషిద్ధము = నిరాకరింపఁ బడనిది
18 సోయగము = చక్కఁదనము
21 జేనలి = జడ
25 వినుకలి = వినుట
" కనుకలి = చూచుట
28 నివ్వటిల్లు = పుట్టు
29 కీరము = చిలుక
32 దండకరిగి = దగ్గరకుచేరి
" తఱి = సమయము

పద్యము

34 మందస్మితము = చిఱునగవు
" ఛవి = కాంతి
" ప్రోది = అభివృద్ధి
35 పువ్వుఁదయములు=తుమ్మెదలు
36 తంతన్యమానము = మిగులనధిక మగుచున్నది [తొలఁగియు
38 క్రేడించియు = ఒక ప్రక్కకు
39 అక్కు = వడుము
" అజస్రము = ఎడతెగకుండ
40 చొక్కి = పరవశయై
41 కొంచిన = సంకోచించిన
42 రసభావములు = శృంగారరస మును, చేష్టలును

పద్యము

43 కాంతాళంబున = అధైర్యము చేతను

44 వైగుణ్యము = విరుద్ధగుణము లుండుట

45 సుబ్బచె = ప్రకాశింపదా

46 యదృచ్ఛనపోతె = తలవనితలఁపు చేతనువలె

47 కఱిదులపులుగు = నేర్పుగల పిట్ట

48 వైవసి = పోల్కి

,, కందళింప = అంకురింప

51 ఏకతమాడఁగా = ఆలోచించుకొను చుండగా

52 కఱుదులు = బాణతనములు

,, పన్నిదము = పందెము

55 నాటితకఁథానము = అభినయ ప్రకారము

61 ప్రహారము = దెబ్బ

,, కంకణాంకములు = కడియముల గురుతులు

63 గెలుపోటలు = జయాపజయ ములు

66 సంగతి = స్నేహము

67 ప్రణయము = ప్రేమ

68 మంతనము = ఆలోచన

70 ఊడ్డాడింప = మనసుకుకలత పెట్ట

పద్యము

75 అంజక = భయపడక

79 కతరాజవు = ఎల్లవృత్తాంతము లకు ప్రభువవు

81 పట్టి = కొమరుఁడు

82 భుజసత్త్వము = బాహుబలము

84 పిక్కటిలు = అధికమగు

,, అవహిత్థ = సిగ్గుమొదలగువానిచే గోపనము చేయుట

85 కమనీయము = మనోహరము

89 సాప్తపదీనము = ఏడుమాటలు మాటాడుట

96 ధాయ్య = అగ్నిప్రజ్వలింపఁ జేయుచున్నపుడు చదివెడు బుక్కు

,, కింకరుఁడు = సేవకుఁడు

97 వేపంగ = పరితాపము కలిగింప

99 ప్రారబ్ధము = ఈజన్మమునకు కారణభూతమయిన పూర్వ కర్మము

100 నిర్మథనుండు = నశింపఁజేయు వాఁడు

102 మఱుసటిమేనన్ = ఇంకొకజన్మ మునందు

103 ప్రాగ్భవము = మునుపటిజన్మము

105 నిపీడనము = రాయిడి

108 ఎడరు = ఆపద

109 వెడమాటలు = వ్యర్థములగు పలుకులు

పద్యము

111 ప్రణయకలహము=పొలయలుక

114 సౌరభము = గుణాతిశయము

118 ముమ్మడి = మూడు రెట్లు

„ విమర్శవంతులు = బాగుగాపరికించువారు

121 ప్రథితుఁడు = ప్రసిద్ధుఁడు

122 క్రమకించు = వేగిరించు

124 వలవని = కోరరాని

125 మోవిసరసత = పెదవియొక్కసారస్యము అనగా నెళ్ళిదనము

130 పక్షములు = తెక్కలు

131 దవ్వు = దూరము

పద్యము

131 పఱచె = పరుగెత్తె

135 అడకించెదో = పరిహాసము చేయుదో

140 సుధ = అమృతము

141 పచ్చిగాగ = దాఁపటికము. లేనిది యగునట్లు

142 నీయోజ = నీవిధము

147 చలము = పట్టుదల

„ పపంచు = ప్రకటించిన

148 వివిక్తస్థలము=ఎవ్వరులేని చోటు

152 అపరకావ్యుఁడు = రెండవ శుక్రాచార్యుఁడు

చతుర్థాశ్వాసము

పద్యము

1 గోష్ఠి = సంభాషణము

„ సురగురుఁడు = బృహస్పతి

„ ఆరామవర్తి = పూఁదోటలో చరించువాఁడు

10 నవనిధానములు = తొమ్మిది సొమ్ములరాసులు

13 సౌవిదప్రతతులు= అంతిపురము లోని సేవకులసమూహాయములు

16 పగపీడు = శత్రుపురము

19 ఆర్మిలి=ప్రేమ [లచేసైన బాధ

20 భావజ శరపీడ=మన్మథబాణము

పద్యము

26 కెళవులు = ప్రక్కతావులు

35 ధృతి = ధైర్యము

„ హననము = చంపుట

41 కందవిత్తు = కందవిత్తనము-కంద విత్తనము వృద్ధిపొందునట్లు

48 కులిశము = వజ్రాయుధము

50 ప్రత్యయము = నమ్మకము

52 అల్లుఁదనము = అల్లుఁడగుట

57 చణత = ప్రసిద్ధి

60 సోనలు = ప్రవాహములు.

పద్యము

61 సిద్ధాంతము = ప్రమాణములచే నిర్ణయింపఁబడిన యర్థము
,, కాణాదము = కణాదునిచేఁ జెప్పఁబడిన వైశేషికమతము
,, గౌతమీయము = గౌతముని న్యాయశాస్త్రము
,, సాంఖ్యము = కపిలుని తత్త్వ శాస్త్రము
,, భుజాగ్రణీ వాణీపూర్ణము = పతంజలి యోగశాస్త్రము
,,, జైమినీయము - వ్యాస శిష్యుఁడగు జైమినిచే రచింపఁ బడిన పూర్వమీమాంస
,, వ్యాసోక్తశాస్త్రంబు = వ్యాసుని యుత్తర మీమాంస [రము
70 గూఢవృత్తి = రహస్యవ్యాపా
76 పరిరంభణము = కౌగిలి
,, కుట్టమితము =ఒక శృంగారచేష్ట
77 అమర్షము = కోపము
79 అదర్శనీయము = చూడరానిది
81 దశాంతరము = వేఱొకయవస్థ (మరణప్రయత్నము)
84 అవిలంబము = శీఘ్రకాలము
87 ఇయ్యకోలు = అంగీకారము
89 దళితములు = చీల్చఁబడినవి
92 వారసీమంతినులు = భోగము వాంఛ

పద్యము

92 శాఖానగరములు = పేటలు
96 ఒడ్డోలగము = నిండుకొలువు
98 ఆపూర్ణతన్ = నిండుదనముతో
99 దురాపములు = పొంద శక్యము గానివి
102 ఊచమట్టుగా = మిగులకుండు నట్లు
100 నాంది = మంగళశ్లోకము
107 ఊడిగము = పరిచర్య
,, నేటితమిన్ = ఈరాత్రియందు (వ్యత్యయమున) నేటివేడుకను
116 ముప్పిరిగొన్న = దృఢపడిన
,, పేరాలి = సూర్యుఁడు
122 తివిరి = ప్రయత్నించి
,, గవిసెనన్ = కప్పుకుండి
122 త్రియామ = రాత్రి
124 జడ్డిగము = చల్లుయంత్రము
126 పుష్పలావికలు = పూవులమ్ము స్త్రీలు
127 తేటిగమి = తుమ్మెదసమూహము
139 తోయము = విధము
140 మంజిడి = ఎఱ్ఱనిరంగుతోఁ గూడిన పసుపువన్నెగలలోక- (ఇది మాంజిష్ఠశబ్దభవము)
141 గరగరిక = సౌందర్యము
151 ఘృతకౌశాత్రకి = నేతిబీరాయి
154 ఉపాయనము = కానుక

పంచమాశ్వాసము

పద్యము

6 మీనాంకుఁడు = చేఁపటికెక్కుము
గలవాఁడు - మన్మథుఁడు
10 చొక్కు = పరవశమగు
14 అసహిష్ణుత=ఓర్వఁజాలకపోవుట
19 వెరవు = ఉపాయము
23 సరణి = రీతిని
27 గబ్బివి=లోఁతుమనసుగలదానవు
28 మల్లాడి = మిక్కిలి పెనగులాడి
34 అస్తు = అగుగాక
,, గాంధర్వము = అష్టవిధ వివాహములలో నొకటి
44 గనయంబు = పోకముడి
46 తరితీపు = ప్రీతిపట్టుసట్లు
57 కరువలి = గాలి
,, గండూషిశతదిక్కుంబులు=పుక్కిలించిన దిక్కులుగలవి
58 విలూనము = నఱుకఁబడినది
,, పాదపము = చెట్టు
,, ధ్వాంతజాలము = చీఁకట్లసము దాయము
60 ప్రాగ్దిశ = తూఱుపుదిక్కు
62 బాహుపురులు=భుజకీర్తులు
,, కుప్పెలువోయిన = గాయములు పడిన
64 వసివాళ్ళువాడు=మిక్కిలివాడు
69 అవలోకనములు = చూపులు

పద్యము

70 అక్షులు = కన్నులు
78 ఈరు = పేనిగుడ్డు-బ-ఈలు
83 ఎల్లి = రేపు.
85 వాఙ్ఛాయము= అవశ్యము
88 నాకాకస్వామి=దేవేంద్రుఁడు
97 అవిరతము = ఎడతెగకుండుట
102 సిపము = ఆవేశము
110 గోత్రస్ఖాలిత్యము = నామవ్యత్యయము
114 ఉద్యోగము = ప్రయత్నము
118 ముదల = ఆజ్ఞ
126 మానదుఃఖము = కోపముచేఁగల్గిన దుఃఖము
139 ఉత్కర్షకము = అతిశయము
131 కళావిదుషి = సంగీతాది విద్యలాఁబండితురాలా
143 రయము = వేగము
147 ఱాలనలు = బుజ్జగింపులు
,, రాగిలుచు = అభిలాషకలది యగుచు
149 రాగభంగులు = వలపుయొక్క విధములు
150 సరి = సమానము
151 నవోత్కంఠ = క్రొత్తవేగిర పాటు

పద్యము

152 మణితము = సంభోగసమయ మునసింతుల గొంతునుండి పుట్టు ధ్వని

" ఫణితి = పల్కులు

" తొత్తు = దాసి

" అంతేవాసి = శిష్యుఁడు

153 పరామర్శించు=తలంచుచు

155 పిరువీకగు = బాధపడు

157 పొంచి = డాఁగి

159 కయ్రాలెదు = భూమిమీఁదఁ బడియెదవు

163 ఒడ్డించుకొన = పండెము వేయించుకొన

166 ఎడసెనో = మఱలెనో

167 స్మితము = చిఱునగవు

167 తుటారి = దిట్టత్రనముగలయింతి

" కినుక = కోపము

171 వెస = త్వర

174 నెత్తలిరీటెలు = చివురులను బల్లెములు

174 పరాగమూర్ధరములు = పరాగమను కుమ్మనిప్పులు

176 అంకోపధానము = తొడయను తలగడ

పద్యము

177 మగ్నత్ర = మునుఁగుట

181 చుంబనము = ముద్దుగొనుట

182 క్లిష్టాంగ=శ్రమనొందినశరీరము గలవాని

184 విదూషకుఁడు = నాయకసహాయులలో నొకఁడు. హాస్య సంభాషణమొనర్చి సవ్వించుట ఇతని ముఖ్యలక్షణము

185 వలగ్నము = నడుము

192 చిళవాయి = సేనానాయకుఁడు.

193 ఉత్తలపాటు = పరితాపము

195 తొడిబడ = చెదరునట్లు

197 పాటునూకుచు=క్రోసివేయుచు.

198 అసి = కత్తి

200 తమము = చీఁకటి

201 అగ్గించు = స్తుతించు

208 వాలు = కత్తి

211 గవకులు = వాకిళ్లు

216 చిదుకులు = చిన్నచిన్న ముక్కలు

221 అఘహరణము = పాపమును వారించునట్టిది

చిన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల'ప్రెస్సున ముద్రితము.—1952.

అకారాది పద్యానుక్రమణిక

పదము.	పుట.
అ	
అంగజహేతుకంబు	1
అంచతోయ్యలి	63
అంచలపట్టొకింత	121
అంచవ్రగావ్రు నీవ్ర	71
అంతకాశా	126
అంతఁ బ్రభావతీసతి	86
అంతంగేశవుఁడ	170
అంతఁగామిని	136
అంతట గోవిందుఁడ	112
అంతిపురంబు కన్యలఁట	74
అండఱకు దలా యొకటి	146
అందు నగ్రగణ్యయై	75
అందుమోద హంసి	63
అంబుధిలోని కంతటను	118
అంబురుహాక్షినాసిక	48
అకట తమమహిమ	45
అకటాయిట్టిది	66
అకలుష సేలిమ	47
అక్కసెలియండ్ర	16
అక్కట యిట్టిపల్లభుని	156
అక్షయగుణ	8
అక్షయ్యంబగు	21
అఘహరణ హారివంశ	171
అచ్చపలాక్షు లిద్దఱును	96

పదము.	పుట.
అజ్ఞుఁడె యొక ప్రసంగమై	53
అటుగాకద్భుత	54
అట్టి మదీయమైన	152
అట్టియెడఁ గట్టెదుర	85
అట్టి యసత్యంపు	161
అట్లు సంతసిల్లి	98
అడుగఁగవలసిన	101
అతఁడొకనాఁడు	95
అతినాని న్వినిపించు	78
అతియత్నరుద్ధలబ్ధా	130
అతివ మందస్మిత	65
అతివా యన్నిటజాణ	117
అతి శీఘ్రంబున నాలతాంగియు	129
అత్తరుణీమణిరూపము	52
అది తలపోసి కుంది	79
అది యంతయుఁగని	169
అదియును జెప్పఁగ	44
అనఁగ సౌభాగ్య	8
అనఘాత్మకుఁ డతఁ	124
అనఘుఁడ నిన్ను	152
అనవిని రాగవల్లరి	161
అనవిని మనసు	77
అనవుడునట్లున కానిమ్ము	98
అనయముచేసిక యగు	153
అనయముఁ దృప్తి	67

పద్యము

152 మణితము = సంభోగసమయ ముననింతుల గొంతునుండి పుట్టు ధ్వని

" ఫణితి = పల్కులు

" తొత్తు = దాసి

" అంతేవాసి = శిష్యుఁడు

153 పరామర్శించు=తలంచుచు

155 పిరువీకగు = బాధపడు

157 పొంచి = డాఁగి

159 కయ్రాలెదు = భూమిమీఁదఁ బడియెదవు

163 ఒడ్డించుకొన = పండెము వేయించుకొన

166 ఎడసెనో = మఱలెనో

167 స్మితము = చిఱునగవు

167 తుటారి = దిట్టతనముగలయింతి

" కినుక = కోపము

171 వెస = త్వర

174 నెత్తలిరీటెలు = చివురులను బల్లెములు

174 పరాగమూర్ఛములు = పరాగమను కుమ్మునిప్పులు

176 అంకోపధానము = తొడయను తలగడ

పద్యము

177 మగ్నత్రప = మునుఁగుట

181 చుంబనము = ముద్దుగొనుట

182 క్లిష్టాంగ=శ్రమనొందినశరీరము గలవాఁడు

184 విదూషకుఁడు = నాయకసహాయులలో నొకఁడు. హాస్యసంభాషణమొనర్చి సభ్యించుట ఇతని ముఖ్యలక్షణము

185 వలగ్నము = నడుము

192 చళవాఁడు = సేనానాయకుఁడు

193 ఉత్తలపాటు = పరితాపము

195 తొడిబడ = చెదరునట్లు

197 పాఱనూకుచు=త్రోసివేయుచు

198 అసి = కత్తి

200 తమము = చీఁకటి

201 అర్చించు = స్తుతించు

208 వాలు = కత్తి

211 గవకులు = వాకిళ్లు

216 చిడుముడులు = చిన్నచిన్న ముక్కలు

221 అఘహరణము = పాపమును వారించునట్టిది

చిన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల'ప్రెస్సున ముద్రితము.—1952.

అకారాది పద్యానుక్రమణిక

పదము.	పుట.
అ	
అంగజహేతుకంబు	1
అంచతోయ్యలి	63
అంచలకట్టొకింత	121
అంచవగావ్ర నీవ్ర	71
అంతకాళా	126
అంతఁ బ్రభావతీసతి	86
అంతంగేశవుఁడ	170
అంతఁగామిని	136
అంతట గోవిందుఁడ	112
అంతిపురంబు కన్యలఁట	74
అండఱకు దలా యొకటి	146
అందు నగ్రగణ్యాయై	75
అందుమోద హంసి	63
అంబుధిలోని కంకటను	118
అంబురుహాక్షినాసిక	48
అకట తమమహిమ	45
అకటా యిట్టిది	66
అకలుష నీలిమ	47
అక్రూసెలియంద్ర	16
అక్కట యిట్టిపల్లభుని	156
అక్షయగుణ	8
అక్షయ్యంబగు	21
అఘహరణ హరివంశ	171
అచ్చపలాక్షు లిద్దఱును	96

పదము.	పుట.
అజుండె యొక ప్రసంగమై	53
అటుగాకద్భుత	54
అట్టి మదీయమైన	152
అట్టియెడఁ గట్టెదుర	85
అట్టి యసత్యంపు	161
అట్లు సంతసిల్లి	98
అడుగఁగవలసిన	101
అతఁడొకనాఁడు	95
అతివాని న్వినిపించు	78
అతియుత్నరుద్ధలబ్ధా	150
అతివ మందస్మిత	65
అతివా యన్నిటజాణ	117
అతిశిఖ్రంబున నాలతాంగియు	129
అత్తరుణీమణిరూపము	52
అది తలపోసి కుంది	79
అది యంతయుఁగని	169
అదియును జెప్పఁగ	44
అనఁగ సౌభాగ్య	8
అనఘాత్మకుఁ డతఁ	124
అనఘుఁడ నిన్ను	152
అనవిని రాగవల్లరి	161
అనవిని మనసు	77
అనవుడునట్లన కానిమ్ము	98
అనయముచేరిక యగు	153
అనయముఁ దృప్తి	67

పదము.	పుట.
అనవిని కపోలయంగళము	116
అని చెప్పుటయు విని	100
అని చెలువ యటన్	121
అని తనుగూర్చి	167
అని పెడమొదమ్ము	169
అనితాల్మి వపల	84
అని నిజనూపురగత	52
అని నిజశంకల	84
అని ప్రభావతి పల్కిన	86
అని నన్నవ్వి మరాళి	84
అనిపలుకు చున్న	64
అనిపెడమొదమ్ము	106
అని భావనాబలంబున	64
అనియాప్రద్యుమ్మున	41
అనియోదనుఁగడు	83
అని రాగపల్లకిఁ గనుగొని	102
అని మానదుఃఖుఁ	153
అని నడుమనడుమ	160
అని యిరుకేల	164
అని విరహంబు	163
అని హంసిమ్మదుస్మిత	146
అని తమలోన	96
అని యవ్విళ్లూరుచు	67
అని యల్లసముద్రోప	144
అని యనుపమరాళి	35
అని హంసంబుల	35
అని పల్కిపలుకులా	68

పదము.	పుట.
అనుచు గగనభాగమునకు	72
అనుచు శుచిముఖి	70
అనుచుఁ జెప్పులు	129
అనుచున్నెచ్చెలితోడ	28
అనుచున్మాటకు	107
అనుచు విరుల్కుచ బంధంబున	120
అనుటయు భవదుత్తమ	153
అనుటయు నెండవ	34
అనుటయుం ఘనదుఃఖ	151
అనుటయుఁ బండెము	70
అనుటయు రాగవల్లరి	70
అనుడు సాహైత్యపతి	104
అనుడు రహస్యమైన	44
అనుదిత సూర్యహోమములగు	140
అన్నియు నేకవాక్యముగ	59
అపుడమ్మరాళి	68
అపుడింపుక తడవ	134
అపుడు తదీయ	116
అప్పటి కట్లరుదెంచుట	131
అప్పుడు ప్రభావతికి	119
అపుడు గగనసరణి	41
అబ్బాంబావరు	57
అమరామాత్యున	9
అమరారికరుల	111
అమల నవీనహైమ	2
అమలమహాగుణనిధి	6
అమలమప్రియసూనుక్	127

పద్యము.	పుట.
అమ్మాంబొనందను	9
అరయఁగఁదల్లికి	76
అరిగె శయ్యాంతరము	131
అరుణాంశుపటలి	136
అలుకయొకింత	164
అవచూడోపల	12
అష్టమహిషీ	35
ఆ	
ఆకన్నప్రతిమ	53
ఆగౌతమగోత్రంబున	3
ఆచనుప్రేగు	149
ఆచిత్రఫలకమెవ్వరు	30
ఆజంపతులకు	8
ఆతఁడుమొన్న	15
ఆదికవుల	2
ఆనవిడువుమచ్చటికి	155
ఆనగరంబునఁ	74
ఆనవాంభోజ	143
ఆనాటకప్రయోగా	115
ఆపడఁతియడల	109
ఆపరిపాటికంత	162
ఆప్రభావతి నీంత	151
ఆప్రభావతి తనకల	53
ఆభవ్యుండట	116
ఆమల్లనకును	7
ఆముగురుపరస్పరావిదిత	112
ఆయనఘుండుపోఁ	157

పదము.	పుట.
ఆయమలమ్మ	6
ఆయింతిప్రద్యుమ్ను	29
ఆరయనింక నేమడిగె	71
ఆరతికిఁగరంబు	80
ఆరసి సనుఁబిలిపించెను	82
ఆరాజసుపట్టణ	38
ఆరూపుమదిఁజాల	57
ఆలోలశైవాల	13
ఆ వనజాక్షునంపఁజూఁడు	114
ఆ వసితయుఁవడివడిని	136
ఆవిధిఁ జప్పకున్న	87
ఆహా! యప్పటికట్లు	123
ఇ	
ఇంతకుమున్ను	46
ఇంత్రబెడంగు	31
ఇందుపూతక్రతా	92
ఇంబడరంగ	19
ఇవట శుచిముఖి	93
ఇచ్చఁమాడుమాట	31
ఇచ్చట నేమునేఱి	43
ఇటుగాంగొక్కొక	125
ఇటుగాక లోకముల	67
ఇట్టిమనోహరాంగు	67
ఇట్లు గన్పట్టుచు	42
ఇట్లు గోవిందుఁడు	37
ఇట్లు పుత్రపౌత్రాదుల	5
ఇట్లు సేయఁజేని	18

పదము.	పుట.
ఇతరులు రాకమున్న	30
ఇది పడిలంబుగా	59
ఇది యెంత పేర్చెదరు	144
ఇపుడేమిగంటి	103
ఇపుడు నీదర్శనంబ	14
ఇప్పుడిది చెప్ప	73
ఇప్పుడు నిన్నుఁజూచి	43
ఇప్పుడు నీవు చెల్మికిని	73
ఇమ్ముగ నుదయించిరి	7
ఇవి యాదిఁగల	159
ఇవ్విధమున	95
ఈ	
ఈచాడ్పుఁ	137
ఈతెఱంగునవచ్చి	143
ఈరాత్రి యకారణపు	159
ఈ తుదిపట్టమే	80
ఈరేఁయు రమణుఁ	160
ఉ	
ఉద్యదపేక్షపక్షి	56
ఉమనేవయేఁను	67
ఉరుజవశాలి	40
ఉవిదతమక్తికంత	134
ఉవిదయుభవదుత్తమ	154
ఉవిద నాకుఁ బ్రాపించు	62
ఎ	
ఎంతకాలము నీవు	18
ఎంతయఁ మేన	143

పదము.	పుట.
ఎగురగవైచి	39
ఎట్టటు కానిమ్మది	87
ఎట్టెట్టూ మునువీరల	144
ఎనయగ నెవ్వరెంత	71
ఎన్నఁగఁదొల్లి	20
ఎప్పుడువచ్చు	118
ఎప్పుడు భక్తభావమున	48
ఎమ్మెయిఁ బ్రజ్ఞమాఱి	51
ఎలనవ్వోలయఁగ	22
ఎల్లియు నేడు	145
ఎవ్వడపీవ్ర	153
ఎవ్వరు వినుటకు	117
ఏ	
ఏఁగలలోన	140
ఏదుదీవుల	106
ఏననిపితి నని	35
ఏనిటమున్న	77
ఏను వజ్రపురికి	64
ఏను నిన్నువిడువ	98
ఏనుం బితృపూజన	3
ఏను దానిమహిమ	74
ఏనొక యించుకంత	59
ఏపనియం లేక	60
ఏమనిచెప్పు	150
ఏమిటికి హితవుగ	84
ఏమిసేయందు	110
ఏమీ యిదిదేవర	11

పదము.	పుట.
ఏము మ్రుచ్చులమె	23
ఏమేమీ యింక	69
ఏమైన నయ్యెనింక	143
ఏయంగకమును	52
ఏరీతిం బెరిగిన	131
ఏల చలంబు	90
ఏలరా మన్న థుడ	83
ఏవిధిం బతివేడినఁ	148
ఐ	
ఐనను నాచేతను	14
ఐరావణ కరికర	118
ఒ	
ఒక చిల్కచేత	107
ఒక సౌధవిటంక	98
ఒక్కింతతడవు	164
ఒక్కొకతోయము	121
ఒట్టిడు కొంటివి	27
ఓ	
ఓ పడతీవర వినుము	65
ఓరియాటకాడ	22
ఓవనిత లేఖలోన	102
ఓవాంఛి నీచేత	158
ఓవాంసి నిన్నునే	81
క	
కంటికాలవక్రత	166
కటకట మనవారిది	45
కణియెక గుప్పన	5

పదము.	పుట.
కనకకర్ణికా	49
కనఁడొద్దనున్న వానిని	56
కనిఘన సంభ్రమంబున	85
కనినచోద్యంబు	105
కమల దళాక్షిరో	27
కయ్యపుకేడ్క	45
కఱదుల పులుగిది	68
కలకల నవ్వి	30
కలఘాతకేకినగంబు	12
కలయనాపాద	48
కలలంగూడిన	108
కలికి పిసాళినవ్వు	22
కలికీ రాగదె	155
కలుగు నొకోకనుంగవకు	53
కాంచనదీప్తిచే	168
కాంతతరఫాల	47
కాంతుండాగతి	162
కాణాదంబును	105
కావ్యనవారల	97
కావున నోహంసి	77
కావున నోకనివిక్క	90
కావ్య నాటకాలంకార	105
కుడిచి కూర్చుండి	96
కుడుముల ప్రేగ్గాటలు	167
కుముదబంధు నిభుండు	57
కృపనెఱింగింపశేకీరోత్త	64
కృపనెఱింగింపరే	91

పదము.	పుట.
కెందామరలు	51
కేళీగృహంబు ముంగిట	123
కొసరక చూపుచేత	108
కోరికఁ దావకానుజ్ఞని	169
క్రమమున భోగయోగ్య	96
క్రిందటి దినములు	110
ఖ	
ఖరకర కరభిన్నములై	49
గ	
గంగఁ దనదుపేర	3
గంగయ నా వెలయుచు	4
గంగాశుచివృత్తికి	9
గగనప్రవంతిలో	26
గదసాంబులు తద్విజయ	170
గయలోఁగాళి:	2
గాంధారప్రముఖస్వర	114
గుబ్బపాలిండ్లు	149
గౌతమగోత్రునకును	8
గ్రక్కునఁజని	110
ఘ	
ఘనపయోవృష్టికిని	97
చ	
చంద్రభీక్షణ	47
చంద్రవతి నీదు	99
చంపినఁ జంపుము	89
చని చిలుక	85
చనుఁగవ వ్రేగున	50

పదము.	పుట.
చలువయె భ్రాంతి	125
చలువయొనరించి	124
చామరమ్ములు వెనుకకు	47
చారిమకారి	91
చాతురనాభి	50
చిరకాంక్షిత	129
చిరకాలంబున	79
చిత్తజమవోగ్ని	109
చిచ్చులేక చిముడు	30
చిత్తరువన్న నిశ్చయము చే	31
చిత్రము మిక్కిలి	86
చిటువనదేచి	7
చూచి యిట్లైన	170
చెలువపలుకమృత	49
చెలువుగ భోజకన్య	37
చెలువానీసౌభాగ్యపు	101
చెలువకు సంపెఁగనూనె	120
చెలికియొఱుంగు	120
చేడియ నీమనంబునకు	167
చేరకయుండగ	154
చేర్చి యొక్కింతతడవు	67
జ	
జడనిధియను	11
జనకుఁడు నప్పుడీ	79
జనము లెచ్చఁగ	2
జనియించెను రామునకుఁ	5
జలక్రీడదంగనా	54

పదము.	పుట.
జలధిగభీరుఁడు	32
కిలుగుఁ బయ్యెద	49
త	
కంద్రియ సుతులకు	2
కడవులఁ బట్టి	26
కదనుభవోదిత	156
కనకార్యమ యది	94
కనకులుపాచాలదని	16
కనతనయుఁడు	37
కనయంచ బలంగము	35
కనరమణియిట్లు	156
కనరెదులజ్జాభయ	134
కనవాలునఁ దచ్చరములు	169
కనవిరహాసహిష్ణుత	130
కనఘపాదసంగతిని	156
కనహృదయంబు	39
కుతరరోమవల్లరికి	50
కుధరణీకటి	13
కుపమాన వజ్రనాభు	14
కుమకంటెమున్ను	44
కుమకు తామె	45
క్రమవాట్యవిద్య	113
రములొన్నాల్గయి	4
రుణికడ కంచ	60
రుణి కెంగేలంచు	62
రుణి యొకింత	122
లఁప జగత్రాణుఁడవై	125

పదము.	పుట.
తలిరుఁబోడి మంచి	131
తఱిసినంత వేడుకొన	162
తాఁగడు వేగిరించె	130
తానచని మూలమూల	168
తానటులల్క చెచ్చెరొని	161
తాను జెప్పినవానిని	78
తామరసాక్షి నావలన	151
తామరసలక్ష్మి	119
తిరిచిన రాక	132
తిర్యగ్వనితను	46
తిలకము	47
తిరిగి త్రియామకుఁ	119
తెఱవాసందిట	121
తొడలు తలాడగా	36
తొలకెడు హంసకాంతుల	119
తొలుదొల్తనయ్యేక	39
తోరపు జీఁకటులాతఁ	118
ద	
దక్షిణగంధవాహ	126
దనుజాధిరోహ	15
దనుజేంద్రాంగన	53
దనుజేంద్రుఁడు తద్వార్తలు	112
దానవునకు నుదయించిన	154
దూఱఁ దగు నిన్ను	153
దోహద ధూప	11
ద్వారక యను పురమున	90

పదము.	పుట.
ధా	
ధాత్రీ జిరార్జిత	150
ధాత్రీమహాదేవి	11
ధారుణ్యా భరణాయ	32
ధీమంతుండు పట్ర్రతాప	57
న	
నటు డొకండు	106
నను నేలికొను	116
నలినదళాక్షిసిగ్గనీ	134
నలినజురాణి వాక్	52
నవనిధానములును	98
నవమాసానంతరమున	165
నాకంటే నకటయంత్తమ	154
నాఁడె చనకుండ	128
నానావీథిగతి ప్రభేద	40
నాయందేయది తప్పు	152
నాయకుఁడును దాను	153
నావినియోసితుటూరి	161
నావినియేను	83
నావిని నీకిది చెప్పంగా	74
నావుడును కంతగద్దది	152
నిఖిలజేతాయాత	21
నిగ్రహములకేమి	18
నిద్దంపుఁబందు వెన్నెల	72
నిను విడిచినఁ గొంపోయిన	89
నిను నంపినవారి	98
నినునేఁడు తిరిగి చన	168

పదము.	పుట.
నిబిడంపు జిగితోడ	61
నిలువకయటుపో	134
నీకు నామోఁదఁగల	116
నీవలిగెదు దాకను	160
నీచెప్పినట్లు	85
నీపతి నీకై	101
నీపలికి నట్లు	43
నీమంచి తనపు	18
నీవుకద ప్రభావతి	72
నీవనినయట్లు	69
నీవచ్చు తీవగని	147
నీ వాపురికిని	94
నీవిపుడింత	154
నీవు నుపాయాన్వేషము	20
నీవు సకలనాయికా	150
నీవొకఁడవు	147
నీవ్వారి కొలఁదియం	34
నీశౌర్యము నమ్మితి	124
నీసుప్రసాద సన్నిధి	82
నుత్తమ్ములనుచు	46
నెన్నడిమి పేరి మింట	50
నెఱిపకేలున్నవి	163
నెలఁత ముక్కురయందు	76
నెల యనువెండికుండ	119
ప	
పట్టి పేర్వ్రాసి	94
పడఁతుల చర్యలిట్టివి	133

చము.	పుట.
అడమట నంభోరాశియు	11
అమటియది	13
అవేణునాళముల	119
అంతసిల్లి	168
అనేడిదేమి	160
అనయట్లు	87
ఆలికిన గమలావిభు	37
ఆలుక వొకింతయు	154
ఆలుగ అసేయక	142
ఆడేదొ అంగ	20
ఆఖోరాశిగభీర	126
ఇంగళిగంగమంత్రి	5
ఇలుచుటయు వార లిజి	98
ఉక్కొటి తమ్మలంబు	141
ఉచ్చుకొనుడు బెనంగ	83
ఋశులాకాశీసీతు	9
ఏక్వేలయంగ నాఘనుడు	3
ఓయెదబోయెద	73
ఓవనొకొసరోజముఖి	60
ఔణితగుణ చంద్రవతి	164
ఔకటిత చాతురినా	99
ఔకృతిజ్ఞయుహితనిర్వాహకయు	132
ఔతివిషపుంబు	25
ఔథమకళల్నెలన్నెల	125
ఔద్యుమ్నుండు ఔభావతీ	130
ఔద్యుమ్నుండు ఔభావతీరుచిర	55
ఔద్యుమ్నుడు తానట	151

పదము.	పుట.
ఔణయ మొప్పమిగుల	72
ఔఔభావతి	83
ఔబలమునైన	52
ఔమదంబొప్పగ	75
ఔమదంబునరాకొమరుడు	133
ఔాణములతోడ నిట	166
ఔాణసఖినిన్నెరయ	163
ఔాణసఖియిట్లు పన్నిన	163
ఔాయపువాడటు	102
ఔియకాంతామణి	115
బ	
బలవిభవాభిశోభితు	37
బలిమిఁ దదీయు	17
బింబఫలోష్ఠి	48
బిగియఁబట్టియెందు	94
బిగువుఁగౌఁగిళ్లచే	151
బెదరు లేక్లిల్లు	36
బ్రహ్మకును సరస్వతికిని	82
భ	
భద్రాఖ్యుండగు	38
భవదమలాకృతి	108
భారతవర్ష మునందుఁ	74
భావనచేసి చూడ	110
భిదురధరుండు	45
భూనుతలీలరుక్మిణికి	128
భృత్యజనపోషణుఁడు	172
భోగపుచుట్లు	12

పదము	పుట.
మ	
మందారద్రుమ	218
మగవాఁడు దుస్మొదయు	157
మగువ వినుము	167
మగువయధరంబు	49
మబ్బునకున కర్చిత	9
మదిగొని నంతనెర	56
మది తమిఁజూడ	81
మది తవాతవ	146
మనకివ్మనుచు	101
మనబొడ్డన బావులలో	104
మనమాల నిట్లుబ్బుచును	112
మము వజ్రనాభుఁడ	24
మరుసశ్వగతి మెచ్చి	41
మజియయు నప్పటి కొలఁదిని	97
మాటియఁ గపోల	135
మాంగల్యశోభి	4
మాకంటెవాఁడు	24
మాకునిపుడు వాని	24
మాపతులిట వచ్చుట	100
మామా ప్రత్యేకార్థము	147
మారలూరకుండ	145
మారాకపోక	25
మారుపోయెడి కార్య	43
మును తనసృష్టి	60
మునుపు గౌరివరంబు	29
మునిమ్రుచ్చులార	145
మును విలూనంబైన	140

పదము.	పుట
మృగమదాదుల	121
మృదులపవనావాతి	
మెటియల వంటి	
మొదలను బురిఁజొచ్చితి	
య	
యదుకుల చూళికా	
యాదవసింహా	
యాఁదవుఁ డంతట	143
ర	
రంగుగ గౌతమీ	1
రతిరూపమెక్కడ	53
రమణి జంఘలు	50
రమణ దలిర్పఁగా	165
రమణీ యిందాకను	153
రమ్యగుణనిధి	8
రాఁడయ్యెఁ హృదయేశుఁడీ	123
రాగవల్లరి నీవేల	71
రాగవల్లరి యంత నా	159
రాగడై యోసుధాంశు	155
రోలంబనికురుంబ	109
ల	
లగ్గలకునట్లు నీటుకు	
లలనయెంతటివారు	143
లలితప్రియ సంభోగా	
లోలతరాక్షీయాపయట	160
వ	
వచియించిననౌఁ	7
వచ్చితేనియం నిను	87

REH01B191

22

	మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	REH01B191
పుస్తకం పేరు	తులసీదళం
తారీఖు	02/10/23
ముందు అట్ట	Yes
వెనుక అట్ట	Yes
మొత్తం పేజీలు	225
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	01, 21
లేని పేజీలు	NO
తయారు చేసినది	Nounika
పేజీలు విడదీసినది	Nouni
స్కాన్ చేసినది	Nouni
పరీక్ష చేసినది	Nouni
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	NO
పరిస్థితి	good